శృంగార కథల పోటీలో ప్రోత్సాహక బహుమతి పొందిన కథ

శారద రచనలు చేస్తుంది. అన్ని రకాల పత్రికల్లో వచ్చే నవలల్నీ, కథల్నీ విమర్శనా దృష్టితో చదువుతుంది. ఏం కథలు! ఎక్కువ భాగం ప్రేమ కథలు! కాలేజీలో అమ్మాయిని ప్రేమించి పెళ్ళి దాకా లాక్కుపోయే అబ్బాయి కథ. ఆఫీసులో బాసును లొంగ దీసుకుని మూడు ముళ్ళు వేయించు

డబాయిస్తూ వీళ్ళు పూర్తిగా గట్టు మీదికి రాకుండానే చేతుల్లోంచి చేపల బుట్టలు లాక్కుంటారు. ఏవో బేరసారాలుంటాయి. వాటిలో మళ్ళీ కొట్టివేత అవి అదొక ఆనవాయితీ! అంటే, పాతిక రూపాయలకి బేరమాడి "అయిదు కొట్టి వేత" అని ఇరవయే ఇస్తారు జాలరులకి! అందులో కొంత తమ అప్పు కిందా, ఆ అప్పుకి వడ్డీ కిందా కట్టుకుంటూ ఉంటారు. వడ్డీరేట్లు కూడా తక్కువ ఉండవు. ఇవన్నీ ఏమీ ఆలోచించకుండా, ఆ సమయానికి డబ్బు అప్పుగా దొరికిందే చాలన్నట్లు, అప్పులు చేసేస్తుంటారు బెస్తవాళ్ళలో అన్ని తెగలవాళ్ళూ కూడా!

ముసలయ్యకు ఆ రోజు ఎక్కువ డబ్బు వచ్చినా, ఎప్పటిలానే మరికాస్త తాగి భార్యకి మరో రెండు దెబ్బలు ఎక్కువగా వడ్డించి ఉంటాడు. అంతే!

పంచాయితీ జరుగుతున్నప్పుడు ఆడవాళ్ళల్లో గుసగుసలు అతడి చెవిన పడ్డాయి. వాటిని బట్టి అతడికి మరి కొన్ని సంగతులు తెలిశాయి. గంగ డైవ్ చేసుకుంటూ సముద్రంలోకి పోవటం తల్లి కెంతమాత్రం ఇష్టం లేదు. ఆవిడ దృష్టిలో ఇలాంటివన్నీ ఆడపిల్లలు చెయ్యవలసిన పనులు కావు. తండ్రిమాత్రం స్వార్థంతో కూతుర్ని ప్రోత్సహిస్తున్నాడు.

ఇక్కడ సమస్య దరిద్రం ఒక్కటే కాదు. రావలసిన మార్పు భవుతికంగా మాత్రమే కాదు. మానసికమైన మార్పే ఎంతో అవసరం ప్రస్తుతం! అది వస్తే భవుతికంగా మార్పు తేవచ్చు, ప్రయత్నం మీద.

ఆలోచిస్తూ సముద్ర తీరాన నడుస్తున్నాడు. కొంతదూరం సాగాక, భీభత్సంగా ఏదో జంతువు నెత్తురూ, మాంసంతో కలిసిన అన్నమూ, సముద్ర తీరాన, సముద్రంలోకి విసిరేసి కనపడ్డాయి. ఎవరికో ఏదో ఆపద. ఏదో మొక్కుబడి! దాసుడితో పూజలు చేయించి రేవమ్మోరుకి నైవేద్యం సమర్పించి ఉంటారు. ఏ ప్రాంతంలో ఏ జాలరులు చేపల వేటకి వెళ్తారో, ఆ తీరప్రాంతమే, అక్కడి జాలరులకి రేవమ్మోరు దేవత! "రేవు అమ్మవారు" అయిఉంటుంది.

దేశంలో చాలాచోట్ల ఉన్న సమస్యలే ఇక్కడా ఉన్నాయి. దారిద్ర్యం, అప్పులు, మూఢనమ్మకాలు, ఆడవాళ్ళ బతుకులతో చెలగాటాలు!

కొంతదూరాన, సముద్రం ఒక పాయగా చీలిన చోట స్తంభం రాంా ఉంది. అది కూడా ఇప్పుడు సగభాగం సముద్రంలోకే ఉంది. ఆకాశంలో అరుణ కాంతులు చిక్కనవుతున్నాయి. సూర్యబింబం సముద్రంలోకి దిగిపోతోంది. సముద్రం నోరు తెరిచి ఆ అగ్ని గోళాన్ని మింగుతుందా అన్నట్లు తోస్తున్నాయి అలలు! ఇలాంటి మనోహర దృశ్యం సాధారణంగా కనిపించదు. జనసమ్మర్దం లేని ఏకాంత ప్రకృతి. మబ్బులు కమ్మని ఆకాశం, మధ్యలో ఏ అవరోధాలూ లేక దిగంతాలవరకూ దృష్టి సాగే అవకాశం, అవన్నీసమకూరినప్పుడు కానీ, సర్వప్రాణి కోటికీ ఆధారమైన కాల గమన పరిభ్రమణంలో నలచని చీకటి తెర జారుకోబోయే ముందు సముద్రం మీద పరచుకునే సృష్టి రహస్యంలోని చిద్విలాసాల సౌందర్యాలు ఆస్వాదించ గలగటం సాధ్యం కాదు. సూర్య భగవానుణ్ణి మరో ప్రాంతానికి అనుసరిస్తూ అరుణకాంతులుపడమటిదిక్కుగా నెమ్మదిగా కనుమరుగవుతున్నాయి. సృష్టిలీల అందరికీ స్పష్టంకాకుండా, సముద్రం అలల చేతులెత్తి సూర్యుణ్ణి భగభగ మండే ఆ అగ్ని గోళాన్ని తన గుండెలో దాచుకుంది ఆ సమయాన. చీకటి—వెలుతురుల మధ్య క్షణంలో వెయ్యో వంతు. లేతాకు పచ్చరంగులో కాంతిరేఖ ఒక్కసారి మెరిసి మాయమయింది. అలాంటి మెరుపు చాలా అరుదుగా కనిపిస్తుంది.

ఆ మెరుపు మాయమయి తొలి చుక్క పొడవగానే, ముందుకు నడవబోయి ఆగిపోయాడు. కొంత దూరంలో సముద్రంలో సగం వరకూ మునిగి ఉన్న రాతి మీద, నడుం వరకు చేపలాంటి ఆకారంతో అతిలోక సౌందర్యం ఉట్టి పడుతున్న ముఖ కాంతులతో మచ్చి!

నిస్పందేహంగా ఆమె కూడా లేతాకు పచ్చ మెరుపు కాంతిలోని అందాలను ఆనందించటానికే అక్కడ ఉంది. ఇంతటి ప్రకృతిప్రీతి, ఇలాటి సౌందర్యారాధన మనుష్యులు కాని వాళ్ళకి ఉంటాయా ?

సిద్దార్థ రెండడుగులు కూడా అటు వైపుకు వేయక ముందే, అతని పొలకువ గ్రహించి, చేపలా దొర్లి సముద్రంలోకి జారిపోయింది మచ్చి.

తన హేండ్ బేగ్‌లో ఎప్పుడూ డైవింగ్ సూట్ ఉంచుకోవటం సిద్దార్థకి అలవాటు! వెంటనే తను కూడా డైవింగ్ సూట్‌లో సముద్రంలోకి దూకాడు. ముందు నీళ్ళలో ఈదుకుంటూ స్పష్టంగా కనిపిస్తోంది మచ్చి. ఆమెను వెంటాడాడు.

(సశేషం)

వురకలు వేసే యువతరానికి బంగారు కానుకలు
గోల్డుమెడల్ నెం.1
బనియన్స్ & బ్రీఫ్స్‌తో యింకా టి. షర్ట్స్ కలర్ బనియన్స్ అండర్‌వేర్స్ ధరించండి!
దర్జాగా వుండండి!

Goldmedal
తయారుచేయువారు
గోల్డుమెడల్ నిట్టింగ్ మిల్స్
పి.బా.నెం.417 తిరుపూర్-4

నూతన యవ్వనం పొందండి సంతానవంతులు కండి. చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి.

హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానములేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుతచికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు.
క్యాంపులు: ప్రతి ఆదివారం భీమవరం. షణ్ముఖ లాడ్జి నందు ఉ॥ 9 గం॥ నుండి సా॥ 6-30 గం॥ వరకు ప్రతినెల 1. మరియు 16. తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సర లో మధ్యాహ్నం 12 గం॥ నుండి రాత్రి 9 గం॥ వరకు
డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేద బిషక్, సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ-521 301
ఫోన్స్: 522 అండ్ 540

లైఫ్‌బాయ్
ఎక్కడో
ఆరోగ్యం అక్కడ
లైఫ్‌బాయ్‌తో స్నానం చేస్తే పరిశుభ్రంగా ఉంటారు మీరు. ఆరోగ్యమైన తాజాదనపు అనుభూతి పొందుతారు. లైఫ్‌బాయ్‌తో, జీవితం ఆరోగ్యప్రదం. గుర్తుంచుకోండి...
లైఫ్‌బాయ్
మురికిలోగల క్రిములను
కడిగివేస్తుంది
LIFEBUOY
for health
LIFEBUOY SOAP
LINTAS-L.75-2317 TL
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

ఉంది. ఈ పిల్లకికూడా చదువుకోవాలని ఆశ! బడికి పోయి, పోక ఒట్లానే ఏడో క్లాసు పాసయింది. టవున్‌కి పోయి చదువుతా నంటుంది. ఇంట్లో ఒప్పుకోరు. డబ్బు లేదంటారు. మొగ పిల్లల్నే పంపరు. ఆడపిల్ల ల్నసలు పంపరు. ఇక్కడందరి లాగే, ఇదీ నన్ను "అన్నా" అని పిలుస్తాది. చాలా చురుకు! నేను సముద్రంలో డైవ్ చేస్తావుంటే చూసి తనూ నేర్చుకుంటానంది. డైవింగ్ ఎక్విప్‌మెంట్ కొనిచ్చి, నెమ్మది నెమ్మదిగా డైవింగ్ నేర్పించాను. అయిదడుగుల లోతుకి మునగటంతో ప్రారంభించి, అయిదయిదు అడుగుల చొప్పున పెంచుకుంటూ లోతుకు పోయినప్పుడల్లా ఎలా డైవ్ చేయాలో నేర్పించాను. లోతుకి వెళుతున్న కొద్దీ, వూపిరి తిత్తుల మీది వత్తిడిలో ఎలాంటి మార్పులొస్తాయో, వాటికి ఎలా తట్టుకోవాలో వివరించాను. నీళ్ళలో ఉండగా, ఎలాంటి పరిస్థితుల్లోనయినా బెంబేలెత్తి పోకుండా నిబ్బరంగా ఉండటం అలవాటు చేశాను. పాపం! దాని కెప్పుడూ టవున్ కెళ్ళి చదువుకోవాలని ఆశ! ఒకసారి సముద్రంలో రాతిబండ కింది భాగంలో ముత్యపు చిప్పలు కనిపించాయి. కత్తితో విడదీసి వాటిలో ఉన్న మేలిమి ముత్యం దాని కిచ్చాను. వాళ్ళయ్య ఆ ముత్యం అమ్మిన డబ్బుతో దీన్ని చదివిస్తాడనుకున్నాను" ఆగాడు భూంగీ.

"ఏం జరిగింది? తండ్రి ఎందుకు చదివించ లేదూ?"

"వాళ్ళయ్య ముసలయ్య. ఆ ముత్యం వూళ్ళో షాహుకారుకి కారు చౌకగా, అమ్మేసి, ఆ డబ్బుతో తప్ప తాగి, పెళ్ళాన్ని చావదన్ని, టవున్‌లో సానికొంప కెళ్ళిపోయాడు!"

చాలాసేపు మాట్లాడలేక పోయాడు భూంగీ! తన వాళ్ళ దురవస్థకి బాధ పడుతున్న అతడిని వోదార్చటానికి మాటలు దొరకలేదు సిద్ధార్థకి.

సూర్యుడు నెమ్మదిగా కిందికి దిగుతున్నాడు. ఎండ వేడి తగ్గింది కానీ, పూర్తిగా చల్లబడ లేదు. సముద్రపు గాలి శరీరానికి సోకుతూంటే, హాయిగా ఉంది.

"భూంగీ!సముద్రంలో ఎక్కడ వల వేస్తే చేపలు ఎక్కువ దొరుకుతాయో నీకెలా తెలుసు!"

"ఒప్పుడు భూమి మీదనే ఉండే పర్వతాలు, కొన్ని వేల, కోట్ల సంవత్సరాల కాల గమనంలో సముద్రంలోకి చేరిపోతాయి. అవి సముద్రపు అట్టడుగు నుండి కొన్ని వేల అడుగుల ఎత్తుగా, సముద్ర మట్టానికి యాభై అరవై అడుగుల దిగువగా ఉంటాయి. సముద్రపు లోతులలో ఉత్పత్తి అయే కరంట్స్ కారణంగా అట్టడుగున ఉన్న సముద్ర జలాలు ఈ కొండలను ఢీకొంటూ వాటి మీదుగా ప్రవహిస్తాయి. అందువల్ల ఈ కొండల మీద కంటికి కనపడని సూక్ష్మ జీవులెన్నో చోటు చేసుకుంటాయి. కొన్నిరకాలయిన వృక్ష సంతతులు పెరుగుతాయి. ఇవి చిన్న చేపలకు ఆహారం. చిన్న చేపలు పెద్ద చేపలకు ఆహారం. ఇలా అన్ని రకాల చేపలూ, ఇంకా అనేక నీటి జంతువులు, సీమేంట్ చుట్టూ చేరి ఉంటాయి. అక్కడ వలవేస్తే బాగా చేపలు పడతాయి ..."

ఈ సారి భూంగీ మాటల్లో పసలేదు. నేర్చుకున్న మాటలు!

లోలోపల చాలా ఆశ్చర్యపోయాడు సిద్ధార్థ. సముద్రంలో బండ రాతికి దిగువ భాగాన ముత్యపు చిప్పలు దొరికే అవకాశ ముందని తెలియటం, వాటిని ఇష్టం వచ్చినట్లు పగలకొట్టకుండా ఒక పద్ధతి ప్రకారం కత్తితో కోయాలని గ్రహించటం, సీమేంట్ (సముద్రంలో ఉండే పర్వతం) చుట్టూ చేపలు ఉంటాయని తెలుసుకోవడమేకాక, అలా ఎందుకు ఉంటాయో కూడా తెలియటం ఇవన్నీ ఒక మామూలు బెస్తవాడికి తెలిసే విషయాలు కావు. పరిశోధనా దృష్టితో పరిశీలించే వాళ్ళు మాత్రమే ఇంత వివరంగా తెలుసుకుంటారు.

పైకి ఏమీ మాట్లాడలేదు సిద్ధార్థ. భూంగీని తనతో సమానుడన్నట్లు చూసినప్పుడే, అతడి విశ్వాసం పొందగలనని గ్రహించాడు. అసలే అవమానంతో రగులుతోన్న అతడి మనసు తను ఆశ్చర్యం ప్రకటిస్తే మరింత రెచ్చిపోతుంది.

జాలరుల్లో ఎవరో భూంగీని పిలిస్తే అతడు వెళ్ళిపోయాడు. ఇప్పటికీ అతడు వాళ్ళలో ఒకడు లాగే వాళ్ళతో కలిసి మెలసి ఉంటాడు.

వలలో చేపలు ఎక్కువ పడ్డప్పుడు కూడా ముసలయ్య గంగని ఎందుకు చదివించలేదో, భూంగీ చెప్పకుండానే సిద్ధార్థ గ్రహించగలిగాడు. మామూలే! మొదటిదీ, ప్రధానమైనదీ—ఆడపిల్లని చదివించే ఉద్దేశమే లేదు ఆ కుటుంబానికి. రెండోది, చేపలు బాగా పడ్డా రావలసినంత డబ్బు రాలేదు. చేపలు గుత్తగా కొనే దళారుల దగ్గిర జాలరులలో చాలా మంది ముందుగానే అప్పుపడి ఉంటారు. ఈ అప్పులకి కారణాలు అంతులేనన్ని. అది ఆసరాగా దళారులు జాలరులను

Mechanix-PI-3/83/222 Tel A

పెద్ద బోర్న్‌విటా
Cadbury's
Bournvita
Bournvita
Bournvita
FREE! One Bournvita mug inside
The Tastier Food Drink
ఇప్పుడు 1 కిలో బోర్న్‌విటా డబ్బా ప్రవేశపెడ్తున్నాం!
ఇప్పుడు మీ ప్రియమైన బోర్న్‌విటా 1 కిలో డబ్బాలో దొరుకుతోంది.
ధర కూడా రెండు 500 గ్రా. డబ్బాలకంటే తక్కువలో!
ప్రవేశ కానుకగా, మీకు ఒక అందమైన బోర్న్‌విటా మగ్ డబ్బాలోపల—ఉచితంగా! ఈ మగ్ కానుక. ప్రత్యేకంగా గుర్తించబడిన 1 కిలో డబ్బాలతోనే దొరుకుతుంది.
త్వరపడండి! సరుకు పరిమితంగా ఉంది!
Bournvita
ఉచితం
ప్రవేశ కానుక*
ఒక బోర్న్‌విటా మగ్
1 కిలో డబ్బా లోపల.
క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా
దీన్లోని మంచిదనం పెరుగుతుంది మీపైనిక.
*తమిళనాడు, కేరళ, కర్నాటక, మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోనూ, బొంబాయి, పూనా నగరాలలోనూ మాత్రమే దొరుకుతుంది.
OBM-1572 TEL

"ఏమిటిదంతా? ఈ అమ్మాయికి ముత్యం నేనే ఇచ్చాను. ఆ మాట చెప్పరాదా, పాపా! ఈ గోలంతా దేనికి" అన్నాడు.

ఒక్కక్షణం తెల్లబోయి సిద్దార్ధ వంక చూసిన ఆ అమ్మాయితలూపింది అవునన్నట్లు. తెలివిగల దానిలాగే ఉంది. సిద్దార్థ సూచన అర్ధం చేసుకుంది.

"నాకు మీ పేరు తెలవదు?" అంది.

అయ్యన్న కిది ఏమాత్రం నచ్చలేదు.

"పేరు తెలవక పోతే మాత్రం, ఒక బాబుగా రిచ్చారని చెప్పొచ్చుగదా!" అంటూ వాదనకి దిగాడు.

"నేను డైవింగ్ సూట్‌లో ఉన్నాను. నీళ్ళలోంచి అందించాను. గుర్తు పట్టలేకపోవచ్చు. నా పరిశోధనల కోసం నీళ్ళలో తిరుగుతున్నప్పుడు చేపలు ఎక్కడ గుంపులుగా ఉన్నాయో చూసేవాడిని. ఒకసారి ఈ అమ్మాయికి చెప్పాను. దానికి ఇంత రాద్ధాంతం చేస్తున్నారా? ఈ అమ్మాయికి మంత్రాలూ రావు. తంత్రాలూ తెలీవు."

సిద్దార్థ తండ్రి జయరామారావు ఆ చుట్టు పక్కల గ్రామాలలో అందరికీ తెలుసు. అందరూ అతడిని గౌరవించే వారు. సిద్దార్థతో ఇంకా అందరికీ పరిచయం లేదు కాని, జయరామారావు కొడుకనే మన్నన ఉంచి అతడి మాటలు కాదనలేక పోయారు. కాదనటానికి ఆస్కారమూ లేదు.

అయ్యన్న మాత్రం అప్పటికీ లొంగలేదు.

"మరి. దెయ్యపు చేపని కొమ్ము అద్దుకుని లొంగ దీసుకోవటం ఏంటి? మహామహా కొమ్ములు దిరిగిన మొగాళ్ళే చెయ్యలేరు ఆ పని."

ఆ మాటలు వింటూ గట్టిగా నవ్వాడు సిద్దార్థ.

"ఎందుకట్టా నవ్వుతావ్?"

"లేకపోతే ఏమిటి? చిన్న పిల్ల తెలిసీ తెలీక ఏవేవో కథ అల్లి చెప్పుతూ ఉంటే నవ్వుకోవలసింది పోయి, నిజమని నమ్ముతారా?"

ఎంత ప్రమాదకరమైన చేపనైనా కొన్ని ప్రత్యేక పద్ధతుల్లో మాలిమి చేసుకోవచ్చునని వీళ్ళకి చెప్పి ప్రయోజనం లేదు. సముద్ర పరిశోధనలో ప్రాథమిక దశ డైవింగ్‌కూడా వీళ్ళలో ఎవరికీ రాదు.

అందరి కళ్ళూ గంగ వైపు తిరిగాయి. ఏదో తప్పు చేసిన దానిలా తల బాగా కిందికి దించుకుంది గంగ. కుల పెద్దకి సిద్దార్థ మాటలు నచ్చాయి. అతడు సాధారణంగా ఏదో ఒక విధంగా సమస్య పరిష్కరించాలని చూస్తాడు కాని, తగవు పెంచాలని చూడడు. చూస్తూ చూస్తూ పెళ్ళి కావలసిన ఒక ఆడపిల్లని మంత్రగత్తెగా నిర్ధారించి తరిమెయ్యటమూ అతని కిష్టం లేదు. సాధారణంగా తమ విషయాల్లో కల్పించుకోని పెద్దింటి బిడ్డ సిద్దార్థ స్వయంగా వచ్చి చెబుతూంటే అనుమానించ వలసింది ఏముందీ?

"మరెప్పుడూ ఇసుమంటి పిచ్చి పిచ్చి కథ లల్లమోక!" అని గంగని మందలించి పంచాయితీ చాలించాడు కుల పెద్ద. గంగ తల్లి ముందు కొచ్చి గంగని గట్టిగా కౌగిలించుకుని, కన్నీళ్ళతో సిద్దార్థకి చేతులెత్తి దండం పెట్టింది. అంతలోనే గంగ నెత్తిమీద మొట్టి "మరోపాలి మొగుర యుడల్లే సముద్రం కేసెళ్ళు నీ చర్మం వలిసేత్తా!" అని అక్కడికి కొన్ని గజాల దూరంలోనే ఉన్న గ్రామంలోకి లాక్కుపోయింది.

అక్కడి ప్రతి ఒక్కరికీ తమకీ ఒక ముత్యం ఇయ్యమని సిద్దార్థని అడగాలని ఉంది. చేపలు ఎక్కడ వల వేస్తే ఎక్కువ దొరుకుతాయో చెప్పమని అడగాలని ఉంది. కానీ, అతడి గాంభీర్యం ముందు నిలబడి నోరు మెదపలేక పోయారు. వాళ్ళ మనసులు అర్థమయ్యాయి సిద్దార్థకి. ఇంకా అక్కడే ఉంటే, వాళ్ళతో ఏం మాట్లాడవలసి వస్తుందో అని వాళ్ళ మధ్య నుంచి వచ్చేశాడు. కాపురాయి మీద నిలబడి సముద్రంలోకి చూస్తూ ఆలోచిస్తూ ఉండగా, భూంగీ వచ్చి షేక్‌హాండ్ ఇచ్చి — "థాంక్యూ సిద్దూ! సమయానికి పిలిచి నట్టొచ్చి గంగని బయటడేశావు" అన్నాడు.

ఎంత కష్టపడి సరిగ్గా మాట్లాడాలని ప్రయత్నించినా భూంగీ మాటల్లో ఉండుండి ఏస వినిపిస్తూనే ఉంటుంది.

సగం వరకూ నీళ్ళలో మునిగి ఉన్న కాపురాయిమీద ఇద్దరూ కూచున్నారు. ఒకప్పుడు ఆ రాతి మీద కూచుని చేపలు పట్టేవారట.

"అసలేం జరిగింది భూంగీ?" అడిగాడు సిద్దార్థ.

"ఇప్పుడిప్పుడు మా వోళ్ళలో చిన్నోళ్ళకి చదువుకోవాలని ఆశ కలుగుతా

276 F-242 TEL

మీకోసం ఒక మంచి పెన్ను నేస్తం

రావ్‌లాన్

జాటర్ రీఫిల్ గల బాల్ పెన్.

రావ్‌లాన్.
దీని జాటర్ రీఫిల్ దిగుమతి చేసుకోబడిన స్విస్ టంగ్‌స్టన్ కార్‌బైడ్ టిప్ కల్గినది. గీతలు, గీరలు లేకుండా సాఫీగా, మెత్తగా వ్రాస్తుంది.

రావ్‌లాన్.
దీనిలోని ప్రత్యేకమైన సిరా సమానంగా ప్రవహిస్తుంది. ముద్ద–మరక లేకుండా కనీసపక్షం 8 కిలోమీటర్లు ఆగకుండా వ్రాయగలదు.

ఒక ఆర్. ఎస్. మాత్రే ఉత్పాదన.

మార్కెట్టు చేయువారు:
మ్యాగ్ ఎంటర్‌ప్రైజెస్,
105, ఎ–3 ధనరాజ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్,
సన్‌మిల్ లేన్, లోవర్ పరేల్, బొంబాయి 400 013.
టెలి: 393614, 890760, 896544, 896907.

Mechanix PP-6/83/317 Tel

హారం మీది మమకారం కాదు. మమతని గుర్తించి గౌరవించే ఔదార్యం.

"ఎంతో బాగుంది. ఇలాంటి ముత్యాలు బయట మార్కెట్‌లో సాధారణంగా దొరకవు. కృత్రిమంగా తయారు చేసిన గుండ్రని ముత్యాలకంటె సహజంగా ఉన్న చిన్న చిన్న నొక్కులతో ఉన్న ఈ ముత్యాలే నాకు అందంగా ఉన్నాయి."

చక్కని కంచి పట్టు చీర, దానికి తగిన రవిక బట్టతో సిద్ధార్థ కిచ్చి "ఇది నా బహుమతిగా నీ స్నేహితురాలి కియ్యి, సిద్ధూ! ఆ అమ్మాయిని త్వరలో నాకు చూపించు!" అని నవ్వింది.

పెళ్ళికి భూంగీ వచ్చాడు. ఒక్క సిద్ధార్థ తప్ప మిగిలిన పెద్ద లెవరూ అతడితో గౌరవాదరాలతో మాట్లాడలేదు. తనుతెచ్చిన రవ్వలఉంగరం త్రిమూర్తికీ, నడుం వరకూ చేపగా ఉండి, పై భాగంలో అందమైన స్త్రీగా ఉన్న చందనపు విగ్రహం విరజకీ ఇచ్చి భోజనానికి ఉండకుండా వెళ్ళిపోయాడు. సిద్ధార్థ ఉండమని అడిగినా మృదువుగా తిరస్కరించాడు. అతడి మనసులో రగులుతున్న అగ్ని సిద్ధార్థకి అర్థమవుతూంది. ఎలా శాంతింప చేయాలో అర్థం కావటం లేదు. అవమానం భరించలేక తెలిసి తెలిసి దుష్ట శక్తుల్ని ఆశ్రయించిన కర్ణుడిలా తోస్తున్నాడు అతడు.

భూంగీ బహూకరించిన విగ్రహం చూశాక, భూంగీకి కూడా మచ్చి తెలుసుననే అభిప్రాయం బలపడింది సిద్ధార్థ మనసులో! మచ్చి కోరినట్లు పుడిమడకకి వెళ్ళవలసిన అవసరం గుర్తొచ్చింది. పెళ్ళి తతంగం పూర్తయి విరజా, త్రిమూర్తులు ఫ్లైట్‌లో కాశ్మీర్‌కి హనీమూన్‌కి వెళ్ళగానే, తను పుడిమడకకి బయలుదేరాడు.

అక్కడ అప్పుడే భూంగీ ఉన్నాడు. కుల పెద్దల ముందు పంచాయతీ జరుగుతోంది. అందరి మధ్యా పదిహేనేళ్ళ అమ్మాయి పరికిణీ, వోణీతో కొంత నాగరకంగా కనబడుతున్నది. బితుకుబితుకుమంటూ కూర్చుని ఉంది. ఆ అమ్మాయిని చూసి బెస్తవాళ్ళ పిల్ల అనుకోలేకపోయాడు సిద్ధార్థ. ముందు ముందు యువతరమంతా ఇలా మారిపోతే ఎంత బాగుండును అని కూడా అనిపించింది. అతడి మనసులో తలెత్తిన ఆశాంకురానికి విచ్ఛేదనలాగా సాగుతోంది పంచాయతీ విచారణ. తన తండ్రి కాలం నుంచి కొందరు కృషి చేస్తున్నా ఈ వర్గాలు ఎందుకు పైకి రావడంలేదో, రాలేకపోతున్నాయో వ్యాఖ్యానిస్తున్నట్లుగా ఉంది ఆవిచారణ.

పుడిమడక, ఇంకా చుట్టుపక్కల కొన్ని పల్లెలూ, వీటికన్నింటికీ సంబంధించి అనకాపల్లిలో స్టేట్యూటరీ పంచాయతీ ఉంది. కానీ, బెస్తవాళ్ళెవరూ తమ తగవుల విచారణకు ఆ పంచాయతీకి వెళ్ళరు. తమ కుల పంచాయతీనే నమ్ముకుంటారు. బెస్తవాళ్ళలో అనేక కులా లున్నాయి. జాలరులు, వొడబలిజలు, పల్లీలు,..ఇలా ఏవేవో భేదాలు! ఏ కులానికి ఆ కులానికే ఒక పంచాయతీ! సాధారణంగా అందరూ కుల పెద్దల నిర్ణయానికి కట్టుబడి ఉంటారు.

గంగని మంత్రగత్తెగా ఆరోపించిన వాడు అయ్యన్న.

"మనిళ్ళల్లో ఆడోళ్ళెవరైనా ఎప్పుడేనా సముద్రంలోకి పొయ్యారా? ఇది సముద్రంలో ఈదులాడతది! భూంగీ ఎయ్యో కొనిచ్చాడు. అయ్యేసుకుని సముద్రం లోపలికి పోతది! మొన్నామద్దె అళ్ళయ్యకి ముత్తెం తెచ్చిచ్చింది. అళ్ళయ్యకీ సేప లెక్కడ బాగా దొరుకుతయ్యో చెప్పి ఆడ వలెయ్య మంటది. ఇయ్యన్నీ పోనీ! దెయ్యంచేపని సూశాననీ, దాని కొమ్ము లట్టుకుని దానికి చిన్న చేపముక్కలు తినిపిస్తే ఉంటే అదేం సెయ్యదనీ, దాని మీద ఎక్కి కూచున్నాననీ సెప్తా ఉంది! దెయ్యం సేప కెదురయినోడు పేనాలతో బయట పడ్డోడు మనోళ్ళలో ఎవురయినా ఉన్నారా? దీనికి మంతరా లొచ్చు! దీన్ని వూళ్ళోంచితన్నితగిలెయ్యాల్సిందే!" కసిగా, ఉక్రోషంగా అంటున్నాడు. అతడి మాటల్లో ఈర్ష్య స్పష్టంగా తెలుస్తోంది.

గంగ తండ్రి ముసలయ్య కోపంగా లేచాడు.

"నా కూతురుమంతరగత్తె కాదు. దానికి దేవత అగపడి అన్నీసెప్తా ఉంది."

"దేవతా, ఎవరా దేవత? గంగా! ఆ దేవతని మా కందరికీ సూపిస్తావా?" కులపెద్ద అడిగాడు. అక్కడి అందరి కళ్ళలోకీ ఆశ ఉరికింది.

ఈ దేవతలకీ, దెయ్యాలకీ మధ్య బెంబేలెత్తిపోతూ "నాకు తెలీదు!" అంది ఏడుపు గొంతుకతో ఆ పిల్ల. ఆ అమ్మాయి మాటలో కూడా సంస్కారం కనిపిస్తోంది కొంత.

"తెలవదం టానికి యీల్లేదు ..." ఇంకా ఏదో చెప్పబోతున్నాడు కుల పెద్ద. అప్పటికే విషయం అర్థం చేసుకున్న సిద్ధార్థ చటుక్కున వాళ్ళ మధ్యకి వచ్చాడు.

నీటిలోని సెగ

సీరియల్

డాక్టర్ సి. ఆనందారామం

(క్రిందటి సంచిక తరువాయి)

చి. సౌ. విరజా విమలను చి. త్రివమూర్తి కిచ్చి...'' శుభలేఖ చూసు కుంటూ నవ్వుకున్నాడు సిద్దార్థ. విమ్మా పుట్టినప్పుడు తండ్రి ఆధునికంగా 'విరజ' అని పేరు పెట్టాలనుకున్నాడు. తల్లి మాత్రం తన తల్లి పేరు 'విమల' అని పెట్టా లనుకుంది. అలా పెడితే ఆవిడ తన నగలు ఆ పాపకు బహూకరిస్తుందని తల్లి ఆశ. అంతేకాక తల్లిని గౌరవించినట్లు ఉంటుంది. తల్లి దండ్రు లిద్దరిలోనూ ఎవరూ తమ పట్టుదలలు వదల లేదు. ఫలితంగా పాప విరజా విమల అయింది. తండ్రి ఎప్పుడూ— ''విరజా!'' అనే పిలిచేవారు. తల్లి మాత్రం ''విమ్మా!'' అనే పిలవ బట్టి ఇంట్లో అందరికీ ''విమ్మ'' అయింది. బయటి వాళ్ళకి విరజ అయింది.

సిద్దార్థ అమ్మమ్మ చిన్నతనంలో అతణ్ణి దగ్గిర కూచోపెట్టుకుని గర్వంగా కథల్లాగ ఈ విషయాలన్నీ చెప్పేది. ఇప్పటికీ ఆడవాళ్ళలో చాలామంది అమ్మా, అమ్మమ్మల స్వభావాల సంకెళ్ళ నుంచి బయట పడలేదనిపిస్తుంది సిద్దార్థకి. మార్పంతా పైపై వేషాల్లో మాత్రమే!

సిద్దార్థ తరపున పెళ్ళి పెద్ద భాగ్యలక్ష్మి . ఆవిడ ముఖంలో ఏ మాత్రం వికాసం లేదు. ఆవిడకి విమ్మా మానస్పుత్రిక. తన చేతుల్తో విమ్మాకి పెళ్ళి చేస్తున్న ఆనందం కంటె, ఏదో ఆవేదన అణుచుకుంటున్న ధోరణి ఎక్కువగా ఉంది. సిద్దార్థకికూడా అంత సమాధానంగా లేదు కానీ, అక్క ముఖంలో కనిపిస్తున్న సంతోషం అతని సందేహాలన్నీ తరిమి కొడుతూంది.

అతడికి కావలిసింది ఆ సంతోషం మాత్రమే.

మల్లి తన కిచ్చిన ముత్యాల హారాన్ని అక్క కిచ్చి— :

''ఇది ఒక స్నేహితురాలి బహుమతి. మేలిమి ముత్యాలు! మెరుగు పెట్టనివి! మెరుగు పెట్టించుకుని తీసుకో!'' అన్నాడు.

ఆ హారం అలాగే వేసుకుంది విమల. అదే ఆమె వ్యక్తిత్వంలో ఆకర్షణ!

జరిగిన కథ

కోస్తా సముద్ర తీరంలో నూనె త్రవ్వకం పనిలో పాల్గొన్న సిద్దార్థకు ఆ సముద్ర గర్భంలో మెర్‌మెయిడ్ (మల్లి) కనిపించి ఆకర్షిస్తుంది ఆ మెర్‌మెయిడ్ కోసం సిద్దార్థ అన్వేషణ చేస్తూండగా చిన్ననాటి మిత్రుడు భూంగీ కనిపించి, మెర్‌మెయిడ్ ధ్యాసను వదిలి పెట్టమని చెబుతాడు. సిద్దార్థ భూంగీ మాటల్ని లెక్క చేయక, మల్లి కోసం అహోరాత్రాలు తిరుగుతూండగా భయత్రాత ఉంపుడుగత్తె రోష్ని కనపడి సిద్దార్థకు పరిచయమై దగ్గరవు తుంది. రోష్నితో మెలగడం సిద్దార్థకు ఇష్టముండదు. సిద్దార్థ అక్క విమల త్రిమూర్తిని ప్రేమించి, పెళ్ళాడతానని చెబుతుంది. రోష్ని తన చేదు జీవితాన్ని తల్చుకుని ఖేద పడుతుంది. స్పెషల్ ఆఫీసర్ సిద్దార్థ ఇచ్చిన ప్లానుని అతని పై అధికారి అయిన ధొరైస్వామి ఆమోదించడానికి ఇష్టపడడు. కాని దొరైస్వామి పై అధికారి అయిన అర్జున్‌సిద్దార్థ ప్లాను పట్ల సుముఖతను కనపరుస్తాడు. పార్‌పోయిజా ద్వారా మల్లి నుంచి సిద్దార్థకు ఉత్తరాలు అందు తూనే ఉన్నాయి. మల్లి ఒక ముత్యాల దండను విమలకు బహుమతిగా ఇవ్వమని సిద్దార్థకు పంపుతుంది. బెస్తపిల్ల గంగను రక్షించమని మల్లి సిద్దార్థను కోరుతుంది. బెస్తవాళ్ళ పట్ల మల్లి ఇంత ఆదరణ, ఆప్యాయతలు ఎందుకు చూపిస్తూ ఉందో సిద్దార్థకు అర్థం కాదు.



నీరజా! కానీ మీ అమ్మ నిన్ను కని చనిపోయిందట. రాహుల్ తల్లి వాణ్ణి కన్నాక మీ నాన్నను వదిలేసింది. ఇదే ముఖ్యకారణం వాడు పిల్లలంటే ఇష్టపడక పోయేందుకు. ఇంకా వాడు చాలా దెబ్బతిన్నాడు జీవితంలో." అలా అని ఆయన నిట్టూర్చారు. గుండె ఒక్కసారి మండినట్లయింది.

"అలా జీవితాలతో ఆటలాడింది ఆయనే, అంకుల్! కావాలనే ఆటలాడి ఎదురు దెబ్బలు తగిలాయంటే ఎవరేం చెయ్యగలరు?" అన్నాను.

ఆయన నవ్వారు. "నువ్వన్నది నిజమే నమ్మా! వాడు అలా పిల్లల్ని ద్వేషించడం మంచి పని అని తల మాసిన వా డెవడూ చెప్పడు. కానీ వాడు దాదాపు పిచ్చివాడిలా బతుకుతున్నాడు, మున్నీ! నువ్వు కాసేపు వాడు నీకు నాన్న అని మరిచిపో! అప్పుడు కొంచెం జాలివేస్తుంది."

'నాకేం వెయ్యదు' అనాలనిపించింది. అసలీ ముసుగులాటంతా ఎందుకో అర్థం కాదు. మేముండగా ఎవరూ లేరని సిచ్చెక్కించుకొని, మమ్మల్ని క్షోభ పెట్టడం ఎందుకు? మేమూ ఆక్రోశిస్తున్నది నాన్న ప్రేమ కావాలనే. ఆయన్ను కావాలంటే ఎంతగానైనా ప్రేమించగలం. మా గో డెవరూ వినరేం?

అదయిపోయింది. అయినా వెళ్ళిన ప్రతిసారీ ఆయన ఇలాంటి మాటలు కొన్నయినా చెప్తారు. వో గంట సేపు అవీ ఇవీ మాట్లాడాక "నే నింక వెళ్తాను" అన్నాను. అప్పుడన్నారు: "నువ్వూ స్టేట్స్ వెళ్ళిపోతావా రాహుల్‌తో" అని. లేదన్నాను.

ఆ తర్వాత డైరెక్ట్ 'బస్‌లో సాల్వాకు వచ్చేశాను. గేట్ తెరచి లోపలికి వెళ్తుంటే ఇల్లంతా ప్రశాంతంగా ఉన్నట్లు అనిపించింది. కొంచెం ఆశ్చర్యపోయాను. కక్కీ లోపల గదులన్నీ కడిగిస్తోంది పని వాళ్ళతో. అందుకు కాదు ఆశ్చర్యం. చెప్పిన తేదీకంటే ఒక రోజు ముందే వచ్చేశానని అప్పటికి గానీ గుర్తు రాలేదు. చూసినవెంటనే నన్ను చుట్టేసి ఏడుస్తుం దనుకున్నాను. అలాంటి దేమీ జరగలేదు. ఎందుకో రాహుల్ గుర్తొచ్చాడు.

సూట్‌కేస్ అందుకుంటూ "మళ్ళీ ఎప్పుడు కాలేజీ తెరవడం?" అంది. ఎప్పుడూ అడగని ఆవిడ ఈ సారి అలా అడిగితే నవ్వొచ్చింది. "ఎప్పుడు తెరిచినా నేను వెళ్ళను కక్కీ! ఇంటి దగ్గరే ఉండి ఫైనల్ ఇయర్ పూర్తి చేయా లనుకుంటున్నాను" అన్నాను.

"చాలా మంచిపని చేశావ్! వో బోడి డిగ్రీకోసం అంత చావా?" అంది.

ప్రక్కరోజు టీ తాగుతూ ఆలోచిస్తున్నాను— ధావన్‌జీ ప్రసక్తి తెస్తుందేమో ఏం మాట్లాడాలా అని. అప్పుడంది కక్కీ "పింకీ (రాహుల్) కి ఈ సంవత్సరంతో అయిపోయినట్లేగా చదువు" అని.

పెద్దగా నవ్వాను. "గ్రాడ్యుయేట్ వయి ఉండి చదువురాని దాన్లా మాట్లాడతా వేంటమ్మా?" అంటే, తనూ నవ్వేసింది. సాధారణంగా అలా చెయ్యదు కక్కీ. పూర్ణో వాళ్ళనో, ధావన్‌జీనో ఏడిపించినప్పుడు మాత్రమే నవ్వుతుం దావిడ. మరొకరితో కలిసి నవ్వటం ఆమె విషయంలో అసాధారణమే దాదాపు! కక్కీ మారిపోయింది అనిపించింది.

ఎందుకో ఎగిరి గంతులు వేయాలన్నంత సంతోషం వేసింది. కానీ కక్కీ నన్ను వింతగా చూస్తోంది. మరో నిమిషం తర్వాత మామూలుగా అయి నాతో అంది—

"డాలీ! నువ్వు జీవితంలో ఎవర్నయినా నమ్ము! కానీ మగవాడి జోలికి మాత్రం పోకు. వాడు పుట్టిందే దగా చేసేందుకు. అలా దగా చెయ్యక పోతే వాడు మగాడేకాదు" అలా అనేసి చేతుల్లో దాచుకుంది ముఖాన్ని.

"కక్కీ! ఆయ నలా చేసినందుకు బాధపడుతున్నావా?" అన్నాను. నన్ను దగ్గరికి రమ్మని పిలిచింది. వెళ్ళి ఆమె ప్రక్కనున్న సోఫాలో కూర్చున్నాను. వెంటనే నేల మీదకు జారినా ఒళ్ళో మొహం పెట్టి అంది: "నువ్వుత్త పిచ్చి దానివి, నీరూ! వా డెవడు నన్ను కాదని పోయేందుకు? గొర్రె కసాయి వాణ్ణి నమ్మినట్లు నేనీ మగ పురుషులను నమ్మానేమిటా అనే బాధపడతాను. పప్పా మన కందరికీ కొరతలేకుండా ఇంత ఆస్తి వదిలి వెళ్ళింది ఎందుకు? మీరు సంతోషంగా ఉండాలి. కానీ నేను పాపాత్మురాలనే ..." ఈ మాటలన్నీ అంటుంటే కక్కీ గొంతు వణుకుతోంది. అదంతా ముందు చేసిన తప్పులకు పశ్చాత్తాప పడటమే అయితే, నా వోదార్పు అనవసరం. అయినా ఈమె ఇప్పుడు కొత్తగా మా మీద అభిమానం పెంచుకుని మాకు చేయబోయే దేం లేదు.

"మన పొలం నువ్వు చూసుకోలేకపోతే మక్తాకిచ్చేయి, కక్కీ! దాని మీద వచ్చే ఆదాయం చాలు మనకు" అన్నాను. కానీ ఆవిడ ఒప్పుకోలేదు. ఎంత విశ్వాసమున్నా పరాయివాళ్ళు పరాయివాళ్ళేనట. "మన వాళ్ళు అనుకున్న వాళ్ళు ఏం చేశారు?" అన్నాను చిరాకుగా.

"అదీ నిజమేలే" అంది.

కొంచెం కుదుట పడ్డాక ధావన్‌జీ గురించి చెప్పింది.

"ఆ ఆడది నాలా బేల కాదేవ్! వాడి ముక్కు పిండి నానా విధాలుగా పీడించకుంటే నన్ను నువ్వే పేరుతో పిలిచినా పలుకుతా!" అంది ఆయన కొత్త భార్య గురించి చెబుతూ.

మొత్తానికి ధావన్‌జీ మాత్రం మా ఇంటికి రాకపోకలు ఏమాత్రం తగ్గించలేదు. కక్కీమాత్రం ఆయనతో మాటలు బాగా తగ్గించింది. మరో మార్పు. ఇంతకుముందు హాల్లో ఆవిడ కూర్చునీ, ఆయన నిల్చునీ మాట్లాడుకునే వాళ్ళు. కాగా, ఇప్పుడు వాళ్ళు కక్కీ గదిలోనే నిల్చునో కూర్చునో మాట్లాడుకుంటున్నారు. కొన్నాళ్ళయాక తెలిసింది మా పొలం ఇంకా ఆయనే చూసుకుంటున్నారని. "ఆయన కంత కష్ట మెందుకు? తన సొంత భూమేదో తనను చూసుకోమను. మన పొలాలు మక్తాకు ఇచ్చుకోగలం" అన్నా నొకసారి గట్టిగా.

ఆయన విని వెంటనే నా గదిలో కొచ్చి గత నాలుగు సంవత్సరాలుగా తన మూలంగా పంట దిగుబడి ఎలా ఎదిగి పోయిందో నెమ్మదిగా చెప్పబోయారు. వెంటనే వచ్చింది కక్కీ "ఇదిగో! అది మరీ చిన్నపిల్ల. దాన్తో నీ అడ్డమైన కూతలేమిటి గానీ, నువ్వు ముం దిక్కణ్ణుంచి నడు" అని విదిలించేసింది. చిన్న మొహంతో నా వైపు చూసి వెళ్ళిపోయా రాయన.

సెలవలు సగంలోనే ఉండగానే ఇల్లు బోర్ కొట్టేసింది. ఈ మధ్య కక్కీ పొలానికి వెళ్తోంది. నేనూ రాబోతే వద్దని రభస. "చదువుకునే పిల్లవు ఏ పుస్తకాలైనా చదువుకో. ఈ పొలం గోల నీకు దేనికి?" అనేది నా మాట వినకుండా. కానీ ఆవిడ అంత గట్టిగా పొలం వైపు రావద్దని ఎందుకు చెప్తుందో ఆ తర్వాత అర్థం అయింది. ఒకసారి ఇద్దరు కూలీలు మాట్లాడుకుంటుంటే విన్నాను "ధావన్‌జీ లాంటివాడే అగర్‌వాల్. మరో గుప్తానైనా వేరుగా చూసే చిన్న మనసు కాదావిడది." సీరియస్‌గా ఈ మాటలు అని వాళ్ళు గట్టిగా నవ్వుకున్నారు. "ఈవిడ చచ్చేవరకు మారదు" అనుకున్నాను.

(ముగింపు వచ్చేవారం)

లెవరూ లేరు. అమ్మెవరో—అసలు అమ్మ లెంతమందో తెలీదు కనక వాళ్ళ చుట్టాల గొడవేలేదు. కక్కీ మాత్రమే ఒంటరితనం భరించలేక అప్పుడప్పుడూ పార్టీలు ఇస్తూ ఉంటుంది. వాటికి ఆవిడ ఫ్రెండ్సు, వూళ్ళో పెద్ద మనుషులు మాత్రమే వస్తారు. సంవత్సరాని కొకసారి నా పుట్టిన రోజంటూ చేస్తుంది. నేనా వూళ్ళో ఉండనక్కర లేదు. ఫంక్షన్ జరిగిపోతుంది. మరో వారానికి వాసన కొడుతూ కేక్‌పార్సిల్ నా కందుతుంది. ఈవిషయంలో నా కంటే దవుర్భాగ్యుడు రాహుల్. వాడి కిలాంటివేవీ జరగవు. ఆ వూర్లో మాది ఉన్నత వర్గానికి చెందిన కుటుంబం అనే చెప్పాలి. పంజాబ్ చాలా సంపన్నమైన రాష్ట్రం. మా లాంటి ఉన్నత వర్గానికి కొదవ లేదు ఆ వూళ్ళో. అయినా మా గుర్తింపు మా కుంది. ముఖ్యంగా, నేనూ, రాహుల్ ఆ కుటుంబంలోని వింత సభ్యుల్లో ఒక భాగం కనక. ఘరానా ఇండ్లలో జరిగే చాలా పనులు పెద్దవాళ్ళకు వింతగా ఉండవు. కాని కక్కీ అంటుండే మృతకజనం మాత్రం వీళ్ళను నీతిలేని మనుషులు అంటుంటారు. ఆవిడ కదే కడుపు మంట.

"నే నెవరితో ఉంటేనేం? పిల్లల బాధ్యత మరిచి పోయానా?" అంటుంది. ఎవరి నన్న మాటకైనా ఆవిడే భుజాలు తడుముకోవటంలో మరి కాస్త అలుసుగా అంటూ రామెను. అందుకే ఆ వూర్లో నే నొచ్చానని ఎవరైనా పలకరించేందుకు వచ్చినా— "ఇప్పుడు నీరజ ఖాళీగా లేదని చెప్పు" అని ప వాళ్ళతో చెప్పి పంపేస్తుంది. కానీ బాగా ఆలోచిస్తే ఆవిడ కోపానికి వెనక అక్కసు లాంటి దుందేమో ననిపిస్తుంది. ఎందుకంటే తన పేరుమీద లక్షల ఆస్తి ఉన్నా, ఆర్థికంగా తను అంత స్వతంత్రురాలైనా ధావన్‌జీ (మామాజీ) ని కట్టి పట్టేసుకోలేక పోయిం దావిడ. ఆయన ఆవిడ నెదిరించి మాట్లాడ కున్నా చేసేవేవో సద్దు లేకుండా వెనక చేసేస్తుం టాడు. ఇదంతా ఆమెకు తెలిసినా ఏమీ చేయలేదు. మహా అయితే మరో ముగ్గురిని తన ఇంటికి రమ్మన గలదు. ఇంత చేసినా ధావన్‌జీ పెద్దగా ఉలిక్కి పడరు.

అలాంటప్పుడే "వీడేం మగాడు!" అంటుంది కక్కీ.

"ఆయన కులందాన్ని కాదనేలే ఆయనకు నేనంటే చిన్నచూపు. ఆయన అసలు పేరు ఎవరికైనా తెలిసి చచ్చిందటే! ఆయన కులంపేరు అందరికీఅంత పరిచయం మరి. మనమేం చేస్తాం?" ఇదంతా కోపం వెళ్ళగ్రక్కటం. అసలు ధావన్ జీకి ఇవన్నీ తిట్లకింద లెక్కలోకి రావు. ఆవిడచేత తన్నులు తింటే గానీ ఆయనకు ఆనదు.

ఈ మాటలు కూడా అంటుంది కక్కీ "ఆరడు గులభారీ శాల్తీ. అయినా ఏం ప్రయోజనం? ఉత్సవ విగ్రహంలా కదలిక అంటూ ఉంటుందా?"

అవి కూడా ఆయన చెవిదాకా వెళ్ళవు.

"బాబాజీ ఎంతెత్తు విగ్రహమో, అంతే ఎత్తు విగ్రహం!" అని ఒకసారి మా పాలవాడు ధావన్‌జీని మైమరచి చూస్తూ, కాసేపు కక్కీ సంగతి మరిచి పోతే వాడి చేతిలో చెంబునే లాక్కుని కొట్టింది. అయినా ఇలాంటి కాంప్లిమెంట్సుకూ మామాజీ



చెదరరు.

ఏ రకంగానూ బయట పడకున్నా ఆయనకూ కక్కీ అంటే మొహం మొత్తిందని ఈ మధ్యే నా కర్థమైంది. ఆ విషయం కక్కీ గగ్గోలుపెడుతూ రాశాక, ఆయన తొందరలోనే వాళ్ళ కులం అమ్మా యిని పెళ్ళి చేసుకో బోతున్నారనీ, ఆ తర్వాత మా పొలాలు మా ఖర్మకే వదిలేస్తారనీ తెలిసింది. పంజాబ్ లోని అతి పేదకుటుంబంలో ఒక అమ్మాయి పెళ్ళి అదే స్థాయికి చెందిన అబ్బాయితో జరగాలంటే కనీసం పదివేలు ఖర్చవుతుంది. అలాంటిది ముప్పై ఎకరాలున్న శాల్తీ, ఎంత యాభైకి దగ్గర ఉన్న వాడైనా, పైసా ఖర్చు కూడా వద్దంటూ తమ కూతుర్ని చేసుకుంటామంటే ఎవరు ముందుకురారు?. ఇంకా ధావన్‌జీ కొంత నీతిగానే ఉన్నారనవచ్చు. మరీ పదిహేను నిండిన అమ్మాయి కావాలనక ముప్పై నిండిన అమ్మాయినే సెలెక్టు చేసుకున్నారు.

కక్కీ నెందు కసలు ఓదార్చాలో తెలియలేదు అలాగని ఏ కారణం లేకుండానే గంటల తరబడి ఏడవ గలిగే ఆవిడకు, ఇది జరిగాక నేను ఏం చేస్తే ఓదార్పు కలుగుతుందో ఇప్పట్నించే ఆలోచించకపోతే లాభం లేదు. ప్రస్తుతం నేను ఆలోచిస్తున్నదదే! రాహుల్‌కు ఈ సంవత్సరంతో పదో తరగతి అయి పోతుంది. వాడిని ఫారిన్‌లో పై చదువు చదివించాలని మా నాన్న కోరిక. అంటే వాడు మరో నెల రోజుల్లో విమానం ఎక్కుతాడు. అడిగితే నన్నూ రమ్మంటా రేమో! కానీ చిన్న జైలునుంచి పెద్ద జైలుకు పోవడం నా కిష్టంలేదు. అదైనా అడగ నప్పుడు దేబిరించుకుని పోకపోతేనేం? ఇక్కడ ఏడుపో, తిట్లో కక్కీ కనీసం పలకరిస్తుంది. అక్క డెవరున్నా రసలు? ఎలాగూ ఇంకొక సంవత్సరం చదువుంది. ఆ తర్వాత ఎంతో ఇష్టమైన కోర్సు చేయాలన్న అభిలాష ఉంది. ఇంతకంటే ఎక్కువ ఆలోచించగల స్థితిలో లేను.

• • • •

ప్రతి సారి కంటే ఈ సారి మరీ మూడీగా ఉన్నా నేమో, నా క్లాస్‌మేట్స్ నా చుట్టూ మూగారు. సునీత అనే అమ్మాయి అడిగింది "ఎందుకు నీరజా, అలా ఉన్నావ్? ఆరోగ్యం బాగాలేదా?' అని. కాదు అన్నాను. మరింకేమిటని అందరూ తరచి తరచి అడిగారు. ఏం చెప్పుకోవాలి వీళ్ళకు? గుండె నీరయేంత వరకూ ఏడావా అనిపించింది. కన్నీళ్ళన్నీ గుండెలో చేరినట్లుంది. అవన్నీ ఇగిరిపోయేవరకు గుండె ఇలాగే బరువుగా ఉంటుందేమో ననిపించింది. సిల్లీగా అని పించిన ఆలోచనకి నవ్వాను. నేను నవ్వానని వాళ్ళూ నవ్వారు. "నా నిక్ నేమ్ నింబస్ అని పెట్టారు కదూ మీరు! కానీ నాకు కన్నీళ్ళు అంత సులభంగా రావు. అందుకే ఎప్పుడూ బరువుగా ఉంటాయి నా ఆలోచనలు" అన్నాను. వాళ్ళలో చాలా మంది ఉలిక్కిపడ్డారు. తర్వాత 'సారీ' చెప్పుకోవాలని ప్రయ త్నించారు. కానీ నేనే వద్దన్నాను.

"నా మూడీనెస్ వలన మీకు కొంత కాలక్షేపం అయి ఉంటే అందుకు నేను నిజంగా సంతోష పడతాను" అన్నాను. అంతే! అంతకుమించి మరేం చెప్పలేదు.

నా బట్టలూ, మిగతా వస్తువులూ, పుస్తకాలూ వాళ్ళే సర్దారు. వాళ్ళెవరూ ఆ రాత్రి నిద్ర పోలేదు. ఏవేవో మాట్లాడుకుంటూనే ఉన్నారు. నేను పక్క కూడా పరుచుకోకుండా అలాగే నేలమీద నిద్ర పోయాను. మరునటి రోజు ఎవరి దారుల్లో వాళ్ళు బయల్దేరాము. నేను తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ వరకు వచ్చి, అక్కడ నుండి జలంధర్‌కు బస్‌లో వెళ్ళాను. నాన్న నెప్పుడూ చూడనినేను, అక్కడ మిలిటరీ హాస్పిటల్‌లో డాక్టరుగా పనిచేస్తున్న నాన్న ఫ్రెండ్‌ను చూడటానికి వెళ్ళాను.

ప్రతి సంవత్సరం అలా వెళ్ళడం అలవాటు. ఆయనకు పిల్లల్లేరు. నేను మూడేళ్ళ పాపగా ఆయన దగ్గర పెరుగుతున్నప్పుడే, నాన్న కోరిక మీద కక్కీ దగ్గరకు చేర్చారట నన్ను. ఈ అంకుల్ ద్వారాకూడా నాన్నకు సంబంధించిన విషయాలు మాకు కొంచెం తెలుస్తుంటాయి. ఆయన ఒకసారెప్పుడో అన్నారు: "నువ్వు మీ డాడీని అసహ్యించుకుంటావని తెలుసు

బుష్ 2-బ్యాండ్ల పోర్టబుల్.

సర్వోత్కృష్టమైన దానిలో కూడా ఎన్నుకోడానికి ఇన్ని మోడల్స్ వుండడం ఎంత గొప్ప!

పాప్యులర్
MTR 432

బెర్ముడా
MTR 632



జనరల్
MTR 777

బ్యారన్ డీలక్స్
MTR 678



బ్యాటన్
MTR 218



బ్యాటన్ డీలక్స్
MTR 818



బుష్



పెద్దదైనా చేసుకున్నాడు? తగ్గట్లే ఆమె దగా చేసింది. ఆరేళ్ళు కలిసి ఉన్నారట. తర్వాత విడాకులు. మరో రెండేళ్ళకు ఆవిడ మరొకర్ని పెళ్ళి చేసుకుని కాన్పులో చచ్చిపోయింది. "అని వెక్కివెక్కి ఏడ్చింది.

'నువ్వెందుకు ఏడుస్తావ్?' అని అడిగితే—"ఆమె చాలా మంచిదట! మీ నాన్న ఆమెను ఇప్పటికీ మరిచి పోలేక పిచ్చి పిచ్చిగా తిరుగుతున్నారు" అని చెప్పింది, "మరి ఆమె దగా చేసిం దన్నావేం?" అంటే. "అదంతే లేవే! అయినా ఫిన్నిష్ లేడీ అయి ఉండి అంతగా ప్రేమించిందంటే ... చాలా గొప్పవిషయం. ఎలా విరిచేశాడో ఆ అమ్మాయి మనసు. మీ నాన్న ఉత్త కర్కోటకుడు" అంది. కక్కీకి అలా క్షణానికొక రకంగా మాట్లాడటం ఎలా అలవాటో, అలాగే నాకూ ఆ రకరకాల మాటల్లోంచి ఒక నచ్చిన నిజాన్ని ఏరుకోవడమూ అలవాటు. అయితే సాధారణంగా ఆమె మాటల్లో నిజాలున్నా, అవి నచ్చేలా ఉండవు. ఇలాంటి మాటల్లోనే ఒక సారి "నువ్వేం చదువు కున్నావ్, కక్కీ?" అని అడిగాను.

"చదువుకోలే దనేలే మా చెల్లిని చేసుకోనన్నాడు మీ నాన్న అప్పట్లో! దాని మొగుడూ, మీ నాన్నా ప్రాణస్నేహితులు. అలాగే పరిచయం ఆయన మా ఇంటికి. మా ఆయన చనిపోయాక పూరికే ఏడుస్తూ కూర్చుంటే, వచ్చి వోదార్పుగా ఏవేవో చెప్పేవాడు. ఆయన పోరు పెడ్తేనే కదా బియ్యేకు కట్టి నలభై య్యవ ఏట డిగ్రీ పుచ్చుకున్నాను." చెప్పింది ఏవేవో గుర్తుకు తెచ్చుకుంటూ!

గుండె ఇష్టమొచ్చినట్లు కొట్టుకుంటూంటే అప్పుడే అడిగాను—"మా అమ్మెవరు? నీకు తెలిసే ఉంటుంది. చెప్పు, కక్కీ" అని. అప్పటికే ఆమె కళ్ళల్లోకి నీళ్ళు వచ్చేశాయి. నన్ను దగ్గరకు లాక్కుంది. "ఏం చెప్పేది? నువ్వెప్పుడూ ఇదే ఆలోచిస్తావు కదు డాలీ! నువ్వు తెలుగు పిల్లవు. మీ నాన్నదీ అదే నేల. వాళ్ళింట్లో చాలా వరకు ఆర్మీకి, నేవీకి అంకిత మయ్యారు కనుక కావాలనే పుట్టిన వూరొదిలేసి ఇలా వచ్చేశారు. కానీ ఆ దేశం అంటే అభిమానం మాత్రం అలా వచ్చేశాక రెండింతలైంది. అందుకే మిమ్మల్ని సౌత్‌లో ఉంచి మీ నాన్న చదివించడం. ఇరవై ఏళ్ళప్పుడే అక్క కూతుర్ని చేసుకున్నానని చెప్పేవాడు. ఆ అమ్మాయి కూతురివే నువ్వు. అని మీ నాన్న తన నోటితో ఎప్పుడూ చెప్పలేదు. మేం అనుకునేవాళ్ళం అలాగ. మీ అమ్మమ్మకూడా ఢిల్లీలోనే ఉంటున్నారు.

అయినా వాళ్ళెందుకో నిన్ను దగ్గరికి తియ్యాలని ఎప్పుడూ అనుకోలేదు. ఇంతకంటే నా కేం తెలీదు! నా మీద నమ్మకం కొద్దీ మీ నాన్న తన పిల్లల్ని నా చేతిలో పెట్టి తన దారి తాను చూసుకున్నాడు. మా మధ్య అసలేం బాంధవ్యం ఉందని? తమ్ముళ్ళు లేని కొరత తీర్చాడు. నా పిల్లలకు నువ్వే దిక్కంటూ నాకు ఒక దిక్కు చూపించాడు." అంతా విన్నాను. పిచ్చి పట్టినట్లు నవ్వాలనిపించింది. అసలు ఈయనే నాకు నాన్న అని మాత్రం గారంటీ ఏమిటి? అదే పైకి అరిచాను. "నాకు మీ రందరంటే అసహ్యం. మా నాన్న ఒక రాక్షసుడు. చాలామంది జీవితాలు నాశనం చేశాడు. నా కెవరూ లేరసలు! ఆయన నాకు నాన్నే కాదు." ఇంకా ఏవేవో ఇలాగే

ఆమె పెద్దగా ఏడ్చేసింది. నాన్న దేవుడు కాకున్నా రాక్షసుడు కాదుట. ఎదురు దెబ్బలు ఆయనకూ చాలా ఉన్నాయట. కానీ కక్కీ ఎందు కలా ఆయనను తిడుతూనే సమర్థిస్తుందో ఎంత ఆలోచించినా అర్థం కాదు.

వూళ్ళో వాళ్ళందరికీ తను మా కోసమే బతుకు తున్నట్లుగా మాట్లాడుతుంది. యాభై ఏళ్ళు దాటినా ముప్పై మించని దానిలా కనిపిస్తుంది. అందుకే ఆమెను నిజంగానే మా అమ్మ చెల్లె లనుకుంటారు. ఇంతే మా మధ్య ఉన్న సంబంధం. నే నింట్లో అడుగు పెట్టినప్పటి నుండి మామ ఎన్ని రకాలుగా దగా చేయబోయిందీ చెబుతుంది. వీలైనన్ని సార్లు ఏడుస్తుంది. తమ దిక్కులేని దైపోయిందని గోల పెడుతుంది. ఇవన్నీ అయాక ఇంకా కసి తీరక పోతే—"నిన్నూ, నీ తమ్ముణ్ణీ నా ఖర్మ కొదిలేసి మీ నాన్న నా కన్యాయం చేశాడు" అని అరిచి కేకలు పెడుతుంది. ఒకటి రెండు సార్లు అది విని తమ్ముడు ఆ తరవాత సెలవులకు రావటం అసలు మానేశాడు. నాకు ఉత్తరం మాత్రం రాశాడు—"ఆ పల్లెటూర్లో ప్రశాంతత ఉన్నా, కక్కీ వలన ఆ ఇంటి పరిసరాల్లో నేను ఉండలేక పోతున్నాను. నీ కిష్టమైతే నువ్వు వెళ్ళిపో! నన్ను గురించి ఏమడిగినా చెప్పకు" అని.

గుండె నెవరో నొక్కి పట్టినట్టైంది అది చదివాక. నిజంగా — ఆవిడ కాదు. మేమూ అనాథలం అనిపించింది. కానీ ఎవరితో చెప్పుకోను? వాడు ఎంత మవునిలా ఉన్నా ఇద్దరు ముగ్గురు మంచి ఫ్రెండ్సు ఉన్నారు. నా కంటే అదృష్టవంతుడు. సెలవు లన్నీ వాళ్ళతోనే గడిపేసేవాడు. వాడికి డబ్బుకు ఏ మాత్రం కొదవలేదు. వేలు ఖర్చు పెట్టినా అడిగే దిక్కు లేదు. కానీ నా పరిస్థితి వేరు. నాన్నకు నా మీ దెందుకో ఏ మాత్రం అభిమానం లేదనిపించేది. అది కక్కీ మాటల వలన తెలిసిందో, లేక మరొకటో నేను చెప్పలేను. కానీ, అలాంటి నాన్న డబ్బు చదువుకు ఖర్చు పెట్టుకుంటుంటేనే ఎలాగో ఉండేది. అందుకే నా కంటూ బాంక్ ఖాతాలో అయిదు రూపాయలు కూడా ఉంచుకోలేదు.

మా డబ్బుతో బతుకుతూ మా మీద అజ మాయిషీ చలాయిస్తున్నా కక్కీకి మేమంటే అయిష్టం ఎందుకో నా కర్థమవదు. నాన్నంటే ఆ వూళ్ళో చాలా మందికి గౌరవం. ఆయన పిల్లలుగా మమ్మల్ని అభిమానిస్తారు. కేవలం అందుకే ఆమె అందరి ముందూ మా మీద తనకున్న ఆప్యాయత ఎంతో వివరంగా కథ లల్లి చెబుతుంటుంది. నిజానికి ఆమె మమ్మల్ని చేరదీసి లాలించిన క్షణం అంటూ లేదు. ఆమె గంటల కొద్దీ నా ముందు కూర్చుని ఏడ్చినా, అలా కార్చేవన్నీ నిజం కన్నీళ్ళే అయినా నా కెందుకో అదంతా కృత్రిమంగా అనిపిస్తుంది. నన్ను, నాన్నను తలుచుకుని వల వల ఏడిచే బదులు మా కింతలో లక్షో వంతు ఆప్యాయత చూపించ కూడదా అనికూడా అనుకుంటూంటాను.

నన్ను తిట్టి అన్నం తినకుండా తను ఏడవటం నన్ను శాపనార్థాలు పెట్టి తనను తాను తిట్టుకోవటం ఇవి అతి సాధారణంగా జరిగే విషయాలు. తనకు నా మీద ప్రేమ లేదని నాకు తెలుసు. తనను గురించి నే నేమనుకుంటానో ఆమెకు తెలుసు. ఇదంతా తెలిసినా "నా నోరు మాత్రమే అందరూ వింటారు, డాలీ! నువ్వు మాత్రం కక్కీకి నే నంటే ప్రేమ లేదనుకోకు. నేను బతికేదే నీ కోసం!" అంటుంది. ఇదంతా ఒక నాటకమైతే, నా కిష్టం లేకున్నా నా పాత్రను నేను పోషించాలి. లేదంటే నాటకం నిజం అవుతుంది. నిజం మరీ చేదుగా ఉంటుంది. అందుకే ఏడవాలని పిస్తున్నప్పుడు నవ్వు, నవ్వు వస్తున్నప్పుడు వెక్కిళ్ళు, కన్నీళ్ళు. ఇంతకు మించి నా జీవితానికి పరమార్థం లేదు.

అయితే ఈ సారి సెలవలకు వెళ్ళడం తరవాత తిరిగి హాస్టల్‌కు రావడం అంటూ జరగకూడదని నా నిర్ణయం. ఈ భావంతో ఇంకా నీరస మొస్తూంది. నాకు గుర్తున్నంత వరకు నాన్న వైపు బంధువు

ఈ పండుగ రోజులలో నిర్దుష్టతలో
నిరుపమాన సౌందర్యాన్ని
అందచేయండి ఆ అందుకొనండి
ALLWYN
WATCHES
Manufactured under licence from
SEIKO
ALLWYN
AUTOMATIC
TUE 17
17 JEWELS
ఆల్విన్ గడియారాలు
కీ ఇచ్చేవి . ఆటోమాటిక్ . క్వార్ట్జ్
ప్రతి గడియారం ఆనందోత్సాహానికి ప్రతీక. సాటి లేని సౌందర్యం. అద్భుతమైన నిర్దుష్టత. విస్తృతమైన విజయశ్రేణి!
ఆల్విన్ కీ ఇచ్చే మరియు ఆటోమాటిక్ గడియారాలు వేగవంతమైన కంపనాలతో విజయం సాధిస్తాయి. అధికమైన నిర్దుష్టతకి గంటకి 21,600 కంపనాలు. నిరాటంకంగా పనిచేయడానికి నిల్వశక్తితో రెండువైపులా వైండింగ్ విధానంతో ఆల్విన్ ఆటోమాటిక్ గడియారాలు అగ్రస్థానంలో వుంటాయి.
ఆల్విన్ క్వార్ట్జ్ రెండు ప్రత్యేకతల వలన విజయం సాధిస్తాయి. లీడ్ ఫ్రేమ్ టెక్నాలజీ మరియు 5-సంవత్సరాలు పనిచేసే బ్యాటరీ.
ఆల్విన్: ఇదివరకెప్పుడూ మీరు ఇంత గొప్పగా పండుగ చేసుకోలేదు.
ఆల్విన్‌తో విజయాన్ని వరించే సమయాన్ని చేపట్టండి
Have a winning time with
ALLWYN
SAA/HAL/3748/TEL

నీలమ్ ప్రపంచం మీ అవసరాలకు తగినంత విస్తారమైనది
వెన్న గిన్నెనుండి మృధువైన పానీయం మరియు ఐస్‌క్రీమ్ సెట్లనుండి 51-పీసుల డిన్నర్ సెట్ వంట గదికి లేదా డైనింగ్ టేబుల్‌కు సరిపడ్డ ప్రత్యేకమైన పాత్రలను నీలమ్ తయారు చేసింది.
జపాన్‌నుండి దిగుమతి చేసుకున్న స్టెయిన్‌లెస్ స్టీల్‌నుండి తయారు చేయబడి నీలమ్ టేబుల్ సామాగ్రి అసామాన్యమైనది.
నీలమ్-100 కంటే ఎక్కువ రకాలలో టేబుల్ సామాగ్రి
అందమైన బహూమతి ప్యాకెట్లలో లభిస్తాయి.
నీలం
స్టెయిన్‌లెస్ స్టీల్ టేబిల్ సామగ్రిలో
క్రొత్తదనాన్ని అన్వేషించేవారు
neelam®
ఆంధ్ర ప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
PH : 221198/34819
మహావీర్ ఎంటర్ ప్రైజెస్, తిలక్ రోడ్, హైద్రాబాద్-1



తప్ప, మిగతా వాళ్ళ లాగా చదువుకు సంబంధించిన ప్లాన్స్ నా దగ్గర ఎక్కువ లేవు. అందుకే ఫైనల్ ఇయర్ ఇంట్లోనే ఉండి చదువుకోవాలని ఒక నిర్ణయం తీసుకున్నాను. ఇదేమిటని అడిగేవాళ్ళు లేనప్పుడు నే నేం చేసినా ఎవరి కాశ్చర్యం, నాకు తప్ప!

ఆంధ్రా నడిబొడ్డు నుండి పంజాబ్‌లో ఒక చిన్న పల్లెటూరికి నేను వెళ్ళి పోతున్నానని వాళ్ళెవరూ వూహించలేరు. నేను చెపితే తెలిసింది కనక ఆశ్చర్య పోతారు. ఆశ్చర్యపోయినా నే నింకెప్పటికీ వాళ్ళ మధ్యకు రాబోవటం లేదు అని మాత్రం అనుకోరు. ఎప్పటికైనా తెలుస్తుంది. అలా తెలిసిన రోజైనా 'ఈ పిల్ల మన కెప్పుడూ మిస్టరీయే!' అనుకుంటారు. బాధ పడరు. క్లాసులో అస్సలు గుర్తింపు లేని ఒక స్టూడెంట్ వెళ్ళిపోతే లెక్చరర్లు కూడా పెద్ద పట్టించు కోరు.

అసలు మనసు గురించి ఇన్ని మాట్లాడే నాకు నే నేమిటో సరిగ్గా తెలియదు. ఎవరికీ చెందనట్లుం టూనే ఎవ్వరికీ నే నే నక్కర్లేదని ఎందుకు విలవిల లాడతాను? నా గురించి, నా మనుషుల గురించి, వాళ్ళు మొదట్లో ఎన్నో అడిగేవాళ్ళు. అవన్నీ చెబుతుంటే నన్నూ వాళ్ళ ఫ్రెండ్‌గా గుర్తించే వాళ్ళేమో! కానీ నా గురించి నాకే తెలియనప్పుడు, వాళ్ళకేమని చెప్పేది?

"మీరు తెలుగు వాళ్ళయితే నువ్వు పంజాబ్‌లో ఎందుకుంటున్నావ్? అని ఒక ప్రశ్న. ఎందుకుంటు న్నానో నాకు తెలిస్తేగా! అయినా, ఉంటున్నాను.

"మీ నాన్న ఫారిన్‌లో ఉంటే నువ్విక్కడ, మీ తమ్ముడు రిషివేలీలో. అదేమిటి?" ఏమిటో తెలీదు. కానీ అదంతే.

"కక్కీ అంటే మీ అమ్మ చెల్లెలా?"

"కాదు."

"మామ అంటే మీ అమ్మకు."

"అస్సలు కాదు!"

"మీ అమ్మ ఫారెనర్ అయితే నువ్వలా ఉండవేం?"

ఇది అన్నిటికంటే పిచ్చి ప్రశ్న. అంటే అర్థం ప్రశ్న పిచ్చిదని కాదు. నాకు పిచ్చెక్కించే ప్రశ్న అని. అసలు ఇవన్నీ ఎవరో న న్నడిగిన ప్రశ్నలు కాదు. ఎవ ర్నడుగాలో తెలీక నేనే వేసుకున్న ప్రశ్నలు.

మమ్మల్ని ఎవరి పంచనో వదిలేసి మా నాన్న అలా దేశా లెందుకు తిరుగుతారో తెలీదు. ఆయన మిలటరీలో ఉన్నప్పుడు మెడికల్ ఆఫీసర్. ఇప్పుడు ప్రైవేట్ ప్రాక్టీస్‌తో పాటూ ఫ్రెండ్స్‌తో ఏదో పార్ట్‌నర్‌షిప్ బిజినెస్. మిలటరీలో ఉన్నప్పుడు ఆయన సర్వీసంతా నార్త్‌లోనే గడిచి పోయింది. తెలుగు నేలమీద మా నాన్నగారి తాతలు పుట్టిన గడ్డ ఏదో నాకే కాదు—ఆయనకూ తెలీదట.

సంవత్సరానికి ఒకసారి నా పేరు మీద డ్రాఫ్టు వస్తూ ఉంటుంది. మూడు లేక నాలుగు వేల డాలర్లకు. నేనే దాన్ని కాష్ చేసుకుని మా ఖర్చులకు వాడి, మిగిలింది అదే బాంక్‌లో వేస్తుంటాను. ఆ బాలెన్స్ కొంత ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా మార్చాను తమ్ముడి పేరు మీద. ఎందుకంటే ఈ డబ్బు నే నెప్పుడైనా అత్యవసరమైతే వాడుకోవచ్చో, లేదో తెలియదు. నేను మా నాన్నను ఫోటోలో తప్ప ముఖాముఖీ చూడలేదు. డబ్బు పంపేటప్పుడు అదే కవర్‌లో ఒక చిన్న నోట్ ఉంటుంది. బ్లెస్సింగ్స్ అందజేస్తూ, బాగా చదువుకొమ్మన్న అభ్యర్థన మాత్రం ఉంటుం దందులో. మా తమ్ముణ్ణి చూస్తే చాలామంది ఫారెనర్ అనుకుంటారు. కనక వాడే మా నాన్నకు అసలైన కొడుకు అనుకుంటాను అప్పుడప్పుడూ. వాడిది మరీ చిత్రమైన మనస్తత్వం. ఎందుకు నవ్వు తాడో, ఎందుకు కోపగించుకోడో వాడిక్కూడా సరిగ్గా తెలియదని నా అభిప్రాయం.

మొత్తానికి మా సంబంధం ఫారెన్ అక్కా తమ్ముళ్ళ మాదిరిగానే ఉంటుంది. అయితే, నాలా కాకుండా వాడు ఒంటరితనాన్ని అలవాటు చేసు కున్నాడు.

మా కక్కీకి వారంలో కనీసం రెండు సార్లయినా తను దిక్కులేనిదాని నని అనిపిస్తుంది. అలా అనిపించి నప్పుడల్లా నన్ను పట్టుకొని వెక్కిళ్ళు పెడుతుంది. "నువ్వేడవ వేమిటి? నన్ను చూస్తే నీకూ జాలి లేదు" అని భోరుమంటే, "నాకు కన్నీళ్ళు తొందరగా రావు" అని చెప్పేదాన్ని.

ఆమెకు తెలుగు బాగానే వచ్చు. కానీ తను పంజాబీ ఆడపడుచునని రోజుకు పాతికసార్లయినా గుర్తు చేస్తుంది. ఆమె ఏం చేసినా బాగుంటుంది నాకు. గొప్ప అందగత్తె అని చెప్పొచ్చు. ఎప్పుడైనా అదే మాటంటే—"ఏం చేసుకోను ఈ అందం! మీ పప్పా మనందర్నీ దిక్కులేని వాళ్ళను చేసి పోతే" అనేది అర్థంలేకుండా. కానీ అక్కడ ఉన్న ఆ పెద్ద ఇల్లు నాన్నదేనని అందరికీ తెలుసు. అలాగే ఎనభై ఎకరాల పొలం కూడా కక్కీ పేరుమీదున్నా, అదీ నాన్నదేనట.

నిజానికి ఈ మామకూ మాకూ ఉన్న బంధుత్వం ఏమిటో నా కెంతమాత్రం తెలీదు. పూర్వం వాళ్ళు నవ్వుకునేదాన్నిబట్టి ఆమే ఆయన్ని ఉంచుకుంది. ఆమెకంటే అయిదేళ్ళు చిన్నవాడు. ఒకే ఇంట్లో భార్యా భర్తల్లా కలిసి ఉంటూ అన్నా చెల్లెళ్ళమని నమ్మించేందుకు అన్నిపాట్లూ పడు తుంటారు. మామాజీ కూడా వెర్రిబాగులవాడేం కాదు. ఈవిడకు "నువ్వు లేకుండా బతకలేను బిమ్లా" అంటూ మాటలు చెప్తూనే వీలైనంత మందితో ప్రేమాయణం నడుపుతాడు.

ఎప్పుడు సెలవులకు ఇంటికి వెళ్ళినా వీళ్ళ ఏడు పులూ, పెడబొబ్బలూ బాగా కాలక్షేపం! సాధార ణంగా ఆవిడే ఆయనను తన్నే వరకూ వెళ్తుంది. ఒకటి రెండు సార్లు తంతానని బెదిరించబోయి బాది వదిలింది. ఏం చేసినా ఆయన అట్టే చలించడు. అలా అభిమానపడితే తన ముప్పై ఎకరాల పొలం ఖర్చూ మా డబ్బుతో సర్దుబాటు చేసుకునే వీలు పోతుందని ఆయనకు బాగా తెలుసు. ఎప్పుడైనా కక్కీ ఇంట్లో లేదనిపిస్తే, గుండె మరిగిపోతున్నట్లు పొలికేకలు పెడ్తాడు, పాలు తీసేవాళ్ళూ లోగిలి వూడ్చేవాళ్ళూ వినేట్లు—"అస లీ ఆడజాతి నీతీ, విశ్వాసం అనేవే లేవండీ! నే నుండగా అంతమందితో ఆవిడకు పొత్తెందుకు? నేను దిక్కులేని వెధవనేగా ఆవిడకు అలుసు! నాలుగుసార్లు బతిమాలుకుంటే అప్పుడెప్పుడో వదిలేసిన నా భార్య న న్నేలుకోదనా? ఏదో ఈవిడను నట్టేట్లో ముంచి పోవడ మెందుకనే కదా నేను మంచిగా పూరుకునేది." ఇంతే! ఈ పాటే వీలైనన్ని సార్లు పాడతాడు ఆమె వినకుండా!

అసలు చావంతా పనివాళ్ళకే. గోడలచాటుకూ, చెట్ల కిందకూ పరుగెడతారు నవ్వు బిగబట్టుకుంటూ. అలా కాట్లాడుకుంటూనే వాళ్ళు కలిసి ఉంటారు.

ఎప్పుడో కక్కీనే చెప్పిం దనుకుంటా—మామాజీ మా నాన్న ఫ్రెండు తమ్ముడని. కానీ, ఈవిడెవరో ఈమె నోటి నుంచి వినడమే తప్ప మా డాడీ మా కెప్పుడూ చెప్పలేదు. 'నువ్వు మా కేమవుతావు, కక్కీ' అంటే, అది చెప్పకుండా—'మీ నాన్న నాకు బెస్ట్ ఫ్రెండ్' అంటుంది. 'నీ కన్నేళ్ళు?' అన్నాను ఒకసారి. 'యాభై మూడు' అని చెప్పింది. 'మరి మా నాన్నకు నలభై తొమ్మిదేగా' అంటే—'నాకంటే చిన్నవాడైనంత మాత్రాన స్నేహం చేయకూడదా? ఏముందని మీ నాన్న ఆ ఎర్రజుట్టావిడ్ని నాలుగేళ్ళు

పెద్దకథ

ఆట

సర్వేపల్లి అపర్ణ



మా పరీక్షలు అయిపోయిన నాలుగవ రోజునే మాకు సెలవు లొచ్చేశాయి. సెలవ లెప్పుడూ వచ్చేవే! ఎప్పటిలాగానే సెలవులతో పాటూ కేరింత లొచ్చాయి.

కేకలూ, అరుపులూ మరీ మామూలు. వాళ్ళ లాగా వేసవి సెలవుల్లో ఏ విహారకేంద్రంలో కలవాలో ముందుగా ప్లాను వేసుకుని, చేతిలో చెయ్యి వేసి ప్రామిస్ చేయించుకునేంత దగ్గరి స్నేహితులు నాకొక్కరూ లేరు. కొంచెం క్లోజు అని చెప్పదగ్గ అమ్మాయి కేరళలో ఉంది. ఫోన్లో పలకరిస్తుంటుంది నెల కోసారి. అయితే సెలవుల్లో వీళ్ళందరూ ఎంత బిజీగా ఉన్నా నన్ను చూసి ఆశ్చర్య పోవడం మాత్రం మరిచిపోరు. నేనూ అంతే! ఎంత నా ఆలోచనల్లో నే నున్నా చుట్టూ ఉన్న ఒకలాంటి చైతన్యం తట్టి పిలుస్తుంది. ఎన్ని సార్లు సెలవు లొచ్చినా అన్నిసార్లూ నా ఆశ్చర్యం,వాళ్ళ సంతోషం. అవెప్పుడూ డైరెక్ట్లీ ప్రపోర్షనల్ అయితే, వాళ్ళలా చలాకీగా గంతులు వేస్తూ నే నేం చెయ్యాలో తెలీదు.

“సెలవుల్లో మీ రేం చేస్తారు?” అన్న ప్రశ్నకు వాళ్ళోసారి నా వైపు వింతగా చూసి వూర్కొనుంటే ప్రశ్నే పాతబడి పోయేది. కానీ నా చుట్టూ గుండ్రంగా కూర్చుని వాళ్ళేం చేస్తారో చెప్పి, నే నేం చెయ్యాలో సలహా ఇచ్చేవారు. ఇప్పుడూ ఇస్తారు. అందుకే నే నేమీ అడగ దలుచుకో లేదు. మనసు తన పాటికి తను ఆశ్చర్యపోతూనే ఉంది. ఇది మాకు సెకండ్ • ఇయర్. మరో యేడాదిపాటు అందరూ కలిసి ఉంటారు కనక, వాళ్ళు మామూలుగానే ఉన్నారు. కానీ నాకు ఇంక చదవాలనిపించటం లేదు. అలాగని డిస్కంటిన్యూ చేసే స్థితిలో లేను. ఆస్తి అనే పదార్థం మా కున్నా, నాకు దాన్ని గురించి తెలిసిన దానికంటే తెలియందే ఎక్కువ. కనక అది న న్నెప్పుడైనా ఆదుకుంటుందన్న భరోసా లేదు.

మనసులో పుట్టి మనసులోనే చచ్చిపోయే మౌనం కూడా ఒకలాంటి భాషేనట. దాన్ని మాటల్లోకి అనువదించి మళ్ళీ నిశ్శబ్దంలో కరిగి పోకుండా కాగితం మీద పెట్టొచ్చు. అలా పెడితే కాగితంకూడా పలుకుతుంది. అలా పలికించే జర్నలిజం అంటే నాకు ఇష్టం. కానీ డిగ్రీఉంటే జర్నలిస్టు అయేందుకు కొంచెం అవకాశం ఎక్కువ. అందుకోసం చదవటం

ఇదిగో! ఒక కొత్త దగ్గు నివారిణి ఒక ప్రత్యేకతతో...

కాఫ్రెమ్-5

మూలికలు చేరిన దగ్గు నివారిణి

సమర్థవంతంగా పనిచేయడమే కాదు ఆ తర్వాత చెడుఫలితాలు ఏవీ వుండవు.

శ్వాస పద్ధతినుంచి అనవసరమైన పదార్థాన్ని బయటకు పంపడానికి రూపొందించబడిన ప్రక్రియేదగ్గడం. అయితే అదే పనిగా దగ్గడం వాంఛనీయంకాదు. అందుకే దగ్గుని అదుపులో వుంచాలి. అన్ని రకాల దగ్గులని అదుపులో పెట్టూ నిశ్చయంగా ఉపశమనం కలగచేసి సమర్థవంతంగా పనిచేసే దగ్గు నివారిణిని వుపయోగిస్తూ, కాని మైకము, నోరు మరియు గొంతుక ఎండిపోవడము, వాంతులు మొదలగు అవాంఛనీయమైన చెడు ఫలితాలు అది కలిగించకూడదు.

కాఫ్రెమ్-5 మూలికలు చేరిన దగ్గు నివారిణి

మూలికలు చేరిన దగ్గు నివారిణి కాఫ్రెమ్-5 ప్రకృతిలో సహజంగా లభించేవాటితో రూపొందించబడింది. స్వచ్ఛమైనది, సున్నితమైనది, చెడు ఫలితాలు ఇవ్వనిది, ఎంతో సమర్థవంతంగా పనిచేసేది. ఇందులో పరీక్షించి ఎంపిక చేసిన 5 మూలికలు చేరి వున్నాయి. అడాతోడవాసిక, ఓసిమమ్ సాంక్టమ్, బెర్బెరిస్ అరిస్టాట, కర్క్యుమా లాంగా మరియు గ్లైసిరిహైజా గ్లాబ్రా— దగ్గుని నివారించడానికి, ఉపశమనం కలుగచేయడానికి ఇవన్నీ వాటి సమర్థతని నిరూపించుకున్నవే.

కాఫ్రెమ్-5 పనిచేసేతీరు —సమర్థవంతంగా దగ్గుని నివారిస్తుంది.



కాఫ్రెమ్-5లో ఎంతో సమర్థవంతమైన 5 మూలికలు వున్నాయి. వాటి వేగవంతమూ, ఉపశమనము కలిగించే చర్య దగ్గుకి కారణమైన సున్నితమైన ప్రదేశాలని వెనువెంటనే ప్రశాంత పరుస్తుంది. గొంతులో మంటలని, స్థానికమైన నొప్పులని తగ్గిస్తుంది. చల్లబరచే చర్యతో ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాక అది శ్వాస మార్గాన్ని వెడల్పుచేసి సులభంగా ఊపిరి పీల్చుకోడానికిగల ప్రతి బంధకాలని తొలగిస్తుంది.

కాఫ్రెమ్-5 ప్రత్యేకత— చెడు ఫలితాలు రాకుండా సమర్థవంతంగా పని చేస్తుంది.

కాఫ్రెమ్-5 ప్రత్యేకమైనది కావడానికి అది స్వచ్ఛంగా మూలికలతో తయారుచేసినది. అందులో మద్యము, మత్తు పదార్థాలు లేకపోవడమూ కారణం. అందుచేత అది పూర్తిగా సురక్షితమైనది. మైకము, నోరు మరియు గొంతుక ఎండిపోవడము, వాంతులు మొదలగు అవాంఛనీయమైన చెడు ఫలితాలకి చోటు ఇవ్వదు.

కాఫ్రెమ్-5 కుటుంబంలో అందరికీ కావలసినది

కాఫ్రెమ్-5 స్వచ్ఛమైన మూలికలతో తయారు చేసినది కావడంతో కుటుంబంలోని చిన్నాపెద్దా ప్రతి ఒక్కరూ దానిని ఆదర్శప్రాయమైన దగ్గు నివారిణిగా భావిస్తున్నారు. అది అన్ని విధాలా సురక్షితమైనది. అందువలన దీనిని చిన్న పిల్లలకీ ఇవ్వవచ్చు.

ఇక దీనితియ్యటి మింట్ సువాసన అంటే పిల్లలు ఎంతో ఇష్టపడతారు.



కాఫ్రెమ్-5 శ్రేష్ఠమైన వస్తువులకి పేరు గాంచిన టిటికే గ్రూప్ అందిస్తున్నది

త్వరిత నివారణకు ఎంపిక చేసిన మూలికలతో సాటిలేని విధంగా తయారుచేసినది

కాఫ్రెమ్-5

సమర్థవంతమైనది. సురక్షితమైనది. సహజమైనది.

ttk తయారీ

HTK-TTK-1434 TEL

వాడు నా ప్రాణ స్నేహితుడు. వాడూ, నేనూ ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకునే వాళ్ళం'' అన్నారు.

''దానికి నే నేం చేసేది? అయినా మీ ఇంట్లో మంచాలు, కంచాలు తక్కువ కాబోలు. అందుకే ఇద్దరేసి ముగ్గురేసి, ఒకే కంచం వాడుకునే వాళ్ళు కాబోలు'' అన్నాను.

ఇద్దరం పోట్లాడుకున్నాం. ఆ తరవాత నెల రోజులకి, మా కొత్త కాపరం చూడడానికి వచ్చాడు మా రేడియో సృష్టికర్త. యోగక్షేమాలు, కుశల ప్రశ్నలు అయ్యాక.

''మీ రేడియో ఎలా ఉంది?'' అని అడిగాడు.

''దాని కేం లక్షణంగా ఉంది. కాకపోతే పాడదు. అంతే'' అన్నాను కసిగా.

''పాడదా? రిపేరు వచ్చిందా? ఎందు కొచ్చిం దబ్బా? అలా రావడానికి వీల్లేదే'' అంటూ అసంభవ మైన సంఘటన విన్నవాడిలా ఆశ్చర్యపడి పోయి

''ఇలా పట్రా చూస్తాను'' అన్నాడు.

రేడియో అతనికి అందించాను. నట్టింట్లో మఠం వేసుకుని కూర్చుని రేడియో విప్పి దానినించి ఒక సిమెంటు బస్తాడు సామాన్లు బయటికి తీసి వాటి న్నింటినీ సర్దేశాడు.

ఈ రిపేరుకి రెండు మూడు గంటలు పట్టింది. అంతసేపూ మా ఆయనా సుబ్బారావు పక్కనే కూర్చుని ఆపరేషను చేసే డాక్టర్‌కి అసిస్ట్ చేసే నర్సులా అన్నీ అందించాడు. రేడియో ఆన్ చేశాడు. గరగర లాడింది.

''వెరీగుడ్ బాగయిపోయింది ఇక ఢోకా లేదు. అంతగా పలకకపోతే రెండు లెంపకాయలు వెయ్'' అన్నాడు నాతో.

''ఎవరికి? మీ ఫ్రెండ్‌కా'' అని అడిగాను. గయ్‌మని లేచాడు.

''ఏమి టేమిటీ? ఎంత ధైర్యం నీకు? వాడంత చులకన అయిపోయాడా నీకు? లోకం అంతా గాలించినా ఇటువంటి మనిషి మరొకడు కనిపిస్తాడా? అసలు ఇదంతా నా ఖర్మ. నాకే ఒక చెల్లెలు ఉంటే వాడికే గతి పట్టేది కాదు'' అన్నాడు కోపంగా.

''సరేలెండి. ఇప్పుడు బాధపడి ఏం ప్రయోజనం? ఇంతకీ నేను లెంపకాయలు ఎవరికి వెయ్యను'' అని శాంతింప జేశాను. ''రేడియోకి'' అన్నాడు. అంతే కాదు మరి కొన్ని కిటుకులుకూడా చెప్పాడు.

''షార్ట్‌వేవ్ కావాలి అంటే నాలుగు లెంప కాయలు వెయ్. మీడియం వేవ్‌కి రెండు మొట్టి కాయలు తగిలించు'' అంటూ చెప్పుకొచ్చాడు.

వాటిని అక్షరాలా పాటిస్తూ కొంత కాలం అవస్థలు పడ్డాను. ఆ తరవాత ఆ రేడియోకి మరీ గారం ఎక్కువ అయింది. ఒళ్ళో పెట్టుకునికూర్చుంటే కానీ పలికేది కాదు. ఇక అవస్థ పడలేననీ, ఈ రేడియోకి రిటైరుమెంటు ఇచ్చి మరో రేడియో కొనమని శతవిధాలా ప్రార్థించాను. అందులో మిత్ర ద్రోహం ఏమీ లేదని మొత్తుకున్నాను. మీ సుబ్బారావంటే మీ కెంత ప్రేమో నాకు తెలుసు. అతనెంతో మంచివాడు అమాయకుడు కాదనను.

కానీ అతనికి ఇచ్చినంత గౌరవం ఈ వెధవ రేడియోకి ఇవ్వక్కర్లేదు అని నచ్చ చెప్పాను. ఎన్ని చెప్పినా వినిపించుకోలేదు మా యజమానిగారు.

నేను పోట్లాడిన మరునాడే ఒక మిత్రుడిని వెంట బెట్టుకొచ్చారు. అతని చేత రిపేరు చేయించారు. అతనికి ఉప్మాచేసి పెట్టమని నన్ను ఆదేశించారు. ఆ ఉప్మా తింటూ తన స్నేహితుడు సుబ్బారావు తన కెంత ఆప్తుడో వివరించారు. ఉప్మా తిని, నాలుగు కప్పుల కాఫీ తాగి రిపేరు ముగించాడు ఆ మిత్రుడు. కొండనాలికకి మందు వేస్తే ఉన్న నాలిక పూడిపోయినట్లు ఆరిపేరుతో వాల్యూమ్ కంట్రోలు పోయింది మా రేడియోకి. కర్ణపుటాలు బద్దలై పోయేలా అరిచింది. చుట్టు పక్కల ఇళ్ళవాళ్ళు అందరూ చేస్తున్న పనులు వదిలి వేసి పరిగెత్తుకు వచ్చారు కంగారుగా ఏమిటి ఏమయింది? అని అడిగారు. ఏదో చెప్పి పంపించాం.

ఈ హడావిడిలో చల్లగా జారుకున్నాడు రేడియో మెకానిక్కు. ఆ మరునాడు మరో ప్రబుద్ధుడిని వెంట బెట్టుకొచ్చారు! ''ఉప్మా చేస్తావా?'' అని అడిగారు. నాకు కోపం వచ్చి రవ్వలేదు పొమ్మన్నాను. కేవలం కాఫీ ఇచ్చి వూరుకున్నాను. అతను బాగానే రిపేరు చేశాడు. కానీ ఏదో చిన్న పొరపాటు జరిగిందట. ట్యూనింగ్ స్విచ్ కుడి వైపుకు తిప్పితే ముల్లు ఎడం వైపు నడవటం. ఎడం వైపు తిప్పితే కుడి వైపు వెళ్ళటం జరిగింది.

''లక్ష్మీ. ఇదుగో చూడు. నీకు ఇటువైపు మీటర్ల స్టేషన్ కావాలంటే స్విచ్ అటు తిప్పు అటు వైపు కావాలంటే'' అంటూ వివరిస్తూ ఉన్న శ్రీవారికి చేతులెత్తి నమస్కారం చేశాను.

''నా వల్ల కాదు మహాప్రభో. ఇక నేను ఈ పాట్లు పడలేను. ఆ రేడియోకి ఒక నమస్కారం. మీకు మరో నమస్కారం. నన్ను ఇలా బతకనివ్వండి'' అన్నాను.

ఆ తరవాత ఆ రేడియోని చెయ్యి వేసి ముట్టుకో లేదు. ఆయన మాత్రం ప్రతి రోజూ రాత్రి పూట ఆ రేడియోని ఒళ్ళో కూర్చో పెట్టుకుని శ్రద్ధగా వినేవారు. అలా కొన్నాళ్ళు గడిచింది.

ఒక రోజు ఆయనకి ఆఫీసుకి అర్జంటుగా చూడ వలసిన పని మిగిలి పోతే ఆ ఫైళ్ళు ఇంటికి తెచ్చు కున్నారు. ఆ వేళే ఇంగ్లండ్ భారత జట్ల మధ్య ఇంగ్లండులో క్రికెట్ టెస్ట్ జరుగుతుంది. మా వారికి క్రికెట్ అంటే మహా పిచ్చి. అందులోనూ ఆ వేళ ఆట రసవత్తరంగా ఉందిట. అది వింటూ ఫైళ్ళు చూసుకోవాలి. కానీ అదెలా సాధ్యం?, రేడియోని ఒళ్ళో పెట్టుకుని కూర్చుంటే కానీ కామెంట్రీ రాదు. కామెంట్రీ వినాలంటే ఆఫీస్ వర్క్ పూర్తి కాదు. నన్ను పిలిచి

''ఇదుగో ఇలా రా ఇక్కడే కూర్చుని ఈ రేడియో పట్టుకో'' అన్నారు. దొరికిన అవకాశం వదులుకోదలుచుకోలేదు నేను. అందుకే ''అయామ్ సారీ'' అన్నాను.

తనదాకా వస్తే కానీ తెలియదన్నట్లు పది నిమిషాలు నానా హైరానా పడిపోయారు. చివరికి విసుగు వేసి. ''ఛీ. దరిద్రపు రేడియో'' అని విసుక్కుని ఉన్న పాటున లేచి బజారుకి వెళ్ళి ముచ్చటైన మూడు బాండ్ల ట్రాన్సిస్టర్ కొనుక్కొచ్చారు.

వెంటనే మా పాత రేడియోని అటక మీద పడేశాను. ఎప్పుడైనా సుబ్బారావు వస్తున్నాడు అని తెలియగానే దాన్ని కిందికి దించి బల్లమీద పెడతాము. వచ్చి రాగానే దాని వివరా అడిగి దాన్ని చీల్చి చెండాడి దాని చేత పాడిస్తాడు. అతను వెళ్ళగానే మళ్ళీ అటక ఎక్కించేస్తాము. ఆ అవస్థ వదిలిందీ అంటే ఇప్పుడు టి. వి. చేసి ఇస్తాడట. మళ్ళీ ఎన్ని అవస్థలు పడాలో తలుచుకుంటేనే భయంగా ఉంది. *

నిత్య దీపావళి

సూరజ్ ప్రసాద్

రోజురోజుకూ
రోదసిలోకి పోయే
నిత్యావసర వస్తువుల ధరలు
తారాజువ్వలను తలపిస్తుంటే—
రహదారులపైనో
చెట్టాపట్టా లేసుకున్న
పట్టాల పైనో
రోజు కో భయంకర ఘటన
ప్రక్కలో ఆటంబాంబుల ప్రేలుస్తుంటే—
చిన్నమైనా లేని
చిన్ని పసిడికోసం
పసిపాపల హత్యల అవుట్లు
నింగికెగిరే నిజాయితీ
విమానాల విన్యాసాలు
అవినీతి భూచక్ర
అవక్ర విక్రమాలు
కమ్మగా కనుల విందు చేస్తుంటే—
ఆకాశహర్మ్య ఝుంగిలైనా
మధ్య తరగతి లోగిలైనా
ప్రకృతి నిత్యం పలకరించే
పూరిగుడిసె పరిసరమైనా
కొన్ని గంటల పాటు
రోజు అమావాస్యను
చవిచూస్తుంటే ...
కాదా ... మరి ...
'నిత్య దీపావళి ! ! !'

నీ ఇష్టం వచ్చినట్లు చదివించెయ్యకపోతే. అది హార్మోణి కాదు. రేడియో'' అన్నారు కోపంగా.

''ఒరి నీ బండ బడా, సుబ్బారావ్ నీ కోపం ఇక తగ్గదయ్యా'' అని సణుక్కుని మళ్ళీ శ్లోకం చదివి— ''మీ సోదరుడు సుబ్బారావుగారు మిమ్మల్ని ఆశీర్వదించి ఇచ్చినది ఒక రేడియో పెట్టె.'' అన్నాడు రామశాస్త్రిగారు.

నాకు చెప్పలేనంత సరదా వేసింది. కానీ అంతలోనే అనుమానం వచ్చింది. నాకు వచ్చిన అనుమానమే నా పక్కన కూర్చున్న నాన్నగారికీ వచ్చినట్లుంది.

''ఇది ఏ కంపెనీ రేడియో, నాయనా ఆకారం ఇంత గంటంగా ఉందేం?'' అని అడిగారు.

ఫక్కున నవ్వాడు సుబ్బరావ్.

''ఏ కంపెనీది కాదండీ. నేనే స్వయంగా తయారు చేశాను'' అన్నాడు.

''నిజమేనన్నట్టా, సుబ్బా'' అన్నారు మా శ్రీవారు ఆశ్చర్యంగా. అప్రయత్నంగా ఆయన వంక చూశాను. చంద్రబింబంలా వెలిగి పోతూంది ఆ మొహం. (అమెరికా వాడు అడుగు పెట్టిన చంద్రబింబంలా కాదు. కవులు వర్ణించే చంద్రబింబంలా)

''అవున్నా, రామం'' అంటూ పెట్టె విప్పి దానిలోనించి మరో చెక్క పెట్టె బయటికి తీశాడు సుబ్బారావు.

''ఓబిల్ ట్రాన్సిస్టరు. కరెంటు పనిలేదు. కేవలం బాటరీతోనే పని చేస్తుంది. నాలుగు బాండ్ల'' అంటూ దాని గుణగణాలను వర్ణించి రేడియో ఆన్ చేశాడు.

కానీ దానిలో నుండీ ఏ విధమైన శబ్దమూ రాలేదు.

''మా కేమీ వినిపించటం లేదు'' అన్నాడు మా అన్నయ్య.

''ఈ సుబ్బారావుగారు స్వయంగా తయారు చేసిన ఈ రేడియో శబ్దం మేధావులకు తప్ప మన లాటి వాళ్ళకు వినిపించదేమో'' అన్నారు మా బావగారు.

అంతా గొల్లున నవ్వారు. పౌరుషం వచ్చిన సుబ్బారావు రేడియో స్విచ్‌లన్నీ ఇష్టం వచ్చినట్లు తిప్పేశాడు. ఫలితం శూన్యం. సుబ్బారావుకి కోపం వచ్చింది. వెంటనే మా పెళ్ళి మండపం మీదికి ఎక్కి కూర్చుని

''రామం ఒక అయిదు పైసల కాయిన్ ఇవ్వరా'' అని అడిగాడు.

ఎదురుగా పళ్ళెంలోని తాంబూలం లోనించి అయిదు పైసల నాణెం తీసి భక్తిగా ఇచ్చారు మా ఆయన. దానితో రేడియో వెనకే స్క్రూలు విప్పి రిపేరు మొదలు పెట్టాడు. మూడునాలుగు నిమిషాల తరవాత హఠాత్తుగా మోగింది రేడియో. ఫుల్ వాల్యూమ్‌లో పెట్టాడేమో అలా ఇలా కాదు సైరన్‌లా కంయ్యుమని మోగింది. అందరూ అదిరి పడ్డారు.

మాది తెల్లవారుజాము లగ్నం. అప్పుడే తెల్లారుతూ ఉంది. ఈ రేడియో శబ్దానికి నిద్ర పోతున్న పిల్లలు అందరూ లేచి ఏడవటం మొదలెట్టారు. ఆ మూలా ఆ మూలా బద్ధకంగా పడుకున్న పెద్దవాళ్ళు అదిరి పడి లేచి పరుగెట్టుకుంటూ మండపం దగ్గరకు వచ్చారు.

''అలా దెబ్బ లాడుకుంటున్నారేం? కట్నం పూర్తిగా ఇవ్వలేదా?'' అని ప్రశ్నించారు.

''అబ్బే అలాటిదేమీ లేదండీ. దెబ్బ లాడుకోవటం లేదు. ఇది మా అమ్మాయికి మా అల్లుడి స్నేహితుడు బహుమతిగా ఇచ్చిన రేడియో పాడుతూంది'' అని సమాధానం చెప్పారు నాన్నగారు. గర్వంగా కాలరు ఎగరేసుకున్నారు సుబ్బారావు.

నేను కాపరానికి వెళుతూ మిగిలిన సామాన్లతో పాటు ఆ రేడియోకూడా తీసుకున్నాను. ముందు గదిలో బల్ల వేసి దానిమీద రేడియోని కూర్చో పెట్టాను. ఒక పది రోజులు ఏం పాడిందో, ఏమో ఇక ఆ తరవాత మొండికి వెయ్యటం మొదలు పెట్టింది. ఒక పట్టాన పలికేది కాదు. తీరా అది బద్ధకం వదిలించుకుని పాడదాం అనుకునేసరికి ఈ ప్రసారం ఇంతటితో సమాప్తం అనేసే వాళ్ళు రేడియో ఎనౌన్సర్లు.

పొద్దస్తమానం ఒంటరిగా గడపాలంటే విసుగు. రేడియోకూడా లేకపోతే మరీ బోర్ కొట్టేది.. విసుగువేసి,

''దిక్కుమారిన రేడియో. దిక్కుమాలిన స్నేహితుడు'' అని వోపెన్‌గా విసుక్కున్నాను. మా వారికి కోపం వచ్చింది.

''లక్ష్మీ. అలా అమర్యాదగా మాట్లాడకు

యూకోప్లాన్ ద్వారా బహుముఖంగా మళ్ళీ మళ్ళీ వచ్చే ఆదాయాన్ని మీరు కాదనగలరా?

యూకోప్లాన్

సింగల్ సేవింగ్స్. మల్టిపుల్ ఇంటరెస్ట్.

డిపాజిట్టు రూ.	కాల పరిమితి	మొత్తం గడింపు రూ.
150.00 ప్రతినెలా చొప్పున 120 నెలలు	36వ నెల చివర	3,366.40
	72వ నెల చివర	5,162.20
	120వ నెల చివర	17,228,40
మొత్తం		25, 757.00

వడ్డీరేటు రిజర్వ్ బ్యాంకు ఆదేశానుసారం ఇవ్వబడుతుంది.

యూకోబ్యాంకు తన ఖాతాదారుని యూకోప్లాను మార్గంలో ఆదరిస్తుంది. ఖాతాదారునితో అతని సొమ్ము ఏవిధంగా డిపాజిట్ల ద్వారా తక్కువ కాలంలో ఎక్కువ సొమ్మును గడించగలదో కూలంకషంగా చర్చిస్తుంది.

యూకోప్లాన్ కేవలం ఒక పొదుపు పథకం మాత్రమే కాదు ఏకైక బహుముఖ వడ్డీ సంపాదనా మార్గం. మీకు చేతనైనంత ఆదా చెయ్యండి. దాన్ని యూకోబ్యాంకు సత్ఫలితాలనిచ్చే మార్గాలకు మళ్లిస్తుంది.

యూకోప్లాన్‌ద్వారా ఖాతాదారుడు తక్కువ కాలంలో ఎక్కువ ఫలితాన్ని కేవలం నెలకు 150 రూ॥ ఆదా చెయ్యటం ద్వారా ఏ విధంగా పొందవచ్చో చదవండి. యూకోబ్యాంక్‌లో. యూకోప్లాన్ ద్వారా.

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్

మీకు దగ్గరలోవున్న మంచి సదుపాయాలున్న బ్యాంక్

UCO/CAS.128/83.TEL

వింపమంటే సరిపోయేదిగా" అంటూ మళ్ళీ సుమంగ ళీర్యం శ్లోకం చదివి "మా సోదరులు సుబ్బారావుగారు మా పాణిగ్రహణ మహోత్సవ సందర్భంలో మిమ్మల్ని ఆశీర్వదించి ఇచ్చినది హార్మణిపెట్టె" అన్నాడు.

నాకు దిగులు వేసింది. నాకు సంగీతం రాదు. మా నాయనమ్మ నాకు సంగీతం నేర్పించాలని చాలా ప్రయత్నించింది కానీ నాకు వంటబట్ట లేదు. చివరికి పెళ్ళి చూపుల్లో నీకు సంగీతం వచ్చా అనే ప్రశ్నకు నాకు తోచిన రీతిలో తల ఆడించేశాను. పెళ్ళయ్యాక పాట పాడమని వాళ్ళు అడిగితే, ఇదేమిటి నాకు రాదని పెళ్ళి చూపుల్లో తల అడ్డంగా ఆడించా నుగా అని దబాయిద్దామనుకున్నాను.

తీరా వీళ్ళు హార్మనీతో సహా పెళ్ళికి తరలి వచ్చా రేమిటి, భగవంతుడా ఏం చెయ్యటం అని బెదిరి పోయాను. నా భయం పటాపంచలు చేస్తూ మళ్ళీ గంయ్‌మని లేచాడు సుబ్బారావు.

"తెలీకపోతే అడగరాదుటయ్యా, రామశాస్త్రీ,

మా సుబ్బారావు మా రేడియో

'జయంతి'

కాఫీ కాఫీ, ఇడ్లీ వడ, మల్లె పూలు, కనకాంబరాలు అంటూ కేకలు, సందడితో మెలకువ వచ్చింది. వెంటనే లేచి షట్టర్ తీసి చూశాను. విజయవాడ. టైం చూసుకున్నాను. రైట్ టైమే. లేచి కిటికీ పక్కన కూర్చున్నాను. తెలిసిన మొహాలు ఏవైనా కనపిస్తాయేమో అని జనం వంక చూస్తూ ఉంటే మేగజైన్ల బండీ వచ్చింది. అతన్ని ఆగమని హేండ్ బాగ్ తీసుకుని ప్లాట్‌ఫాం మీదికి దిగి మంచి నవల కోసం వెతుకుతూ ఉంటే "లక్ష్మీ" అని పిలుపు వినిపించింది. వెనక్కి తిరిగి చూశాను. సుబ్బారావు.

"ఏమిటే? ఎక్కడినించి వస్తున్నావు? ఎక్కడికి వెళుతున్నావు? నువ్వొక్కదానివేనా? రామంగాడుకూడా వస్తున్నాడా?" అని ప్రశ్నల వర్షం కురిపించాడు.

"ఆయన రాలేదు. నేను ఒక్కతినే హైదరాబాద్ వెళుతున్నాను" అని చెప్పాను.

"ఆ, ఏమిటీ—అంతా కులాసాయేనా మీ వాళ్ళంతా బాగున్నారా?" అంటూ మరిన్ని ప్రశ్నలు వేశాడు.

అన్నింటికి సమాధానాలు చెప్పి "మీరు బాగున్నారా? రమా పిల్లలూ కులాసాయేనా?" అని అడిగాను.

"ఆ అంతా బాగున్నారు" అంటూ సమాధానం చెబుతూ నవ్వాడు. అంతలోనే సీరియస్ అయిపోయి "నీ సీట్ ఎక్కడ? నీ సామాన్లేవీ?" అని అడిగాడు. చెప్పాను.

వెంటనే ఆదరా బాదరా పరిగెత్తుకుంటూ వెళ్ళి రైలు ఎక్కాడు. అయోమయంగా అతని వెనకే వెళ్ళాను. నా కుపేలోకి వెళ్ళిపోయాడు తిన్నగా.

"లక్ష్మీ! సామాను సర్దేసుకో. ఇక్కడ దిగి నాలుగు రోజులుండి వెళుదువు గాని" అన్నాడు కొట్టినట్టే.

"వద్దండీ వద్దు. ఇప్పటికి వెళ్ళిపోనివ్వండి. మరోసారి ఇద్దరం కలిసి వస్తాం" అని బతిమాలాను. వూహూ వినలేదు. మొండిపట్టు పట్టాడు. మరింత దీనంగా బతిమాలాను.

"సరే. నీ ఇష్టం. ఎంత చెప్పినా వినకపోతే నే నేం చేసేది. ఎంతైనా నేను పరాయి వాడినే కదూ! ఇదే మీ సొంత అన్నయ్య అయితే మధ్యలో ఆగకుండా తిన్నగా వెళ్ళి పోయేదానివేనా?" అంటూ నిష్ఠూరాలు ఆడాడు.

"కాదు అర్జెంటుగా వెళ్ళాలి కదా అందుకే" అని చెబుతూ ఉండగానే "ఒక్క నిమిషంలో వస్తాను" అంటూ హడావిడిగా వెళ్ళిపోయాడు. పది నిమిషాల్లో తిరిగి వచ్చాడు. చేతుల్లో టిఫిన్ పాకెట్లు, ఆపిల్స్ రెండు వారపత్రికలూ ఉన్నాయి.

"ఎందుకండీ ఇవన్నీ?" అన్నాను మొహమాటంగా.

"చాల్లే వూరుకో. నేనూ, రామం ఎంత క్లోజు ఫ్రెండ్సమో తెలిసీ నువ్విలా మాట్లాడటం ఏం బాగాలేదు" అని నన్ను మందలించి సీట్‌మీద కూర్చున్నాడు.

"ఆ ఏమిటి ఇంకా విశేషాలూ మీ అన్నయ్య ఎలా ఉన్నాడు ఆ మధ్య నాకు కనిపించి బాగానే ఉన్నానని చెప్పాడులే. రామం ఎలా ఉన్నాడు? ఈ మధ్యనే ప్రమోషన్ వచ్చింది కదూ బాగానే ఉండి ఉంటాడు. ఈ మధ్య కొత్త వస్తువులు ఏమైనా కొన్నారా స్కూటరు పాతది మార్చేసి కొత్తది తీసుకున్నారటగా" అంటూ గలగల మాట్లాడే శాడు.

సుబ్బారావులో ఉన్న ప్రత్యేకత ఇది. తనే ప్రశ్నలు వేసుకుని తనే సమాధానాలు చెప్పుకుంటాడు. మాట్లాడుతూ ఉండగానే మా ట్రైన్ బయలు దేరుటకు సిద్ధంగా ఉన్నది అంటూ ఎనౌన్స్‌మెంటు వినిపించింది.

వెంటనే లేచి కంగారుగా పరుగెత్తినట్లే వెళ్ళి రైలు దిగి కిటికీ దగ్గరకు వచ్చి నిలబడ్డాడు.

"ఆ. మరిచిపోయాను. మీ రేడియో ఎలా ఉంది" అని అడిగాడు హఠాత్తుగా.

"బాగానే ఉందండీ. కాకపోతే ఈ మధ్యనే కొంచెం రిపేరు వచ్చింది" అన్నాను.

"అది రిపేరు వచ్చిందా ; రావటానికి వీల్లేదే. దాన్లో ఉన్నవన్నీ ఫారిన్ పార్టులు. అలాటి సెట్ ఇప్పుడెంత ప్రయత్నించినా దొరకదు. ఆ రోజులు కాబట్టి దొరికింది. నీతో తీసుకు రాలేక పోయావా బాగు చేసి నువ్వు మళ్ళీ వెళ్ళేటప్పుడు ఇచ్చేసేవాడినిగా! అయినా ఎలా తెస్తావు నేను స్టేషన్‌లో కలుస్తానని నీకు తెలియదుగా. పోనీ లే. ఈ సారి ఎవరైనా వస్తుంటే వాళ్ళతో పంపించు. రిపేర్ చేసి పంపిస్తా. రామం సమ్మర్‌లో వస్తాడా వాడిని తీసుకు రమ్మని చెప్పు లేకపోతే నేనే అటు వైపు వచ్చినప్పుడు చూస్తాను" అన్నాడు.

తల వూపాను 'అన్నట్టు లక్ష్మీ! చెప్పటం మరిచి పోయాను. నేను టి. వి. చెయ్యటం నేర్చుకున్నాను. ఇంకొంచెం ప్రాక్టీసు చెయ్యాలి. మరోనాలుగునెలల్లో టి. వి. చేసేస్తాను. మీకే ప్రజంటు ఇస్తాను" అన్నాడు ఆదరంగా. నా గుండె ఝారుమంది.

కూత వేసి కదిలింది రైలు. గాభరా పడిపోయాడు సుబ్బారావ్.

"జాగర్త లక్ష్మీ! వెళ్ళగానే లెటర్ రాయి. రిటర్న్‌లో ఆగి మా ఇంట్లో నాలుగు రోజులు ఉండి వెళ్ళు. మీ వాళ్ళందరినీ అడిగానని చెప్పు. రేడియో విషయం అశ్రద్ధ చెయ్యకు" అంటూ ఇంకా ఏదేదో చెబుతుండగానే దూరం అయిపోయాడు. కనపడి నంతవరకు చెయ్యి వూపి తనివి తీరా నవ్వుకున్నాను.

ఈ సుబ్బారావు మా వారి మేనత్త కొడుకు. ఆయనా, ఈయనా ఒకటో తరగతి నించీ ఎమ్.ఎస్సీ. వరకూ కలిసి చదువుకున్నారు. ఇద్దరిదీ కలిపి ఒకటే ప్రాణం. ఆ స్నేహ బంధం వర్ణించలేనిది. ఈ సుబ్బారావు మరీ హడావిడి మనిషి. మొత్తం ప్రపంచం అంతా తనే నడిపిస్తున్నట్లు హడావిడి పడిపోతాడు. ఏ పనీ లేకపోయినా కొంపలు మునిగి పోయినట్లు పరిగెడుతూ ఉంటాడు. ఇతన్ని మొదటి సారి మా పెళ్ళి చదివింపుల సమయంలో చూశాను. అప్పట్లో సన్నగా పొడుగ్గా గడకర్రలా ఉండేవాడు. చదివింపులు చూస్తూ చుట్టూ నిలబడిన జనం లోనించి తప్పుకోండి తప్పుకోండి అంటూ వచ్చి చేతిలోనించి పెద్ద పెట్టె మంటపం మీద పెట్టి చెమట తుడుచుకున్నాడు. "రామశాస్త్రిగారూ ఇది చదివించండి అన్నాడు"మా అత్తగారి వైపు పురోహితుడితో. అలాగే అంటూ కంఠం సవరించుకుని శ్లోకం చదివి.

"మీ పాణిగ్రహణ సమయమునందు మీ బావగారు సుబ్బారావుగారు మీకు ఇచ్చునది" అని చెబుతూ ఉండగానే గయ్యిమని లేచాడు సుబ్బారావు.

"రామశాస్త్రిగారూ! ఏమిటండీ ఇది! మా రామానికి నేను బహుమతి ఇవ్వటమా? అసలు నా దగ్గర ఏం ఉందండీ వాడికి ఇచ్చేందుకు? అసలు మే మిద్దరం వేరు వేరైతేగా బహుమతులు ఇచ్చుకునేం దుకు? వాడే నేను. నేనే వాడు. ఇది అమ్మాయికి" అన్నాడు ఆవేశంగా.

గతుక్కుమన్నారు రామశాస్త్రిగారు.

"ఒరి నీ ఇల్లు బంగారంగానూ! సుబ్బారావ్! దీనికింత పొట్లాట ఎందుకయ్యా. అమ్మాయికి చని



Kumar
ఐతే మన ఆఫీసులో ఎవరికీ దీపావళి మందులు
కాల్చటం రాదన్న మాట!...
GOPALARAO
ARUN
దీపావళి కదా ఇలావుంటే ఏ ప్రమాదాలూ జరగవు కదాని!
ఆ దీపావళి సామాను కొట్టువాడు ఇది పెద్దలకు మాత్రమే చెందిన చిచ్చుబుడ్డి అన్నాడు... ఇదా సంగతి....

నవ్వుల తోరణాలు



దీపావళి పండక్కదాని సినిమాకెళ్దామంటే వద్దంటారా!!
హిప్నాటిస్ట్
తుస్
...అయినా!..



చందన్ బీరువా నాన్న హృదయమంత విశాలమైనది

విలువైన చందన్ బీరువాలలోనుండి ఎన్నిక చేసుకునేందుకుగాను నేడే మీ చందన్ డీలర్ని సందర్శించండి. హెూమేకర్, ట్విన్‌లాక్, యూనివర్సల్, యూనిహెూమ్, యూనిస్టార్, సెలెక్టా, బాంటమ్ మొదలైన రకరకాల బీరువాలు. లాకర్లు, డ్రాయర్లు, షెల్ఫ్స్, అద్దం, హ్యాంగింగ్ రాడ్, టై రాడ్ మొదలైన డజనుకుపైగా గల వేర్వేరు కలయికలతో కూడి దొరుకుతాయి. ఎన్నుకునేందుకు 4 రంగులలో.

చందన్ మెటల్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లి.,
గోర్వా రోడ్, వడోదర 390 016 గుజరాత్
మేలైన స్టీల్ ఫర్నిచర్ మరియు
సెక్యూరిటీ ఎక్విప్‌మెంట్

Chandan

ఇది మీరు ఎన్నికచేసే తీరును చాటిచెబుతుంది!

అన్ని ముఖ్య కేంద్రాలలోనూ డీలర్లు కలరు. డీలర్లులేని ప్రాంతాలనుండి డీలర్‌షిప్ ఎంక్వైరీలు కోరబడుతున్నాయి.

everest/78/CMF/417 tl

లూప్ & టాబ్-ఎండ్!

మీరు ఉపయోగించిన వాటన్నిటిలోకీ అతి సురక్షితమైన నేప్‌కిన్‌లు (బహిష్టు లోతొడుగులు) . . . అతి మెత్తనివి, మరింత భద్రతనిచ్చేవి. కారణం ఓ సాటిలేని అంతర్జాతీయ రూపకల్పన.

ఇదుగో చూడండి! మీ ప్రియమైన నేప్‌కిన్ ఎంచుకొనేందుకు ఇప్పుడు రెండు రకాల్లో దొరుకుతోంది— లూప్, టాబ్-ఎండ్. స్కాండినేవియా, పశ్చిమ ఐరోపాల్లో అతి జనప్రియమైనది క్రిస్టిన్ హెూడెన్ వారి ఉత్పత్తి కాంఫిట్.

లూప్ కాంఫిట్

లూప్ కాంఫిట్ తన స్థానంలో పదిలంగా ఉంటుంది. దిగుమతి చేసుకున్న ఒక ప్రత్యేకమైన పొరలో పొందుపరిచిన దీని నిర్మాణం చెమ్మను క్షణాల్లో పీల్చివేసి, అలాగే పట్టివుంచి, నేప్‌కిన్ లోపలంతటా అది వ్యాపించేలా చేస్తుంది. అంచేత, కాంఫిట్ మరింత భద్రతనిచ్చేది, ప్రమాదం లేనిది.

అతి సుఖమైనది

లూప్ కాంఫిట్ మరెంతో మెత్తనిది కూడా .... ఒరుసుకు పోవడంగాని, ఇబ్బందిగాని ఉండవు. లూప్ కాంఫిట్‌ను సులభంగా పారేయవచ్చు.

హెచ్చు ఋతుస్రావం ఉన్నప్పుడు మరింత భద్రతకోసం కాంఫిట్ ప్రవేశపెట్టింది భారతదేశపు మొట్టమొదటి ఇంకొక కొత్త రకం శానిటరీ నేప్‌కిన్. చూడండి మరి....

టాబ్-ఎండ్ కాంఫిట్

పొడిగా ఉండే పైపొర

హాయిగా, స్వేచ్ఛగా తిరిగే స్త్రీలకు సరిగ్గా తగినది టాబ్-ఎండ్ కాంఫిట్. దీనికి ప్రత్యేకమైన, మెత్తని, పొడిగావుండే పైపొర ఉంది. ఇది చెమ్మను నేప్‌కిన్ నుంచి వెలుపలికి పోనివ్వకుండా మీ శరీరాన్ని పొడిగా సుఖంగా ఉంచుతుంది.

పీల్చివేసే పొర

ఈ ప్రత్యేకమైన పొర చెమ్మను ఎటూ పోనివ్వకుండా పట్టివుంచి, అది నేప్‌కిన్ అంతటా వ్యాపించేలా చేస్తుంది. ఇది దిగుమతైన, అల్లికలేని, సెల్యులోస్ పొర— అందువల్ల తక్షణం పీల్చివేస్తుంది.

రెట్టింపు రక్షణ ఇచ్చే కవచం

రెట్టింపు రక్షణ ఇచ్చే నీలి కవచం, మొత్తం నేప్‌కిన్ దిగువ అంతటా పరచుకొని ఉంటుంది. అందువల్ల పక్కలంట మరకలు పడకుండా మరింత రక్షణ ఏర్పడుతుంది.

పొడి అరచేతి పరీక్ష

టాబ్-ఎండ్ కాంఫిట్‌ను కొళాయి నుంచి నెమ్మదిగా పడే నీటి చుక్కల కింద 60 సెకండ్లు పట్టుకోండి. ఆ చుక్కలు వెలుపల పైపొరను పొడిగానే ఉంచుతూ, నేప్‌కిన్‌లోకి ఇంకిపోవడం కన్పిస్తుంది. మీ అరచేతిని చూసుకోండి. తడి ఉండదు, పొడిగా ఉంటుంది.

కాంఫిట్ ఇచ్చే వీటన్నిటికీ అదనంగా ఏమీ చెల్లించనక్కర్లేదు.
పసుపుపచ్చ పోలిబ్యాగ్‌లోని లూప్-కాంఫిట్ కావాలని అడగండి.
లేదా ఆకుపచ్చ పోలిబ్యాగ్‌లోని టాబ్-ఎండ్ కాంఫిట్ కావాలని అడగండి.

LINTAS CH COM 1 2330 TL

ఇప్పుడు రెండు అంతర్జాతీయ రకాల్లో!
మీ ప్రియమైన కాంఫిట్

టాబ్-ఎండ్ కాంఫిట్ ఆకుపచ్చని పోలిబ్యాగ్‌లో.
20 లలో కూడా దొరుకుతున్నాయి.

లూప్ కాంఫిట్
పసుప్పచ్చని పోలి బ్యాగ్‌లో
20 లలో కూడా దొరుకుతున్నాయి.

మరింత మెత్తనిది, మరింత భద్రతనిచ్చేది.

టాబ్-ఎండ్ లేదా లూప్ కాంఫిట్ .... క్రిస్టిన్ హెూడెన్ వారి అతి శ్రేష్ఠమైన నేప్‌కిన్‌లు. Christine Hoden

అజ్ఞానానికి — చీకటి
జ్ఞానానికి — వెలుగు

"కిం జ్యోతిస్తవ భానుమానహనమే
రాత్రౌ ప్రదీపాదికం
స్యాదేవం రవి దీపదర్శన విధౌ
కిం? జ్యోతి రాఖ్యాహిమే
చక్షుస్తస్య నిమీలనాది సమయే
కిం? ధీర్ధియో దర్శనే
కిం? తత్రాహమతో భవాన్పరమకం
జ్యోతిస్తదస్మి ప్రభో."

ఈ ప్రపంచంలోని సమస్త వస్తువులను నీవు దర్శించ గలుగుతున్నది ఏ జ్యోతిమూలంగా?

పగలు సూర్యుని వెలుగు వల్ల, రాత్రి దీపాల మూలంగా— (ఇక్కడ దీపాదులంటే చంద్రుడు, అగ్ని మొదలైనవని)

చీకటితో నిండిన వాతావరణాన్ని తొలగించడానికి దివ్వె వెలిగిస్తాం. దివ్వె వెలిగిస్తే ఏమవుతుంది? తిమిరం పారిపోతుంది. వెలుగునవుతుంది. చీకటి వల్ల అంతదాకా మనకు అగుపించకుండా పోయినసమస్తాన్నీ చూడగలుగుతాం.

అజ్ఞానాన్ని చీకటితోనూ, జ్ఞానాన్ని వెలుగు తోనూ పోల్చడం ఇందుకే.

"తేషామను కంపార్థ మహమజ్ఞానజంతమః
నాశయామ్యాత్మ భావస్థో జ్ఞానదీపేన భాస్వతా"

నా భక్తులకు దయ చూపడం కోసం వారి వారి అంతఃకరణంలో నిలిచిన వాడనై ప్రకాశిస్తున్న జ్ఞానం అనే దీపం చేత అజ్ఞానం వల్ల ఆవహించిన చీకటిని నశింప జేస్తున్నాను అని శ్రీ కృష్ణభగవానుని ప్రవచనం.

"తైలే లక్ష్మీ ర్జలే గంగా
దీపావళి దినేవసేత్
ఆ లక్ష్మీ పరిహారార్థ
మభ్యంగ స్నాన మాచరేత్."

దీపావళి నాడు నూనెలో లక్ష్మి, నీటిలో గంగా నిలిచి ఉంటాయని నమ్మకం. అందువల్లనే లక్ష్మీ పూజ చేయడం.

"సర్వజ్ఞే సర్వ వరదే సర్వదుష్ట భయంకరి
సర్వ దుఃఖ హరే దేవీ మహాలక్ష్మీ నమోస్తుతే"

ఓ దేవీ! నీవు సర్వజ్ఞవు. సమస్తాన్నీ ఇచ్చే దానవు సర్వ దుష్ట భయంకరివి. సమస్త దుఃఖాలనూ హరిస్తావు.

దీపావళి అన్ని ప్రాంతాలలో చేస్తారు. ఎవరు ఏ రూపంలో చేసినా చీకటి నుంచి వెలుగు లోకి ప్రయాణమే కథా

తమసో మా జ్యోతిర్గమయ — భవాని



కోరమాండల్ పెయింట్స్‌తో ప్రతిరోజూ పండగ శోభ

రంగులతో మెరిసే ద్వార బంధాలు. ఆనందంతో వెలిగే ముఖారవిందాలు. పండగ తెచ్చే వరాలు. పండగనాడు ప్రతి ఇంటా సరికొత్త కాంతి తళుక్కున మెరుస్తుంది! నవ్వే ప్రతి నవ్వులో కిలకిలలు. పొంగే ప్రతి గారెలో బూరెలో బుస బుసలు. పిల్లల బూరబాకాల సరిగమలు. పండగ పూట సందడి చేసే సంగీతం కూడ వింతగానే ఉంటుంది. సరికొత్త కాంతీ, వింత సంగీతం పండగ ప్రత్యేకతలు. కోరమాండల్ పెయింట్స్‌లో సంవత్సరమంతా ఆ కాంతి ప్రతిబింబిసుంది. ఆ సంగీతం ప్రతిధ్వనిస్తుంది.

నిత్య పచ్చతోరణాలు!
కోరమాండల్ వర్ణాలు!

cpc
కోరమాండల్ పెయింట్స్
& కెమికల్స్ లిమిటెడ్
విశాఖపట్టణం - 530 003.

BRAIN-WAVE/CPC/5

"ఏమిటమ్మా?"

"తల నొప్పుందమ్మా. భరించలేకున్నాను, తల్లీ. దశరథుడి కొట్టుకి వెళ్ళి రెండు మాత్రలు తెచ్చి పెడ్తావూ?"

"ఆ మాట చెప్పావు కావేం? ఇదుగో ఇప్పుడే వెళ్తాను" అంటూ తల్లి మంచం పక్కని నిలబడింది.

"అలాగే మూడు కిలోల బియ్యం కూడా తెచ్చి పెట్టు. పాతబాకీ ఇదీ మొత్తం నెలాఖరుకి మా అమ్మ ఇస్తుందని చెప్పు" అంది ప్రాధేయ పూర్వకంగా.

సంచీ చేతపట్టుకుని అయిష్టంగానే బయలు దేరింది నాగూ. వీధి చివర్న ఉంది దశరథుడి కొట్టు. మండే ఎండలో నిర్జనంగా ఉన్న వీధిలోంచి నడిచింది. కొట్టు షట్టర్స్ దించి ఉన్నాయి. వెనక్కిపోదామా అనుకుంది. అమ్మ తల నొప్పి ... సాయంకాలానికి అన్నం ... ఎలా మరి? విధిలేక షట్టర్ మీద చేత్తో చప్పుడు చేసింది. షట్టర్ ఒకడుగు మీదికి లేచింది. ఆడ పాదాలు కనిపించగానే మరో అడుగు పైకి లేచింది. వంగి లోపలికి వెళ్ళింది నాగు. షట్టర్ కొద్దిగా మళ్ళీ దించేశాడు దశరథుడు.

ఎండలోంచి వచ్చిన నాగూ కళ్ళకి లోపల అంతా చీకటిగా ఉన్నట్టనిపించింది. దానికి అలవాటు పడడానికి కొంత కాలం పట్టింది. ఈ లోగా కౌంటర్ అవతలికి వెళ్ళి నిలబడ్డాడు దశరథుడు.

నలభయ్ అయిదేళ్ళ దశరథుడు గార పట్టిన పళ్ళు బయట పెడుతూ, నవ్వు మొహంతో పద్నాలు గేళ్ళ నాగుని చూసి "ఏం కావాలి నాగమ్మా?" అన్నాడు.

"అమ్మకి తల నొప్పిగా ఉంది. ఏవేనా రెండు మాత్రలు ఇయ్యి".

పక్కనున్న షెల్ఫు వేపు తిరిగి రెండు మాత్రలు తీశాడు. మళ్ళీ ఇటు తిరిగాడు. అవి ఇవ్వకుండా చేత్తోనే పట్టుకున్నాడు.

"రెండు కిలోల బియ్యంకూడా ఇమ్మంది అమ్మ. ఇదీ, పాత బాకీ కలిపి నెలాఖరుకి ఇస్తానని చెప్పమంది." తల వంచుకుని చెప్పింది.

"మీ అమ్మ మాటలు నేను నమ్మను. అలాగే అంటుంది. కాని ఇవ్వదు. నీ మాట మీదయితే ఇస్తాను" అన్నాడు తన తెలివి తేటలకి తనే సంతోషిస్తూ.

"సరే" అంటూ చెయ్యి చాపింది.

మాత్రల్ని ఆ చేతిలో పెట్టి ఆ చేతిని తన రెండు చేతులతోనూ పట్టుకున్నాడు.

"ఈ మధ్య నువ్వెక్కడా అగుపడ లేదేం, నాగమ్మా?" అనడిగాడు ఎక్కడ లేని అభిమానమూ ఒలకబోస్తూ.

"రోజూ ఇటు వస్తున్నానే" అంటూ తన చేతిని అతని చేతుల నుంచి మృదువుగా విడిపించుకుంది. కళ్ళలోకి చూసి "బియ్యం" అని అర్థోక్తిగా ఆగింది.

గబగబ బియ్యం తూచి సంచిలో పోశాడు.

"నాగమ్మా! నీకు తెలీదు కాని—నువ్వు అచ్చం మీ అమ్మ చిన్నప్పుడు ఎలా ఉండేదో అలా ఉన్నా వనుకో! నా కెరికే. ఆ రోజుల్లో మీ అమ్మ గజ్జె

దీపావళి కోరిక

ఘనశ్యామల

రివ్వున పై కెగిరే 'జువ్వ'లా
అధికారాకాశంలో అర నిమిషం
పువ్వులా మెరసి పుడమిని రాలిపోలేను—
అదరిపాటుతో 'ఆటంబాంబు'లా ప్రేలి
అవనికి ఆశాజ్యోతుల నందించ బోతున్నతల్లులలో
అరవిచ్చిన మొగ్గలలో 'వెర'లిచ్చిన బ్రతుకులలో
గుండె చప్పుళ్ళను క్రుంగదీయ లేను—
'సిసింద్రీ'లా— చిలిపి విష్మరా లాడుతూ
విచక్షణలేకుండా లోకంపై విరుచుకుపడి
మరుక్షణంలో మసిమసిగా మారిపోలేను
దట్టించిన 'చిచ్చుబుడ్డి'లా కూడబెట్టిన
పాడు డబ్బుతో
కళ్ళు బైర్లు కమ్మేలా వెర్రికాంతులు విరజిమ్మి
ఆ పైన ఆశాంధకారాన్నధికం చేస్తూ—
అనామకంగా కాలగర్భంలో కలసిపోలేను
తూటాలు' పెగల రగిలి నాటు తుపాకీ గుండుతో
విప్లవం వంకతో
నా చేతులకే నిప్పెట్టుకొని అరక్షణంలో
హతమారిపోలేను
ప్రతి నిమిషం బ్రతుకంతా బ్రతుకుతాను
క్రమ్ముకొచ్చే చీకట్లు నన్నుచూస్తే భయపడేట్లు
గుండె గూటిలో పదిలంగా నిండు 'స్నేహం'తో
దీపావళి దీపంలా కలకాలం వెలగాలని
అమావాస్య బ్రతుకులలో ఆశాజ్యోతిగాఉండాలనీ
కోరుకుంటాను!

కట్టి డాన్స్ చేస్తుంటే నాకు మతి పోయేది."

"ఇంట్లో ఎవరూ లేరా?"

కొట్టూ, ఇల్లూ ఒక చోటే ఉన్నాయి. కొట్టు వెనకే ఇల్లు.

"సుమిత్రా, పిల్లలూ వైజా గెళ్ళారు. మా మరదలు పెళ్ళికి." అంటూ తడారిన గొంతుని తడుపుకున్నాడు.

అద్దాల కౌంటర్‌కి చాతీ ఆన్చి నిలబడింది నాగు. అక్కడి లేత వంపులు దశరథుడి కళ్ళలో పడ్డాయి.

"చాక్‌లెట్ కావాలా నాగమ్మా?"

"నా దగ్గర డబ్బు ల్లేవు."

"నే నడిగానా చెప్పూ? ఉన్నప్పుడే ఇద్దూ కాని. అంటూ అద్దాల కౌంటర్ అవతల గొంతు కూర్చున్నాడు. అద్దాల తలుపు లాగాడు. చాకెలెట్ తీసి ఎదురుగా అద్దాల అవతల నుంచి కనిపిస్తున్న నాగుని చూశాడు. ఆమె వెనక షట్టర్ సందులోంచి వస్తున్న వెలుగు. లోపల చీకటి. పలచని పరికిణీలో నూత్న యవ్వనం పుంజుకుంటూన్న ఆమె శరీరం అతనికి సిల్హౌట్‌లా కనిపించ సాగింది—అవతల నుంచి వచ్చే వెలుగులో.

ఆమె శరీరం దాదాపు నగ్నంగా ఉన్నట్టనిపిస్తుంది. కొట్టుకి ఆడవాళ్ళెవ రొచ్చినా ఏదో నెపం మీద ఆ ఏంగిల్లోంచి చూస్తాడు. అతని కదో సరదా. చాక్‌లెట్ పట్టుకున్న చేతులు సన్నగా వణకసాగాయి. గొంతు తడారిపోతూంది.

దశరథుడు ఏం చేస్తున్నాడో నాగూ గ్రహించింది. "నేను వెళతా. అంటూ పక్కకి తిరిగింది.

చటుక్కున తన చేతిలోని కాడ్‌బరీస్ చాక్లెట్ ఆమెకి ఇచ్చాడు.

"అమ్మో. ఇది చాలా ఖరీదనుకుంటా నే!"

"అందుకే ఇచ్చాను. ఫరవాలేదు. తిను."

"ఇంటికి వెళ్ళి తింటాను".

"ఒద్దొద్దు. ఇక్కడే తినేసి పో."

చాకెలెట్ రేపర్ని తీసి తినసాగింది నాగు. చాలా బాగుంది సుమా! అనుకుంది.

"ఇలా రా, నాగమ్మా" అని దశరథుడు పిలవగానే అటు వెళ్ళింది. కొట్టు చివరున్న స్టూలు చూపించి 'కూర్చో' అన్నాడు. ఒక చేతిలో బియ్యం సంచీ, మరో చేతిలో చాక్లెట్. దశరథుడు ఆమె దగ్గరగా వెళ్ళి నిలబడ్డాడు. ముఖంలో చిరు చెమట. ఒక చేతిని నాగూ భుజం మీద వేసి మరో చేతిని గుండెల మీద వెయ్యబోయాడు. భయంగా ఆమె ముఖంలోకి చూసి ప్రమాదం లేదని తెలుసుకున్నాడు.

"వూళ్ళో కుర్రకారు నిన్ను చూసి పిచ్చెక్కి పోతున్నారు తెలుసా?"

"తెలుసు."

"నేను చెప్పినట్టు చేస్తే మరో చాక్‌లెట్ ఇస్తాను."

తినడం ఆపి ప్రశ్నార్థకంగా చూసింది.

"లోపల గదిలోకి రా. చెబుతాను" అంటూ అటు నడవ బోయాడు.

చాక్‌లెట్ తినడం అయిపోయింది. నాగూ లేచి షట్టర్స్ వేపు నడిచింది. "మరోసారి వస్తాను దశరథా" అంటూ షట్టర్స్ ఎత్తడానికి వంగింది.

"నాగమ్మా! ఉండుండు! కావాలంటే డబ్బుకూడా ఇస్తాను".

షట్టర్స్ కొద్దిగా లేచాయి.

"వినవేం? ఏం కావాలన్నా ఇస్తాను" అన్నాడు ప్రాధేయ పూర్వకంగా.

చటుక్కున వెనుదిరిగి చూసింది.

"ఇప్పుడు కాదు. మరోసారి" అనేసి చకచక వీధిలోకి నడిచింది. దశరథుడి వెర్రి చేష్టలకి అర్థాలు ఏమిటో ఆ వయసులోనే నాగూ గ్రహించక పోలేదు. తన తల్లి సెక్స్ జీవితం పదో ఏటనే ప్రారంభం అయిన విషయంకూడా తెలుసామెకు. మవునంగానే ఇంట్లోకి నడిచి సంచీ మూలని పెట్టింది. మాత్రలు తల్లి చేతికి ఇచ్చింది.

"ఏమైనా అన్నాడమ్మా దశరథుడూ?" అనడిగింది తల్లి. "ఏం లేదు" అని ముక్తసరిగా జవాబిచ్చింది.

(సశేషం)

ఆప్కోవారి సంచలన సౌందర్యాలు
కోటి దీపకాంతులతో మీ సౌందర్యాలకు కొసమెరుగులు దిద్దుతూ వస్తోంది దివ్యదీపావళి!
సంప్రదాయ వైభవాలకు సంకేతంగా నిలుస్తున్నై ఈనాడు ఆప్కో చేనేతలు
అశేష ప్రజావళికి దీపావళి శుభాకాంక్షలందిస్తోంది ఆప్కో!!
ఆప్కో చేనేతలు
APSHWCSL
ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ హేండ్లూం వీవర్సు కోపరేటివ్ సొసైటి లిమిటెడ్ హైదరాబాద్-500 029.
kiron/apco/83Di

పిత్రార్జితాన్ని స్వార్జితాన్ని సంతానానికి పంచి పెట్టిన దొర కొన్నాళ్ళకి కష్టాల్లోపడ్డాడు. కట్టు కున్నది కాటం చేసింది. చేరదీసినదాన్ని ... ఇది వరకులా పోషించలేక పోతున్నాడు. ప్రతిదానికీ కొడుకుల్నే అడగాలి. వాళ్ళని ఎంత బక్కిరితెచ్చినా దొరగారి తాగుడికే సరిపోవడం లేదు. సీసాపుచ్చుకొని సాయంత్రం అయ్యే వేళకి వెంకటరత్నం ఇంటికి వస్తాడు. అక్కడే తిని నిద్రపోయి తెల్లవారాక పెద్దకొడుకు పంచని చేరుతాడు.

దొర తన పేర రాసిన ఇల్లంటూ ఒకటుంది కనుక కొంత బాధ తప్పింది. మరి తిండికి ఏం చెయ్యాలి?... ఇదే వెంకటరత్నం ఆవేదన. తనకా ఒంటిమీదకి నలభై ఏళ్ళొచ్చాయి. ఇప్పుడు తన కెవరిస్తారు ఉద్యోగం? తనకి వీణ వచ్చును. కలిగిన వాళ్ళ పిల్లలకి నేర్పుదామన్నా వచ్చేవారు కరువయ్యారు. 'అలాంటి వాళ్ళ ఇళ్ళకి మా పిల్లల్ని పంపం బాబూ' అనేవారు ఆమె మొహం మీదనే. గత్యంతరం లేక పక్కవీధిలో ఉన్న బీడీ ఫ్యాక్టరీలో నౌకిరికి కుదిరింది వెంకటరత్నం.

దేవగాంధారి రాగంలో గాయకులు పాడే పుత్తాలకి, కూర్చిన శబ్దాలకి అడుగులు పట్టిన కళాకారిణి చేతులు బీడీలు చుట్టడం ప్రారంభించాయి. భేరి, నగారా, టక్కు, టమారం, ఘర్ఘ మద్దెల, సూర్య మండలం, చంద్ర మండలం, పంచముఖం, మృదంగం, ముఖ వీణ, తాళవాద్యాలకు అనుగుణంగా, రసికజన సమ్మోహనంగా నాట్యమాడిన నర్తకి పాదాలు బీడీ ఫాక్టరీకి యాంత్రికంగా వెళ్ళి రావడానికి అలవాటు పడ్డాయి. సౌందర్యవిలసితమై, హృదయరంజకంగా అభిన యించే మోము బీడీలు చుట్టే పనిమీదే కేంద్రీకృతం కాసాగింది. యదుకుల కాంభోజిలోని పదవర్ణం 'స్వామి నిన్నే నమ్మితిరా ... ఈ వేళ నాపై ...' అంటూ గాయని పాడగా —ఆ పద లాలిత్యం, సంగీతం అత్యద్భుతంగా తోచి ఉత్తేజపరచగా అభినయించిన ఆ దేహం బీడీ ఆకుల నడుమ మగ్గడం ప్రారంభించింది... ఒకోసారి ఆమెకు అన్పించేది... దొరని 'మన్నా' చేసి, మరెవరి పంచనైనా చేరితే...? 'నలభై ఏళ్ళొచ్చాక, ఇంకెవడు వస్తాడు మోహించడానికి?' అని అంతలోనే డీలా పడిపోయేది.

కూతురు నాగాంబిక పన్నెండో ఏటనే పుష్పవతి అయింది. ఆ సంగతి ఎవరికీ తెలియకుండా దాచింది. రెండేళ్ళు గడిచాయి ఎలాగో? ... బీడీ ఫాక్టరీలో పని అయ్యాక వోపిక ఉన్నప్పుడల్లా ఇంటిలో అప్పడాలూ వడియాలూ చేసి అమ్మేది. పదో పరకో వస్తాయని ఆశ...! చిన్న నాటనే భరత విద్యలో ఆరితేరిన చిన్నారి కూతురు అప్పడాలు వత్తుతున్నా, విస్తళ్ళు కుడుతున్నా ఆ తల్లి కళ్ళలో నీళ్ళు నిలిచేవి.

కాని ఏం చేస్తుంది?

మరి బతుకు తెరువెలా? ?

ఆ రోజుల్లోనే ...

* * * *

మండు వేసవి. మధ్యాహ్నం నిప్పులు చెరుగుతూ ఎండ. వీధులన్నీ నిర్జనంగా ఉన్నాయి. పశువులు, పక్షులు సమస్త జీవజాలం నీడ వదిలి బయటికి రావడం లేదు. వెంకటరత్నం మంచం మీద పడుకుని విసన కర్రతో విసురుకుంటోంది. నాగమ్మ ఒక మూల చాప వేసుకుని అన్నమాచార్య కీర్తనలు చదువు కుంటూంది.

ఉన్నట్టుండి ''నాగూ'' అని పిలిచింది తల్లి.

పుస్తకంలోంచి దృష్టి మళ్ళించి 'ఏమిటి?' అన్నట్టు చూసింది కూతురు.

''నాని బాబుని పిలువమ్మా.''

''నువ్వే కదమ్మా, విస్తరాకులు తెమ్మనిపంపావు? వెళ్ళి చాలాసేపయింది ...''

''వూ ...'' అని మూలిగి మరో పక్కకి తిరిగి పడుకుంది.

నానిబాబు బ్రాహ్మల అబ్బాయి. ఎనిమిదేళ్ళ క్రితమే తల్లీ దండ్రీ పోగా దిక్కులేనివా డయ్యాడు. జాలిపడి వెంకటరత్నం చేరదీసింది. నాగూ ఈడువాడే ఆ అబ్బాయి కూడా. బీడీ ఫాక్టరీ మేనేజరుకి చెప్పి ఉద్యోగం కూడా ఇప్పించింది. నానిబాబు తల్లి అంటే ఆమెకు వల్లమాలిన అభిమానం ఉండేది. తమ డాబా ఎదురింట్లోనే వాళ్ళుండేవారు. బ్రాహ్మల మన్న అహంకారం కాని, గొప్పకాని ఏ కోశానా ఉండేదికాదావిడకు. ఎవరూ చూడకుండా ఆవకాయో, నిలవ పచ్చడో తెచ్చి ఇచ్చేది ...

''నాగూ ...''

వెలువడ్డాయి!
నవంబర్ 8కి విడుదల

లల్లాదేవి
• గలగలా గోదారి (ఆంధ్రజ్యోతి వీక్లీ సీరియల్) ....రు.16.00
ఆర్య అనార్యుల సంగ్రామచరిత్ర
• సమ్రాట్ అశోక-1 (ఆంధ్రజ్యోతి డైలీ సీరియల్) రు.15.00
• సమ్రాట్ అశోక-2 (ధర్మచక్రప్రవర్తనం) రు.12.00

శ్రీప్రసాద్
• సురాట్ ఉడ్డాలా (విజయ సీరియల్) .... రు.15.00

చిట్టారెడ్డి సూర్యకుమారి
• కాళింది (చిత్రభూమి సీరియల్) .... రు.20.00
• లవ్ స్టోరీ (ఆంధ్రభూమి సీరియల్) .... రు.15.00

నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్ - విజయవాడ-2

నూతన యవ్వనం పొందండి!

జీవితములో పోగొట్టుకున్న యవ్వనము, నరముల బలహీనతలను తిరిగి పొందుటకు ఇతర చికిత్సలవలన ప్రయోజనము పొందక విసుగు చెందినవారు సంపూర్ణ సుఖము పొందు చున్నారు.

భారత ఆయుర్వేద వైద్యములో నిపుణత పొందిన
కవిరాజ్
డా॥ డి. హనుమంతరావు
మహంకాళివీధి, సికింద్రాబాదు. (GOVT REGD)
సలహా ఫీజు 10 రూ. * మందుల ఖర్చులు ప్రత్యేకం.
సంప్రదించు వేళలు:
ఉదయం 8 నుండి 12 వరకు పగలు 3 నుండి 7 వరకు.
ఆదివారం: ఉదయం 8 నుండి 12 వరకు.
ప్రతి నెల 4,5 తేదీలల్లో విశాఖపట్టణం
హోటల్ ఊటి డాబాగార్డెన్స్ లో క్యాంపు కలదు.

దీపావళి శుభాకాంక్షలతో

ఫోన్: 345 గ్రామ్సు: ఫైనాన్స

శ్రీరామా ఫైనాన్స్ కార్పొరేషన్

మోటార్ & జనరల్ ఫైనాన్షియర్స్

పి.బి.నెం: 6, **బొబ్బిలి**-532 558 విజయనగరం జిల్లా

ఇతర ఆఫీసులు.

పి.బి.నెం: 2020, 30-15-35,
డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020
ఫోన్: 64466 గ్రామ్సు: ఫైనాన్స్
టెలెక్స్: 0495-330

మేజర్ పి.కె.దాస్ బిల్డింగ్స్,
నయాచౌక్,
కటక్-753010 (ఒరిస్సా),
ఫోన్: 20752 గ్రామ్సు: ఫైనాన్స్,

40. రామానుజం స్ట్రీట్, టి.నగర్, మద్రాసు-600017
ఫోన్: 446746 గ్రామ్సు: రామ్‌ఫిన్

సులభమైన షరతులపై కమర్షియల్ వాహనములకు ఋణములు ఇవ్వబడును
మరియు
ఆకర్షణీయమైన వడ్డీరేట్లపై ఫిక్సడ్ డిపాజిట్లు అంగీకరించబడును.

సి.వి. సీతారామ స్వామి
మేనేజింగ్ పార్ట్‌నర్

devarz.,

12

అదే రోజు రాత్రి ...

సరిగ్గా పన్నెండు గంటల ప్రాంతంలో ...

న్యూ సెంటార్ హోటల్లో తన రూంలో డ్రెసింగ్ టేబిల్ ముందు నిలబడిన కాబరే డాన్సర్ మిస్ నాగిని—అద్దంలోని తన ప్రతిబింబాన్ని చూసుకుంది. బాత్‌రోబ్ విప్పేసి గుండెల మీద అరచేతుల్తో రుద్దుకుంది.

అప్పటివరకూ మధూలికలో డాన్స్ చేసి వచ్చిన నాగిని హృదయం ఇప్పుడు ఆనందంతో గంతులు వెయ్యసాగింది. చందన తైలం శరీరానికి రాసుకుంది. రోజ్ వాటర్‌తో తనివితీరా స్నానం చేసింది. కాళ్ళ నొప్పులు కొంచెం తీరిన ట్టనిపించింది. కండరాలు కొద్దిగా సడలినట్టయింది. వైటిష్ బేస్ మీద పౌడర్ని మొహానికి రాసుకుంది. స్పాండెక్స్ జంప్ సూట్, న్యూవేవ్ రుంబా ధరించి, ఆ బిగుతు దుస్తుల ఎఫెక్ట్ ఎలా ఉంటుందోనని అద్దంలో తన ప్రతిబింబాన్ని ఆదుర్దాగా చూసుకుంది. తన శరీరంలోని ప్రతి వంపునీ అవి స్పష్టంగా చూపిస్తున్నాయి. ఊపిరి పీలుస్తూ ఉంటే అవి మరింతగా తన ఒంటికి అతుక్కుపోతున్నాయి. రొమ్ములు కొద్దిగా కన్పించేలా జిప్ కిందికి లాగింది. సంతృప్తిగా తల ఆడించింది. అద్దంలోనే తన ప్రతిబింబాన్ని చూస్తూ 'వాటే బ్యూటీ' అని మెచ్చుకుంది.

పక్కనే మంచం మీద ఇందాకతను పడేసిన కవర్లోని కాగితాన్ని అందుకొని మరోసారి చదివింది. ఇంతకుముందు ఎన్నిసార్లు దాన్ని చదువుకుందో లెక్కేలేదు. ఉత్తరం అది. ఇంగ్లీష్‌లో ఉంది. చేత్తో రాసింది.

"నేను మీ అభిమానిని. మీ డాన్స్ అంటే నాకు చాలా ఇష్టం. మీతో ఒక వ్యాపార విషయం మాట్లాడాలి. రేపు రాత్రి వీలవుతుందని ఆశిస్తాను" అని మాత్రం ఉంది. కింద 'ఇర్విన్ స్టీల్‌మన్' అని సంతకం ఉంది. ట్రాన్స్ అట్లాంటిక్ హోటల్స్ లిమిటెడ్ లెటర్ హెడ్ అది. శ్రీలంకలో, జపాన్‌లో, పాకిస్తాన్‌లో, అమెరికాలో, థాయ్‌లాండ్‌లో, ఇండొనీషియాలో, న్యూజిలాండ్‌లో, ఫిలిప్పీన్స్‌లో ఈ ట్రాన్స్ అట్లాంటిక్ హోటళ్ళున్నట్లు ఆ లెటర్ హెడ్ చెప్తోంది. ఈ ఇర్విన్ స్టీల్‌మన్ హోదా ఏమిటో? ఏ భాష మాట్లాడుతాడో? ... అసలు తనతో ఏం మాట్లాడా లనుకుంటున్నాడో? లెటర్ హెడ్ కాగితం మాత్రం మహా దర్జాగా, ఖరీదుగా ఉంది.

రేపు రాత్రికి వస్తాడు.

తప్పక వస్తాడు.

అతన్ని అలరించి మురిపించాలి.

ఈ నరక కూపం నుంచి మరెటయినా పోవాలి... అనుకుంటూ ధరించిన దుస్తులు తీసేసి నైటీలోకి మారింది. లైట్లన్నీ ఆర్పేసి బెడ్ మీద వాలింది. కళ్ళు మూసి ఏవేవో ఆలోచనల్లోకి ... గతంలోకి జారిపోయింది.

సరిగ్గా ఇరవై ఏళ్ళ క్రితం ...

ఆది విజయనగరం ...



• • • •

నాగాంబిక తల్లి పేరు వెంకటరత్నం. అందరూ ఆమెను కన్నమ్మా అని పిలిచేవారు. నాగాంబికను 'నాగూ' అనేవారు.

నాగుకి అప్పుడు పద్నాలుగేళ్ళు.

ఆలయ నృత్య విద్యలో వెంకటరత్నం అందెవేసిన చెయ్యి. ఆ నృత్యాలు ఆ రోజుల్లో అందరూ చేసేవారు కాదు. కొందరికే అది పరిమితం.

నడుమ నర్తకి. పక్కని కుడివేపున నాట్యాచార్యుడు. తాళధారి. ఇరుపక్కలా మార్దంగికులు. వారికి మధ్యలో గాయకులు. శ్రుతి, ముఖవీణ, వేణువును ధరించిన వాద్యగాళ్ళు.

ఆయా దేవతలకి స్తానకాలు ...వేణువు, ముఖవీణ తదితర వాద్యాలను పూరిస్తూ నృత్యారంభంతో అంబరం ... అంబరాన్ని నుసరించి ఆయత్త ప్రదర్శన. పుష్పాంజలి ... ఆలాపచారి ... మేళప్రాప్తి ... తరవాత భ్రమర నర్తనం ... బ్రహ్మ తాళంలో ...

'తా తై తై దత్తత్తాం

ఆ తై తై దత్తతాం

తద్దీ శృతకజం ... తదిమిత కిట తకజం

తక్కిట తక — ధిక్కిట తక

'తోం గిట తక— నంగిట తక ...'' అంటూ వెంకటరత్నం నృత్యం అభినయిస్తే చిన్నా పెద్దా కళ్ళన్నీ అటే ఉండేవి. ఆమె విన్యాసాలు చూడ్డానికి రెండు కళ్ళూ చాలేవికావు. పుణ్యతిథుల్లో ఆయాల్లో నృత్య ప్రదర్శన చేసే వెంకటరత్నం హఠాత్తుగా మరుగునపడిపోయింది. దేవదాసీ చట్టం ఆమెను నాలుగు గోడల మధ్య బంధించింది.

అప్పటికే నాగు పుట్టింది. నా అన్న వాళ్ళు లేరు. వో సినిమాహాలూ, రైసుమిల్లూ, పెద్ద బట్టల వ్యాపారమూ ఉన్న వో 'దొరగారు' చేరదీస్తానని అనీ అనక ముందే 'సై' అని అంగీకరించింది వెంకటరత్నం. అలాగే రోజులు నెట్టుకురా సాగింది. కూతురు నాగుకి వోనమాల్తోపాటే నృత్యమూ నేర్పింది.

పదకొండో ఏటనే నాగాంబిక రంగపూజ చేసింది. పదుగురూ వోహో అన్నారు. నాగాంబికకు అన్ని అర్హతలూ ఉన్నాయి. శాస్త్రీయ మయిన సంప్రదాయ పరమైన వారసత్వం ... నృత్యాభినయానికు అవసరమైన సౌందర్యం ... లయను, రాగాలను జతులను అర్థం చేసుకో గల సంగీత పరిజ్ఞానం ... అన్ని విధాలా అర్హులైన ఇద్దరు గురువులు... ఒకరు తన తల్లి ... మరొకరు నాట్యాచార్యుడు నటరాజు. పన్నెండేళ్ళు వచ్చీ రాని చిన్నారి గజ్జెకట్టి రంగస్థలం మీద అభినయిస్తూంటే — ఆ అభినయసౌందర్యం, హావభావ విలాసం, జతుల గతులు రసిక ప్రపంచాన్ని ఆనందాంబుధిలో ముంచేవి. శిష్యురాలి నాట్యకళా కౌశలం చూసి నాట్యాచార్యుడే మురిసిపోయేవాడు. లయ తప్పని విన్యాసం, భావ స్ఫోరకమైన అభినయం, అందమయిన వదనం ... నాగుకి అందిన వరాలు. వైజయంతిమాల, యామినీ కృష్ణమూర్తి, సంయుక్తా పాణిగ్రాహి, మల్లికా సరాభాయ్, సోనల్ మాన్‌సింగ్, రాధారెడ్డి, చిత్రా విశ్వేశ్వరన్... వీరందరూ నాగాంబిక ఆరాధ్యదైవాలు. వారిలా రస జగత్తులో యశశ్చంద్రికలు సాధించాలని అనుక్షణం తపన.

నాగు ఒడ్డూ పొడుగూ తీర్చి దిద్దినట్లు ఉండేది. అందంగానూ ఉండేది. ముఖంలో అభిమానం, తనువులోని అణువణువులో లయ, గతి ... పాదాల్లో అడుగుల క్రమం ... చేతుల్లో ముద్రలు ... ఏక కాలంలో ప్రదర్శించ గలిగే నేర్పూ, నేరుపూ ఉన్నాయి.

పద్నాలుగు ఏళ్ళు వచ్చేసరికి ఆమె నాట్యవిన్యాసం పరిణతి చెందింది. విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ లాంటి పట్నాల్లో పాతిక్కి పైగా ప్రదర్శనలు ఇచ్చింది. డబ్బు సంగతి అలా ఉంచితే, ప్రేక్షకుల ప్రశంసలు తల్లీ కూతుళ్ళని మహదానందంలో ముంచేవి. తన ఆరాధ్యదైవాల్లా తనూ విదేశాల్లో నృత్య ప్రదర్శన లివ్వాలని, పేరు సంపాదించాలని... ఆ అవకాశంకోసం అనుక్షణం ఎదురు చూసేది నాగు.


భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీ
దీపావళి
బంపర్ డ్రా!
బంపర్ బహుమతి: రూ. 30 లక్షలు
(అన్ని సీరీస్‌లకు కలిపి)
ప్రత్యేక బహుమతి: రూ. 5 లక్షలు
(అన్ని సీరీస్‌లకు కలిపి)
5 మొదటి బహుమతులు: ఒక్కొక్కటి రూ. 1 లక్ష
మొత్తం బహుమతుల విలువ: రూ. 68,83,000
మొత్తం బహుమతుల సంఖ్య: 1,63,255
డ్రా తేదీ:
23.11.1983
టిక్కెట్ వెల:
రూ. 3.
ఎల్. హాలకొండయ్య, ఐ.ఏ.ఎస్.
కమీషనర్ ఫర్ స్మాల్ సేవింగ్స్
అండ్ స్టేట్ లాటరీస్,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హిమాయత్‌నగర్,
హైదరాబాద్ 500 029.
FLASH-CSL-837

ఇద్దరూ కారెక్కారు. ఇంజన్ స్టార్ట్ చేశాక "అదేం, గురూ, వాళ్ళని ఒదిలేశావేం?" అన్నాడు చార్లీ.

"వాళ్ళు మామూలు మనుషులు కారు, చార్లీ; దేవతలంటావే—అలాంటి వాళ్ళు. ఒకళ్ళ నౌకళ్ళు అమితంగా అభిమానిస్తున్నవాళ్ళు. స్వచ్ఛమైన ప్రేమకి ప్రతిరూపాలు. అలాంటి వాళ్ళని నేను గౌరవిస్తాను" అని జవా బిచ్చాడు ఫణి.

"సరే ఎటు పోదాం?"

"అబిడ్ సర్కిల్ వేపు పోనియ్యి."

కారు పావు గంటసేపు ముందుకి సాగింది.

"ఎక్కడ?"

"న్యూ సెంటార్ హోటల్ ముందు ఆపు."

కారాగింది.

వంద రూపాయల నోట్ల కట్ట తీసి చార్లీకి అందించాడు ఫణి.

"బాల్‌చంద్ పేరుమీద రూం నెంబర్ 202 రిజర్వ్ చెయ్యి. పది రోజులు స్టే. ఎడ్వాన్స్ ఎంత కావాలంటే అంత ఇయ్యి. నేను కార్లోనే ఉంటాను. ఎకామడేషన్ రేపట్నుంచీ కావాలను" అని వెనక్కి చేరబడి సిగరెట్ వెలిగించాడు.

"ఎడ్రస్?"

"కేరాఫ్ రత్న జ్యూయెలర్స్, కన్నాట్ ప్లేస్, ఢిల్లీ. పర్పస్— బిజినెస్." ముక్తసరిగా అన్నాడు ఫణి.

"ఓకే, బాస్." చార్లీ వెళ్ళిపోయాడు.

ఫణి సిగరెట్ పీలుస్తూ ఆలోచనలో మునిగాడు.

అయిదు నిమిషాలకే చార్లీ తిరిగి వచ్చాడు.

"సారీ, బాస్! ఆ రూం లాభంలేదు. ఇంకేదన్నా రూం కావాలా అనడుగుతున్నారు."

"ఏం ... ఏమైంది?"

"ఇవాల్టి వరకూ అది ఖాళీగానే పడుందట. ఇన్నాళ్ళూ థర్డ్ ఫ్లోర్‌లో ఉన్న వాళ్ల కాబరే డాన్సర్‌కి రూం నెం—202 ఇచ్చారట."

"ఏడిశారు." పళ్ళు పటపట కొరికాడు ఫణి.

చార్లీ బిత్తరపోయాడు.

"ఎవ రా డాన్సర్? ఎన్నాళ్ళయింది వచ్చి? ఇంకా ఎన్నాళ్ళుంటుంది ... పో ! కనుక్కురా."

ఆఘ మేఘాల మీద చార్లీ వెళ్ళాడు. అలాగే తిరిగి వచ్చాడు.

"డాన్సర్ పేరు మిస్ నాగిని. ఢిల్లీ నుంచి వచ్చి నెల రోజు లైందట. థర్డ్ ఫ్లోర్లో ముందుండేది. గ్రౌండ్ ఫ్లోర్లో మధూలిక బార్ కమ్ రెస్టారెంట్‌లో కాబరే డాన్సులు చేస్తుంది. ఎంచేతో, ఏమో రూం నెం 202 ని మేనేజిమెంటు ఇవాళే ఆవిడ కిచ్చింది. ఇక్కడ ఉన్నన్నాళ్ళూ ఆ రూంలోనే ఉంటుందిట!"

చార్లీ మాటలు విని నిదానంగా కారులోంచి కిందికి దిగాడు ఫణి. అల్లంత దూరాన బాగా బలిసిన లేడి పిల్లని పసిగట్టిన పులి నడక, ఒడుపూ స్ఫురించాయి చార్లీకి.

డిక్కీలోంచి ఒక కవరూ, లెటర్ హెడ్ తీసి మళ్ళీ సీట్లో కూర్చున్నాడు. లెటర్ హెడ్ మీద ఏదో గబగబ రాసి దాన్ని మడిచి కవర్లో పెట్టాడు. కవరు మీద మిస్ నాగిని అని మాత్రం ముత్యాల కోవలాంటి అక్షరాలతో రాశాడు.

"ఇప్పుడే వస్తా" అంటూ మధూలిక వేపు నడిచాడు—నిదానంగా ... అడుగులు లెక్కిస్తున్నట్టు.

అంతలోనే వచ్చిన ఫణి—"పనైంది. పద పోదాం"! అన్నాడు.

కారు దిల్‌సుక్ నగర్‌వేపు సాగింది.

"ఏం చేద్దాం, బాస్? మన ప్లాన్ వృథా యేనా?" అనడిగాడు చార్లీ ఆందోళనగా.

"కాదు. అనుకున్నట్టు అయి తీరాల్సిందే! చెప్పినట్టు వింటే మిస్ నాగిని బాగుపడుతుంది. లేకపోతే ప్రాణాలకే ముప్పు తెచ్చుకుంటుంది" అన్నాడు ఫణి అదే తన నిర్ణయమైనట్టు.

"అనుకున్న ప్రకారం చేసుకుపోవడమేనా ... మనం?"

"అంతే!"

'ఎవరో ఈ నాగిని? ఎప్పుడన్నా చూశానా?' అనుకుని కణతలు రుద్దుకున్నాడు ఫణి.

చూసిన గుర్తు రాలేదు.

రావూస్ క్లినిక్

ఓ.బి.రోడ్
తెనాలి

హస్తప్రయోగం, అంగంచిన్నదగుట నరముల బలహీనత శీఘ్రస్ఖలనము, సుఖవ్యాధులకు. పిచ్చి. మతిభ్రమలకు, శాస్త్రీయచికిత్స, పోస్టుద్వారాచికిత్సకలదు. స్వయంగా పరీక్షించి సలహాలు, మందులు ఇవ్వగలము.

డా॥ పి. వి. కె. రావ్ B.A.,
సెక్స్ స్పెషలిస్టు, వైద్యవిద్వాన్, వైద్యాచార్య
ఫోన్స్: 3700 అండ్ 4010
ఆయుర్వేద ఇంజెక్షన్లు విద్యుచ్ఛక్తి పరికరములతో ప్రత్యేక చికిత్స కలదు.
PUSHPA SUVARNA

చెవుడు

మా స్పెషలిస్టు శ్రీ హరికృష్ణన్ గారిని సంప్రదించి మీ చెవిటికి సరిపడే వినికిడి సాధనకై సలహా పొందండి. వారు ఆడియోమీటర్లతో మీ చెవులను పరీక్షించి మా వద్దగల వివిధ ప్రపంచ ప్రఖ్యాత శ్రవణ యంత్రములు (ఫిలిప్స్, నోవాక్స్) మీకు తగినవి నిర్ణయిస్తారు. మీ వద్దగల శ్రవణ యంత్రములను తక్షణమే మరమ్మత్తు చేసి ఇవ్వగలరు. విడిభాగములు కూడా మావద్ద లభించును.

ఈ క్రింది చోట్లవారిని కలవండి!

విశాఖపట్టణము	హోటల్ ఊటి	ప్రతినెలా 15 వతేది.
కాకినాడ	శ్రీద్వారకా లాడ్జి	" 16 "
రాజమండ్రి	హోటల్ శ్రీదుర్గ	" 17 "
తణుకు	హోటల్ మధుమతి	" 18 "
విజయవాడ	వెల్‌కం హోటల్	" 19 "
గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణభవన్	" 20 "

సంప్రదించు వేళలు: ఉ: 9 గం: నుండి సా: 5 గం: వరకు.

MEINMREI83

NMB PHILIPS novax

నియో మోడరన్ రేడియో & ఎలెక్ట్రానిక్స్

లక్ష్మీనరసు మాన్షన్, 95 పార్క్‌లేన్, సికింద్రాబాద్-3. ఫోన్: 76700

ఇదిగో! మంచి కుట్టుమిషన్ ఒకదానికి మరిన్ని మెరుగులు!

కొత్త మెరిట్ సింగర్ వెరైటీ



మెరిట్ సింగర్ వెరైటీ ప్రపంచమంతటా తరతరాల గృహిణుల హృదయాలను దూరగొన్నది. ఇప్పుడు, సుపరిచితమైన అదే రూపంలో ఎన్నో కొత్త సౌకర్యాలను పొందుపరిచి, అత్యధిక ప్రయోజనం, పొదుపు, ఆనందం మీకు లభించేలా అందించబడుతోంది.

ఆ సరికొత్త సౌకర్యాలు ఇవీ:

1. డ్రాప్ ఫీడ్ ఏర్పాటు— బట్టలు దెబ్బతినకుండా కుట్టుకోడానికి సులువైన మార్పులు చేసుకునే వీలు. ఎంబ్రాయిడరీ ప్లేటు వాడవలసిన అవసరం కూడా తప్పుతుంది.
2. ఫ్లిప్ ఓపెన్ స్లైడ్ ప్లేటు— బాబిన్ కేస్ తీయడం పెట్టడం త్వరగా చేసుకునే వీలు.
3. ఓపెన్ టైప్ షటల్ రేస్— దారం ఇరుక్కున్నప్పుడు వెంటనే తీసుకునే వీలు. స్క్రూ-డ్రైవర్‌తో పనిలేదు. తుడవడం వగైరాలు మీకై మీరే చేసుకోవచ్చు.
4. చేతికి అందుబాటులో త్రెడ్ కట్టర్—కత్తెరతో పని లేకుండానే దారం తెంపే వీలు.

మెరిట్ సింగర్ వెరైటీ కోరుకోవడానికి ఇంకా కారణాలు కావాలా? 125 ఏళ్ల పైగా విశ్వవ్యాప్త అనుభవంగల సింగర్ మద్దతుతోటి 5 ఏళ్ల గ్యారంటీ. అనుకూలమైన వాయిదా కొనుగోలు పథకాలు. అత్యుత్తమ విక్రయానంతర సేవ. ఇక మీ జీవితాంతం కుట్టుపనిలో ఆనందం మాట పరేసరి!

ఇండియన్ సూయింగ్ మెషిన్ కంపెనీ లి.
(ది సింగర్ కంపెనీ, యుఎస్ఎ యొక్క అనుబంధ సంస్థ)
207 డి.ఎన్. రోడ్, బొంబాయి-400001.

మెరిట్* సింగర్ వెరైటీ

సింగర్*— మంచిదానికి మెరుగు పెట్టడం ఒక నిరంతర ధ్యేయం

*ది సింగర్ కంపెనీ ట్రేడ్‌మార్క్.

CHAITRA-SM-540 B TEL

''అదంతేలే. అక్కడయితే ఎవరన్నా కొట్టే స్తారని భయం!''

''మరి లేడీ టూరిస్టుల సంగతేమిటి, గురూ?''

''చెబుతాను. వాళ్ళని పరిచయం చేసుకోవడమే గగనం. అదంటూ అయితే, మిగతాది చాలా ఈజీ. ఖజురహో, లింగరాజ దేవాలయాల మీద బొమ్మలు చూసి, అప్పటికే రకరకాల ఫాంటసీల్లో తేలిపోతూ ఉంటారు. పక్కని బాయ్ ఫ్రెండ్సో, మొగుడో ఎవడున్నా సరే, వాడటు జరగ్గానే వీళ్ళిటు వచ్చేస్తారు. అదంతా మన 'కృషి' మీద ఉంటుంది. ఇక షరా మామూలే. మన అందాల గది, సంగీతం, చల్లదనం, మనం. వచ్చింది కాస్త నిద్రలోకి జారగానే మన పని కానివ్వడం. అదీ కాగానే జాగ్రత్తగా కార్లో దాన్ని అది బస చేసిన హోటల్ ముందు వదిలేసి చక్కా వెనక్కి రావడం. ఇలా ఆరు నెలల కో సారి మాత్రం చేసేవాడిని. ఒకసారి బొంబాయి, మరోసారి ఢిల్లీ ఇంకోసారి కలకత్తా. ఇలా ఎన్నో ఊళ్ళు, ఎన్నో పేర్లు, రకరకాల వేషాలు. ఇంత హడావుడిలోకూడా 'ఆ మొహం' కోసం వెతికే వాడిని. కానీ ప్రయోజనం లేకపోయింది'' అంటూ సిగరెట్ వెలిగించి గట్టిగా దమ్ము లాగాడు ఫణి.

కారు రయ్యిన పోతూంది.

ఇద్దరూ మౌనంగా ఉన్నారు.

అల్లంత దూరంలో గోల్కొండ.

''ఒకసారి శ్రమ వృథా అయ్యేది, చార్లీ. ఆడ టూరిస్టులతో మన కెప్పుడూ పేచీ లేదు. కానీ లాభం లేకపోయినా, వాళ్ళని అనుభవించిన తృప్తి ఉండేది. ఒకోడి దగ్గర కనీసం వంద డాలర్లయినా ఉండేవి కావు. దరిద్రులు. ఒకోసారి బాగానే గిట్టేది. ఒకసారేమయిందంటే.'' అంటూ ఫణి ఆగిపోయాడు.

ఒక నిమిషం ఆగి. ఫణి మాట్లాడకపోయేసరికి, తల పక్కకి తిప్పాడు చార్లీ. అతని దృష్టి ఎటో ఉంది.

''చార్లీ కారాపు'' అన్నాడు. రోడ్డు వారగా కారాగింది.

ఫర్లాంగు దూరంలో ఎవరో విదేశీ టూరిస్టులు. ఆడ, మగ. రోడ్డుమీద మూడు ఆటో లున్నాయి ఆటో డ్రైవర్లు టూరిస్టులతో పేచీ పడుతున్నారు. ''మెల్లిగా పోనీ. అక్కడాపు' అన్నాడు ఫణి. ఫణి చెప్పిన చోట కారాగింది. వాళ్ళిద్దరూ అమెరికన్ దంపతులు. ఇద్దరికీ అరవై పైనే ఉంటుంది వయస్సు. ఫుల్ లెంగ్త్ మింక్ తొడుక్కుం దామె. చేతి వేళ్ళకీ, చెవులకీ వజ్రాలు మెరుస్తూ కనిపించాయి. మడతలు నలగని ఖరీదైన సూట్లో ఉన్నాడతను. ఇద్దరూ డబ్బుకీ, అధికారానికీ అలవాటు పడ్డ వాళ్ళలా కనిపించారు. ఫణి కారు దిగి. ''మే ఐ హెల్ప్యూ'' అనడిగాడు నవ్వు చిందిస్తూ. వాళ్ళ మొహాల్లో పెద్ద రిలీఫ్.

గోల్కొండ చూశారు.

ఫోర్ ఏసెస్‌లో మకాం.

అదీ గమ్యం. అక్కడికి చేర్చడానికి ఒకో ఆటో డ్రయివరూ అయిదు వందలడుగుతున్నారట. డబ్బివ్వ క్కర్లేదు, డ్రాప్ చేస్తాను. రండనగానే వాళ్ళు కారెక్కారు. కారు వెనక్కి తిరిగింది. వోరకంట ఆటో డ్రయివర్లని చూశాడు ఫణి. వాళ్ళు తిట్టుకుంటు

దీపికా గోపిక

డాక్టర్ దాశరథి

దీపికాధరాలు
కోప నవాంకురాలు
చుంబించబోకోయి!
చుర్రుమంటాయి! !
ఆవహ్ని వక్షోజాలు
ఆ లింగనానికి కావు!
ఆ దీపాధరాలు
అగ్నిమాక్షిక మధురాలు!
మహాంధకార మహిషాలను
మహినుంచి తోలేయడానికి
వెలుతురు బెత్తాలు చేతపుచ్చుకుని
వెలుగుటంగవలు వస్తున్నారు
దీపికా గోపికలు
దేశానికి వోపికలు!
సహజ సౌందర్య కాంతులతో
సరసులను ఆకర్షించే జనపద మదవతులు వారు!
నాభీ ప్రదర్శనకు వెనకాడే
లోభికాదు దీప గోపాలిక!
శ్రోణిసైకతాలను వసనాలలో దాచుకోబోని
శోభావహ బాలిక ఈ దీపిక!
ఇవ్వాలి మనం నిండుస్నేహం
నవ్వులతో వెలగాలి మనగేహం
చక్కిలిగింతలు పెట్టే ఈ దీపావళి
ఒక్క రోజే ఉంటున్నందుకు నాలో కోపావళి!

న్నారు. కాదు. తనని తిడుతున్నారు.

ఆ దంపతులతో మాటలు కలిపాడు ఫణి. తన పేరు బూల్‌చంద్, డ్రయివ్ చేస్తున్నది తన తమ్ముడు కిషన్‌చంద్ అని పరిచయంచేసుకున్నాడు. వాళ్ళూ తమని తాము పరిచయం చేసుకున్నారు. విల్లీమార్టిన్, రెబెకా వాళ్ళ పేర్లు. డబ్బు వాసన గల్లే మాటలు విని ఫణి ఆలోచిస్తూ ఉండి పోయాడు.

ఫోర్ ఏసెస్ ముందు కారాగింది.

దంపతులు దిగుతూ రూం వరకూ రమ్మనీ, ఆతిథ్యం స్వీకరించమనీ సోదరుల్ని కోరారు.

తప్పదన్నట్టు అంగీకరించాడు.

రూంలోకి నలుగురూ వెళ్ళారు. తమ నెవరూ గుర్తించ లేదని ఫణికి కొండంత ధైర్యం. చార్లీ కుతూహలంగా ఫణిని గమనిస్తున్నాడు. నలుగురూ సోఫాల్లో కూర్చున్నారు. నాలుగు గ్లాసుల్లో స్కాచ్ విస్కీని నింపాడు మార్టిన్. తాగుడు మొదలెట్టారు. వాళ్ళ పెళ్ళయి పాతికేళ్ళయింది. పిల్ల ల్లేరు. తరగని డబ్బుంది. ఆ సందర్భంగా ఈ దేశ పర్యాటన కొచ్చారు ముందు ఢిల్లీలో దిగారు. ఆగ్రా వెళ్ళారు. ఒరిస్సా అయింది. ఇక ఆంధ్రప్రదేశ్. అదయ్యాక మధ్య ప్రదేశ్. రాజస్థాన్ వెళ్ళాలి. మంచి గైడ్ ఉంటే బాగుణ్ణు. ఇదీ వాళ్ళ వరస.

మధ్యలో ఎందుకో బ్రీఫ్‌కేస్ తీసి ఏదో చూసు కున్నాడు మార్టిన్. దాన్నిండా డాలర్లు. రూపాయలు కట్టలు. కట్టలు.

రెబెకా భర్త భుజాల మీద చెయ్యి వేసి చెక్కిళ్ళను ముద్దాడింది. 'పూర్ మార్టిన్' అని గుసగుస లాడింది.

ఫణి బుర్ర చురుగ్గా పని చేసింది.

చేతిలోని వాళ్ళ గ్లాసుల్లో చేరాయి.

తన గ్లాసు ఎత్తుతూ వాచ్ చూసుకున్నాడు ఫణి. ఫణి చేసింది చార్లీ గమనించాడు. ఏ మందు ఎన్ని నిమిషాల్లో నిద్ర పుచ్చుతుందో ఫణికి బాగా తెలుసు. ఎన్నో ఏళ్ళ ప్రాక్టీసది! మరొక్క ఇరవై నిమిషాలు.

రియాక్షన్ కోసం ఫణి ఎదురు చూడసాగాడు. మనిషి మనిషికీ తేడా ఉంటుంది. కాని సాధారణంగా, కళ్ళు బరు వెక్కుతాయి. వికారం అనిపిస్తుంది. మాటలు తడపడతాయి. ఎముకలు మట్టి ముద్దల్లా అయి కదలిక ఉండదు.

అనుకున్న వ్యవధి అయిపోయింది. అమెరికన్ జంట ఏవేవో కబుర్లు చెబుతున్నారు. ఒకరి పట్ల మరొకరికి ఉన్న ఆరాధన, అభిమానం వ్యక్తం చేస్తున్నారు.

బాగా అలిసిపోయినట్లున్నారు. ఇంక నిద్రపొండి అంటూ భర్తను లేవనెత్తాడు చార్లీ. తడతబడుతూ నడిచి మంచం మీద వెల్లకిలా పడుకున్నాడు. రెబెకానుకూడా నడిపించిమంచం మీదకు చేర్చారు.

మార్టిన్ ఫణిని చూసి అస్పష్టంగా ''గుడ్‌నైట్'' అని గొణిగాడు. రెబెకా ''థాంక్యూ'' అంది. ఇద్దరూ గాఢ నిద్రలోకి జారుకున్నారు.

పద ' అన్నట్లు చార్లీని చూసి గది తలుపులు దగ్గరగా వేసి బయటికి నడిచాడు ఫణి. మౌనంగా

అడిసన్స్ డ్యూరఫ్లెక్స్ సింథటిక్ ఎనామెల్స్

మీ ట్రక్‌లకి మరియు బస్‌లకి ఉల్లాసం కలిగించే ప్రత్యేకమైన కొత్తదనాన్ని ఇస్తాయి. కాంతినిస్తూ కాపాడుతాయి కూడా.

అది మీ ట్రక్ లేక బస్, తలుపు లేక కిటికీ ఏదయినా సరే అడిసన్స్ డ్యూరఫ్లెక్స్ సింథటిక్ ఎనామిల్స్‌తో అందచందాలు సంతరించు కుంటుంది. అడిసన్స్ డ్యూరఫ్లెక్స్ సింథటిక్ ఎనామిల్స్ అవన్నీ అందంగా కనిపించడానికే కాక ఎంతోకాలం అందంగా వుండడానికే సహాయపడతాయి. తళతళలాడే వివిధ వర్ణాల విశాల పరిధిలో లభ్యమయ్యే అడిసన్స్ డ్యూరఫ్లెక్స్ సింథటిక్ ఎనామిల్స్ బాగా మన్నుతాయి. ఎక్కువ కాలం నిలిచివుంటాయి. మొదటినుంచి చివరివరకూ మృదువుగా వుపయోగించడానికి అనువుగా వుంటాయి.

Addisons — విశిష్ఠ వర్ణవైభవాన్ని అందచేస్తుంది

ADDISONS
SUPERFINE PRODUCTS

ఉత్పత్తిదారులు:
అడిసన్స్ పెయింట్స్ & కెమికల్స్ లిమిటెడ్
హుజూర్ గార్డెన్స్, సెంబియం, మద్రాసు 600 011
(సింప్సన్స్ గ్రూప్‌కి చెందిన కంపెనీ)



APC-1007/TEL

కళాకృష్ణ

జె. బాపురెడ్డి

అంతలో ఫణికి నిన్న తా ననుకున్న సంగతి గుర్తొచ్చింది. ఏదైనా సెలూన్ దగ్గర కారాప మన్నాడు. అంతలోనే మనసు మార్చుకుని ఇంటికి—వెనక్కి పోనీయమన్నాడు.

నిమిషాల్లో ఇల్లు చేరుకున్నారు.

"ఇక్కడే ఉండు. పది నిమిషాల్లో వస్తాను" అంటూ ఇంట్లోకి వెళ్ళాడు. షేవింగ్ సెట్ రెడీ చేసి అద్దంలో తన మొహం చూసుకున్నాడు. రోజా ట్రిమ్ చేసుకునే ఆరు నెలల గడ్డాన్ని సాలోచనగా నిమిరాడు.

ఆ 'మొహాన్ని' అంతం చేసే వరకూ ఈ గడ్డం ఇలాగే పెంచుదామనుకున్నాడు మొదట.

కానీ నిన్న రాత్రి—

పన్నెండున్నర ప్రాంతంలో.

పూర్వశి. ఎర్రని నైటీలో పూర్వశి. నైటీలో ఉన్నా లేనట్టే ఉన్న పూర్వశి.

తనలోని మృగం.

రంకెలు వెయ్యడం.

ఘీంకరించడం.

గర్జించడం.

వికృతంగాఅరవడం.

చిందులు తొక్కడం.

బొట్టిసెల్లి వీనస్ లాంటి నిగారింపు శరీరంతో మురిపిస్తానని ఆపిన పూర్వశి.

ఆమె పూపిరి పీల్పులు.

గుండె ఎత్తులు. చప్పుళ్ళు. కనురెప్పల కదలికలు.

"తెల్లని గుర్రం. అదంతా అడవి. నేనూ ఆ గుర్రమే. అక్కడ ఉన్నాయి" అంటూన్న ఆమె నోటిని మూసిన తన పెదిమలు.

విలవిల లాడిన తల.

గిజగిజ లాడిన దేహం.

కుప్పలా కూలిన ఆమె సౌందర్యం. ఒక్కసారి కళ్ళు ముందు నిలిచాయి.

బార్‌లో తనను చాలామంది చూశారు. అందుకే ఈ గడ్డం మాసిపోవాలి.

షేవింగ్ క్రీమ్ పట్టించాడు. క్షణాల్లో అయింది.

"పద. చార్లీ" అంటూ పక్కన కూర్చున్న ఫణిని చూసి ఆశ్చర్య పోయాడు చార్లీ.

కారు ముందుకు సాగింది.

"ఏం చేసింది గడ్డం?"

"నిన్న ఒక కాబరే డాన్సర్ హత్యని చూసింది."

"అదా సంగతి" అంటూ యాంత్రికంగా గేరు మార్చాడు చార్లీ.

"ఏమైనా కబుర్లు చెప్పు బాస్?"

"జీన్‌కి గుడ్‌బై చెప్పాక, ఢిల్లీలోనే మనం కేంద్రం. డబ్బున్న విదేశీ టూరిస్టుల మీద మన దృష్టి. టైమ్, లైఫ్ మాగజైన్లూ, ఇంటర్నేషనల్ హెరాల్డ్ ట్రిబ్యూన్ లాంటి విదేశీ దిన పత్రికలు తెప్పించి చదివేవాణ్ని. సంభాషణ మొదలెట్టాలంటే మనకి తెలిసుండాలి. ఏదో నెపం మీద పలకరించే వాణ్ని. అదే హోటల్లో ఫలానా రూం అని చెప్పేవాణ్ని. నా రూంకి ఆహ్వానించి డ్రింక్స్ ఆఫర్ చేసేవాడిని. వీక్‌నెస్ ఏమిటో లాగేవాడిని. జపాన్‌లో తను చూసిన గైషాన్నీ, హాంకాంగ్‌లో ఈజిప్షియన్ బెల్లీ డాన్సర్లనీ వర్ణించి చెప్పేవాడిని. ఒకో టూరిస్టు నిషా తల కెక్కాక ఆడది—అందునా కూచిపూడి డాన్సర్ కావాలనే వారు కొందరు. 'ఓ యస్' అనే వాడిని. లేడీ టూరిస్టులు నన్ను చూసి పడిపోయేవారు. రకరకాల చేష్టలతో కోరికల్ని చెప్పేసే వారు. హషిష్ కావాలనే వారు మరి కొందరు. ఎక్కడ దొరుకుతుందో తెలుసునని హామీ ఇచ్చేవాడిని. కొందరు అరబ్బులుకూడా మన వలలో పడ్డారు. వాళ్ళకి ఆడ ఆకలి. హషిష్ సరదాలూ ఉండవు. దాదాపు అందరూ పద్నాలుగు, పదహారేళ్ళ అబ్బాయిలు కావాలనే వారు."

> నటరాజ గిరిజాభినయ కళాకైలాస
> శృంగ సవన్నాట్య గంగయతడు
> కూచిపూడి కళా మకుట నందనా రామ
> చకచకల్ శ్రీ పారిజాత మతడు
> కృష్ణ లీలానంద కేళీవనాంతర
> కుసుమిత మల్లికా కుంజ మతడు
> తెలుగు శారద గళోద్దీప్త రాగములోన
> పరవశించెడి భావ పద మతండు
> శ్రోతలందరు శ్రోత్రలై చూచుచుండ
> వేణుగాన విలోలుని, ప్రేమధనుని
> తన వశము చేసుకున్న సత్య స్వరూపి
> క్రీడన కలాపనా 'కళాకృష్ణ' డతడు

"నిజంగానా, గురూ, ఏం చేసుకుంటారు అబ్బాయిల్నీ?" అన్నాడు చార్లీ.

"ఏమో—మాశానా, చచ్చానా? చెప్పొచ్చేదేమిటంటే ఇలా తెలివిగా వాళ్ళని పడెయ్యాలి. 'అమ్మాయిలు కావాలా? హషిష్ కొంటావా?' అనడిగితే చెప్పు తీసి కొడతారు. మనం చాలా గౌరవనీయుల్లా, మర్యాదస్తుల్లా ఉండాలి. స్టైయిల్ మెంటైన్ చెయ్యాలి. పెద్ద వ్యాపారం చేస్తున్నట్టు పోజు పెట్టాలి. అప్పుడే జనం మనల్ని నమ్ముతారు."

"అవును కానీ, అబ్బాయిలు కావాలని ఎవరైనా అడిగితే ఏం చేసే వాడివి?" అన్నాడు చార్లీ, డ్రైవ్ చేస్తూనే సిగరెట్ ముట్టించాక.

"ఏముంది? సింపుల్. అమ్మాయి కావాలన్నవారికీ, అబ్బాయి కావాలన్నా వారికీ ఒకటే మంత్రం. వాళ్ళని నమ్మించి మన బంగళాకి తీసుకెళ్ళే వాడిని. టూరిస్టు కదా పూరూ, వాడా వాడి కంతా కొత్త. కారు దిగి ఇంట్లోకి వెళ్ళగానే గుమ్మయిపోయేవాడు. గదిలో అటూ, ఇటూ ఎయిర్‌కండిషనర్లు, సోఫాసెట్లు. ఒక పక్క డబుల్ బెడ్డు, గోడలకి ఆయిల్ కలర్స్‌తో న్యూడ్ పెయింటింగ్స్. పాప్ మ్యూజిక్ అంతా హడావుడిగా ఉండేది. అప్పట్లోనే మహజబీన్ అనే అమ్మాయి. సినిమాల్లో ఎక్‌స్ట్రా వేషాలు వేసి వేసి వృత్తి లోకి దిగిందన్న మాట. మన పరిచయమైంది. వచ్చిన వాడి టేస్ట్ ప్రకారం డ్రెస్ చేసుకుని రెడీగా ఉండేదీ. 'ముందు మందు కొట్టు బాబూ' అని వచ్చిన వాడిచేత తాగించేది. వాడు చూడకుండా వాడి గ్లాసులో వాలియమ్, మాత్రల్నో, మొగడాన్ మాత్రల్నో పొడి చేసి వేసేది. వాడింకా మంచం ఎక్కక ముందే సోఫాలోనే నిద్రలోకి జారేవాడు. అబ్బాయిలు కావాలన్న వాడి గతీ అంతే! అదుగో ఇదుగో అంటూ తాగించి పడుకోబెట్టటం. ఒళ్ళంతా ఒలిచేసి చివరికి ట్రావెల్ డాక్యుమెంట్లుకూడా వూడ లాక్కోవడం. ఆనక పూరి బయట ఏ పార్కులోనో, బీచ్‌రోడ్‌లోనో ఏ బార్ దగ్గరో వాడిని తోసేసి ఇల్లు చేరేవాడిని.',

"గురూ! డబ్బూ, నగలు హోటల్‌లో దాచుకోక వాళ్ళ కదేం పోయే కాలం?"

జరిగిన కథ

వియుక్తాలోచనా మగ్నుడైన ఫణిభూషణరావు జీవితం, వూహించలేని పథాలలో పయనిస్తూ ఉంటుంది. ఫణికి చార్లీ అనే ఒక శిష్యుడు ఉన్నాడు. అతని సహాయంతో ఫణి హైదరాబాద్‌లో విడిది చేసి, ఒక 'మొహం' కోసం ఆరు మాసాలుగా అన్వేషిస్తూ ఉన్న తరుణంలో 'పూర్వశి' అనే కేబరే నర్తకి తారసపడి, ఫణి చేతుల్లో దారుణంగా హత్య గావింప బడుతుంది. తరువాత ఫణి వేషం మార్చుకుని మళ్ళీ ఆ 'మొహం' కోసం గాలింపు ప్రారంభిస్తాడు. ఈ గాలింపులో భార్య రత్నగుర్తు కొస్తుంది. ఆమె తన మొదటి భర్త రాజారావుని విడిచిపెట్టి వచ్చి, తన జీవితంలో ఎలా ప్రవేశించింది ఫణి వివరిస్తాడు. రాజారావు ఫణి చేతుల్లో చచ్చి పోతాడు. ఫణి ఆ 'మొహం' కోసం చేసే అన్వేషణను మానలేదు. చార్లీ తన గత హీన చరిత్రను తల్చుకుని వేదన చెందుతాడు. పోలీసుల వేటని ఫణి గమనిస్తూ, తప్పించుకుంటూ తిరుగుతాడు. దొంగతనాలలోనూ, హత్యలలోనూ తనెలా ఆరి తేరిందీ ఫణి అనుభవ పూర్వకంగా చెబుతాడు. పెద్ద పెద్ద నగరాలలో ఎలాంటి పనులు చేసిందీ ఫణి వివరిస్తాడు.

మీ పెన్షన్ గడించుకోవడం కోసం మీరు వృద్ధులు కానక్కర్లేదని మీకు తెలుసా?



హాయిగా మీ పడక్కుర్చీలో కూచుని, పంచతంత్రం కథలు మనమలకోసం చెప్పుకుంటూ-అస్సలు భవిష్యత్తు అంటే లక్ష్యం లేకుండా గడపాలనుకోవడం-మీరే కాదు ఇది ప్రతి మనిషియొక్క కనీస కల.

కాని, ఇది ఇలలో, ఇక్కడే మీ ఇంట్లో నిజం కావొచ్చు. మీరు సౌత్ ఇండియన్ బ్యాంక్ గురించి తెలుసుకుంటే మీకే తెలుస్తుంది. కారణం-SIB వద్ద మీ అవసరాలకు అమరే పథకాలున్నాయి. సరిగ్గా-మీ ఆదాయపు ఆదాలకు అనుసంధానంగా అనుగుణంగా.

కల్పకనిధి డిపాజిట్లు, స్వర్ణోత్సవ నగదు సర్టిఫికెట్లు, నాన్ రెసిడెంట్ (విదేశీయులకు) ఎకౌంట్లు, సేవింగ్స్‌బ్యాంక్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, రోజువారి పథకాలు-ఎన్నో. ప్రతి పథకమూ మీ డబ్బు విలువని, శక్తిని పెంపొందించేందుకై మీరు కోరుకునే విధముగా రూపొందించబడినది.

మా శాఖలలో దేనికైనా విచ్చేయండి. మీరు మీ డబ్బుని ఎలా వుంచుకోవాలో, దాచుకోవాలో, పెంచుకోవాలో చూపుతాము.

SIB స్వర్ణోత్సవ నగదు సర్టిఫికెట్
36 నెలల్లో రూ. 7435 రూ. 10,000 గా వృద్ధిచెందుతుంది.
SIB కల్పకనిధి డిపాజిట్
120, నెలల్లో రూ.10,000,రూ. 29,600 గా వృద్ధిచెందుతుంది.

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లి.

రిజిష్టర్డ్ ఆఫీసు : త్రిచూర్, కేరళ

మీరెక్కడున్నా, మీకు తోడ్పడటానికి పెరుగుతున్నబ్యాంకు.

Topads/SIB/01783/Tel

సీరియల్

కటికట్యాల గది

రామవరపు వేణుగోపాలరావు

(క్రిందటి సంచిక తరువాయి)

11

ఫణి చార్లీ భోజనం చేసేసరికి నాలుగైంది.

ఇద్దరూ స్మార్ట్‌గా డ్రెస్ చేసుకుని బయట పడ్డారు.

భీముడు గేటు తలుపు తీసి పట్టుకున్నాడు.

ఆరు నెల్ల ఆల్సేషియన్ పప్పీ 'కుయ్, కుయ్' మంటూంది. చార్లీ గారేజి లోంచి కారు తీశాడు.

చార్లీ పక్కనే ఫణి కూర్చున్నాడు. కారు ముందుకు కదిలింది.

CASBS-112-244 TEL

మినీ కథ



అర తెరచిన గుప్పిట

గంగుల నరసింహారెడ్డి

అనగా అనగా కాదు ఈ కాలంలోనే ఒక సంపన్న దేశాన్ని ఒక మహా రాజు పరిపాలిస్తున్నాడు. ఆ రాజుకు ఒక్కడే కొడుకు. ఎంతో అందగాడు.

యువరాజుకు యుక్త వయస్సు ముంచు కొచ్చేసింది. అటువంటి సంపన్న దేశపు అందాల రాకుమారుడి కొరకు చాలామంది ఆడపిల్లలు కలలతో కలవర పడ్డారు. ఎందరో తల్లి దండ్రులు ఆశతో ఉబలాట పడ్డారు. కాని, ఆశ్చర్య కరమైన విషయ మేమంటే రాకుమా రుడు పెళ్ళంటే ఎంతో విముఖతను ప్రదర్శిస్తున్నాడు. ఎందరో అంద గత్తెల ఫోటోలను చూసి విసిరేస్తున్నాడు. "నా కప్పుడే పెళ్ళొద్దు" అంటున్నాడు.

"ఏ తోటమాలి కూతురునో యువ రాజు ప్రేమించ లేదు కద" అనే అనుమానంతో రాజు ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంటుతో వాకబు చేయించాడు. అటువంటి దేం లేదనీ, తోటమాలికి అసలు కూతురే లేదనీ తేలింది.

"మిస్ బ్యూటీ" లుగా ఎన్నికయిన వారి నెందరినో తీసుకొచ్చి అంగాంగ ప్రదర్శన చేయించాడు. వారి నొకసారు చూసి తల దించుకుంటున్నాడే కాని, ఏ మాత్రం చలనం లేదు. చివరికి బ్లూ ఫిల్మ్ లనుకూడా ప్రదర్శిం చారు, రాకుమారుడి ముందు. అయినా లాభం లేకపోయింది.

రాజుకు అనుమానం వచ్చి పేరు పొందిన సెక్స్ స్పెషలిస్టులతో పరీక్ష చేయించాడు. రాకుమారుడికి మానసిక లోపమే కానీ, శారీరక లోప మేం లేదని తేల్చారు వారు.

మరయితే ఏం చేయాలని రాజు పెద్ద పరేషాన్ లో పడిపోయాడు. ఆ తరవాత మంత్రిపై కోపగించు కున్నాడు. "ఈ సమస్యకు వారం రోజు ల్లోగా పరిష్కారం సూచించక పోతే తల తీయించి కోట గుమ్మానికి వేలాడ దీయిస్తా" నని వార్నిం గిచ్చాడు. మంత్రి ఆలోచనలతో బుర్ర బద్దలు కొట్టుకుని, ఎందరో రసిక మేధావులను సంప్ర దించి ఒక ఉపాయం ప్రతిపాదించాడు. అదేమంటే రాకుమారున్ని దేశాటనకు పంపించడం.

ఇంకేముంది యువరాజు ఒక సూటుకేసు నిండా ట్రావెలర్ చెక్కులు తీసుకుని బయలుదేరాడు. ఎన్నో దేశాలు తిరుగుతూ చివరికి ఒక దేశానికి వచ్చి ఎంతో ఆశ్చర్య పడ్డాడు. ఎందుకంటే ఎన్నో రకాల కల్చర్ అంతా ఆ దేశంలో ఉంది. ఆ దేశాన్ని కష్టణ్ణంగా చూడాలని ఒక్కొక్క రాష్ట్రాన్ని సందర్శిస్తున్నాడు తిరిగ్గా.

అన్నింటికన్నా ఒక రాష్ట్రం రాకుమారున్ని ఎంతో ఆకర్షించింది. ఒంటినిండా బట్టలు చుట్టుకున్న ఆడ పిల్లలు చాలా అందంగా కనిపించారు. ఆ రోజు కాలక్షేపానికి అక్కడి ఒక సినిమాకు వెళ్ళాడు.

ఒక్కో దృశ్యం చూస్తుంటే అను భూతెరగని అతని స్తబ్ద హృదయంలో సంచలనం!

ఒంటినిండా బట్టలతో వానలో తడిసిన కథానాయికను చూస్తుంటే ఆడవాళ్ళలో ఇన్ని ఒంపులున్నాయా అని ఆశ్చర్య పడ్డాడు. పాటలచిత్రీకరణలో కథానాయిక వేస్తున్న స్టెప్స్ అతనిలో తీయని రాగాన్ని మీటాయి. ఆమె పైట కొంగు జారినప్పుడు కనిపిం చిన అందాలు అతని కళ్ళలోంచి దూసు కెళ్ళి హృదయానికి తాకాయి. ఇంకో చోట కథానాయిక మంచంపై బోర్లా పడుకుని, తలగడను గుండెల కదుముకుని ఏదో పుస్తకం చదువుతూ కాళ్ళను పైకెత్తి గాలిలో కదిలిస్తున్నప్పుడు చీర పొరల తొలగి వచ్చిన పిక్కలు. ఇక చూడలేక పోయాడు రాకుమారుడు.

వెంటనే లేచి హోటలు కొచ్చి, సూటకేసు తీసుకుని తన దేశానికి పయ నమై వెళ్ళి తండ్రి కనిపించగానే అడిగిన మొదటి మాట తనకు పెళ్ళి చేసెయ్య మని.

ఆశ్చర్యానందతో రాజుకు గొంతు పెగల్లేదు.

రాకుమారున్ని వెన్నంటి పోయిన ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంటు వారు, రాకుమారునిలో కలిగినమార్పుకు కారణాలు తెలుపుతూ సమర్పించిన నివేదికను చూసి "థాంక్స్ టు తెలుగు ఫిల్మ్స్" అను కున్నాడు మహారాజు. ★

ట్రిలో

ఉపయోగించడానికి మీకొక మంచి కారణం:

ఇతర ప్రముఖ డిటర్జెంట్ బిళ్లలకన్న దీని ధర 30% తక్కువ.

ఇవిగో, ఇంకా మూడు కారణాలు:

మరింత నురుగు



దీని సమృద్ధమైన నురుగు మరే డిటర్జెంట్ బిళ్లకన్న ఎక్కువ బట్టలను శుభ్రం చేస్తుంది

మరింత ఉతికే శక్తి

అతిగా మాసిన బట్టల్ని కూడ చక్కగా శుభ్రం చేయగలది ట్రిలో అందులోనే ఉన్న బ్లూ తెల్లటి బట్టలకు వాటి అసలు తెల్లదనపు మెరుపు తెస్తుంది.

మరింత మన్నిక



ట్రిలో సులువుగా మెత్తబడిపోదు. అందుకే అందులో వృథాపోయేది ఎంత మాత్రం ఉండదు. పూర్తిగా అరిగిపోయేదాకా ట్రిలోను వాడవచ్చు.

ట్రిలో — మరింత ఉపయోగకరమైన నీలి డిటర్జెంట్ బిళ్ల.

Godrej ఉత్పాదన

CHAITRA-GS-188 TEL

కామకోటి పీఠాధిపతుల చాతుర్మాస్య దీక్ష

శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి

భారతదేశంలో సనాతన మతమైన హిందూ మతాన్ని పరిరక్షించి, ప్రచారం చేయడానికై నాలుగు మూలలా పీఠాలను స్థాపించిన జగద్గురువు శ్రీ ఆది శంకరాచార్యుల వారు కంచి పీఠాన్ని ముఖ్య స్థానంగా ఎంచుకుని అక్కడే శివైక్యం చెందారని ప్రతీతి. పూరీ, ద్వారక, శృంగేరీ పీఠాల కంటే కంచి పీఠం పవిత్రమైనదిగా చెప్పబడుతున్నది.

అలాంటి కంచి కామకోటి పీఠానికి అధిపతులుగా ఉన్న జగద్గురువు శ్రీ చంద్ర శేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యులవారు, ఆ పీఠం 69 వ అధిపతి అయిన శ్రీ జయేంద్ర సరస్వతీ శంకరాచార్యులవారు కలసి, ఆ పీఠానికి 70 వ అధిపతిగా శ్రీ శంకరా నందేంద్ర సరస్వతీ శంకరాచార్యుల వారిని 1983 మే 19 వ నియమించారు. ఈ ముగ్గురు ఆచార్య వర్యులు ఇటీవల కర్నూలు పట్టణానికి విచ్చేసి, చాతుర్మాస్య దీక్షను పూర్తి చేశారు. కర్నూలులో జరిగిన 77 వ చాతుర్మాస్య దీక్షలో పాల్గొనడానికి వేలాది భక్తులు దక్షిణదేశం నుండే గాక, ఉత్తర దేశం నుండి కూడా విచ్చేసి శ్రీ స్వాముల వార్లను సందర్శించారు. ముగ్గురు జగద్గురువులు ఒకేచోట కలసి గురుపూజలో పాల్గొనడం కంచి కామకోటి పీఠం చరిత్రలో అపూర్వమైన విశేషం. సుమారు అరవై రోజుల పాటు ఈ జగద్గురువులు ముగ్గురూ కర్నూలులో విడిది చేశారు.

కర్నూలు పట్టణంలోని కల్లూరు గ్రామ సమీపంలో హంద్రీనదీ తీరాన ఉండే పారిశ్రామిక వాడలో గల శ్రీ రంగా ఫ్లోరు మిల్లు ఆవరణలో జగద్గురువులు మకాంచేసి వ్యాస పూజ, చాతుర్మాస్య దీక్ష నిర్వహించారు. ప్రతిరోజూ కామాక్షీ దేవికి పూజలు కూడా జరిగాయి.

ఆత్మజ్ఞానం, ధ్యానం, ఆధ్యాత్మిక దైవచింతన కలగచేయడానికే ప్రతి సంవత్సరం ఈ చాతుర్మాస్య దీక్షను పీఠాధిపతులు జరుపుతారు. వ్యాస పూర్ణిమ రోజున ఆరుగురు మూల పురుషులైన కృష్ణ పంచక, వ్యాసపంచక, భగవత్ పంచక, శంకర పంచక, ద్రవిడ పంచక, గురుపంచక లను పూజించి, తద్వారా ఇంద్రునితో ప్రారంభించి, శ్రీశుక, శ్రీ నారద, శ్రీ దుర్గ, శ్రీ గణపతి, క్షేత్ర పాల, సరస్వతి మున్నగు పది మంది దిక్పాలకులను ప్రార్థిస్తారు. చివరగా సుధా చైతన్యాన్ని పొందిన 'సాలగ్రాం'ను అర్చిస్తారు.

కంచి కామకోటి 70 వ పీఠాధిపతిగా శ్రీ శంకరా నందేంద్ర సరస్వతీస్వామి శ్రీ జయేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామివారికి వారసుడుగా ఆ పీఠాన్ని అధిష్టించారు. శ్రీ శంకరానందేంద్ర సరస్వతీ స్వామి వారి పూర్వాశ్రమ నామధేయం శ్రీ శంకర నారాయణ. ఆయన చెంగల్పట్టు జిల్లా, తిరువళ్ళూరు తాలూకా, పెరిపాలెం దగ్గర్లోఉన్న దండ్లం గ్రామంలో జన్మించారు. వీరి తండ్రి శ్రీ కృష్ణ మూర్తి శాస్త్రిగారు, తల్లి శ్రీమతి లక్ష్మీదేవిగారు. వీరిది, తొలుత ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ ప్రాంతానికి చెందిన కుటుంబం. శ్రీ శంకర నారాయణ బాల్యంలో ఆరవ తరగతి వరకు చదువుకున్నారు. ఇంతేగాక, సంస్కృతం, ఋగ్వేదం, శుక్రమాంతం, లీలావతీ గణితాలను కూడా అభ్యసించారు.

కర్నూలులో జరిగిన చాతుర్మాస్య దీక్షలో పాల్గొనడానికి విచ్చేసిన శ్రీ శంకరా నందేంద్ర సరస్వతీ స్వామి వారిని చూసి భక్తులు 'శ్రీ మురుగన్' అనీ 'శ్రీ ఆది శంకరు'లనీ ప్రస్తుతించారు.

- ఎల్. వి. శేషాద్రి

శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి



కంచి కామకోటి 70 వ పీఠాధిపతి శ్రీ శంకరా నందేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామి.
ఇరు ప్రక్కలా ఉన్నది తల్లిదండ్రులు శ్రీమతి లక్ష్మీదేవి, శ్రీ కృష్ణమూర్తి శాస్త్రి.

అహం బ్రహ్మాస్మి

మతం చీకట్లు కమ్మి
జనమేధం చేయిస్తే
మమతల పాశాలు తెగి
మానవతే నశియిస్తే
అహం బ్రహ్మాస్మి అంచు
అధమ చరిత విర్రవీగు.
మత్తుమందు మభ్య జగతి
సచ్చరిత్ర పులుముకోగ
కుటిల మతులు కూర్మి నెగడి
నర్మ కర్మ లెరిగి నడుమ
నాగరికం నా జూకుగ
నడివీధిన నాట్యమాడె.
రొమ్ము విరిచి కొమ్ము కాచి
క్రౌర్యం పురులు విప్పి పొరలు తొలగె
మీసం మెలి వేసి నడిచె
పౌరుషాన పులస్త్యుండు
నర్మగర్భు డెవరిదరిన

కాకపోదు
వినాని తెరువు
కాము పదవి కొరకు.
...ల్లు కాదు ముసుగు చాలు
...లం కాదు మానవ ప్రాణంచాలు
... ఈ ధరిత్రి నింపుదాక
... ఈ యజ్ఞం కొనసాగుగాక
...ంతదాక సమస్త
...సమద గణం
..., నీ చేతను, నడి చేత
నామం భజియింప జేయు
ప్రాభవ ప్రాచుర్యానికి
నాగరికం దాసోహం
పురులు విప్పు క్రౌర్యానికి
ప్రాణులు బలిదానం
ఆట విడువు అగుదాక
అభినివేశ భేషజాల అహం బ్రహ్మాస్మి
అన్యథా శరణం నాస్తి.

డా. ఇందుర్తి ప్రభాకర రావు

స్వరూపం చాలా మందికి కనిపించడం లేదు. 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అన్నారు. అన్ని కాలాల్లోనూ ఎక్కువ మందికి ఈ పరబ్రహ్మ స్వరూపంకూడా కనిపించడం లేదు. నేను కోరుకునే దేమిటంటే, అన్ని కాలాల్లోనూ సమస్త జనానికి ఈ నారాయణ, పరబ్రహ్మ స్వరూప దర్శన భాగ్యం కొరత లేకుండా లభించాలి అని! నేను దేవుణ్ణి చూడాలనుకోవడం కూడా ఇందుకే! ఇదేదో కూడని పని అని కానీ, అనుచితమైన కోరికని కానీ నే ననుకోవటం లేదు'' అన్నాను దేవదూతలతో.

''వాళ్ళ సంగతీ, వీళ్ళ సంగతీ నీ కెందు కయ్యా బాబూ? నీ క్కావలసిందేమిటో నువ్వడగ రాదా? నీ ఏడుపేదో నువ్వేడుచుకోరాదా? నేను కడుపు నిండా తింటే నీ ఆకలి తీరుతుందా? నేను మందు తాగితే నీకు రోగం తగ్గుతుందా?'' అని మొదటి దేవదూత నన్ను నిగ్గ దీశాడు.

ఆ తర్కానికి నా తల చిటచిట లాడిపోయింది. వాడి ధోరణి చూశాక నా కింకా అనుమానంకూడా కలిగింది.

'వీడు సిసలైన దేవదూతడేనా? లేక నకిలీ సరుకా? అని మరో టేమిటంటే, ఈ భూలోకపు రాజకీయ కశ్మలమంతా దేవదూతల దాకా ఎప్పుడు పాకిందా అన్నీ ఇన్ని అనుమానాలు కడుపులో ఉంచుకుని వీళ్ళతో ఆట్టే మాట్లాడక పోవడమే మంచిదనిపించింది నాకు!

''ఏవర్రా! నా క్కావలసింది దేవుడు కానీ, దేవదూతలు కాదు. ఇప్పటికే అనవసరంగా మీతో చాలా వాగాను. ఇక నన్ను విసిగించొద్దు, నా నిద్ర పాడు చేయనూ వద్దు. వెళ్ళి రండి'' అన్నాను.

నాకు హితోపదేశం చేసిన దేవదూతగారు, తన మాట విననందుకు రుసరుస లాడుతున్నారని నేను అనుమానించాను.

దేవదూతలు వెళ్ళిపోయిన రెండో రోజునో—లేకపోతే మూడో రోజునో మరి—

ఒక తీయని వాసన అంతటా అలముకున్నట్టు, రుచు లూరే కాంతి పుంజాలు నిలువునా ముంచెత్తినట్లు, రంగు రంగుల నిశ్శబ్ద శబ్దాలు అందంగా వికసించినట్లు, ప్రశాంత, నిశ్శాంత సుఖాంత స్వప్న శకలం నక్షత్ర మండలాల నుంచి దిగి వచ్చిగా సుతారంగా కను రెప్పలను చుంబించి నట్లుగా అనుభూతికిలోనయి—

''ఎవరది?'' అన్నాను.

''నేనే!''

''అంటే?'' అన్నాను.

''నన్నెప్పుడూ నీవు చూడనే లేదా? నే నసలు నీకు తెలియనే తెలీదా? ఈ అనుభూతులు ఎపుడూ నీ అనుభవంలోకి రానే లేదా!''

''వచ్చాయి. ఈ తీయని వాసనను ఆ నాడు ఆ వానలో తడిసిన అవ్వ ఆప్యాయతతో నా తలను చేతుల్లోకి తీసుకుని, కన్నబిడ్డ కిచ్చినట్లుగా ఓడిక్కి ఇచ్చినపుడు అనుభవించాను. ఆ రిక్షా డ్రైవరు అనురాగంతో నాచేతుల్ని స్పృశించి, నా వేపు చూసినపుడు, రుచు లూరే ఈ కాంతి పుంజాలను అతని కన్నుల్లో చూశాను. నన్ను తాకాలన్న కోరికను అణుచుకోలేక, తాకడానికి సాహసించలేక నా చొక్కా కొసను ముట్టుకున్న బ్రహ్మజీని, అపారావును ఆలింగనం చేసుకుని, ముద్దు పెట్టుకున్నప్పుడు రంగు రంగుల నిశ్శబ్ద శబ్దాలు అందంగా వికసించట మంటే ఏమిటో అనుభవించాను. ప్రశాంత నిశాంత సుఖాంత స్వప్న శకలం, నక్షత్ర మండలాల నుంచి దిగి వచ్చి సుతారంగా కనురెప్పల్ని చుంబించినప్పటి అనుభూతిని, లచ్చమ్మ నాచేతుల్ని తన కనులకు అద్దుకున్నప్పుడు అనుభవించాను. ఇంతేకాదు అనురాగం కారుణ్యం, నిర్మలత్వం, లాలిత్యం, సూనృతం, ఉన్న అన్ని చోట్లా, అన్ని వేళలా, ఇలాంటి సంవేదనలను అనుభవిస్తూనే ఉన్నాను'' అన్నాను.

''ఇప్పుడు సరైన దోవలో కొచ్చావు. నన్ను అన్ని చోట్లా అన్ని వేళలా చూస్తూనే, నా కోసం అన్వేషిస్తున్నానంటావేం? సరే ఇన్నిటికీ నన్నెందుకు చూడాలనుకుంటున్నావ్? నా నుంచి నీ కేం కావాలి?''

''నీవు దేవుడివో కాదో నాకు తెలీదు'' అని ఆగి, పరకాయించి చూశాను. ''ఇదివరకు నిన్నెప్పుడూ చూడలేదుకూడా. కానీ అన్ని చోట్లా నిన్ను నేను చూస్తూనే ఉన్నట్లుగా నువ్వు బుకాయిస్తున్నావ్. ఒక వేళ చూస్తున్నానేమో మరి! అదలా ఉండనీ. నీవు నిజంగా దేవుడివే అయితే నా కేం కావాలో, నీ వీపాటికే గ్రహింపయి ఉండాలి. ఒక వేళ నీవు దేవుడివి కాకపోయినా, నా క్కావలసిందేమిటో చెప్పడం వల్ల నష్టమేమీ లేదు. నా క్కావలసిందిదీ.

న కామయేహం గతి మీశ్వరాణాం
అష్ట ర్ధియుక్తా మపునర్భవం వా
ఆర్తిం ప్రపద్యే ఖిల దుఃఖభాజా
మంతః స్థితో యేన భవంత్య దుఃఖాః

(పుణ్య పురుషులు చక్రవర్తులై అనుభవించే అష్ట ఐశ్వర్యాలను, కోరను. మోక్షం నాకు అక్కర లేదు. నా కోరిక ఇంత మాత్రమే! లోకంలోని దుఃఖ పీడితు లందరి హృదయాలలో నేను ఉండాలి. వారి బాధలన్నీ నేను అనుభవించి అయినా సరే వారి దుఃఖాన్ని నేను పోగొట్టాలి.)

అందుకే—ఇలా చేసేందుకే—చేసే శక్తిని పొందేందుకే నేను దేవుణ్ణి చూడాలనుకుంటున్నాను. ✱

వేలు తీసుకుంటే, ఆ నలుగురూ ఒకే చోట పని చేస్తారన్న గ్యారంటీ లేదు.

లచ్చమ్మ సంగతి సరిగ్గా అలానే జరిగింది. నర్సింలు హైదరాబాద్‌లో రోడ్డు పని చేస్తున్నాడు. లచ్చమ్మ అక్కిలేరు పనిలో ఉంది. ఇక్కడి కొచ్చే నాటికే లచ్చమ్మకు నాలుగో నెల. వచ్చి నాలుగు మాసాలయింది. ఈ నాలుగు నెలల్లోనూ, లచ్చమ్మకు మొగుడి సంగతి ఏమీ తెలియదు. ఒక వేళ ఉత్తరం రాద్దామన్నా, నర్సింలు అడ్రసు లచ్చమ్మకు తెలియదు. తెలిసిన గుత్తేదారు కానీ, మేస్త్రీ కానీ లచ్చమ్మకి సంగతి చెప్పరు.

ఎనిమిది నెలల గర్భవతి చిటచిట లాడే ఎండలో రాళ్ళు పగల గొట్టడమూ, కొట్టిన రాళ్ళను ఏరి తట్టల్లోకి సర్దడమూ చేయవలసిన పనేనా? క్షణం పాలు మారితే బండ బూతులు తిట్టే గుత్తేదారు, వాడి కను సన్నల్లో మెలగుతూ, వాడి కనుకూలంగా పనులు నడిపించే మేస్త్రిగారు లచ్చమ్మ లాంటి వారి మీద ఒక కన్ను కాదు, రెండు కళ్ళూ వేసి ఉంచుతారు. ఎందుకనా? లచ్చమ్మ కను ముక్కు తీరు తిన్నగా ఉంటుంది కనక!

"ఎయ్యి తీసినా, నాలుగు నెల్లాయె. ఇంక నాల్గు నెల్ల దొరకాడ ఉండాలె. దొర సెప్పింది సెయ్యాలె. ఈ పాడు పొట్ట నన్ను నిలబడ నీయక పాయె. కూకోనీక పాయె, బిడ్డా. ఒంగోని ఎట్టా పని సేత్తును. బిడ్డా" అని లబ్బున్నది లచ్చమ్మ.

"నానీ! మన దగ్గర డబ్బెంత ఉందిరా?" మా చిన్నవాడు సాభిప్రాయంగా నా వేపు చూశాడు. చూసి—

"సుమారుగా 7—8 వందల దాకా—"

గుత్తేదారును కలుసుకుని అడిగాను.

"లచ్చమ్మకు నెయ్యిచ్చారు. నాలుగు మాసాలు పని చేసింది. ఇంకో నాలుగు మాసాలు మీ దగ్గర పని చేయాలి. కానీ. చూస్తున్నారు కదా! ఆ మిగిలిన అయిదు వందలు నే నిస్తాను—లచ్చమ్మను విడిచి పెడతారా?" అన్నాను.

సాధారణంగా ఇలాంటి బేర సారాలకు గుత్తేదారు లొప్పుకోరట. కానీ ఇతగాడు ఒప్పుకున్నాడు. అతనికి అయిదు వందలూ చెల్లించాను. నే నెందుకు లచ్చమ్మను విడిచి పెట్టిందీ తెలీక నలుగురూ నాలుగు రకాల గుసగుస లాడుకున్నారని ఆ తరవాత తెలిసింది! అందరి దగ్గర సెలవు తీసుకుని లచ్చమ్మ మాతో వచ్చింది.

ఆ రోజూ, ఆ మొన్నాడూకూడా లచ్చమ్మ మాతోనే ఉంది. రెండో రోజు మధ్యాహ్నం 'నిజాంబాదు' పోతానన్నది. అక్కడున్న రెండో తమ్ముడి దగ్గర రెండు రోజులుండి 'అయిద్రాబాద్' వెడతానన్నది.

బస్సు దాకా వచ్చి ఆమె నెక్కించాను. ఇంకో పాతిక రూపాయలు లచ్చమ్మ కిచ్చాను.

"సచ్చి నీ బిడ్డనై పుడతా, దొరా" అన్నది లచ్చమ్మ నా చేతుల్ని కళ్ళకు అద్దుకుంటూ.

• • • •

నేను మళ్ళీ మొదటి కొస్తున్నా. నాలుగైదేళ్ళుగా— మరీ ఖచ్చితంగా చెప్పాలంటే ఐదేళ్ళుగా—నాకు దేవుని చూడాలని ఉంది కానీ, ఇంత వరకూ చూడలేక పోయాను. ఇందులో లచ్చంగా దేవుని తప్పే ఉన్నదని నే ననడం లేదు. నేనూ అంత సీరియస్‌గా ప్రయత్నం చేయలేదనుకోండి. చేసినట్లయితే కనిపించేవాడే నేమో మరి!

ఒక రోజు రాత్రి బాగా పొద్దు పోయాక, ఏదో చప్పుడయితే లేచి కూచున్నాను. తలుపు దగ్గర ఎవరో తారట్లాడుతూ కనిపించారు.

"ఎవరది?" అన్నాను.

"నీ పేరు ఫలానా, యేనా? నీ కోసమే వెదుక్కుంటూ వస్తున్నాం. నువ్వేనా దేవుణ్ణి చూడా లనుకుంటున్నది?" అన్నారు వారు.

"అవునండీ!" అన్నాను!

"నీకు పిచ్చా? చాదస్తమా? దేవుణ్ణి సరాసరిగా ఎవ్వరూ చూడలేరయ్యా. నాయనా! మామాట విను అసలు అలాంటి కోరిక కోరడమే పొరపాటు."

"ఇన్నిటికీ తమ రెవరు?" అన్నాను, కొస్త అనుమానం వేసి.

"మేం దేవదూతలం" అన్నారు వారిద్దరూ.

"ఎందు కొచ్చారు?" అన్నాను.

"తమకే సంగతి చెబుదామని" అన్నాడు రెండో దేవదూత.

"దేవుడు కనిపించక పోతే మానె ఆయన చాయ లన్నా అంశాలన్నా కనపడవద్దా? 'ఉదకం నారాయణ స్వరూపం' అన్నారు. ఎండా కాలంలో ఈ నారాయణ



బ్రూ: దక్షిణ భారతదేశపు నం.1 ఇన్‌స్టెంట్ కాఫీ

(నిజమైన కాఫీ ప్రియులు అందుకు కారణం చెప్తారు)



"అది ఎంతో మంచిది"

బ్రూవలె సాటిలేని రుచి, సువాసన మరి యే ఇతర ఇన్‌స్టెంట్ కాఫీకీ లేదు. మరి యే ఇతర ఇన్‌స్టెంట్ కాఫీ దీనిలాగా ఏ మాత్రమూ నాకు అనిపించదు.

"అదిచిక్కనిది"

ఒక్క సారి త్రాగితే చాలు ఫిల్టర్ కాఫీ అంత చిక్కగా బ్రూ రుచి వుంటుందని మీకు తెలుస్తుంది.

"సరసమైన ధర"

ధర కూడా ఎంతో న్యాయంగా వుంటుంది. ప్రతి కప్పు బ్రూ దరిదాపు ఫిల్టర్ కాఫీ అంత పొదుపు గానూ వుంటుంది. ఇక రుచి దగ్గరకు వస్తే ఆయన మరో ఇన్‌స్టెంట్ కాఫీ త్రాగరు.

బ్రూ : రుచిలోనూ, సువాసనలోనూ నం. 1

OBM 1048 Tel

"మరీ టీ నన్నారి పోద్ది. పుచ్చుకోండయ్యా! ఈ కాలవు సన్నాసి నాకొడుకులికి పౌరుసం పెద్ద దండయ్యా! ఈ నా కొడుక్కు—రోజా—ఏం బాబూ వింటున్నారా?" అన్నాడు షాపతను, ట్యూబుకు పంక్చరు వేయడానికి దూరంగా ఉన్న చెట్టు దగ్గరకు పోతూ.

ఈ వ్యవధిలో ఆ కుర్రాణ్ణి, వాడికంటే చిన్నవాణ్ణి కబుర్లలోకి దించాను.

ఈ పదేళ్ళ కుర్రాడి పేరు బ్రహ్మాజీ. ఒంటిమీద చొక్కా లేదు. జుత్తుకు నూనె లేదు. నిక్కరుకూడా గజ్జల్లోకి పీక్కుపోయి ఉంది. చేతుల నిండా నూనె మసి! ఆ రెండో కుర్రాడి పేరు అప్పారావు. వాడికి చిరిగిన బనీను ఉంది. చేతుల నిండా, ముఖం నిండా, ఒంటినిండా మసి. ఇద్దరికీ అమ్మానాన్న లున్నారు. ఇద్దరికీ అన్నలు, అక్కలు, తమ్ముళ్ళు ఉన్నారు. ఇద్దరూ ఉదయం 7 గంటల కల్లా షాపు కొస్తారు. రాత్రి 9 గంటల దాకా ఉంటారు. పని నేర్పింది కాక, రోజుకు అర్థ రూపాయి దాకా షాపతను ఇస్తాడట. ఇంటి కెళ్ళి తినొస్తారట. ఎప్పుడన్నా పని మరీ ఎక్కువగా ఉంటే ఇంకో పావలా ఇస్తారట.

"చొక్కా వేసుకోలేదేం? మసి అవుతుందనా?" అన్నాను జాగ్రత్తగా.

అయిష్టంగా అవు నన్నట్లు తలూపారు. అది అబద్ధమని తక్షణమే తెలిసి పోయింది నాకు.

షాపతను చూడకుండా చెరో యాభై రూపాయలూ ఇచ్చాను. వారు ఆ నోట్ల కేసి బెదురుతూ చూశారు.

"నేను అరకు వెళుతున్నాను, సాయంకాలం వస్తాను. అప్పటికి మీరు చిన్న లాగు, చొక్కాలు కొనుక్కుని ఇక్కడే ఉండండి. సరేనా?"

ఒక అరగంట తరవాత కారు బయలుదేరింది. శృంగవరపుకోట దాటాకనే ఘాట్ రోడ్ ప్రారంభం—మన్నని రోడ్డు. అడవి పచ్చదనాన్ని, చిక్కదనాన్ని కలుపుకున్న పరిమళాలు, పసుపు పచ్చని అడవి పూలమొక్కలు, కొండ వాగులు. అక్కడక్కడ చెల్లా చెదురుగా నాలుగో అయిదో గిరిజనుల గుడిసెలు, ఇవేవీ నన్నంతగా ఆకట్టుకోలేక పోయాయి.

చామన ఛాయగా, బక్కగా, బీదగా, జీబురుగా, భయ 'భయంగా పదేళ్ళ బ్రహ్మాజీ, వణికి పోతూన్న అప్పారావూ, వారి పేదతనం... ఇవే నన్నూ నా మనస్సునూ ఆక్రమించేశాయి. తిరిగి మేము శృంగవరపుకోట వచ్చేసరికి దాదాపుగా ఏడు కావస్తున్నది. ఆ షాపు దగ్గర చాలా మంది అప్పటికే గుంపు కూడి ఉన్నారు.

కారు ఆగగానే బిలబిల్లాడుతూ వారంతా దగ్గర కొచ్చారు. బ్రహ్మాజీ, అప్పారావు శుభ్రంగా స్నానం చేశారు. నూనె పూసుకుని చక్కగా తల దువ్వుకున్నారు. కొత్త నిక్కర్లు, కొత్త చొక్కాలు వేసుకున్నారు.

"తన రొస్తారని ఐదింటి నించీ ఇక్కడే... ఆ పిల్ల లిద్దర్నీ ఆ గుడ్డల్లో చూస్తూంటే ఎంత ముద్దొచ్చారని!

కాస్సేపు అవీ ఇవీ మాట్లాడి, బయలుదేర బోతున్నప్పుడు బ్రహ్మాజీ అప్పారావూ భయం.భయంగా నా చొక్కా కొసను తాకి, నమస్కారం చేస్తున్నప్పుడు ఇద్దర్నీ దగ్గరకు తీసుకుని కౌగిలించుకోకుండా, ముద్దెట్టుకోకుండా ఉండలేకపోయాను. అలా ముద్దెట్టుకుంటున్నప్పుడు వాళ్ళ కళ్ళు ఎలా మెరిశాయంటే—

ఈ సారి నేను దేవుణ్ణి చూడాలనుకోలేదు, సాహిత్య సభలోనూ పాల్గొనాలనుకోలేదు.

• • • •

కనే అమ్మకు కనే రందీ, తినే అమ్మకు తినే రందీ తప్పదంటారు. నా కైతే కందామనీ, తిందామనే లేదు కానీ రాద్దామనే రంది ఉంది. ఈ రందికి ఆరంభమైతే ఉంది కానీ, అంతం కనిపించడం లేదు. గడిచిన 40 సంవత్సరాలుగా చెత్తా చెదారం చాలా పోగు చేసి పడేశాను. ఇహ చేతులు ముడుచుకు కూచోవచ్చు. కానీ పాడు ప్రాణం అలా కూచోనివ్వదు. పేగుల్లో తీట లాంటి దిది! ఇంకేదో చేయాలనీ, చేయమనీ, ఒకటే రొద. ఈ దిక్కుమాలిన రొదనుండి బయట పడడం కోసమని ఒక పెద్ద నవలా రచనకు ప్రణాళికను తయారు చేశాను. ఈ నవల మూడు భాగాలుగా ఉంటుంది. మొదటి భాగం పేరు "మురికివాడ." రెండవ భాగం పేరు "సంత". మూడవభాగం పేరు "కనకపు సింహాసనం'. ఈ నవల 1942 వ సంవత్సరంలో ప్రారంభమయి 1982 వ సంవత్సరంలో ముగిసి పోతుంది.

ఒక నలభై సంవత్సరాల జీవితాన్ని—ఆంధ్రదేశపు సామాజిక, రాజకీయ జీవితాన్ని—ఇందులో చిత్రించాలన్నది నా ప్రయత్నం. ఈ ప్రయత్నం సఫలం కావడానికి గ్రంథ గత జ్ఞానం మాత్రమే సరిపోదు. అనుభవం కావాలి. రకరకాల ప్రాంతాల అనుపానులు తెలిసి ఉండాలి. మనుషులు వారి ఆర్థిక స్థితిగతులు తెలిసి ఉండాలి. ఇవి తెలుసుకోవడం కోసం నేను రాష్ట్రంలోని చాలా మారుమూల ప్రాంతాలలోకూడా తిరగ వలసి వచ్చింది.

ఈ నవలలో ఒక చోట బాగా వెనుకబడిన ప్రాంత ప్రజలూ, వారిని దోచుకు తినే మైదాన ప్రాంతపు వ్యాపారస్థులూ వస్తారు. ఈ వివరాల సేకరణ కోసం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని ఎన్నుకున్నాను.

1982 ఏప్రిల్ 10 వ తేదీ శనివారం.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టును చూసి ఆశ్చర్యపోయాను. ప్రకృతిని మచ్చిక చేసుకోవడం కోసం మానవుడు చేస్తున్న ప్రయత్నాలు ఈ రూపంలో ఇక్కడ కనబడుతున్నాయి. ఎత్తుగా కట్ట, దాని వెనక గోదావరి జలాలు—అవి కాలవలోకి దూకుతూ, పరుగెడుతూ పొలాల్లోకి చొచ్చుకు రావడం...కాలవ కట్ట మీదుగా సుమారు 25 కిలోమీటర్ల దాకా ప్రయాణం... చివరకు స్వర్ణనది దాకా వచ్చాం. అక్కడో "అక్కలేరు నిర్మిస్తున్నారు. అక్కడున్నకూలీలను కలుసుకున్నాను. కలుసుకుని కబుర్లలోకి దింపాను. అలా దింపినందుకు గుత్తేదారూ, అతని మేస్త్రీ, నా వేపు గుర్రుగా చూస్తున్నారు.

వాళ్ళు చెప్పిందాని సారాంశం ఇది.

వారిది పాలమూరు. తరతరాలుగా రెక్కల మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. పొలాలు లేవు. ఉన్నా పండవు. పండినా 'దొరలు' దక్కనీరు. పంట ప్రజకు దక్కితే మాట వినరని దొరల భయం. ఏడాది కొకసారి గుత్తేదార్లో, వారి మేస్త్రీలో వస్తారు. పచ్చి మనిషికి వెయ్యి రూపాయల చొప్పున అప్పిస్తారు. ఈ అప్పును నెలకు వంద, పాతిక రూపాయల చొప్పున ఎనిమిది మాసాల్లో తీర్చుకోవాలి. ఇలా తీర్చుకోవడానికి, ఆ గుత్తేదారు పని చూపెడతాడు. ఈ పని ఉదయం 6 గంటలకు ప్రారంభమయి, సాయంకాలం ఆరు గంటల దాకా ఉంటుంది. ఈ పని చేసినందుకు కూలి డబ్బు లంటూ గుత్తేదారివ్వడు. ఉదయం పది గంటల కొకసారి, సాయంకాలం నాలుగ్గంటల కొకసారి పశువులకిచ్చే మడ్డికూడు లాంటిది పెడతాడు. ఇంకే సదుపాయాలూ ఉండవు. ఈ లోగా ఏదన్నా అవసరం పడి, అయిదో, పదో తీసుకుంటే, ఆ వార అదనంగా పని చేయవలసి ఉంటుంది. పిల్లలు పని చేయడానికి అభ్యంతరం లేదు కానీ, గుత్తేదారు వారికి డబ్బు లివ్వడు. బిస్కెట్లిస్తాడు. ఒక కుటుంబంలోని నలుగురు పెద్దవాళ్ళు నాలుగు

CPC

ప్రీమియర్

వెట్ గ్రైండర్

- నిశ్శబ్దంగా పనిచేయుటకు జంట బెల్టు విధానం
- త్రుప్పుపట్టని స్టెయిన్‌లెస్ స్టీల్ కంటెయినరు
- చక్కగా పనిచేయుటకు హెచ్చు శ్రేష్ఠతగల మోటారు
- కరెంటు ఖర్చు మిక్కిలి తక్కువ
- ఆకర్షణీయమైన లామినేట్‌గలిగిన మన్నికగల దిట్టమైన భాడీ

1, 1.5, 3 లీటర్ల కపాసిటీలలో లభిస్తాయి. అంతకంటే హెచ్చు కపాసిటీ కావాలంటే ఆర్డరు యిస్తే అందజేస్తాము.

కోయంబత్తూరు ప్రీమియర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్

మెట్టుపాళయం రోడ్, కోయంబత్తూరు-641 030
ఫోన్: 32100 తంతి: PREMIER CO
బ్రాంచీలు: 183/184, రాష్ట్రపతి రోడ్,
సికిందరాబాద్-500 003
17-2-30, పొన్నియమ్మన్ కోయిల్ వీధి,
చిత్తూరు-517 001. (ఏ.పి)

EP/CPC/106/83 TEL

పెరిగే పాపాయిలకు
కావాలి ఒక ప్రత్యేకమైన ఘన ఆహారం...
ఫారెక్స్

ఎందుకంటే ఫారెక్స్ పాపాయిల సత్వరమైన మరియు సంపూర్ణమైన పెరుగుదల కోసం అధిక పుష్టికరమైన ఘన ఆహారం.

మీ పాపాయి పెరుగుదల కోసం ప్రొటీన్‌తో సమృద్ధమైనది ఫారెక్స్

ప్రొటీన్ కొరత నుండి పాపాయిని రక్షించడానికి బ్రాండ్ చేయబడిన ఘన ఆహారంలోని ప్రొటీన్ పరిమాణం మరియు ఘన ఆహారం తయారు చేసి ఇచ్చే తీరుకు సంబంధించిన కొన్ని ప్రమాణాలను విశ్వ ఆరోగ్య సంస్థ నిర్ధారించినది. నిర్దేశించిన రీతిలో ఫారెక్స్ ఘన ఆహారం తయారు చేసి ఇస్తే అది మీ పాపాయి పెరుగుదలకు అత్యావశ్యకమైన ప్రొటీన్‌ను సమృద్ధంగా కల్గి వుంటుంది.

ఆరోగ్యవంతమైన రక్తం కోసం అదనంగా ఐరన్ కల్గి వున్నది ఫారెక్స్

"తల్లి నుంచి పెద్ద ఐరన్ నిల్వతో సహా పుడతాడు పాపాయి. అయితే పుట్టిన తర్వాత ఈ నిల్వ క్రమేపీ తరిగి పోతుంది. పాలు మంచి ఆహారమే అయినప్పటికీ, ఐరన్ లేనందువల్ల అది సంపూర్ణ ఆహారం కాదు. అందుకే పాపాయికి ఐరన్ గల ఆహారాలు కావాలి."

—డా. సుభాష్ సి. ఆర్య.

పాపాయి రక్తానికి, రోగ-ప్రతి రోధక శక్తిని ఎక్కువ చేయడానికి, అతి సామాన్య ఆరోగ్యం మరియు పెరుగుదల కోసం అత్యంత ముఖ్యమైన ఐరన్ అదనంగా కల్గి వున్నది ఫారెక్స్.

పాపాయి పళ్లు మరియు ఎముకలకు అతి ముఖ్యమైన కాల్షియం మరియు ఫాస్ఫరస్ సరియైన నిష్పత్తిలో కల్గి వున్నది ఫారెక్స్

పళ్లు మరియు ఎముకలు చక్కగా ఏర్పడటానికి మీ పాపాయికి కావాలి కాల్షియం మరియు ఫాస్ఫరస్. కాని, 2:1 — ఈ నిష్పత్తిలో ఈ రెండూ కలిసి వుంటేనే పాపాయికి ఎక్కువ లాభం చేకూరుతుంది. ఈ అత్యావశ్యక తత్వములను ఆదర్శ ప్రాయమైన నిష్పత్తిలో కల్గి వున్నది ఫారెక్స్. అది మీ పాపాయి ఎక్కువ ఆరోగ్యవంతమైన ఎముకలు మరియు ఎక్కువ దృఢమైన పళ్లు నిశ్చయంగా పొందేలా చేస్తుంది.

ఎంతో సులభంగా జీర్ణమవుతుంది ఫారెక్స్

మీ పాపాయి సున్నితమైన జీర్ణ శక్తికి అనువుగా ప్రత్యేకంగా ముందుగానే పచనం చేయబడినది ఫారెక్స్.





డాక్టర్లు సిఫార్సు చేస్తారు

ఫారెక్స్®

గ్లాక్సో ఉత్పాదన

CASGLF-40-234 TEL

నాకు దేవుని చూడాలని ఉంది!

రావూరి భరద్వాజ

సత్య ప్రమాణంగా చెబుతున్నా. నామాట నమ్మండి. గడిచిన నాలుగైదేళ్ళుగా— మరీ ఖచ్చితంగా చెప్పాలంటే ఐదేళ్ళుగా నాకు దేవుని చూడాలని ఉంది. మీకే పాటికి తెలిసే ఉండాలే నేను కాస్త మొండి ముండాకొడుకును. నాది పరమ బండ జాతకం! ఏ పనీ సజావుగా సాగదు. సాగదు గదాని నేనూ పూరుకోను. నా అంతు అదన్నా చూడాలి, లేదా దానంతు నే నన్నా చూడాలి. ఎక్కడో ఏదో మెలిక పడుతుంది. చప్పీ చెడీ దాన్ని విప్పుకుంటాను. అది విప్పుకునే లోగా, ఇంకెక్కడో ఎవరో పీట ముడి వేస్తారు. దాన్నీ వోపిగ్గా విడదీసు

కోవలసిందే తప్ప వినుక్కోవడానికి లేదు. మెల్లగా ఆ పీట ముడిని సరిచేసుకునే వేళకు, మొత్తం దారం జారిపోయి, చిక్కుపడుతుంది. ఏది మొదలో ఏది. కొడో తెలియదు. అదికూడా తెలుసుకునే సరికి అసలా దారం మీదనే ఆపేక్ష పోతుంది. లేదా దాని అవసరమూ తీరిపోతుంది.

అంతకు ముందునుండీ ఈ కోరిక, దేవుణ్ణి చూడాలన్న కోరిక నా మనసు మూరుమూలల్లో దాక్కుని ఉన్నదేమో నాకు తెలీదు. ఒకవేళ ఉన్నా మిగతా కోరికల రణగొణ ధ్వనుల మధ్య దీని తాలూకు గుసగుసలు ఉసిరిపోయి ఉండాలి. లోగడ ఎప్పుడూ బలంగా అనిపించలేదు! అలా అనిపించినప్పుడు పూరుకోనూ లేదు

1978 వ సంవత్సరం జులై 5 వ తేదీ బుధ వారం ఆ రోజున దేవుణ్ణి చూడ్డానికి నిశ్చయించుకున్నాను. నిశ్చయించుకున్నానంటే ఇదేదో ఏకపక్షంగా నా అంతట నేననుకున్నది కాదు. నా కిప్పుడు ప్రాణమిత్రులు, ఆత్మీయులు, హితైషులు చాలా మంది ఉన్నారు కదా! వీరందరూ కలిసి నన్ను బాగు చేదామని సంకల్పించుకున్నారేమో! ఆ సంకల్పంలో ఒక చిన్న భాగమే నన్ను దేవుని దగ్గరకు తీసుకుని పోవడం. ఇంతకు ముందే తమకు మనవి చేసుకున్నాను. దేవుని చూడాలన్న కోరిక నా లోనూ చాలా కాలంగా ఉండి ఉండాలి. ఆ కోరికను వూ వాళ్ళు మేలుకొలిపారు. నేనూ 'సరే' నన్నాను.

ఆ రోజు జులై 5 అని కదూ అన్నాను! బుధవార మనికూడా అన్నాను కదూ! నాకు బాగా జ్ఞాపకం. ఆ రోజు ఉదయం నుండీ పుల్ల చినుకు రాలడం ప్రారంభమయింది. మధ్యాహ్నానికి గాలి ఆ ఈదురు గాలి దెబ్బకు చెట్లు అల్లాడిపోతూ ఘొల్లుమని గోల పెడుతున్నాయి. ఆకాశమంతా వాన మబ్బులతో బరు వెక్కిపోయింది. ఆ బరువును ఆపుకోలేక అప్పుడప్పుడది బాధగా మూలుగుతూంది. మూలిగ నప్పుడు ఎవరో మెరుపు కొరడాలతో భనేలు మనిపిస్తున్నారు.

అడుగు జారితే ప్రాణ భయం. కన్ను చెదిరితే అబ్బో! తలచు కొంటేనే దడ!

తాడుమీద నడక చక్రాల మీద వైరుమీద ప్రదర్శన- విన్నారి, చిట్టితమ్ముడు సైతం ఆ లేత వయసులో-జానెడు పొట్ట కోసం ఎన్ని గింగిరాలో-ఎన్నెన్ని మొగ్గలో-

గారడీ! చూపరుల కనులకు విందు!

మరి! ప్రదర్శకుల బ్రతుకులకో...

- ఎల్లోరా

చాలామంది పెద్దవారికి—చిరకాలంగా సాహిత్య సేవ చేస్తున్నవారికి సన్మానాలుకూడా జరుపుతున్నారు. మీరు వద్దురూ! ఈ పని ఎప్పుడూ ఉండేదే!'' అంటూనే రంగనాథరావు వెళ్ళిపోయాడు.

ఐదింటి దాకా కుర్చీలోంచి కదలడానికి లేదు. మహాసభా ప్రారంభంకూడా ఐదు గంటల కనే అన్నా, మంత్రులు వచ్చిందాకా సభను ప్రారంభించరు గనుకా, అమాత్యు లెప్పుడూ ఆలస్యంగానే వస్తారు గనుకా, సభకూడా ఆలస్యంగానే మొదలవుతుందను కున్నాను. అయినా ముందుగానే హాజరవుదామనే అనుకున్నాను.

హైదరాబాద్‌లో రోడ్డు దాటడమంటే ఎంత కష్టమో ఆ పని చేసిన వాడిగ్గానీ తెలీదు. కాస్తంతలో ఆటోరిక్షా ప్రమాదం తప్పుకుని సరిగ్గా అసెంబ్లీ గేటు ముందు కొచ్చాను. నా ముందు ఒక పాత రిక్షా—ఆ రిక్షా నిండా నిలువెత్తున పచ్చ అరటి గెలలు. గెలల బరువుకు రిక్షా చక్రాలు నేలకుతగులు తున్నాయి. పల్లం కనక, రిక్షా వెనక్కు జరక్కుండా బండిని వారగా తిప్పి గానుగ ఫుట్‌పాత్ కానించాడు. రెండు చేతులతోనూ హేండిల్‌ను అదిమి పెట్టా డతను.

''ఏందు. కలా?'' అన్నాను.

అతను మాట్లాడలేదు. చేతులు తీసేస్తే ముందు చక్రం పైకి లేచి బండి బోల్తా పడుతుం దని, చేతులతోనే అభినయించి చూపించాడు. హేండిల్ మీదినుంచి రెండు చేతులూ తీసినప్పుడు చక్రం పైకి లేవకుండా కుడి కాలితో చక్రాన్ని అదిమి పెట్టాడు.

''ఎక్కడికి వెళ్ళాలి!'' అన్నాను.

అతను చెప్పలేదు. చెప్పలేక పోతున్నాడు. జుత్తు లోంచి, ముఖం మీదుగా, గుండెల మీదుగా చెమట, చెమటకు తడిసి, ఎండకు ఎండి, తెల్లగా ఉప్పు రిసిన బనీను, మడిమలకు పైగానూ, మోకాళ్ళకు దిగువగానూ—అది నిక్కరో, పాంటోకూడా తెలీని ఒక మాసికల గుడ్డ ముక్క.

నేనూ అతన్ని చూస్తూ అక్కడే నిలబడ్డాను. ఐదు నిమిషాలు—పది నిమిషాలు.

ఒక్క మూలుగు మూలిగి బండిని ముందుకు గుంజాడు. బరువైన బండిని ఎత్తుకు గుంజడం వలన రావడంతో అతనూ నేలబారుగా సాగవలసి వచ్చింది. రిక్షా ముందు చక్రం పైకి లేవకుండా అదుముతూనే, రిక్షాను ముందుకు లాగుతున్నాడు. రిక్షా చక్రాలు కిర్రు మంటున్నాయి. అతని నరాలు కిరకిర మంటున్నాయి. అరికాలి నుంచి బలాన్ని చేతుల్లోకి పుంజుకుని, బండిని ముందుకు లాగుతున్నాడు. చేతిలోని సంచిని అరటి గెలల మీదకి గిరవాటు వేశాను. పంచె ఎగ దోపాను. ఒక అరటిగెలకు తలను మోటించాను. చేతుల్ని వంగిపోయిన రిక్షా టాపుకు మోపు చేశాను.

''ఫూ! కాస్త ఉడాయించు'' అన్నాను రిక్షాను ముందుకు తోస్తూ.

రవీంద్ర భారతి ముందు నుంచి, ఐ. జీ. ఆఫీసు ముందు నుంచి, పెట్రోలు బంకు ముందు నుంచి ఆ మెరక గడి తేరేసరికి అతనూ నేనూకూడా అలిసిపోయాం.

''ఇదేమిటి? ఇన్ని అరటి కాయలూ మీకే? కూతురు పెళ్ళా? కొడుకు పెళ్ళా? దగ్గరుండి తీసుకెడుతున్నారు. మంచి పని చేస్తున్నారు. ఈ కాలంలో ఈ అలగా జనాన్ని చస్తే నమ్మకూడదు'' అని నాకు హితోపదేశం చేశారు ఒక సాహిత్యోపాసి.

ఆయాసం వల్ల నే నేం చెప్పలేదు కానీ, అదే అవమానంగా శ్రీవారు భావించకుండా ఉండేందుకు రెండు చేతులూ ఎత్తి నమస్కరించాను.

ఇంకాస్సే పక్కడ ఆగాక, లకిడీకపూల్ వంతెన

దివ్వెలదీ కవులదీ
ఒకే కులం

దివ్వెలది కవులది ఒకే కులం
పువ్వులది కవులది ఒకే గుణం

మువ్వలది కవులది ఒకే గళం
మెరుపులది కవులది ఒకే లాస్యం
కిరణాలది కవులది ఒకే విలాసం
తారలది కవులది ఒకే ఆవాసం

— జి. కె. నాయుడు

ఎక్కించి, ఆ తరవాత పిక్చర్ హవుస్ దాకా, ఆ రిక్షాను అలా తోసుకుంటూనే వచ్చాను.

మహావీర్ హాస్పిటల్‌కు ఎదురుగ్గా ఆగాడు. నేనూ ఆగాను. రిక్షాను రోడ్డు వార ఆపాడు. నేనూ అతని పక్కకే వచ్చి నిలబడ్డాను.

ఒక పావుగంట అలానే ఉండి సొక్కు తీర్చుకున్నాక—

''పోదామా?'' అన్నాను.

''మీా రెళ్ళండి, దొరా! ఇదంతా సాఫ్ సేదా రోడ్డే కదా! నే గుంజుతాన్లెండి. ఇక మీారెల్లండి, దొరా! పది కాలాల పాటు సల్లగా బతకండి, దొరా!

నా రెండు చేతులూ పట్టుకుని నా కళ్ళలోకి చూస్తూ అన్నా డతను.

అన్నట్టు చెప్పడం మరిచిపోయాను.

ఆ రోజున నేను భగవంతుణ్ణి చూడాలనుకో లేదు. సాహిత్య సభల్లో పాల్గొని, బుద్ధిని వికసింప చేసుకుందామనీ, జన్మను చరితార్థం చేసుకుందామనీ అనుకున్నాను. కానీ, కర్మం! ఏమీా చేసుకోలేక పోయాను.

• • • •

1980 అక్టోబరు 26 వ తేదీ ఆదివారం ఉదయం ఆరునలభైయయిదుకు విశాఖ నుండి అరకులోయకు ప్రయాణం. అందుక్కావలసిన ఏర్పాట్లన్నీ హిందీ మేస్టారు చేశారు. అసలు మా కారుకు గురువులే డ్రైవరుగా రావలసింది హైదరాబాదు నుంచి చైర్మన్‌గా రొస్తున్నారుట. గురువులేమో చైర్మన్‌గారి డ్రైవరుట. అందుకని నాకు వేరే కారును, వేరే డ్రైవర్ను అప్పారావుగారు ఏర్పాటు చేశారు.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు నాకు మరీ కొత్తవేం కా దు. 1952 నుండి 1955 దాకా ఈ జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలుకూడా తిరిగాను. అయితే ఆ తిరగడం వేరు, ఈ తిరగడం వేరు. ఆ తిరగడం లోని విశేషాలను గుర్తుకు తెచ్చుకుంటూ చెబు తున్నాను. కారు కీచుమంటూ ఒక చోట ఆగి పోయింది.

ఏమిటయ్యా?''

''పంక్చరయిందండీ! అదృష్టం పూరి ముందు జరిగింది కనక బతికి పోయాం'' అని గొణుక్కున్నాడు డ్రైవరు.

బండిని ఒక పది గజాలు తోసి, అక్కడున్న ఒక సైకిల్‌షాపు ముందు ఆపి, కొత్త చక్రం బిగించ మనీ, పాతదాన్ని బాగు చేయమని చెప్పాడు డ్రైవరు, తను వూళ్ళోకి వెడుతూ.

మా ఆవిడా, పిల్లలూకూడా శృంగవరపు కోట పూరు చూడటం కోసం వెళ్ళారు.

''ఇక్కడ టీ దొరుకుతుందా, బాబూ!''అన్నా ను షాపతనితో.

''శనం'' అన్నాడు షాపతను, షెడ్డులోంచి రోడ్డు మీాది కొచ్చి. ''అరేయ్, నా సిన్న కొడకా! బాబుగా రొచ్చిసిన్రు. పట్నం బాబుగారు! ఏడేడి టీలు పట్రా రోయ్, కొడకా! మంచి పాడేసి, మీాగడ పాలేసి సెయ్యరోయ్, బామ్మరిదీ'' అని కేకేశాడు బిగ్గరగా.

ఈ పిలుపులూ అపహాస్యాలూ నా కేం కొత్తగావు కనక ఆశ్చర్య పోలేదు. కాస్సేపటికి ఒక చేత్తో రెండు టీలు, ఇంకో చేత్తో రెండు (గ్లాసుల) మంచినీళ్ళు తీసుకుని పదేళ్ళ కుర్రాడొచ్చి నిలబడ్డాడు.

''సెప్పె, సెప్పుడేరా సిన్న నా కొడకా! ఇంతా లీస్యమయిందేరా నా కొడకా'' అన్నాడు షాపతను, రెంటిసీ రెట్ట కొద్ది పైకెత్తి కళ్ళలోంచి నిప్పులు రాలుస్తూ.

ఆ కుర్రాడు వణికి పోయాడు. అతని వేపూ, నా వేపూ బిక్క బిక్కుగా చూశాడు.

సాయంకాలం నాలుగు గంటలయింది. నా హితు లందరూ నా కోసం ఎదురు చూస్తూ ఉంటారు. అదీకాక అప్పటికి వానకూడా కాస్త వెనక పడింది. రోడ్ల నిండా మోకాలి లోతున రొచ్చు పెడుతూ బురద నీరు. ఆ నీటిని చీల్చుకుంటూ చింద గొడుతూ కార్లు, బస్సులు, లారీలు. చిందిన నీరు మీద పడకుండా తప్పుకుంటున్న నా వంటి వారూ!

ఆకాశవాణి నించి మా ఇంటికి రావడానికి రెండు దోవలున్నాయి. ఆ రెండింటి లోనూ ఒక దోవంటే నాకు చాలా ఇష్టం. మరీ కొంప మునిగి పోయే టంతటి దేమన్నా జరిగితే తప్ప నేనా దోవనే వస్తాను' ఆ దోవనే పోతాను.

ఎందుకో చెప్పనా?

నాకు నూజీడీలంటే ఇష్టం. మునెమ్మను నేను నాలుగైదేళ్ళుగా చూస్తున్నానూ. అంతకు ముందు ఎక్కడుండేదో, ఎలా బతికిందో నాకు తెలీదు ఐదేళ్ళ కిందట కొత్తగా ఏర్పాటైన స్కూలు గేటు కెదురుగ్గా ఉన్న చింతచెట్టు దగ్గర ఒక చిన్న గోనె పట్టా పరుచుకుని, మరీ చిన్న వ్యాపారం ప్రారం భించింది మునెమ్మ. ఐదేళ్ళ కిందట చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించిన చాలా మంది ఇవ్వాళ ఎడా పెడా సంపాదించుకోవడం నాకు తెలుసు. కానీ మునెమ్మ వ్యాపారం పెరిగిందీ లేదు, తరిగిందీ లేదు.

నాకు నూజీడీలంటే ఇష్టమని చెప్పాను కదూ! మునెమ్మ బలపాలు, చిక్కీలు, బెలూన్లు, నిమ్మతొనలు, రబ్బరు ముక్కలు, పెన్సిల్ పిక్కీలు, తుతురా బూరలు, చెరుకు పిక్కలతోబాటుగా నూజీడీలుకూడా అమ్మేది. నేను మునెమ్మ దగ్గర ప్రతి రోజూ నూజీడీలు కొనేవాణ్ణి. ఏ కారణం చేతనన్నా ఒక పూట నేను కొట్టు దగ్గరకు రావడం ఆలస్యమయితే, మునెమ్మ నా కోసం కళ్ళ నిండా ప్రాణాలు నింపుకుని ఎదురు చూస్తూ ఉండేది.

ఒకసారి హఠాత్తుగా నాకు సుస్తీ చేసింది. ఆఫీసుకి వెళ్ళలేక పోయాను. నన్ను వెదుక్కుంటూ మునెమ్మ ఆకాశవాణి కెళ్ళింది. అక్కడి వారి నడిగితే జబ్బు చేసి నేను రావడం లేదని చెప్పారు (ట) ఎవర్నో వెంట తీసుకుని మా ఇంటి కొచ్చింది గిలగిలాడి పోతూ. నే నప్పుడు, ఆసుపత్రిలో ఉన్నాను. మా రెండో వాణ్ణి తీసుకుని ఆస్పత్రి కొచ్చింది మునెమ్మ. నన్ను చూస్తూనే భోళ్ళుమని ఏడిచింది. ఆప్యాయంగా నా ఒళ్ళంతా నిమిరింది. రొంటినుండి రెండు నూజీడీలు తీసి నాకు తినిపించింది. అప్పటి నుంచీ మునెమ్మ మా ఇంట్లో వారందరికీ దోస్తు.

అసలు సంగతి కొస్తున్నాను. అవ్వేళ నేనుదేవుణ్ణి చూడవలసిన రోజు కదా అందుకోసం పెందరాడే బయలుదేరాను కదా! ఈ లోగా నేమో చచ్చేంత వాన కురిసి, వల్లమాలిన ఈదురు గాలులు అతలా కుతలం చేశాయి గదా! అయినా నూజీడీల మీద నాకు మమకారం చావలేదు. రోడ్డు మలుపు తిరిగి స్కూలు కేసి చూశాను. పాకలన్నీ ఒరిగి పోయాయి. రోడ్డు కిద్దరిగా ఉండవలసిన చెట్టు కూలి, గేటుమీదికి వాలిపోయింది.

చెట్టు మొదట్లో గువ్వలాగా గున గునలాడుతూ ఉండవలసిన మునెమ్మేదీ? కొంప దీసి...

నెత్తురంతా ఎగసి నట్లయింది.

కొమ్మలు తప్పించి, గేటు తప్పించి, ఒరిగిపోయిన పాకను తప్పించి, మునెమ్మ కోసం వెదికాను.

కొంచెంగా ఒరిగి, తాడి చెట్టు మీద నిలబడ్డ కప్పు కింద గజగజ లాడిపోతూ కనిపించింది మునెమ్మ.

''అవ్వా! ఇంటికి పోదాం రా!''

''అన తక్కువాయెగా, బిడ్డా!'' అన్నది మునెమ్మ.

మునెమ్మ సరుకులన్నీ తడిసిపోయాయి. వాటికేసి చూస్తూ ఏడిచింది మునెమ్మ.

సరుకుల మూటనూ, మునెమ్మవ్వనూ ఇంటికి తీసుకొచ్చేసరికి మరీ పొద్దు పోయింది. అవ్వను వరండాలో కూచోపెట్టి, నేను మధ్య హాల్లో కొచ్చాను.

గోపీ గయ్యి మని లేచాడు.

''నిన్ను బాగు చేయడం హరిహరాదుల వల్లకూడా కాదు. నాన్నా! నీ కెలాగూ తోచదు సరే, తోచిన వాళ్ళు చెప్పినట్లన్నా చెయ్యవు కదా! ఇప్పటి దాకా వాళ్ళంతా చూసీ చూసీ, విసుగెత్తి వెళ్ళిపోయారు.



నువ్వు తడిసిపోతావేమోనని ఆఫీసుకు కారుకూడా పంపించారు. నువ్వక్కడా లేవటగా!'' అన్నాడు గోపీ చిరచిర లాడుతూ!

దేవుని పట్ల నా కెలాంటి తృణీకార భావమూ లేదనీ, ఎంతో చిత్త శుద్ధితో నాలుగ్గంటలకే ఆఫీసు నుంచిబయలు దేరాననీ చెప్పాను. ఆలస్యానికి కారణమూ చెప్పాను.

గోపీ కళ్ళు క్షణ కాలం మెరిసి, ఆ మరుక్షణం నీటితో నిండిపోయాయి.

వరండాలో కొచ్చి మునెమ్మవ్వను చూశాడు. నన్ను చూశాడు. గుడ్ల నీరు గుడ్ల కుక్కుకుంటూ ''రా, అవ్వా!'' అన్నాడు గోపీ.

మునెమ్మవ్వ పలకలేదు. గజగజ లాడిపోతూ లేచింది. చలికి కొంకర్లు పోతున్న రెండు చేతులతో నా తలను పట్టుకుని, చిన్న 'డిడిక్కీ' ఇచ్చింది. ఇచ్చాక

''నా ఆయువుకూడా పోసుకు ఒతుకు, బిడ్డా!'' అన్నది మునెమ్మవ్వ.

అలా అంటున్నప్పుడు మునెమ్మవ్వ కళ్ళలోంచి చెంపల మీదుగా నీటిధారలు. అయితే అవి కన్నీళ్ళో, వాన నీళ్ళో నాకు తెలియదు.

చెప్పొచ్చిందేమిటంటే దేవుణ్ణి చూడాలన్న నా తొలి ప్రయత్నం అలా విఫలమయింది అని!

• • •

''మీ రేం చేస్తున్నా రీ మూడు రోజులూ! కళాభవనం, రవీంద్రభారతి అదిరి పోయేలాగా సాహిత్య సభలు జరుగుతుంటే, మీరు తుపాకీ గుండుక్కూడా దొరకలేదేం?'' అన్నాడు పన్యాల రంగనాథరావు కాస్తంత గొంతు పెంచి.

''మీ సభలో ఏం జరిగిందీ!సమస్తాంధ్ర జనావళికీ వినిపించాలి కదా! ఆ పనితో మునగానాం, తేలానాంగా ఉన్నానయ్యా-బాబూ!'' అని సర్ది చెప్పుకో బోయాను.

''అదెప్పుడో ఎనిమిది గంటలకో, ఎనిమిది దాటా కనో గదా! ఆ పనేదో భీమయ్య చేస్తున్నాడే, ఈలోగా సరదా కోసమన్నా అటు రాకూడదా?'' అన్నాడు పన్యాల, విషయా న్నింకా సాగదీస్తూ.

ఇక తుంచేయకపోతే లాభం లేదనుకున్నాను. ''నేను మిస్సయిన మంచి విషయా లేమైనా ఉంటే నువ్వె లాగూ చెబుతావన్న ధైర్యం నాకుంది ఇహ చెప్పకురా!'' అన్నాను.

రెండు మూడు సార్లు అటూ ఇటూ చూసి, గొంతు సవరించుకుని, చేతుల్ని ఒక దానితో మరొకటి జోడించి, మధ్య మధ్య ''దీ నబ్బ దొరి సిగ దరగా!'' అంటూరంగనాథరావు చాలా గొప్ప విషయాలు చెప్పుకొచ్చాడు.

సాహిత్యం ఆకాశ వీథుల్లో విహరించ కూడదనీ, అయోమయమైన భాషతో రాయకూడదనీ అను కొన్నారట. సర్వ సామాన్యుల కష్టాలను, నష్టాలను, వేదనల్ని, రోదనల్ని సాహిత్యంలో చిత్రించాలనీ సామాన్యుని జీవితంలో రచయితలుకూడా భాగం పంచుకోవాలనీ చాలామంది ఉపన్యసించారట.

ఈ విషయాలన్నీ విన్న తరవాత చాలా మంచి అవకాశాన్ని చేజేతులా పోగొట్టుకున్నా ననిపించింది. ఆ సంగతే రంగనాథరావుగారితో అన్నాను.

''ఫరవాలేదు లెండి! ఇవ్వాళ సాయంత్రం బ్రహ్మాండమైన సభ భారీ ఎత్తున జరుగు ఇద్దరు ముగ్గురు మంత్రులుకూడా వస్తున్నారు.

బతుకు గెడకర్రమీద..

మానవుని జీవితమే ఒక
ప్రశ్నార్థకం!
జీవన సమరంలో
అడుగడుగూ సంఘర్షణే!
మరి! బ్రతుకుల్లో మెతుకు
కొసం అనుక్షణం ఆరాటం.
ఆటో పాటో నృత్యమో ఏదో
ఒక దారి వెతుక్కోవాలి.
అలా కూటికోసం కోటివిద్యలు.
అందులో-ఆ జీవన పోరాటంలో
ఎన్నెన్ని గుండెల ఆరాటాలో?
అలాంటి బ్రతుకు బాటలో
కనిపించే కష్టపూరితమైన గారడి
ఆట!

* ఫోటోలు: ఎల్.ఆర్.గౌవర్ *

మహత్తర వారసత్వం



LOCATION COURTESY BIRLA MUSEUM PILANI

చక్కని షేడ్లలో, ఇంపైన నేత తీరుల్లో,
పరంపరలోని సొంపైన డిజైన్లలో
అందించే గొప్ప అందానికి రూపకల్పన.

గ్రావియరా సూటింగులు, మీ పసందుకు తీరునిచ్చే చక్కని
ప్రతిరూపం.

GRAVIERA SUITING GR®

MAPP BTM 83 16 TEL

దేశ దేశాలలో
దీపోత్సవాలు

అజ్ఞాన తిమిరావళిని పారద్రోలి జ్ఞానజ్యోతిని వెలిగించి నూతన భావాలను ప్రజ్వలింపచేసే పర్వదినం దీపావళి. ఈ దీపోత్సవం భారతదేశమంతటా ఒకే సమయంలో జరుపబడుటయే గాక అనేక విదేశాలలో సైతం వివిధ నామధేయాలతో, విభిన్న రీతులలో అత్యంత ఆడంబరంగా జరుపబడుచున్నది.

స్వీడన్‌లో 'లూసియా డే'

స్వీడన్‌లో 'లూసియా ఫెస్టివల్' లేక 'లూసియా డే' అనే పేరుతో దీపోత్సవం ఘనంగా జరుపుతారు. ఇందుకు సంబంధించి ఒక పురాణ గాథ కూడా స్వీడన్‌లో వాడుకలో ఉన్నది. పూర్వం స్వీడన్‌లో 'లూసీ' అనే అందగత్తె గలదట. ఆమె తల్లికి ఒకసారి జబ్బుచేసి చావు బ్రతుకులలో ఉండగా లూసీ దేవుని ప్రార్థించి ఆమె తల్లికి ఆరోగ్యం కుదుటపడితే తాను జీవితాంతం బ్రహ్మచారిణిగా ఉంటానని, దైవ సేవకే జీవితం అంకితం చేస్తానని మొక్కుకొనినదట. తల్లి కోలుకొనినదట. ఆమె అందానికి ముగ్ధులైన కొందరు యువకులు ఆమెను వివాహం చేసుకోమని నిర్బంధించినా ఆమె అందుకు అంగీకరించక పోగా, వారు ఆమెను చిత్రహింసలకు గురిచేయగా, ఆమె దైవంలో లీనమై వాళ్ళ కళ్ళకు కట్టిన పొరలను తొలగించి కనువిప్పు కలిగించినదట. 'లూసీ' స్మృత్యర్థం స్వీడన్‌లో 'లూసియా డే' అనే పేరుతో దీపోత్సవం జరుపుట ఈ విధంగా ఆచారమైనదని వారి విశ్వాసం.

ఆ రోజు స్వీడన్ నగరమంతా గృహ ప్రాంగణాలలో దీపాలు వెలిగించి అవివాహితలైన కన్యలు 'లూసీ'ని గుర్తుకు తెస్తూ తెల్ల గుడ్డలు ధరించి, కిరీటాలుదాల్చి, కిరీటాలపై క్రొవ్వు వత్తులు వెలిగించి వీధులలో పాటలు పాడుతూ ప్రదర్శనలు జరుపుతారు. వారి కిరీటాలపై సితార్ వాద్యపు గుర్తు ఉండటం మరో ప్రత్యేకత.

నేపాల్ లో 'తీహార్'

నేపాల్‌లో 'తీహార్' అనే దీపోత్సవాన్ని అయిదు దినాలపాటు జరుపుతారు. దీపాల వరుసలతో ముంగిట్లో అలంకరించుటే గాక ప్రతి ఇంటా 'లక్ష్మీ పూజ' చేస్తారు వివిధ రకాల భక్ష్యాలు పళ్ళెంలో ఉంచి దాని ప్రక్కన బియ్యం పోసి అరటి ఆకు ఉంచి వాటి మధ్య దీపారాధన చేసి పూజించి ఆ భక్ష్యాలు ఆరగించుట ఆచారం. నేపాలీయుల దీపోత్సవంలో ప్రత్యేకత ఏమిటంటే, తనకు అత్యంత, విశ్వాసపాత్రంగా సహకరించే జంతుజాలానికి కూడా తమ సంబరాలను కృతజ్ఞతా సూచకంగా పంచిపెట్టుతారు. కుక్కలకు ప్రీతిపాత్రమైన భక్ష్యాలు పెట్టడం, గో పూజ చేయడం నేపాలీయుల ప్రత్యేక ఆచారాలు.

బర్మా లో 'తంగీజు'

బర్మాలో 'తంగీజు' పేరిట గౌతమ బుద్ధుని జ్ఞాపకార్థం ఈ దీపోత్సవాన్ని వైభవంగా జరుపుతారు. ఈ రోజుననే గౌతమ బుద్ధుడు అవతరించెనని బర్మీయుల నమ్మకం. ప్రతి ఇంటా దీపతోరణాలతో అలంకరించి బాణసంచా కాల్చటం ఆచారం. నాటి రాత్రి రాగి, ఇత్తడి ప్రమిదలలో మాత్రమే దీపాలు వెలిగించి బుద్ధుని స్తుతించే గీతాలు పాడుచూ బుద్ధుని ఊరేగింపు, విశేషార్చనలు మున్నగు సంబరాలు అంబరాన్నంటక మానవు.

జపాన్‌లో 'తోరో నాగాషి'

జపాన్‌లో షింటో మతస్థులు 'తోరో నాగాషి' పేరుతో దీపోత్సవ వేడుకలు జరుపుకుంటారు. రంగు కాగితాలతో లాంతర్లు తయారుచేసి వాటి మధ్యలో క్రొవ్వొత్తు లుంచి వెలిగిస్తారు. ఈ రంగు దీపాలు నేత్ర పర్వంగా ఉంటాయి. కీర్తిశేషులైన పూర్వులు ఈ రోజు భూలోకమునకు దిగి వచ్చి తమను ఆశీర్వదిస్తారని వీరి ప్రగాఢ విశ్వాసం. దూరాన నున్న బంధు మిత్రులను ఆహ్వానించి ఈ రోజు వారిని సందర్శించటం, సముచితరీతిలో సత్కరించటం, పడవల మీద రంగు దీపాలతో అలంకరించి పడవలో షికార్లు వెళ్ళడం ఇచ్చటి ముఖ్య దీపోత్సవ వేడుకలు.

చైనాలో 'నాయిమ్ హూచా'

చైనాలో ఈ పండుగను 'నాయిమ్ హూచా' అని పిలుస్తారు. ఈ పండుగ రోజు శకటాలను, భవనాలను, ఆలయాలను రంగురంగు దీపాలతో అలంకరించుటయేగాక ప్రతి ఇంటి ముంగిట్లో గుమ్మాల మీద 'లాభం, క్షేమం' అని అర్థం వచ్చేట్లుగా వారి భాషలో రంగులలో ముచ్చటగా వ్రాస్తారు. కొన్ని ప్రాంతాలలో నదులలో దీపాల ప్రమిదలు వదులుతారు. కర్రల చివర దీపాలుంచి పైకి దివిటీ వలె చూపుతారు. అనగా పితృదేవతలకు మార్గదర్శనం చేయుటం. దుష్టశక్తుల్ని దూరంగా తరిమివేయుటా ఈ ఆచారంలో ఉద్దేశాలు.

ఇంకనూ ఇంగ్లాండ్‌లో 'గై ఫాల్స్ డే' అనే పేరుతో దీపోత్సవాన్ని జరుపుతారు. అమెరికాలో "హాలోవిన్, క్యాండిల్ ఫెస్టివల్" మున్నగు పండుగలన్నీ ఈ దీపోత్సవాన్ని స్మృతికి తెచ్చే పర్వదినాలే. ఈ విధంగా పలుచోట్ల 'దీపోత్సవం' పలు రకాలుగా జరుపబడుతున్నది.

- వై. ఎ. శేషయ్య

కంచుకోత్సవం

మన పూర్వులు జరుపుకుంటున్న శృంగార క్రీడలలో కంచుకోత్సవ మొక్కటి. కంచుకమంటే రవిక. ఇది రవికల ఆట. ఏడాదికో మారు విధిగా ఈ క్రీడలను దేవాలయాల్లో నిర్వహించేవారు. ఈ ఉత్సవంలో పాల్గొనే స్త్రీలందరుముందుగా దేవాలయాలకు వెళ్ళి పూజ లొనర్చిన తరవాత తాము ధరించిన రవికలను విప్పి అన్నిటినీ బుట్టలో వేసేవారు. తరవాత పురుషు లొక్కొక్కరే వచ్చి ఒక రవికను తీసుకుంటారు. ఆయా రవికల స్త్రీలు తమ రవికల నెత్తుకున్న పురుషునితో ఆనాడు నిస్సంకోచంగా కామ క్రీడలో పాల్గొనేవారు.

ఈ క్రీడ మరో విధంగా ఈ నాటికీ ఉత్తర హిందూదేశంలో 'రామమేళ' పండుగ రోజున జరుగుతుంది. ఆ నాడు నదీ తీరంలో స్త్రీలు నదికి ఎగువ భాగంలోను, పురుషులు దిగువ భాగంలోను సమావేశమవుతారు. స్త్రీలు నదిలో జలకాలాడుతూ తమ రవికలను విప్పి నదిలో వదులుతారు. దిగువ వైపున ఉన్న పురుషులు ఒక్కొక్కరు ఒక్కొక్క రవికను పట్టుకుంటారు. తమకు దొరికిన రవికలు గల స్త్రీలు ఆనాడంతా ఆయా పురుషులతో స్వేచ్ఛగా గడుపుతారు. ఈ క్రీడను కృష్ణార్పణంగా భావిస్తారు.

అవి ఆ నాటి క్రీడా విశేషాలైతే, నేటి ఆధునిక సమాజంలో మరో రకమైన క్రీడలు తలయెత్తాయి. న్యూఢిల్లీలోని ఒక గొప్ప క్లబ్‌లోని గుండ్రని మేజాబల్ల చుట్టూ సభ్యులైన స్త్రీ పురుషులు కూర్చుంటారు. బల్లమధ్య నున్న చిన్న మూతి పెట్టెలో తమ విదేశీ కార్ల తాళపు చెవిని వేస్తారు. అందరూ తాళంచెవులు వేసిన తరవాత గిలకరించి ఒక్కొక్కరు ఒక్క తాళంచెవిని ఎత్తుకుంటారు. ఎవరికే తాళం చెవి దొరికితే ఆ తాళం గల కారుతో పాటు ఆ కారు యజమాని భార్యతో ఆ రాత్రంతా విహరించవచ్చు.

- జానమద్ది హనుమచ్ఛాస్త్రి

"లేదు. అసలేం జరిగింది?"

"మా పక్క వూర్లో చినబాబని షావుకారు ఉన్నాళ్ళే. ఆయన్ని జంపి డబ్బెత్తుకు పోయాడని ఉరేసారు."

"నిజమా? ఎంత ఘోరం జరిగింది?"

"నీకు తెలవనే తెలవదన్న మాట. మీ మామ మొన్నొచ్చినప్పుడు మీ మమ్మోకి అంతా జెప్పా డంటగా."

"మా అమ్మది ఇంత కరకు గుండె అనుకోలేదు, అమ్మమ్మా ... మా నాన్న నా కోసమే బలై పోయాడు."

ఈ సారి నిర్ఘాంతపోవడం సీతమ్మ వంతయింది.

"ఏంటే పిల్లా నువ్వు జెపుతాంది?"

"అవును అమ్మమ్మా. మామయ్య కూతురి పెళ్ళికి వచ్చినప్పుడు మా అమ్మ నేను పక్క వూర్లో ఆమె స్నేహితురాల్ని చూసి వస్తున్నాం...

ఆ వూరి పొలిమేరల్లోకి వచ్చేసరికి జోరుగా వర్షం మొదలైంది. కాసేపు తలదాచుకుందామని రోడ్డు పక్కన ఒంటరిగా ఉన్న ఇంట్లో కెళ్ళాం" అంటూ రాధ జరిగిందంతా చెప్పింది.

"మరింత జరిగితే మా కొక్క మాటన్న జెప్పలే దేవే."

"ఎక్కడ అమ్మమ్మ... ఆ రోజు మా అమ్మకి నాకు గొడవై మేం ఇద్దరం వెంటనే తిరిగి వచ్చేసింది దీనివల్లే. బహుశ ఆ కొట్లాటలోనే అతను మా నాన్న చేతుల్లో చచ్చిపోయి ఉంటాడు. దాన్ని వాళ్ళు మరో విధంగా మార్చి నేరం మా నాన్న మీద మోపి ఉంటారు."

"ఆడు దొంగతనం చేశాడంటే ఎవళ్ళం నమ్మలా. ఆళ్ళిద్దరికీ యవ్వారా లున్నయ్యిలే. దాంటో మాటా మాట వచ్చి ఏమన్నా జేశాడేమో ననుకున్నాం. మరి ఎట్టా జరిగిందో గానీ పోలీసోళ్ళొచ్చేసరికి ఆడు బాగా తాగి గుడిసిలో పడున్నాడంట. డబ్బు కూడా దొరికిం దంట."

"నే నసహ్యించుకున్నానని బాధపడి మా నాన్న తాగుంటాడు. దాన్ని ఆసరాగా తీసుకుని వాళ్ళే ఆ డబ్బు లోపల పెట్టించి ఉంటారు. అమ్మమ్మ మీరు నాకు కనీసం ఉత్తరమన్నా రాయించలేదు."

"ఉత్తరాలు రాసే అలవాట్లు మా కెక్కడి య్యమ్మా ... మన కుటుంబాల్లో నాలు గచ్చరాలు నేర్చింది మీ అమ్మేగా. అయినా ఇట్టా జరిగిందని మాకేం తెల్సు? తెలిస్తే వూరుకునే వాళ్ళమా?"

"నాకు తెలుసుంటే ఈ అన్యాయం జరిగుండేది కాదు అమ్మమ్మా. ఆయన్ని చూడాలని నాకు ఎన్నో సార్లు అనిపించింది. కానీ మా అమ్మ నిప్పులు గక్కు తుందని మనసులోనే అణిచిపెట్టుకున్నాను."

"పిచ్చి సన్నాసి! ఆడైనా చెప్పలే దెందుకనో. చిన బాబుని సంపింది తనేనని పోలీసోళ్ళ దగ్గిర ఒప్పేసు కున్నాడంట. నాకు ఉరేసిచ్చెండి. నాకు తొందరగా సచ్చిపోవాల నుంది అని ఒకటే ఏడుపంట."

"అమ్మమ్మా ... మా నాన్న తీరు చూస్తే చాలా మంచివాడని పించాడు. కాని మా అమ్మని ఎందుకు చెరిపేశాడు?"

"స్వతాగా ఆడు చానా మంచాడే. మంచి డ్రైవరు. లారీ, లాంచీ ఏదైనా తోలేవాడు. కాకుంటే మొరటోడు. మీ అమ్మ మీద ముచ్చట పడ్డాడు. మనింటి కొచ్చి దాన్ని చేసుకుంటానని అడిగాడు ...

నీకు సదువు లేదు. అది సదువుకుంది. ఎట్టా కుదురుద్దరా అని మేం నెమ్మదిగా నచ్చజెప్పుతున్నాం. అంతలోనే మీ అమ్మొచ్చింది ... అంతా విని ...

నీ తాహతేమిటి? నా తాహతేమిటి? కళ్ళు మూసుకు పోయినయ్యా. పిచ్చి పిచ్చి కూతలు కూస్తే చెప్పుతో కొడతా జాగర్త––అంటూ ఆడిమీద ఇరుసుకు పడింది.

ఆడు తలుసుకుంటే ఆ క్షణంలోనే ఏమైనా జేసుండేవాడు. చెట్టంత మనిషయ్యె. ఎవళ్ళం మాత్రం ఆపగలిగే వాళ్ళం? కానీ ఆడు చిన్నబుచ్చుకుని, మారు మాట్లాడకుండా తిరిగెళ్ళాడు. ఎళ్ళి పీకల దాకా తాగేశాడు.

మీ అమ్మ మొదటినుంచి అంతే నమ్మ! తామసం ఒద్దే అని ఎంత చెప్పినా ఇనేది కాదు. ఎవర్నిబడితే ఆళ్ళని ఎంత మాట బడితే అంత మాట అనేది. కొండయ్యనే కాదు. ఇంకా ముగ్గురు నలుగుర్ని అట్టాగే పరాభవించింది. నాలు గచ్చరాలు నేర్వేసరికి ఎవడో మారాజు బిడ్డ తన కోసం వస్తా డన్నట్టుండేది దాని వాలకం.

కొండయ్య తాగినాక నలుగురు జేరి ఆణ్ణి రెచ్చ గొట్టారు. ఆడది చెప్పుతో కొడతా నంటే నోరు మూసుకున్న పిరికి యదవ అని ఎద్దేవ జేశారు. ఆ తాగిన మైకంలో ఆడు రెచ్చి పోయిమీ అమ్మని చెరిపేశాడు."

"అట్టాగా. మా అమ్మ ఇదంతా చెప్పలా నాకు."

"తెల్లారినాక ఆడు నా కాళ్ళ మీద బడ్డాడు. అత్తా నే మైకంలో తప్పు జేశానే. అదొప్పుకుంటే ఇప్పటికైనా దాని మెళ్ళో తాళి గడతానే అన్నాడు.

మీ అమ్మ ఆణ్ణి బట్టుకుని పంది. గింది. అని తిట్టి పోసిపొమ్మంది. ఆ తరవాత లోకం ఏమనుకున్నా లెక్క చెయ్యకుండ ధైర్యంగా బతికిందనుకో. నీటిగా కూడా నిలబడింది. తనకు తాను నర్సమ్మ ఉద్యోగం తెచ్చుకుంది. అయ్యన్నీ బాగానే ఉండయ్యి. కానీ ఆ తొందరిపాటు మాత్రం తగ్గించుకోదే. ఇవ్వాల్టికీ అంతేనయ్యా."

"మా నాన్నకు ఉరిశిక్ష పడిన సంగతి తెలిసిన మా అమ్మ ఎంత క్రూరంగా దాచి పెట్టింది? మా నాన్న చచ్చి పోయాడంటే ఆ నేరం నాదే, అమ్మమ్మ! మా అమ్మ మాటను పట్టించుకోకుండా నే వెళ్ళి ఆయన్ని కలుసుకుంటే బాగుండేది.

ఈమె అప్పటికే తన ముల్లె కరిగి పోయిందను కుంటాడని, ఎందుకులే గొడవలు అనుకుని వచ్చేశా. మనసు ఎంతగానో పట్టి లాగినా అణ చేసుకున్న ఇంత అనర్థానికి కారణం నేనే. నాకు నిష్కృతి లేదు." రాధ కన్నీళ్ళు తుడుచుకుంటూ అంది.

"ఏంటో పాపం ఆడి బతుకట్లా ఎళ్ళ మారి పోయింది." సీతమ్మ నిట్టూర్చింది.

• • • •

రాధ పెళ్ళి నిశ్చయమైంది. మరోవారం గడిచింది. ఒక మధ్యాహ్నం పోస్ట్‌మెన్ పార్శిల్ తెచ్చాడు. అది సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ నుంచి వచ్చింది. రాధ ఆశ్చర్యంగా అందుకుని తెరిచింది.

అమ్మా రాధా.

నాకు ఉరేసిన సంగతి తెలిసే ఉంటుంది. నువ్వు సొచ్చికం ఇస్తే బతికే వాణ్ణేమో. కానీ ఆ రోజు నా మీద నీ అసయ్యం సూశాక నిన్న అడిగినా లాభం ఉండదనుకున్నా.

కన్న కూతురు చేత అంత మాట అనిపించు కున్నాక ఇంక బతకటం దేనికని పించింది. అందుకే సచ్చి పోవాలనుకున్నా. అనవసరంగా నిన్ను అల్లరి పెట్టినాన్నికూడా అవుతానేమోనని నీ పేరు బయట పెట్టలా.

నే మొరటోణ్ణే కావచ్చు. కానీ నాకూ గుండె ఉంది. కూతురికి దగ్గిరగావాలన్న బెమతా ఉంది కానీ నా కా అదురుష్టం లేదు. సచ్చిపోతున్నా నన్న బాధ నా కేం లేదు. నన్ను అసయ్యించుకుంటే అసయ్యిచ్చుకున్నావు కానీ నా ఆఖరి కోరిక మాత్రం కాదనబాకమ్మా. తండ్రిగా నీకు నే నివ్వగలిగింది అంతకు మించి లేదు.

నీ నాన్న.

కొండయ్య."

రాధ కళ్ళు నిండి పోయాయి. పెదాలు బిగ పట్టుకుని ఆ ఉత్తరం కింద ఉన్న మరో ఉత్తరం చదవటం మొదలెట్టింది.

కుమారి రాధకు,

మీ తండ్రి కొండయ్యను ఉరితీసిన విషయం తెలిసే ఉంటుంది. తన శవాన్ని మెడికల్ కాలేజీకి అమ్మి, ఆ వచ్చిన డబ్బుతో ఒక చీర, రవిక కొని పంపమని మీ నాన్న ఉరి కంబ మెక్కే ముందు తన ఆఖరు కోర్కెగా చెప్పాడు. ఆ ప్రకారమే వీటిని పంపిస్తున్నాం. స్వీకరించండి.

సూపరిండెంటు.

విశాఖపట్నం సెంట్రల్ జైలు."

"నాన్నా." రాధ ఆ చీరను, రవిక బట్టను గుండెకు హత్తుకుంటూ పిచ్చిగా కేక పెట్టింది

*

కళ్లు...

వాటిలో భావాలొలికించండి

నవ్వు. సంతోషం. కోపం. విచారం. ఈ భావాలన్నిటినీ మీ కళ్లు మరింత ప్రస్ఫుటంగా వ్యక్తం చేయగలవు...శింగార్ డీలక్స్ కాటుకతో. ఇది మరింత నల్లనిది, మరింత నిగనిగలాడేది. ఎంతో చల్లనిది! ప్రత్యేకంగా రూపొందించబడింది, అంచేత కళ్లకు మంట పుట్టించకుండా అందాలన్నీ చిందిస్తుంది.

శింగార్
డీలక్స్ కాటుక

కళ్లకు మంచిదైన ఒకే ఒక కంటి సౌందర్య సాధనం.

everest/83/SH/179r-tl

తనూ అతని మీద కొచ్చాడు. వరలక్ష్మి కూతురు చేయి పట్టుకుని పరుగెత్తుకుంటూ తీసుకు పోయింది. రాధ వెనుదిరిగి మధ్య మధ్యలో చూస్తూ ఆమె వెంట వెళ్ళింది.

చినబాబు, నౌకరు ఇద్దరైనా కొండయ్య భారీ మనిషి కావటంతో అతని ముందు తట్టుకోలేక పోయారు. కొండయ్య ఇద్దరినీ గట్టిగా బాదేశాడు. అతని పిడికిలి దెబ్బలకు, మోకాలి పోట్లకు తట్టుకోలేక చినబాబు గింగిరాలు తిరుగుతూ కింద బడ్డాడు. నౌకరు మూలకెళ్ళి నక్కాడు.

కొండయ్య హడావిడిగా బయటకు పరుగెత్తాడు. వాన జోరుగా పడుతూనే ఉంది. వరలక్ష్మి, రాధ అప్పటికే కనుమరుగై పోయారు. కొండయ్యకూడా ఆ వర్షంలోనే పడి తన గుడిసె కెళ్ళాడు.

● ● ● ●

"ఏంటి రాధా అట్లా కూర్చున్నావ్" ఉదాసీనంగా ఆలోచనల్లో మునిగి తేలుతూ, గోడకు చేరగిలబడి కూర్చున్న కూతుర్ని అడిగింది వరలక్ష్మి.

"ఏం లేదమ్మా."

"ఏం లేదంటావే. నిజం చెప్పు. వచ్చిన కాడి నుంచి నిన్ను గమనిస్తున్నాను. ఆ దరిద్రుడు గురించే ఆలోచిస్తున్నావు కదూ."

"ఆలోచనేం లేదమ్మా. ఆయన చేసిన ఉపకారానికి కనీసం కృతజ్ఞతైనా చెప్పలేక పోయాను."

"కృతజ్ఞతా. వాడికా. ఒకనాడు నీ తల్లి జీవితాన్ని నాశనం చేసిన భ్రష్టుడికా?"

"ఒకనాడు నీ జీవితాన్ని నాశనం చేశాడు. నిజమే కాని ఈ నాడు నా బతుకుని కాపాడిందీ ఆయనే కదా.

"అంటే దానితో వాడు పుణ్యాత్ముడై పోయాడన్నమాట."

"ఎందుకమ్మా అంత తీవ్రంగా తీసుకుంటావు?"

"తీవ్రం కాక ఏమిటి? అర్ధరాత్రి నిద్రలో ఉన్న నన్ను బలాత్కరించి జీవితాన్ని సర్వ నాశనం చేసిన నీచుడు వాడు. పశుబలంతో వాడు నన్ను నాశనం చేశాడని, అందులో నా తప్పేమీ లేదని తెలిసికూడా ఈ సమాజం నన్ను చెడిపోయిన మనిషి అంది.

నువ్వు కడుపున పడిన నాడు అందరూ నన్ను పెళ్ళి కాకుండానే తల్లి అవుతూందని ఛీత్కారం చేసినా బెదిరి పోలేదు. ఆ కూతలు కూసిన వాళ్ళను ధైర్యంగా ఎదుర్కొన్నాను.

నిన్ను నవ మాసాలు మోసి, కని పెంచాను. నాబతుకంతా కరగించి మరీ పెంచానే. పంథొమ్మిదేళ్ళుగా నువ్వే జీవిత మనుకుని నీ మీదే ఆశలో బతుకుతున్నాను. కాని ఇవ్వాళ నీకు నాకన్న నాడే ఎక్కువై పోయినట్టున్నాడు."

"ఎందుకమ్మా అట్లా అంటావు. ఆయన చేసే పరోపకారానికి రవ్వంత కృతజ్ఞత చెప్పాలనుకోవటం అంత క్షమించరాని నేరమా? అంత మాత్రానికి ఆయన నాకెక్కువై పోయాడా?"

"నేరమేనే. ముమ్మాటికీ నేరమే. వాడు నీ తల నిమర బోయినప్పుడు.'ఆగు. నీ పాపిష్ఠి చేతులతో నన్ను తాకబోకు.' అని అన్నప్పుడు నిజంగా గర్వ పడ్డాను. నా బిడ్డ నా పెంపకాన్ని సార్థకం చేసిందంటే. ఛీ. ఇంక నే నెందుకు? ఇన్నేళ్ళ పెంపకం ఎందుకు ఇంకేం వెళ్ళవే. వాడి దగ్గరకే వెళ్ళు. కృతజ్ఞతేం కర్మ. వాడి దగ్గరే ఉండు."

"అమ్మా. నా కన్న ఎంతో పెద్దదానివి. అట్లా తొందరపడి మాట్లాడటం బాధగా ఉంది. ఆయన నీ పట్ల చేసిన నేరాన్ని, నువ్వు చెప్పిన విషయాలన్ని విని ఆయన మీద ఎంతో వ్యతిరేకత పెంచుకున్నాను. ఆ సంగతి నీకూ తెలుసు.

కానీ ఆయన ప్రవర్తనకు చాలా ఆశ్చర్యం కలిగించింది. నువ్వెంత పరుషంగా తిట్టినా ప్రాధేయ పడుతూ, నా తల ఒక్కసారి నిమరనిస్తే చాలు అనుకున్నాడే కానీ నిన్ను పల్లెత్తు మాట అనలేదు.

నేను విన్న రాతిమనిషికి, కళ్ళెదుట కనిపిస్తున్న దృశ్యాలకు మధ్య అంత వ్యత్యాసం కల్పించేసరికి నేను నిజంగా అవక్కాయి పోయాను. అయినా నీకు జరిగిన అన్యాయం గుర్తొచ్చి వెంటనే కసురుకున్నాను.

కాని ఆ సంఘటన తరవాత నాకు ఆయన చూపిన జాలి చూపులే గుర్తు కొస్తున్నాయి. నన్ను అపార్థం చేసుకోవద్దు. నేనుఆయనపట్ల క్రూరంగా ప్రవర్తించానని పిస్తూంది. ఒక్కసారి ఆయన్ని కలిసి కృతజ్ఞత చెప్పుకోవాలనిపిస్తూంది."

"రాధా". వరలక్ష్మి బిగ్గరగా అరిచింది.

"మంచిది. కానివ్వు. జీవితంలో చక్కని గుణపాఠం నేర్పావు. నీకు రెక్కలొచ్చినాక నా అవసరం ఏమిటిలే.'

"అమ్మా. ప్లీజ్. అట్లా మాట్లాడకు. భావ్యం కాదు."

"నిజంగా మాట్లాడనే. నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో. వరలక్ష్మి సూట్ కేస్ సర్దుకుంటూ అంది.

"ఏమిటమ్మా అది. సూట్ కేస్ సర్దుతున్నావేంటి?"

"నే వెళ్ళిపోతున్నాను."

"పెళ్ళి ఇంకా నాల్రోజు లుందిగా."

"అవన్నీ నా కనవసరం. నేను జీవితంలో వోడి పోయాను. లోకం మీద గెలిచిన నేను నీ చేతుల్లో చిత్తుగా వోడిపోయాను. ఈ అవమానం చాలు.'

"ఉద్రేక పడకమ్మా. ప్రశాంతంగా ఆలోచించు. రాధ తల్లి చేతుల్లో సూట్ కేస్ తీసుకోబోయింది.

"రాధా. నిర్మొహమాటంగా చెబుతున్నాను ఇక నీ దారి నీది. నా దారి నాది" వరలక్ష్మి రాధను తోసేసింది.

"ఆ మాట నువ్వనగలవు. నే నెట్లా అనగలనమ్మా ఇంకేం నేనూ వచ్చేస్తా పద" రాధకూడా తన సూట్ కేస్ సర్దుకుంది.

అంతలో వరలక్ష్మి తల్లి సీతమ్మ వచ్చింది.

"ఏంటే ఏదో గొడవ పడుతున్న ట్లున్నారు?"

"ఏం లేదు. నే అర్జంటుగా వెళ్ళాల్సొచ్చింది."

"ఉన్నట్లుండి ఇదేంటి?" ఏమైంది?"

"ఏం కాలా ... నే వెళ్ళాలి ... అంతే" వరలక్ష్మి అంది.

సీతమ్మ మనవరాలి వంక చూసింది. రాధ ఏం చెప్పలేకపోయింది. వరలక్ష్మి అన్న, వదిన అంతా కూడా వచ్చారు. ఎవరు అడిగినా, పదే పదే అభ్యర్థించినా వరలక్ష్మి వినలా. ప్రయాణం కట్టింది. రాధ కూడా ఆమె వెంట వెళ్ళింది.

● ● ● ●

గుంటూరు తిరిగొచ్చాక తల్లి, కూతురు ఎడ మొహం, పెడ మొహంగానే ఉన్నారు. క్రమంగా పరిస్థితి మారినా వెనకటి ప్రేమానురాగాలు మాత్రం తిరిగి నెలకొనలేదు.

పదిహేను రోజులు గడిచేసరికి రాధకు అనంతపురంలో ఉద్యోగం వచ్చింది. తల్లిని విడిచి వెళ్ళవలసి వచ్చింది. చాలా రోజుల వరకు గుంటూరు వచ్చే అవకాశమే కుదరలేదు.

కొంతకాలం తర్వాత రాధ వచ్చినా తల్లీ కూతుళ్ళ మధ్య ఏర్పడిన కలతలు మాసిపోలేదు. రాధ చుట్టపు చూపుగా ఉండి వెళ్ళిపోయింది.

మరి కొన్నాళ్ళకు రాధకు సంబంధం ఖాయమైంది. నిశ్చితార్థం రోజుకు గుంటూరు వచ్చింది. రాధ మేనత్త తల్లి, మేనమామ కూడా వచ్చారు. ఆ సమయానికి వరలక్ష్మి ఇంకా ఇంటికి రాలేదు. కుశల ప్రశ్న లయ్యాక సీతమ్మ రాధతో ...

"పాపం కొండయ్యని ఇయ్యాల్టికి పది రోజుల నాడు ఉరితీశా రంటమ్మా" అంది.

రాధ నిర్ఘాంతపోయింది. ఆమెకు నడినెత్తిన పిడుగు పడినట్లయింది.

"అమ్మమ్మ ... ఏంటి నువ్వంటోంది? మా నాన్నని ఉరి తీశారా? ఎందుకు?"

"అయ్యో నీకు తెలవదా? మీ అమ్మ చెప్పలా?"



మీ పంటలకు కావలసిన పోషణ అందుతోందా?

జై కిసాన్ సంపూర్ణ 19:19:19

జై కిసాన్ యూరియా 46.4% నత్రజని

ఏ ఇతర ఎరువు కన్నా హెచ్చు పోషక పదార్థములు కలవి!

- జై కిసాన్ సంపూర్ణ 19:19:19
  పోషక పదార్థములు 1:1:1 పాళ్లలో గల సంకీర్ణ ఎరువులలోకెల్లా మిన్నయైనది.
- నైట్రేట్–నత్రజని గల ఎరువులతో పోల్చితే, సంపూర్ణలోని నత్రజని ఏమీ వృధాపోదు.
- సంపూర్ణలోని పోషక పదార్థములన్నీ నీటిలో కరుగుతాయి.
- అందువలన పంటలపై దీని పనితనం తొందరగా కనబడుతుంది.
- జై కిసాన్ యూరియా 46.4%లో నత్రజని ఎంతో ఎక్కువ, బైయూరెట్ తక్కువ.
  అందుచేత ఇది అన్ని రకాలుగా వేయడానికీ, పంటపై పిచికారి చేయడానికీ సురక్షితమైనది
- అతి తెల్లనిది, అతి శుద్ధమైనది, అతి శక్తివంతమైనది.

జై కిసాన్ ఎరువులు

అత్యధిక దిగుబడి కోసం అత్యధిక పోషణ.

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు: సికింద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, హుబ్లి, నాగపూర్, పూనా, జువారి నగర్.

JAI KISAAN

LINTAS.ZUA.106-2315 TL

''ఈయన తండశాసను డంటున్నారు చినబాబూ''

''ను వ్వెందర్ని చూశ్శేదురా. పెద్ద పెద్దోళ్ళనే పల్టీలు కొట్టించావయ్యే.''

''నిజమే ననుకోండి.'' కొండయ్య మెత్తబడి అన్నాడు.

''మరింకేంటి. మేనేజర్ నడిగి అడ్వాన్స్ పట్టు కెళ్ళు. జాగ్రత్త'' అని చినబాబు మళ్ళీ మందులో పడ్డాడు.

కొండయ్య బయటకు ...లాడు. వరండాలో వచ్చేసరికి వర్షం పడుతూంది. ఇద్దరు ఆడవాళ్ళు లోపలికి వస్తున్నారు. కొండయ్య వాళ్ళను గమనించ కుండా స్తంభాన్ని ఆనుకుని బీడీ ముట్టించాడు.

ఆడవాళ్ళిద్దరూ వరండాలో ఒక మూలగా నిల బడ్డారు. ఒకామెకు సుమారు నలభై ఏళ్ళుంటాయి. రెండో ఆమెకు పంధొమ్మిది ఇరవై ఉంటాయి.

పది నిమిషాలు గడిచాయి.

''అమ్మా. అట్టా నిలబడ్డా రేంటి? లోపలి కొచ్చి కూసోండి.'' నౌకరు వచ్చి ఆడవాళ్ళను పిలిచాడు.

''పరవాలేదు. పూరు కానివ్వారు. అనుకోకుండా వర్షం వచ్చింది. పక్క వూరెళ్ళాలి. తగ్గగానే వెళ్లి పోతాం.'' ఆడవాళ్ళలో పెద్దామె సమాధానం చెప్పింది.

''దీని వరస జూస్తాంటే తగ్గేటట్టు లేదు. ఎంత సేపని నిలబడతారు. వచ్చి కూసోండమ్మా'' అని నౌకరు లోపల కెళ్ళాడు.

ఆడమనిషి గొంతు విన్న కొండయ్య ఆటు తిరిగి-చూశాడు. బీడీ విసిరేసి వాళ్ళవైపు వెళ్ళాడు.

''వరం. నువ్వా. ఎప్పుడొచ్చావ్. మన పాప. ఎంత పెద్దదై పోయింది పేరు రాధ కదూ.''

''నువ్వా. వూళ్ళో అడుగు పెట్టి నప్పటినుంచి నీ దరిద్రపు ముఖం ఎక్కడ ఎదురవుతుందోనని అనుకుంటూనే ఉన్నాను. వర్షంలో తడిసి పోతామని కాసేపు తల దాచుకోటానికి వస్తే ఇక్కడ దాప రించావా?'' వరలక్ష్మి తీవ్రంగా అంది.

''ఎందుకే, వరం, అంతగా రెచ్చి పోతావ్? నా బిడ్డని ఎన్నాళ్ళకి సూశాను! నువ్వెంత కాదన్నా నే దాని తండ్రిని కాపోతానా? అది నా కూతురు కాపోతుందా?''కొండయ్య రాధ తల నిమరబోయాడు.

అప్పటివరకు పరిశీలనగా చూస్తున్న రాధఒక్కసారి గర్జించింది.

''ఆగు. మా అమ్మ బతుకు నాశనం చేసింది చాలు. నీ పాపిష్టి చేత్తో నన్ను తాకబోకు.''

కొండయ్య నివ్వెరబోయి అట్లాగే నిలబడ్డాడు. అతని ముఖం ఒక్కసారి వివర్ణమై పోయింది. బయట అరుపులు విన్న నౌకరు మళ్ళీ వచ్చాడు.

''ఏంటమ్మా. ఏమైంది? ఏంటి, కొండయ్యా, ఏమన్నా యదవ మాట అన్నావా?''

''యేంట్రా నా కొడకా అన్నావ్'' కొండయ్య ఉరిమి చూశాడు. నౌకరు తోక ముడిచి వెళ్ళి పోయాడు.

వరలక్ష్మి కూతుర్ని తీసుకుని లోపల కెళ్ళింది. కొండయ్య ఉస్సురంటూ అక్కడే గుంజ నానుకుని కూర్చున్నాడు. పది నిమిషాలు గడిచాక నౌకరు మళ్ళీ వచ్చాడు.

''కొండయ్యా. అయ్యగారు అర్జెంటు పని చెబితే ఇంకా ఇక్కడే కూకున్నావా?''

''ఉండరా. వాన ఇంత జోరుగా ఉంటే ఎట్లా?''

''గొడుగు గిస్తానుండు'' అని నౌకరు లోపలి కెళ్ళి గొడుగు తెచ్చిచ్చాడు.

గొడుగేసుకుని గేటు దాకా వెళ్ళిన కొండయ్య ఏదో ఆలోచన వచ్చి వెనక్కొచ్చాడు. అప్పటికి హాలు తలుపేసుంది. లోపల నుంచి కేకలు వినిపిస్తున్నాయి కొండయ్య దబదబ తలుపులు బాదాడు.

''చినబాబూ. ఆ పిల్ల నేం జెయ్యమాక.''

''పోరా, కొండా. నీ పని జూసుకో.''

''చినబాబూ. ఆ పిల్లనే మన్నా జేస్తే నెత్తురు తాగేస్తా''.

''నోర్ముయ్ . పొమ్మని చెప్పటంలా?'' చినబాబు కసిరాడు.

కొండయ్య అటు ఇటు చూశాడు. దొడ్లో మూలగా పడి ఉన్న రాళ్ళ గుట్ట దగ్గర కెళ్ళాడు. ఒక బండరాయి తెచ్చి తలుపుని బలంగా బాదాడు. అంబూ రు దెబ్బల్లో చెక్క వూడి పడింది.

లోపల నౌకరు వరలక్ష్మిని ఒడిసి పట్టుకున్నాడు. ఆమె విదుల్చుకుంటూంది. చినబాబు రాధను గదిలోకి లాగుతున్నాడు. ఆమె పెనుగులాడుతూంది. కొండయ్య పులిలా చినబాబు మీదకు ఉరికాడు. రాధ తప్పించు కుంది.

''లమ్డికొడకా. నామీదకే వస్తావా?'' చినబాబు కలియపడ్డాడు.

కొండయ్య రాగానే నౌకరు వరలక్ష్మిని వదిలి

మీ చేతికి ఒక కొత్త ఆభరణం-టైమ్‌స్టార్

టైమ్‌స్టార్

టైమ్‌స్టార్ గడియారాలు ఒకదానికంటె మించినది మరొకటి-అన్నీ సరసమైన ధరల్లోనే. ఆధునికమైన. ఆకర్షణీయమైన స్టైయిల్. ఇక రకరకాలైన గడియారాలే గడియారాలు. రోల్డ్ గోల్డ్. క్రోమ్. స్టీల్-మీ ఇష్టం మీది. మీ దగ్గరలో వున్న టైమ్‌స్టార్ డీలర్ దగ్గరకు వెళ్ళి ఒక్కసారి పరికించి చూడండి ఈ ఆభరణాలను.

గుర్తుంచుకోండి: ఎప్పుడైనాసరే అసలైన టైమ్‌స్టార్ గడియారాన్నే తీసుకోండి. క్యాష్ మెమో, దాంతోబాటే గ్యారంటీ కార్డునూ తప్పక అడిగి తీసుకోండి.

OBM/1612/TL

కొండయ్య సరాసరి హాలులో కొచ్చి "దణ్ణాలు, చినబాబూ" అన్నాడు.

మందు సేవిస్తున్న చినబాబు తలెత్తి చూశాడు.

"కొండా, వచ్చావంట్రా. అర్జంటుగా షిప్ నుంచి సరుకు దించుకు రావాల్రా!"

"అమ్మో. కష్టం చినబాబూ. కొత్త సూపర్నెంటు చాలా గట్టి మడిసంట. రొండ్రోజా లాగితే."

"ఒరేయ్. ఈ కతలు నాకు చెప్పొద్దు. షిప్ మన కోసం ఆగుతుందా? కావాలంటే పది రూపాయ లెక్కువ అడిగి పుచ్చుకో."

వై. శేఖర్

చివరి ప్రేమ

నా హృదయమనే ఈ
చిచ్చుబుడ్డి ప్రేమపుష్పాలు
ఎలా వెదజల్లుతుందో చూడు
డియర్!
(16)
KVRAO
ఆకాశవాణి.....
ఇప్పుడు కన్నా రావు
గారి దీపావళి కవిత
వింటారు!!
హియర్... హియర్!!
ఇంటికి దీపం
కాకర పువ్వులు!
ఆ దీపకాంతులే
డబ్బులా: డబ్బులా:
లలిత
నువ్వు భయపెట్టకే...
నాకసలే కంగారెక్కువ.....
శేఖర
కార్టూన్ కదంబం
షాపు వోపెనింగ్ అంటే రిబ్బన్
కటింగ్ అనుకున్నా గాని—
ఈ బాంబు కాల్చమంటే
నా వల్ల కాదు నాయనోయ్!
దీపావళి షాపు ప్రారంభం
సుధా

ఆ స్నేహితురాలు అంది.

"కూటాల్నే జేసుకుంటా!" దృఢంగా అంది రుక్మిణి.

"మల్లాడ బతుకుతారు?" ఎక్కడా బతకలేరు అనేలా ఉంది ఆ మాట. మాట్లాడ లేదు రుక్మిణి.

"పిచ్చిదానా, ఒక శూద్దర పిల్ల హరిజన పిల్లోణ్ని జేసుకుందంటే...నీ కతట్టుకోస్నీ—నీ యమ్మ నాయిన్ని అన్నల్ను యీ వూరోల్లు మానాన, పానాన ఉన్ని స్తారా?" సానుభూతికూడా ఉంది ఆ మాటలో.

"కూటాలు లేకపోతే నేను బతక లేను. ఒక రోజయినా సరే, ఆయనికి పెల్లాన్ని అనిపించుకుంటే సాలు."

ఇలా చినుకులుగా ప్రారంభమైన రుక్మిణి మాటలు జడివాన అయ్యాయి. స్నేహితురాలు చేష్ట ఉడిగి పోయింది.

కూటాలుకు వార్త అందాయి. భయపడినా, తెగించినా, ముగింపు ఇద్దరికీ తెలుసు. అందుకే "అసహాయిని" అయిన ప్రేమను ముందేసుకుని ఇద్దరూ ఏడ్చుకున్నారు.

ఒకటే కావడానికి తెగించారు. ప్రేమ ప్రశ్న అయితే పెళ్ళి జవాబు కావాలి. పెళ్ళి పిరికిదై పారిపోయినప్పుడు ఆ స్థానంలో మోహమే శాశ్వత మయ్యింది. క్షణికమైన ఆ ఆనందమే ప్రేమకు నిర్వచనం కాదు అని వారికి తెలియదు. కారణం— వారిద్దరు అమాయకులే. అయినా తొందర పడలేదు. పీకే ప్రాణానికి పీట వేసి కూర్చో పెట్టాలని ఒక ముహూర్తం నిర్ణయించారు.

• • • •

ఆ రోజు కరణం గారింటి దగ్గర నాటకం.

తెల్లవారుజాము నాలుగు గంటలకు అయ్యిందనిపించింది. మసక వెలుతురులో ఇద్దరూ మారెమ్మగుడికి నడిచారు. తలుపులు బద్దలు కొట్టి, అమ్మవారి తాళిని తస్కరించారు.

మారెమ్మగుడిలో ఆయమ్మ తాళితోనే ఆర్భాటంగా అయింది పెళ్ళి. పేరుకున్న కలలు, పూరుతున్న ఆశలు వూపిరి పీల్చుకుని ఆ ఇద్దరి మీద స్వైర విహారం చేశాయి.

అనుభవం తీయగా మిగిలింది.

• • •

రెండు రోజులయ్యింది.

తాళి బయట పడింది. ప్రళయం ప్రారంభమయ్యింది. పరువు. ప్రతిష్ఠ, నీతి, హోదా—ఇవన్నీ గడప ముందు నిలబడి స్వాగతం కావాలి అన్నాయి. అన్న లిద్దరూ ఇష్ట మొచ్చిన రీతిలో రుక్మిణిని తిట్టి, కొట్టి ఆ మగాని పేరు చెప్పమని బతిమాలారు. ఒంటిమీద చర్మం సజీవంగా వలిచినా అతని పేరు చెప్పనంది రుక్మిణి, తన మూలంగా ఒక ప్రాణి బలి కాకూడదని. పెద్దన్న ఉగ్ర నరసింహావతార మెత్తాడు.

"న్మేం—రుప్పినీ. వాడెవుడో మాకు తెలీక పోయిన కూలోడో గీలోడో అయ్యుంటాడు. అందుకే నువ్వు జెప్పలా! నిన్ను బతకనీం. నువ్వు సచ్చినాక ఆ నా కొడుకు నీ గోరీ కాడికైనా రాడా? అప్పుడయినా వాన్ని జంపక పోము!"

అందుకున్న రోకలి విసురుగా రుక్మిణి పైన దూకింది.

"అమ్మో!"

అనంత వాయువులు ఆమె నాహ్వానించాయి.

చాటుగా ఇదంతా విన్న కూటాలు స్థాణువులా ఉండిపోయాడు.

• • • •

"నా పేరు జెప్పితే...నన్ను చంపుతారని...నా కోసం నువ్వు సచ్చినావా రుప్పినీ. ఛ. పిచ్చిదానా! అట్టెందుకు జేసినావే. ఇప్పుడు నే నెట్ట బతకాలే. సచ్చే దానికి నాకు ధైర్యం సాల్దా. అందుకే నువ్వు సచ్చినట్టే సద్దామని అనుకున్నానే. ఒకటిగా సావకపోతిమే..."

రుక్మిణి సమాధి దగ్గర కూర్చుని బిగ్గరగా ఏడుస్తున్న కూటాలు దూరంగా అలికిడి కావడంతో లేచి అటుగా నడిచాడు.

"యాడికి బోయ్యొచ్చుండావురా?" అడిగాడు రుక్మిణి అన్నలు.

"పొయ్యింది నా రుప్పిని గోరి కాడికి, వచ్చింది మీ చేత సావడానికి..." అది కూటాలు చివరి మాట.

"ఒరేయ్!"

అరుపుల్లో అరుపు—మెరుపులా కూటాలు ప్రాణం రుక్మిణిని చేరుకుంది.

వారే మయినా, వారిని అవస్థ పెట్టినా, చంపినా ప్రేమ ప్రేమే! ప్రేమ ప్రేమే!



ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
PREM
Prem
REFRESHING SOAP
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ

తర్జనలు భర్జనలు అయిపోయాయి. పాత్రలన్నీ పంపిణీజరిగాయి. కూటాలుకు ద్రవుపది వేషం ఇచ్చారు. కూటాలు బాగా పాడతాడని రెండో ద్రవుపది ప్రసక్తి లేకుండా చివరంటా ఒకడ్నే ఆడమన్నారు. సరే నన్నాడు కూటాలు. కూటాలు అందంగానే ఉంటాడు. వయసులో ఉన్నాడు.

• • • •

నాటకం పూర్తయ్యింది. మొదటిగా శ్రీ రామాలయం ఎదురుగా ప్రదర్శించారు.

"వచ్చిరీ సోబ్రాతురులంతా హోయలు మీరాగాను యిపుడు"

నాంది అయ్యాక, చూపుదారులు పిలువగా సుయోధనుడు సభను పావనం చేశాడు.

"రాజరాజేరాజాధిరాజే హెచ్చైనాదుర్యోధనరాజే!",

రాజసూయయాగ నిర్వహణలో మయ సభలో తన్ను పరాభవించ నెంచి పరిహసించిన పాంచాలి మీది క్రోధాన్ని కదంతొక్కుతూ మరీ వెలి బుచ్చాడు శకునితో. శకుని మాట మేరకు ఇంద్రప్రస్తపురము నుండి పాండవులు వచ్చారు.

"పంచా...పాండవులు వచ్చిరీ సభ చేరావేగా..."

కథ రక్తికి దగ్గరయ్యింది.

మాయ దురోదరం ప్రారంభమయ్యింది. ధర్మజుడు పాంచాలిని పిలిపించాడు.

"విభుడు పిలువ తెర వెడ వెడరి వచ్చెను ద్రుపద రాజపుత్రీ..."

కమ్మటి కంఠం. ఆ పైన అందమైన విగ్రహం. కూటాలు ఒయ్యారంగా సింగారంగా ఒలక బోస్తూ సభకు వచ్చాడు.

"అబ్బా! ఎంత బాగుండాడే!" నిశ్శబ్దంగా ఉన్న జనంలో న తెలీకుండానే అనేసింది రుక్మిణి. అంతలోనే పరిసరాల్ని గుర్తించి అంతలోనే సర్దుకుంది. ఆ మాట వినిపించఒకసారి ఆవేపు చూశాడు కూటాలు. అలాగే చేష్ట లుడిగిన దానల్లే చూస్తూ ఉంది రుక్మిణి కూటాలు

ప్రోత్సాహ ముంటే అనూహ్య తీరాలకు విన్యసిస్తుంది కళ. ఇక్కడదే జరిగింది. రుక్మిణి మైమరుపు నివ్వెరపాటు కూటాలుకు ప్రోత్సాహంగా పరిణమించాయి. కాలి గజ్జె కుబేరీరా కదిలింది. కథ నిరాఘాటంగా సాగుతూంది.

దుశ్శాసనుడు ప్రవేశించాడు. ద్రవుపదీ దుశ్శాసనుల సంవాదము తారస్థాయి నందుకుంది.

"నేనూ నిన్నేల పోనిచ్చేను. నా ఇంద్రప్రస్తపురి లోను మా యన్నజారి పడగాను, నవ్విన దానవు నువ్వేను." పులిలా దూకాడు దుశ్శాసనుడు.

"హోరి పాపాత్మా!" రుక్మిణి బాధ పడ్డది.

"పాపాత్మ. ఇదియేమి పాటురా. సిగ పట్టేవు నీకేమి మేటురా." కూటాలు విషాద గీతానికి కరిగింది రుక్మిణి.

"నిజంగా దుశ్శాసనుడు పాపాత్ముడే, కూటాలు కూడా అదే పాడాడు" అనుకుంది.

కళ్ళకు పాకిళ్ళయ్యాదం మరిచి పోయి తదేకంగా నాటకాంతం కూటాల్నే చూస్తూ ఉండి పోయింది రుక్మిణి.

అందుకే పోతూ పోతూ అంది—

"కూటాలూ ఇంటికి పోయినాక దిట్టి దీయించుకో. యెంత బాగ జేసినావు కూటాలు. ఆడదాన్ని నాకే సిగ్గేసింది."

శిఖర మెక్కి పతాకం పాతిన వీరుడల్లే ఒకసారి ధీమాగా రొమ్ము విరిచాడు కూటాలు.

• • • •

అప్పటి నుండి రుక్మిణి ఎక్కడున్నా, ఏం చేస్తున్నా ద్రవుపది పాటలే పాడుతూ ఉంటుంది ఉంది.

రుక్మిణి నిశ్చలమైన సరస్సు లాంటిది.

ఆర్థిక పరిస్థితులు బాగలేక తలి దండ్రులు పెళ్ళి మాట తల పెట్టక పోయినా పొరపాటున కూడా ఆ దారిలోకి మనసుని వెళ్ళ నిచ్చేది కాదు. స్త్రీలో కలిగే సహజమైన కోరిక ఎప్పుడో ఒకసారి నే నున్నానంటూ తలెత్తినా అంతకు మించిన నిగ్రహం, సంస్కారం మొండిగా ఆ కోరికను తోక ముడిచేలా చేశాయి.

అయినా ఆ రోజునుండి నిర్మలంగా ఉన్న హృదయ సాగరంలో తెలియని తీపి అలలు పుట్టాయి. అసలు కూటాలు రుక్మిణికి కొత్తే, కాదు. పొద్దుటి నుండి సాయంత్రం వరకు ఎన్నో సార్లు చూసి, చూస్తున్నో వాడే.

కాని, అతనిలో మరో వ్యక్తి ఉన్నట్టు ఆ నాడే అనిపించింది.

బహుశః కళకున్న అనిర్వచనీయమైన ఆకర్షణకు రుక్మిణి హృదయం అర్థం చెబుతూందేమో!

ఏది ఏమైనా ప్రేమ ప్రేమే. దానికి తరతమ భేధం లేదు.

రెడ్డివారి ఇంటి దగ్గర మరో నాటకం ఖాయమయి ంది. ఎగిరి గంతేసింది రుక్మిణి. ఒక చోట నిలవలేక పోయింది. పెళ్ళెంతా గొలికి తనకు చేయించిన మామిడి పిందెల గొలుసు భద్రంగా పట్టు కెళ్ళింది ఆ సాయంత్రం

"కూటాలు. ఏషిఖం మీద యిదేసుకో!" ఇవ్వబోతూ అంది.

"ఏంది రుప్పినమ్మా. బంగారుగా. హోయమ్మ. పోయి ందంటే శానాపాపు. వద్దులే. "కూటాలు వద్దన్నాడు.

"ఏసుకో కూటాలు." బుజ్జగించి మెడలో వేసింది.

ఆ రాత్రి మామిడి పిందెల గొలుసు కూటాలు ఎదమీద ఎగిరెగిరి పడుతుంటే కూటాలు రుక్మిణి గుండెలో ఎగిసి పడ్డాడు.

నాటకం అయిపోగానే వేషం విప్పకుండా వచ్చి--

"ఇదో రుప్పినమ్మా. యేసుకోనేమో యేసుకున్నా కాని నా లోకమంత దీనిమీదే ఉంది" అని ఇచ్చేశాడు గొలుసుని.

"నా లోకం మాత్రం నీ మీదే ఉంది కూటాలు." అస్పష్టంగా అంది వణికే పెదవుల్ని అదుపులోకి తెచ్చుకుంటూ.

ఆ నాడే అర్థమయింది రుక్మిణి మనసు కూటాలుకు. ముందు కాస్త జంకినా పిచ్చి లాంటి ఆమె ప్రేమకు కరిగి తల వొగ్గాడు చివరకు.

ఒక రోజు ఒక స్నేహితురాలితో అంది రుక్మిణి:

"సరేనే. కూటాలు గనిలో పనిచేసే... నిన్ను మళ్ళెవరు పెళ్ళి జేసుకుంటారే?" అన్న మాట

శృంగార కథల పోటీలో మొదటి బహుమతి పొందిన కథ

ఇబుడు పిలువ తెర యెడలి వచ్చెను
దురపద రాజ పుతిరీ
అబయు అబయమని అడుగులు తడబడ
వదినతి జేయుచు నాదుని కడకు
యిబుడు పిలువ తెర యెడలి వచ్చెను
దురపద రాజపుతిరీ

ద్రవుపది వస్త్రాపహరణం వీధి నాటకంలో తెర వెడలి వచ్చిన ద్రవుపది పాడే ఆ పాట అన్నగార్లకు సద్దెత్తుక పోతూ సెనగ గనుము మీద ఒయ్యారంగా నడుస్తున్న రుక్మిణి నోట వినిపిస్తూంది.

నెత్తిమీద కొలువు దీరి ఉన్న గంపలో మజ్జిగ అన్నం కలిపిన సద్దిముంత, దాని పక్కనే వంజకోవ డానికి అరడజను పచ్చి మిరపకాయలు, నాలుగు ఉల్లిపాయలు ఉన్నాయి. కవ్వంలా కదిలే నడుము కదలికలకు ముంత నుండి తొణిగిన కొన్ని సద్ది చినుకులు ఉల్లిపాయల్ని, మిరపకాయల్ని తడిపేసి ఉన్నాయి.

అటు నాగరికతకూ దగ్గర కాకుండా, ఇటు అనాగరికతకు దూరం కాకుండా గబ్బిలంలా వేలాడే వూ రా వూరు. పేరు బుడుగుంటపల్లె.

గడపలేమో రెండు వంద లుంటాయి. అందులో పచ్చగా బతికేవి పందుండవచ్చు. కాడెద్దులు, ఎకరా నేలతో బతికేవి యాభై గడప లుండొచ్చు. మిగతా యాభై ఏదో గడపకు బతుకు కట్టేసి బతుకు తున్నవే! కాడెద్దులు, ఎకరా నేంతో బతికే కుటుంబా లలో రుక్మిణి కుటుంబం ఒకటి.

వూరికి పడమరగా కలమందకుంట కింద నలుగురు భాగస్థుల ఆధీనంలో ఉన్న కపిల బావి. ఆ బావి కింది సాగులో ఎకరం మాగాణి ఉంది రుక్మిణి తండ్రి నరసయ్యకు. నరసయ్యకు ఇద్దరు కొడుకులు. ఇద్దరి వృత్తి వ్యవసాయమే. ఇద్దరి చివర ఒక కూతురు—అదే రుక్మిణి.

వూరీ నేసినట్టు వూరి చివరొక వూరు. వూరనరు దాన్ని. వాడంటారు. హరిజనవాడ.

పొలం గట్టుమీద పోతున్న రుక్మిణి నోట ఆగాగి వినిపిస్తున్న వీధి నాటకం పాట వెనక దాగున్న కథలో మాటేసిన కథానాయకుణ్ణి మా ముందుకు తీసుకొస్తే, అతడి పేరు కూటాలు. అతడిది హరిజన వాడ.

బస్సు ముఖం చూడాలంటే పది మైళ్ళు, కరెంటు దీపం కనపడాలంటే ఇరవై మైళ్ళు నడవాల్సిందే ఆ వూరి జనం. వర్షాలు సమృద్ధిగా పడి, పంటలు పుష్కలంగా వచ్చాయంటే వూరికి, వాడకు కొన్ని సరదాలు బయలు దేరతాయి. అలా పుట్టే సరదాల్లో వీధి నాటకం సరదా ఒకటి. ఈ సరదా తీర్చడానికి నాటకాల పెంచలయ్య వారు వూర్లో ఉండనే ఉన్నాడు. ఇటీవల సరిగ్గా ఇలాంటె సరదానే పుట్టింది. కుర్రకారంతా పెంచలయ్య ఇంటి కొచ్చి—

"డ్రామా యేదయినా ఒకటేరి పించయ్యా" అన్నారు. ఎప్పుడెప్పుడా అని నున్న పెంచలయ్య

"వూఁ నేర్చుకోండయ్యా" అన్నాడు.

"అయితే యేదేరి పిస్తావు జెప్పా?" అడిగారు.

"వస్త్రాపహరణం నేర్చుకోండి." అయ్యవారన్నాడు

"అదెందు కబ్బా. సారంగధరయితే బాగుండదా!"

"సారంగధ రెందుకు లేరా. సుక్కలూరి రామ నాటకమయితే బాగుంటాది."

"సుక్కలూరి రామనాటకానికి లవకుసు లేసే పిల్లోల్లు గావద్దంట్రా. అంతమాత్రం మొకాలు మనూర్లో యాడుండారు?"

"ఎందుకులే అయివారా. మచ్చెంతరం జెప్పు నేరుసుకుంటాము."

ఇలా నలుగురు నాలుగు పేర్లు అనుకున్నాక చివరికి ద్రవుపది వస్త్రాపహరణమే ఖాయమయ్యింది.

నాటకాన్నారోజ నిర్ణయించారు. పాత్రల పంపిణి కోసం మర్నాడు మళ్ళీ సమావేశ మయ్యారు.

"దుర్యోధను డెవరేస్తా రయ్యా?" అడిగాడు అయ్యవారు.

"కొండుగాడు బాగుంటా డయ్యా." ఒకరు సలహా ఇచ్చారు. అందరు వాడికేసి చూశారు. వాడు తనకు తెలిసిన గాంభీర్యంలో కనుబొమలు ముడి వేశాడు.

"ఏందీ కొండుగాడా! బాగుందిరా నువ్వు జెప్పేది. నాడు రాజేసికం యేస్చే మనందరము వోడికి దండం బెట్టాద్దా?" తన అసమ్మతికి కారణంగా కులాన్ని తీసుకొచ్చాడు ఒకడు. కొండుగాడు హరిజనుడు.

"అఁ ఏముండాదిలేబ్బా. అట్లా దండం బెడ్తే యేముండాదిగానినిజంగా బెట్తాండామా ఏమన్నానా?" ఇంకొకరు సర్ది చెప్పినా చాలామంది విన్లేదు.

"అదట్టన్నీ గానబ్బా. ముందుగానే జెపుతాండా—మన కులాలు తలాలు ఉంటే అట్టుండనీ. కూటాలు గానికి మాత్రం మంచేసికమే యియ్యాల. వాడు మనిసి బాగుండాడు, గొంతూ బాగుండాది." పెద్ద కులంలో పుట్టిన అర్హతను అర్హతగానే సూచిస్తూ ఒక మని షన్నాడు.

పవ్వేటి లక్ష్మీకులశేఖర్

ప్రేమ ప్రేమే!

్యటంతటి ఉన్నత స్థితికి వచ్చారు





ఇప్పుడో ! అతని నైపుణ్యత,
మరీయు పనియందే అంకితం
చేసుకొనుట వలన, సూపర్‌వైజర్‌గా
ప్రమోట్ గావించబడ్డాడు.

అశోక్ తన జీవితంలో ఎంతో కష్టపడి పైకి వచ్చాడు. అతను ఒక
ప్రత్యేకమైనది పొందటానికి తగినవాడు...బిఎస్ఎ. డీలక్స్.
ఇండియా దేశంలోని రోడ్ల స్థితి, దృఢత్వముననుసరించి
తయారుచేయబడిన అత్యుత్తమమైన బైసికల్.
అంతేకాదు, మరికొన్ని విశేష లక్షణాలు :– ● బ్రూక్స్ సేడిల్స్ మరియు
లెదర్ క్రోమియమ్ ప్లేటింగ్ చేయబడిన స్పోక్స్. ● తినివేయని పెయింట్.
మెరిసే ఆకుపచ్చరంగు లేక అద్దపు నునుపుగల నలుపు రంగులో లభ్యం.
● టిఐ హాల్‌మార్క్ యొక్క నాణ్యతపై గ్యారంటీ.
● ఒక సంవత్సరం గ్యారంటి సరిక్రొత్త బిఎస్ఎ డీలక్స్. ఇండియాలో ఉత్తమమైన బైసికల్.
ఇండియాలో ప్రఖ్యాతిగన్న బైసికల్ తయారుచేయువారగు టిఐ వారిచే తయారు.

క్రొత్త బిఎస్ఎ డీలక్స్

Rediffusion/TI/1402TL

మీ జీవితంలో మీకు ఇది అవసరమయే



ఆశోక్ ఒక సాధారణమైన టైపిస్ట్‌గా చేరి తన జీవితాన్ని ప్రారంభించాడు.



అయితే, అతడు కష్టపడి పనిచేయుట వలన విద్యనభ్యసించుట ఫలన, ఆసిస్టెంట్ అయ్యాడు...

BSA Deluxe



జ్యోతిర్దర్శనం

చిత్రం: కళాభాస్కర్

మీ సాహితీ సంపద 79

ప్రశ్నలు

1. ఈతిబాధల గురించి వివరించి చెప్పిన మహాకవి?
2. దయానంద మహర్షి సత్యార్థ ప్రకాశికను తెలుగుచేసిన మహా మనీషి?
3. నా మహారాష్ట్ర యాత్ర పేరుతో స్వీయ జీవితానుభవాలు వ్రాసిన తెలుగుదేశపు సుప్రసిద్ధ వక్త?
4. పానుగంటి వారి నాటకాలకు నాందీ ప్రస్తావనలు వ్రాసిన కవి పండితుడు?
5. గిడుగు రామమూర్తి పంతులు సప్తతికి ఆయనకు బహూకరించిన గ్రంథ సముచ్చయం?
6. మగువ మనసు అనే నవల వ్రాసిన దెవరు?
7. ఆంధ్రా వరడ్స్ వర్త్ అనే బిరుదు ఎవరిది?
8. రాజమహేంద్రవరపు ప్రభుత్వ కళాశాల ప్రధానాధ్యాపకుడిగా ఉత్తర సర్కార్లకు విద్యాదానం చేసిన మహనీయుడు?
9. ప్రయాగ వేంకటరామశాస్త్రిగారి జీవితచరిత్ర రచించిన వారు?
10. చేతనావర్తం కవులు?

మంజు

సమాధానాలు

1. చెళ్ళపిళ్ళవారి కథలు గాథలు మొదటి సంపుటం చూడండి.
2. ఆదిపూడి సోమనాథరావు.
3. జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి.
4. కూచి నరసింహం.
5. గద్య చింతామణి, వ్యాసావళి, బాలకవి శరణ్యం, పండిత భిషక్కుల భాష భేషజాలతోపాటు వ్యాస సంగ్రహమనే అభినందన ప్రత్యేక వ్యాస సంపుటి.
6. ధనికొండ హనుమంతరావు.
7. కవికొండల వేంకటరావుది
8. ఎరల్‌పాల్ మెట్కాఫ్
9. చిలుకూరి వీరభద్రరావు.
10. సంపత్కుమార, సుప్రసన్న, పేర్వారం జగన్నాథం, నరసింహారెడ్డి.

చొప్పదంటు ప్రశ్నలు

కొంగలు బాణపుములికి ఆకారంలో ఎందుకు ఎగురుతాయి?

గూళ్ళకి చేరుకునే కొంగలు క్వా క్వా క్వా అని అరుస్తూ V ఆకారంలో ఎగురుతూ ఉంటే చూడ ముచ్చటగా ఉంటుంది. "క్వా" అంటే సంస్కృతంలో "ఎక్కడికి"? అని అర్థం కదా—"మనం ఇప్పుడు ఎక్కడికి వెళ్ళాలి, ఏ దిశలో వెళ్ళాలి?" అని పరస్పరం ప్రశ్నించుకుంటూ ఆ పక్షులు ఎగిరి వెడుతున్నాయని చమత్కరించారు. కొన్ని దేశాలలో అడవి బాతులు, గూడ కొంగలు, హంసలు చలి కాలంలో వెచ్చని ప్రదేశాలను వెతుక్కుంటూ వేల కొద్ది మైళ్ళు ఎగిరి వెళ్ళేటప్పుడు. V ఆకారంలో ప్రయాణం చేస్తాయి.

ఆకాశంలో ఎగురుతున్న కొంగల బారులు స్తంభాల ఆధారం లేకుండా వేలాడుతున్న తోరణాల లాగ కనిపిస్తున్నాయని కాళిదాసు వర్ణించాడు.

"శ్రేణీ బంధా ద్వితన్వద్భి, రస్తంభాం తోరణ స్రజం
సారసైః కల నిర్హ్రాదైః క్వచిదున్న మితాననౌ'
(రఘువంశం 1—41)

మేఘములు పిల్లకాయలకి పాలపళ్ళు రాలినట్లుగా వడగళ్ళు పడ్డాయనీ, మళ్ళీ కొత్త పళ్ళు వచ్చాయా అన్నట్లు మబ్బులలో కొంగల బారులు కనిపిస్తున్నాయనీ కృష్ణ దేవారాయలు ఆముక్తమాల్యదలో చక్కని కల్పన చేశాడు.

తే. "కృత పయఃపాన నవమేఘ పృథుకములకు
రాలె నొయ్యన వడగండ్ల పాలపండ్లు
మరి బలాకాద్విజాళి సంప్రాప్తి కలిగె
పెరుగ పెరుగంగ ధ్వనియు గంభీరమయ్యె"
(ఆముక్తమాల్యద 4—82)

కొంగల బారు దవడ లోని పలువరుస ఆకారంలో (U ఆకారంలో) ఉంటుంది కదా? ద్విజ శబ్దానికి రెండు సార్లు పుట్టినవి అనే వ్యుత్పత్తి ప్రకారం పళ్ళు అనీ, పక్షులు అనీ రెండు అర్థాలు ఉన్నాయి.

అడవి బాతులు, గూడ కొంగలూ V ఆకారంలో చెదిరి పోకుండా పంజాబు మెయిలు వేగంతో (గంటకి 50 మైళ్ళు) ఎగిరి వెడుతుంటాయి. అయితే ఈ పక్షులు ఈ ఆకారంలో ఎగిరి వెళ్ళడానికి కారణం ఏమై ఉంటుంది?

విమానాలు గుంపుగా ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు ఇదే V ఆకారంలో ఎగురుతాయి చూశారు కదూ? దానికి కారణం ఏమిటంటే వీటిలో అందరి కన్న ముందు ఎగురుతున్న లీడరు ని మిగిలిన అన్ని విమానాల పైలట్లూ ఈ ఆకారంలో ఎగిరితే సరిగ్గా చూచి అనుసరించడానికి వీలు అవుతుంది. ఇదే విధంగా దారి బాగా తెలిసిన పెద్ద గూడకొంగ అన్నిటికన్నా ముందర దారి తీస్తూ ఉంటే మిగిలిన వన్నీ దానిని చూస్తూ అనుసరించాలంటే ఈ ఆకారంలో ఎగరడం అవసరం.

ఉష్ణ ప్రదేశాలను వెతుక్కుంటూ భూఖండాలూ సముద్రాలూ దాటి వెళ్ళే ఈ పక్షుల బారులను చూచి కొందరు ముచ్చట పడుతూ ఉంటే మరి కొందరు తుపాకులు బారు చేసి వీటిని వేల సంఖ్యలో వేటాడుతూనే ఉంటారు. ఈ విధంగా కొన్ని జాతుల పక్షులు పూర్తిగా అంతరించి పోయాయి. కొన్ని నామమాత్రంగా మిగిలాయి.

- డాక్టర్
మహీధర నళినీ మోహన్

ప్రయత్నించండి

"ప్రయత్నించండి" శీర్షిక క్రింద గతంలో ఒక సారి ఈ సమస్యను ప్రచురించాము. పొరపాటున గతవారం మళ్ళీ ఈ సమస్యను ఇచ్చినప్పటికీ, కొత్త పాఠకుల సౌకర్యార్థం జవాబును కూడా ఇప్పుడు ప్రచురిస్తున్నాము.

—ఎడిటర్



కాలవాహిని

క్రీ. శ. 970_1000

ఫ్రాన్స్‌లో హ్యూగో కాపే రాజు (987—96) నోబుల్స్ మీద, పోప్ మీద, స్థానిక పాలకుల మీద మళ్ళీ పూర్తి అదుపు సాధించాడు. రోమన్ వాస్తు శిల్పం బాగా ప్రాచుర్యం పొంది గొప్ప గొప్ప నిర్మాణాలు జరిగాయి. గెర్బర్ట్ (940—1003) ఆస్ట్రొలేబ్ పరికరాన్ని, అరబిక్ అంకెలను ప్రవేశ పెట్టాడు.

992 లో బైజాంటైన్ సామ్రాజ్య పాలకులు వెనిస్ వర్తకులను వ్యాపారం చేసుకో నిచ్చారు. రెండవ బెసిల్ కాలంలో (976—1025) బల్గేరియన్లను వోడించి గ్రీసును స్వాధీనం చేసుకున్నారు.

యూరప్‌లో వైకింగ్ ముఠాల దండయాత్రలు దక్షిణ ఫ్రాన్స్, ఇటలీలకుకూడా ప్రమాదం ఏర్పడింది.

రెండవ ఇథల్‌రెడ్ కాలంలో ఇంగ్లాండును డేనిష్ వారు మళ్ళీ లోబరుచు కున్నారు.

మాణిక్యవీణ

మనిషి ఒంటరిగా ఉండలేడు.

జంటగానూ ఉండి పోలేడు.

సంఘజీవి మానవుడు.

పదుగురిలో బ్రతుకుతూ, నలుగురితో వ్యవహరిస్తూ బ్రదుకగలడే కాని ఏకాకిగా మనుగడ సాగింపలేడు.

ఎవరో మునులూ, ఋషులూ అలా ఏకాకులై తపస్సు చేసుకునేవా రంటారు.

కానీ వారికీ వో పర్ణశాలా, తపోవనమూ అందులో శిష్యులూ, పరివారమూ ఆడా మగా కూడా ఉంటూనే ఉంటారు.

మరీ కొంతకాలం ఒంటిగా ఒంటికాలి మీద తపస్సు చేసిన వారు కూడా తర్వాత ఈ పరివారాన్నంతా చేర్చుకునేవారే.

అందులో రకరకాల తపస్వులూ ఉంటారు. తాంత్రికులూ మాంత్రికులూ యోగులూ సిద్ధులూ జ్ఞానులూ వగైరా వగైరా.

కొందరు అజగరవ్రతం అవలంబించిన వారు వేరు. వారు ఒంటరులూ, అటూ ఇటూ కూడా కదలనివారూ.

పరమహంసలూ వారూ అదో తరహా తాపసులు.

తమకు తామై దగ్గరకు వచ్చిన వానితోనే బ్రతుకుతారు. లేదూ అలానే ఉండిపోతారు.

వారు దేనినీ కోరరు. దేనినీ ఆశించరు. ఆశించ లేదని ఆవేదన చెందరు.

• • • •

అలాంటి వారిని వదలిపెడితే మిగత వారంతా సహచరులనో, అనుచరులనో శిష్యులనో చుట్టూ చేర్చుకున్నవారే.

మరి అలాంటి వారి సంగతే అలా ఉంటే మామూలు మనుషులు ఒంటిగా ఉండగలరా?

వారికి తోడు కావాలి నీడ కావాలి. వారితో కలిసి మెలిసి చర్చిస్తారు. వారి కేదో మంచీ చెడ్డా బోధిస్తారు.

ఏ మంత్రమో తంత్రమో ఉపదేశిస్తారు. తాము సిద్ధికోసం ప్రయత్నిస్తారు. వారికి సిద్ధులేవో సిద్ధించేలా చేయాలని చూస్తారు.

సులువుగా అణిమాద్యష్ట సిద్ధులు ప్రాప్తించే మార్గాలకై అన్వేషిస్తారు.

వీరిలో ఎన్నెన్ని భేదాలో ఏమిటో, బేతాళులూ, యక్షులూ, విద్యాధరులూ—ఇలా వో బోలెడు మంది వీరికి వరా లివ్వడంకోసం కాచుకొని ఉంటారు.

మామూలు దక్షిణాచారంతో తాంత్రికులైనా అలాటి వానిని సులువుగా సాధించలేరు.

సాహసులకే స్వాధీనమయ్యే యక్ష రక్షః కదంబం త్వరగా కావలసిన సిద్ధులను ప్రసాదిస్తుయట.

ఇందులో శ్మశానాలూ, వూరికి ఉత్తరాన మర్రి చెట్లూ, వాటిపై నున్న భూతప్రేతాదులూ తోడ్పడుతారు.

• • • •

ఇలాంటివాటికోసం అంతగా వేసారి బలులూ అవీ ఇచ్చి తనతలనే నరికివేసుకొన నిశ్చయించుకొనే వారికిగానీ ఆ బేతాళాధిష్టితమో, యక్షిణీ రక్షితమో అయిన బలగం పలకదు.

అందుకని వారు సాహసులైన వీరులకోసం వేకారుతారు.

ఒక ప్రవ్రాజకుడు రాజుగారికి రోజూ వో పండు ఇచ్చేవాడట. అలా చాలాకాలం ఇస్తూ వస్తున్నాడు.

ఆ నరపాలుడేమో దానిని ఖజానాకు పంపిస్తున్నాడు.

కడకొకనా డది జారిపడింది. అందులో తళతళలాడుతూ వో మాణిక్యం కానవచ్చింది.

ఖజానాలో చూచిరమ్మని భూపతి ఆజ్ఞతో ఇచ్చిన ప్రతి పండూ వో రత్నం అని తేలింది. పైదంతా ఎండి ప్రిదిలిపోయింది.

అప్పు డతను ఎందుకు భిక్షూ ఇదంతా అంటే తమ సాయం కావాలన్నాడు. రాజు సరే నన్నాడు.

శ్మశానంలో వో మర్రిచెట్టు క్రింద కొలువు తీరిన యక్ష పరివారాన్ని చూచి అందులో ఒకరిని కొని రమ్మన్నాడు ప్రవ్రాజకుడు.

తుద కా యక్షుడు రాజా నిన్ను బలిఇచ్చి వాడు సిద్ధిపొంద నున్నాడూ — నీవు ముందు వానినే బలి ఇస్తే నీకే ఆ సిద్ధి లభిస్తుం దన్నాడు.

తుదకలాగే వాడు పాపం పేద్ద మండలం రంగు రంగులతో తయారుచేసి అక్కడో తాంత్రిక చక్రంలో కూచొని ఏవేవో మంత్రాలు పఠిస్తూ వచ్చిన రాజును సాగిల పడమన్నాడు.

అదెలాగో చేసి చూపమన్న భూపతి మాట నిజమనుకుని వాడు సాగిలి పడగానే వాని తలను తన కరవాలంతో త్రెంచివేసి బలి పూర్తిచేసినాడు.

ఆ సిద్ధులన్నీ పొందినాడు.

• • • •

అంటే అలాంటి వాటికి కూడా ఒకరి సాయం కావాలి. అలాంటి దయ్యాలూ భూతాలూ కూడా సంఘజీవులే.

అంత సంఘజీవితంతో ముడివడిన మనిషి ఒంటిగా ఎలాగుండ గలడు?

కాబట్టే 'కౌపీన సంరక్షణార్థం అయం పటాటోపః' అని ఇంతదానికి అంత జంజాటం సంపాదించుకొని నానాబాధలనూ కొనితెచ్చుకొంటాడు.

ఒట్టి పిచ్చి మనిషి. ఏం ఉద్ధరించాలని అలా వ్యథపడతాడో తెలియదు.

ఇంతకూ తన కవన్నీ ఎందుకో వానికి తెలియదు. అంతా వృథా శ్రమ తప్ప తాను సాధించే దేమిటి వూరక వో మూల ముక్కుపట్టుకొని కూచోరాదా? అలా ఉంటే అతను మనిషెలా అవుతాడు?

- విశ్వం

నేత్రవిజ్ఞానం

డాక్టర్ శివారెడ్డిగారి సలహాలు

జె. బాలయ్య, అడిగొప్పుల.

ప్ర : నా భార్య వయస్సు 22 సంవత్సరాలు. రెండేళ్ళ నుంచి కళ్ళు దురదగా ఉన్నా యంటుంది. కంటి రెప్పల పైన చిన్న చెమటకాయలు ఏర్పడుతుంటాయి. కళ్ళ క్రింద నల్లని చారలు ఏర్పడ్డాయి. నా మరదలు వయస్సు పన్నెండు సంవత్సరాలు. ఆమెకు కూడా కంట్లో పై రెప్ప క్రింద తెల్లగా ఏదో కండ పెరుగుతున్న ట్లవుతుంది. ఆమెకు తుమ్ములు ఎక్కువగా వస్తుంటాయి. వీరిద్దరికీ "అలర్జి" అని డాక్టర్ల అభిప్రాయం.

జ : నిజమే. ఇవి "అల్జరీ" లక్షణాలే. కంటిలో దురదగా ఉంటుంది. ఏ పదార్థం తిన్నందువల్ల కంటిలో దురద వస్తున్నదో గుర్తించి ఆ పదార్థం తినకుండా మానివేయటమే దీనికి మార్గం.

ఏమైనా మందులు చెప్పినా అవి తాత్కాలికంగా అలర్జీ లక్షణాలను అదుపులో ఉంచుతాయి. కాని ఆ పదార్థం తిన్నప్పుడు మళ్ళీ అదే బాధ మొదలౌతుంది. అందువల్ల ఆహార నియమాన్ని పాటించడమే ఉత్తమ మార్గం. అవసరమైతే కంటి అద్దాలుకూడా వేసుకోవలసి వస్తుంది.

జి. సింహాచలం, విశాఖపట్నం.

ప్ర : నా కళ్ళు ఎర్రగా ఉండి మండుతుంటాయి. పుసి కడుతుంటాయి. హాయిగా చూడలేను. రెప్ప వేసినప్పుడు అంటుకుంటుంది. అటూ ఇటూ చూసినప్పుడు కళ్ళముందు దారపు పోగ మాదిరి కనిపిస్తుంటాయి. దీపాలు చూస్తే ఏవో నీడలు కనిపిస్తాయి. కింది రెప్ప కొంచెం వాచిన ట్లనిపిస్తుంది. మా ఇంట్లో పిల్లలకు, ఇతర్లకు కూడా ఈ జబ్బు వస్తున్నట్లున్నది.

జ : దీనిని "ట్రకోమా" అని అంటారు. మందులు వాడి ఈ జబ్బును నయం చేయవచ్చు. అయితే మరవ కుండా ఈ మందులను ఒక సంవత్సరం వరసగా వాడాలి.

జి. ఎస్. సౌజన్య, చిలమత్తూరు.

ప్ర : ఇరవై సంవత్సరాల లోపు స్త్రీలకు కంటి చుట్టు నల్లటి చారలు ఏర్పడటానికి కారణమేమిటి? ఎప్పుడూ ఎక్కువగా ఏడ్చినందున దృష్టి లోపం ఏర్పడుతుందా?

జ : ఏడ్చి నందువల్ల కంటి చూపు దెబ్బ తింటుం దనటం సరికాదు. కంటి వద్ద ఎందుకు చారలు ఏర్పడుతున్నాయో పరీక్ష చేస్తేనే చెప్ప గలను. ★



HTB-HLL-9268
హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన.

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక

ఎడిటర్
పొత్తూరి వెంకటేశ్వరరావు

మరో ప్రయోగం

రసభావాలతో నిమిత్తంలేని రచనలు ఉండవచ్చు. అవి కథలు కావచ్చు, మరేదైనా ప్రక్రియలూ కావచ్చు. కాని, రసమయ రచనలే పఠితల మనస్సులలో స్పందన కలిగిస్తాయి. అవే చెరగని ముద్ర వేస్తాయి.

తెలుగులోనూ కథా సాహిత్యం తామర తంపరగా వ్యాప్తి చెందుతున్నది. పరభాషా సాహిత్యాల ప్రభావం పడిన రచనల మాట అటుంచినప్పటికీ, సహజమైన సౌరభ్యాల కాంతులను ప్రసరించే సరికొత్త ఇతివృత్తాల రచనలూ మిక్కిలిగానే వస్తున్నాయి. వస్తు గుణ, రస నిర్దేశిత రచనలను ప్రోత్సహించే ఉద్దేశంతో "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక" ఈ సంవత్సరం ఉగాదికి వైజ్ఞానిక కథల పోటీని, ఇప్పుడీ దీపావళికి శృంగార కథల పోటీని నిర్వహించింది. తెలుగులో వైజ్ఞానిక పోటీలకు రాసేవారు తక్కువ. అవి కావాలని అడిగే పాఠకులూ తక్కువే. ఐనప్పటికీ వైజ్ఞానిక కథల పోటీకి వంద మందికి పైగా తమ రచనలు పంపించారు. దీపావళి శృంగార కథల పోటీలో దాదాపు రెండు వందల మంది పాల్గొన్నారు. సాధారణంగా కథల పోటీకి వచ్చే రచనల సంఖ్యతో పోలిస్తే ఇవి చాలా తక్కువే. ఐనా ప్రయోగాత్మకంగా ఏర్పాటుచేసిన ఈ పోటీలకు ఈ మాత్రం రచనలు వచ్చాయంటే అది విశేషమే. రచనలు తక్కువ సంఖ్యలో రావడానికి మరొక కారణం కూడా ఉండవచ్చు. పోటీకి కథలు పంపడానికి మేము ఇచ్చిన వ్యవధి తక్కువ. కలం కదపడానికి కలిగించిన పరిధి బహుశా మరీ తక్కువ. "అశ్లీలానికి తావు లేకుండా, అసభ్య పదజాలాన్ని వాడకుండా, అమలిన శృంగార భావనలతో కూడిన" కథలనే పోటీకి పంపాలని మేము కోరడంవల్ల కొందరు రచయితలు తమ చేతులను కట్టివేసినట్లు భావించారు.

కాళిదాసు "మాళవికాగ్నిమిత్రం"లో సైతం శృంగారం "కొంత మలినం"గా ఉన్నదని పండితుల అభిప్రాయం. కనుక కొందరు రచయితలు "అతి జాగ్రత" వహించినట్టు తోస్తున్నది. కొందరి రచనలలో రసస్ఫూర్తి కొరవడటానికి మరే కారణమూ కనిపించదు. మరి కొందరి కథలలో ప్రతీకాత్మకంగా శృంగార వ్యక్తీకరణకు ప్రయత్నం జరిగింది. పాత్రల మానసిక వాచిక, కాయిక వర్తనలు సుకుమారంగా, సుమధురంగా, సుందరంగా ఉండే కథలు రాకపోలేదు గాని, శృంగార ప్రధానమైన రచనలు చదివితే కలగవలసిన రసానుభూతిని అవి ఇవ్వలేక పోయాయని మాత్రం చెప్పక తప్పదు.

"ప్రేమ", "ప్రణయం", "శృంగారం" పదాలు కాలక్రమేణ విశేషార్థాలను సంతరించుకొన్నాయి. "ప్రేమ"గా అంకురించిన భావనాలత "ప్రణయం"గా వర్ధిల్లి, "శృంగారం"గా పుష్పించడం చాలా కథలలో, నవలల్లో వస్తువు. తెలుగులోనే కాదు, ఇతర భాషలలోనూ ఇదే పరిణామం కనిపిస్తుందని విషయజ్ఞులు అంటున్నారు.

అమరకోశంలో శృంగార, వీర, కరుణ, అద్భుత, హాస్య, భయానక, బీభత్స, రౌద్రాలను మాత్రమే రసాలుగా పేర్కొన్నారు. భోజుడు మాత్రం "శృంగార, వీర, కరుణ, అద్భుత, రౌద్ర, హాస్య, బీభత్స, వత్సల, భయానక, శాంత" రసాలను ప్రస్తావించాడు. ఈ రసాలన్నింటిలోనూ స్త్రీ పురుషుల మధ్య ప్రేమకు, ప్రణయానికి సంబంధించినది శృంగారం ఒక్కటే.

పోటీకి వచ్చిన కథలలో స్త్రీ పురుషుల మధ్య ప్రేమకు ప్రణయానికి సంబంధించినవే ఎక్కువ. అవి 'శృంగార' రస విస్తృతార్థ పరిధిలోకి వస్తాయి కనుక వాటన్నింటిని పోటీకి అర్హమైనవిగానే భావించవలసి వచ్చింది.

'పుంసః స్త్రియాం స్త్రియః పుంసి — సంయోగం ప్రతియాస్పృహా । స శృంగార ఇతి ఖ్యాతః రతి క్రీడాది కారణమ్' అని అమరటీక వివరణ. కోరికను కలిగించి సంభోగానికి దారితీసేది శృంగార భావన. స్థాయీ భావం వరకు చేరుకొనకపోయినా, అది గమ్యంగా సాగే ప్రణయమూ శృంగారమే అవుతుంది.

శృంగార భావనలను అమలినంగా, ఉదాత్తంగా చెప్పినప్పుడు సైతం అవి శృంగార భావనలే అవుతాయి. చల్లనిగాలి సేద తీర్చినట్టు, సుమసౌరభం హాయి కలిగించినట్టు, నృత్య గానాది కళలు నేత్రపర్వంగా, శ్రవణపేయంగా ఉండి ఆనంద శిఖరాలకు చేర్చినట్టు శృంగార కథలు మధురంగా, మనోరంజకంగా ఉండాలని ఆశించడం తప్పుకాదు. ఇప్పుడు పోటీకి వచ్చిన కథలలో బహుమతి పొందినవి గాని, సాధారణ ప్రచురణకు మేము స్వీకరించినవి గాని అలాంటి అనుభూతిని కలిగించక పోవచ్చు. తృప్తికరంగా లేవనీ అనిపించవచ్చు. ఐతే, అవి నిరుత్సాహం కలిగించేవి మాత్రం కావని మేము నమ్ముతున్నాము.

గుణాత్మకంగా శ్రేష్ఠతర రచనలను ప్రోత్సహించడమే ఇలాంటి పోటీల లక్ష్యం కనుక, మరొకసారి పోటీ జరిగే నాటికి రచయితల దీక్షా దక్షతలు పెరిగి, పాఠకులకు మరింత సంతృప్తి కలిగించే రచనలు రాగలవని ఆకాంక్ష.

లోగడ పోటీల ఫలితాలను ప్రకటించినప్పుడు మనవి చేసినట్టు, ఇప్పుడు సైతం న్యాయనిర్ణేతల తీర్పుగాని, మా నిర్ణయాలు గాని రచనల విషయంలో మా అభిప్రాయాలను మాత్రమే సూచిస్తాయి. వాటి మంచిచెబ్బరలపై గాని, రచయితల సామర్థ్యంపైగాని అవి వ్యాఖ్యానాలు కావు. కథలను పంపి, పోటీ నిర్వహణను ప్రోత్సహించిన రచయితలందరికీ కృతజ్ఞత తెలియజేసుకొంటున్నాము.

విషయ సూచిక

సంపుటి : 32 : సంచిక 13 112 పేజీలు :: రు. 2-00

దీపావళి ప్రత్యేక సంచిక

9 నవంబర్ 1983

ముఖచిత్రం: 'నరకాసుర సంహారం' - చంద్ర

సీరియల్స్

కటకటాల గది	- రామవరపు వేణుగోపాలరావు	41
నీటిపెగలు	- డా॥ సి. ఆనందారామం	73
నాగభైరవి	- లల్లాదేవి	92

కథలు

ప్రేమ ప్రేమే	- పల్లేటి లక్ష్మీకులశేఖర్	12
చివరి ప్రేమ	- వై. శేఖర్	17
నాకు దేవుని చూడాలని వుంది	- రావూరి భరద్వాజ	28
అరతెరచిన గుప్పిట	- గంగుల నరసింహారెడ్డి	39
మా సుబ్బారావు-మా రేడియో	- జయంతి	60
ఆట	- సర్వేపల్లి అపర్ణ	65
ప్రేమకథ	డా॥ నాయని కృష్ణకుమారి	81

ఫీచర్స్

ఉత్తరాలు. 3; మాణిక్యవీణ, నేత్రవిజ్ఞానం 7; యువత 8; వివిధ దేశాలలో దీపావళి -24; ఫొటో ఫీచర్ 26; ప్రమదావనం 96; చిత్రప్రభ-100; వారఫలాలు-107; బాలప్రభ-109; కొత్తపుస్తకాలు-112 ఇంకా కవితలు కార్టూనులు - మరెన్నో-

బుల్రేనా

పెసిరెంటుగా సబలో కూసుంటే అంతే అనుకో!

మైకు ముందు కొచ్చిన పెతోడూ ఏందేందో మాట్లాడతా వుంటారు. పెసిరెంటు అదంతా యింటున్నట్టు నటించాల. అప్పుడప్పుడు నవ్వు మొహం పెట్టాల. తలకాయ వూపు తుండాల.

మొన్న మా యబ్బాయి సేతుల్లో వుంటే, అదేందో ఇంగిలీసు పేపర్లో సూసా. కాంగ్రెసోళ్ళ సబలో పెసిరెంటుగా కూసున్న కమలాపతిగారు ఆవులిత్తండారు. పాపం, ఏం సేత్తాడు మరి. పెద్దాడాయె. కూసున్న సోటు నించి కదలటానికి లేదాయె. ఆడ పుల్లళ్లే ఇందిరాగాంధీ ఆడనే కూసుని అప్పుడప్పుడు గుడ్లెర్ర సేత్తది కూడా నాయె.

ఓహసారి నేనూ యేదిక మీద ఎక్కా. నాకో పెద్ద అలవాటుంది. ఆవలిత్తూ నోటికాడ సెయ్యి పెట్టి సిటికె లేత్తా. అదేందో సిన్నప్పటి అలవాటు.

యేదిక మీదెక్కి కూసున్నాక నాకు మహపెద్ద ఆవలింతలు వొచ్చినయ్. ఏం సేత్తాం! ఆవలించా. ఆవలిత్తా సిటికె లేసా. నేను సిటికేసినపుడల్లా అంతా నా వొంకే సూసేవారు. సిటికెతోపాటు అప్పుడప్పుడు పెద్దగా సప్పుడు కూడా సేసే అలవాటుంది నాకు. అట్టా ఓపాలి సిటికేసి పెద్దగా కేకపెట్టినట్టు సప్పుడు సేత్తే పార్టీ పెసిరెంటూ, ఆట్నా నా కాడికొచ్చి "పాపం, బాగా అలిసిపోయినట్టుండావు. రూము కెళ్ళి కాస్త నడుం వాల్చరాదూ!" అన్నారు. నే పొయ్యా.

పెసిరెంటుగా ఉన్నాడికి ఆ సుకం కూడా లేదుగందా!

ఉత్తరాలు

నీటి సెగలు

'నీటిసెగలు' సీరియల్ నేను, నా మిత్ర బృందం అత్యంత ఆసక్తితో చదువుతున్నాము. కథాంశం చాలావరకు సముద్రానికి సంబంధించింది అవడం వల్ల కొత్తదనం కనిపిస్తుంది. పాత్రల చిత్రణ, సన్నివేశాల కల్పన ప్రత్యక్షంగా చూస్తున్న అనుభూతిని కలిగిస్తున్నాయి. డా. సి. ఆనందారామం గారి కృషి ప్రశంసనీయం.

—వాసుదేవ్ (ఫర్టిలైజర్ సిటీ)

• • • •

డా. సి. ఆనందా రామంగారి సీరియల్ 'నీటి సెగలు' చిత్ర విచిత్రమైన ప్రపంచాన్ని పరిచయం చేస్తూ, ఆసక్తిదాయకంగా సాగుతూంది. వచ్చే సంచిక కోసం ఆత్రతతో ఎదురు చూస్తున్నాము. రచయిత్రికి అభినందనలు.

—యం. లక్ష్మీనారాయణ (మదనాపురం), సుజయ్‌శ్రీ (ఆదోని), బరేని శ్రీనివాసగౌడ్, (రామాయంపేట), గోపరాజు రాధాకృష్ణ, (మోరి), సూర్యకుమారి, కంచర్ల లక్ష్మి (చోడవరం)

• • • •

'నీటిసెగలు', 'నాగభైరవి' సీరియల్స్‌లో కొన్ని పోలికలు కనిపిస్తున్నాయి. నీటిసెగలు' లో సిద్ధార్థ మెర్‌మెయిడ్ గురించి పరిశోధన సాగిస్తున్నాడు. దొరైస్వామి, రోష్ని, భయత్రాత, త్రిమూర్తి వగైరా వ్యక్తులు భిన్నతత్వాలతో కనిపిస్తారు. ఇందులో సిద్ధార్థ ముఖ్యపాత్ర. 'నాగభైరవి' లో ఉష సర్ప పరిశోధనలో కొన్ని మహత్తరమైన విషయాలు తెలుసుకుంది.

—ఆకెళ్ళ సుబ్బారావు (కందికుప్ప)

నాగభైరవి

అల్లాదేవిగారి 'నాగభైరవి' సీరియల్ ఆసక్తిదాయకంగా సాగుతూంది. అయితే పాములు అంటే భయపడేవారు, వాటిని పూజించే వారు, అసలు వాటి జోలికి పోనివారు పాము కాటుకు గురి అయి చనిపోవడం చూశాను. కానీ ఈ సీరియల్ చదువుతుంటే, చాలా ఆశ్చర్యంగా కొత్త విషయాలు తెలుస్తున్నాయి. ఇంత మంచి నవలనందిస్తున్నందుకు అభినందనలు.

—కరుటూరి లక్ష్మి (అంకంపాలెం)

• • • •

'నాగభైరవి' సీరియల్ అద్భుతంగా ఉంది. ఎంతో ఉత్కంఠతో చదువుతున్నాము. తన పరిశోధనలో ఉష విజయం సాధించాలని కోరుకుంటున్నాము. ఇంతటి గొప్ప నవలను సృష్టించిన అల్లాదేవి గారికి అభినందనలు.

—గుగ్గిలావు త్రివేణి, జయశ్రీ, కృష్ణమోహన్ (కొత్తపేట), జి. శ్రీధర్ (బన్సీలాల్‌పేట), బి. విశ్వనాథరావు (నాగార్జునసాగర్ ప్రాజెక్టు),

• • • •

మూడు సీరియల్స్‌నూ ఎంతో ఆసక్తితో చదువుతున్నాము. ఒకేసారి మూడు మంచి నవలలు అందిస్తున్నందుకు అభినందనలు.

—సిరిగిరి కృష్ణారావు, (టాటా లోకో)

కటకటాల గది

'కటకటాలగది' సీరియల్ ఎంతో రసవత్తరంగా సాగుతూంది. దిగ్భ్రాంతి కలిగించే సన్నివేశాలతో ఉత్కంఠ కలిగిస్తున్నది. పాత్రల చిత్రణ బాగుంది. వచ్చే సంచిక కోసం ఎదురు చూస్తున్నాము.

—జి. విజయలక్ష్మి, జి. వెంకటేశ్వర్లు (హెచాళగుంద) ★

పల్లేటి లక్ష్మీకులశేఖర్

జననం: 1954 డిశంబరు నెల 3 వ తేదీన కడప జిల్లా, రాయచోటి తాలూకా, గడికోట గ్రామంలో — సి. వీరయ్య, మరియమ్మ దంపతులకు. విద్యాభ్యాసం: బి. విద్వాన్.

రచనా వ్యాసంగం: పదియేనవ యేట పద్యరచనతో ప్రారంభమై, అభ్యుదయ రచనవేపు మళ్ళి — అటు పౌరాణిక, ఇటు సాంఘిక రచనా ప్రక్రియలయందు పయనిస్తోంది. వివిధ వార, మాసపత్రికలలో కథలు, గేయాలు, నవలలు ప్రచురిత మయ్యాయి. బహుమతులు కూడా లభించాయి. పౌరాణిక నాటకాలు 'సతీ అహల్య', 'పంచాలి' పరిషత్తు బహుమతులు పొందాయి.

ఇతర రచనలు: శ్రీరామ పాదుకలు, వరూధిని. పుణ్యభూమి, మహాత్మా మళ్ళీ పుట్టు, వాసవి కన్యక, మహాయోగి వేమన, అశోకవనం.

ఆశయం: పత్రికల ప్రోత్సాహంతో అభ్యుదయ రచయితగా, కళా సంస్థల ద్వారా నాటక రచయితగా రాణించాలని.

గంగుల నరసింహారెడ్డి

తొలిసారిగా కళ్ళు తెరచి ఈ లోకాన్ని ఆశ్చర్యంగా పరికించింది — మహబూబ్‌నగర్ జిల్లా, లింగ్మాజి పేటకు సమీపానగల చెదిరేపల్లి అనే ఓ కుగ్రామంలో!

కోటి సెంటరు ఎడమవైపు సుల్తాన్ బజారులో కళ్ళు చెదిరే అందాలకు స్పందిస్తూ, కుడివైపు ఉమెన్స్ కాలేజీ రోడ్డు ఫుట్‌పాత్‌లపై అభాగ్యుల జీవనానికి ఆవేదన చెందుతూ సాగుచు చదువు వెంగ బెట్టేంది— రాష్ట్ర రాజధాని యాంత్రిక జీవనంలో.

అస్తవ్యస్తమైన మన విద్యా వ్యవస్థలో చదివిన చదువుకు సంబంధం లేకుండా దొరికే, క్రెడిట్ లతో బుర్ర బద్దలు కొట్టుకుంటున్నది స్టేట్ బాంక్ ఆఫ్ హైదరాబాద్ ఉద్యోగిగా కరీంనగర్ జిల్లా, కోరుట్ల బ్రాంచిలో!

రచయితగా అన్ని పత్రికల్లో బహుమతులు అందుకున్నాను. ఇదైతే తెలిసిన రాత్రాడు రాసిన శృంగార (?) కథకు బహుమతి ఇవ్వడం వింతగాది.

*

శృంగార కథల పోటీ ఫలితాలు

1983 వ సంవత్సరం దీపావళి పర్వ దిన సందర్భంగా ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నిర్వహించిన శృంగార కథల పోటీలో ఈ దిగువ కథలు బహుమతులు పొందాయి.

మొదటి బహుమతి కథ "ప్రేమ ప్రేమే. రచయిత: పల్లేటి లక్ష్మీకులశేఖర్.

ద్వితీయ బహుమతి కథ: 'మగ గొప్పతనం'. రచయిత: గంగుల నరసింహారెడ్డి.

ప్రోత్సాహక బహుమతుల కథలు 'ప్రేమకథ' రచయిత్రి: డాక్టర్ వాయుని కృష్ణకుమారి. 'ఇంత వెన్నెల్లో ఫ్లగుతున్నాయ్' రచయిత: ముంగర శంకరరాజు.

బహుమతి కథల ఎంపికలో మాకు తోడ్పడిన న్యాయ నిర్ణేతలు: డాక్టర్ పోరంకి దక్షిణామూర్తి, శ్రీమతి తురగ జానకీరాణి. — ఎడిటర్

May this
Deepavali
illuminate your
Joy & Prosperity
as strongly as...
DURGA
CEMENT
BUILDS YOUR CONFIDENCE
Greetings from
THE ANDHRA CEMENT
CO. LTD.
111, Sarojini Devi Road,
Secunderabad 500 003.
Phone: 821601 (3 lines).
Telex: 0155-630

దేశ విఖ్యాతిగాంచిన విమల్ చీరల్లో సరిక్రొత్త శ్రేణికై
విచ్చేయండి నేడే మంగళ్‌దీప్‌కి.



VIMAL®
A RELIANCE PRODUCT

మంగళ్‌దీప్

కోఠీ, హైదరాబాద్, ఫోన్ : 45786

ఆంధ్ర ప్రదేష్‌లో అన్నిటికన్నా పెద్దదైన విమల్ షోరూం

Mudra/RTI/1272 TEL



ఇప్పుడు

-మీరు నమ్ముతూన్న
ఏఓ కోకోనట్ ఆయిల్ వీలైన ప్లాస్టిక్ సీసాలోకూడా దొరుకుతోంది.

ఏళ్ళతరబడి మీరు వాడిచూసారు, ఏఓ కోకోనట్ ఆయిల్. మరి యీ కొత్తగా దొరికే ప్లాస్టిక్ సీసా, వాడటానికీ, నిలవవుంచడానికీ మీకెంతో వీలవుతుంది. మెరిసే తేటగా, పలుచగా గల ఏఓ కోకోనట్ ఆయిల్‌కి కొబ్బరికాయలకుండే ప్రకృతి సహజమైన తియ్యని సువాసన వుంది.

డబ్బాలలో కూడా దొరుకుతుంది.

ఏఓ ప్యూర్ కోకోనట్ ఆయిల్. కొబ్బరికాయల్లోని ప్రకృతి సహజమైన సమృద్ధతతో నిండినది.

OBM/9442/TL

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
9-11-83
రూ. 2-00
దీపావళి ప్రత్యేక సంచిక

Regd. No. M-7540 ANDHRA PRABHA ILLUSTRATED WEEKLY

తలచినప్పుడు బాదామీ పాలు!

మాస్

అసలు బాదామీగల ఒకే ఒక పానీయము

- అర్ధకప్ సామాన్య పాలుని 16 పైసాలకు తక్కువైన వ్యయములో రంగు, రుచి, పరిమళము గల స్వాదిష్టమయిన బాదామీ పాలును పరివర్తించును.
- అనిరీక్షితముగ అతిథులు వచ్చినయెడల కంగారు పడనక్కరలేదు. అర్ధకప్ పాలుకు అంతే నీరు, కావలసిన చక్కరను ఒక స్పూన్ "మాస్" కలిపి వేడి వేడిగా ఇవ్వండి. "మాస్" వారు మెచ్చుకోవటం మీకు సంతోషము కలుగును.
- పండుగలు, వడుగు, వివాహాదుల సందర్భములలో లడ్డు, కేసరిభాత్, పాలు పాయాసములకు "మాస్" చేర్చి చూడుము. ఆకర్షణమైన రంగు, రుచి, పరిమళము నిండియుండును.
- వట్టి పాలును త్రాగని పిల్లలు, మరియు ఇష్టపడని పెద్దలు "మాస్" కలిపిన పాలును ఇష్టముతో అడిగి పుచ్చుకొని త్రాగుదురు.
- బాదామీ పాలుని వేడి ఆరిన తరువాత శీతలముగజేసి త్రాగినను బాగుండును.
- పిల్లలు తినే వెన్నరాసిన రొట్టెలకు మాస్ కలిపి ఇవ్వుము. ఆనందముగా తింటురు.
- "మాస్"ను వేడిపాలతో రంగరించండి. ఆ మిశ్రమాన్ని మీ ఫ్రిజ్‌లో భద్రపరచి చల్లబరచబోయే ముందు చక్కగా ఆరనివ్వండి! బస్!
- అతి శీతలము, అతి మధురము అయిన "మాస్" మీకు బాదంపాల రుచిని తలపించి మిమ్మల్ని శక్తివంతంగా నడిపిస్తుంది. "మాస్"

వివిధోపయోగి మాస్

ఇంటింటి వారందరికి మెచ్చును.





TONE INDIA

మాస్ మ్యానుఫ్యాక్చరర్స్ 6, ఎస్.కే.ఆర్. రోడ్, బెంగళూరు-4

భక్త కవిపుంగవులు

(రచయిత: పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు. ప్రతులకు: రచయిత పేర, ఖమ్మం—4 అని వ్రాయాలి. ⅛ డెమ్మీ సైజు. పుటలు: 330. వెల: రు. 25—00.)

ఇందులో మహాభక్తులూ, మహాకవులూ అయిన పది మంది మహనీయుల జీవిత చరిత్రలను చేర్చారు వెంకటేశ్వర్లుగారు. ఈ కవి పుంగవులు భారత దేశంలో కవులుగా, భక్త శిఖామణులుగా ప్రసిద్ధికెక్కినవారు. జయదేవుడు, బమ్మెర పోతరాజు, తాళ్ళపాక అన్నమయ్య, పురందరదాసు, భక్తరామదాసు, త్యాగరాజు, క్షేత్రయ్య, హరిభట్టు, నారాయన తీర్థులు, లీలాశుకులను గూర్చిన పరిశోధనాత్మకమైన విశేషాల నెన్నిటినో సేకరించి ఇందులో పొందు పరిచారు. నిజానికిదొక కొత్త ప్రక్రియ తెలుగులో. ఇటు కేవలం జీవిత చరిత్ర కాదు, అటు కేవలం సాహిత్య విమర్శ కాదు. సమగ్ర దర్శనం. ఆయా దేశ కాల పాత్రలు, ధార్మిక సాంస్కృతిక సాహిత్య క్షేత్రాలలో ఆయా మహనీయుల స్థానం, భక్తి సంప్రదాయానికి, మధుర కవితకు వారొనర్చిన సేవ, ఆయా మహాకవుల ప్రతిభ, భారతదేశ భక్తి సంస్కృతి పై వారి ప్రభావం సులలితమైన చక్కని శైలిలో, ఆకర్షకంగా, ఉత్తేజకంగా రచయిత ఈ గ్రంథంలో సంధానించారు. పుల్లాభొట్ల వారు ప్రతిభావంతులైన సృజనాత్మక రచయిత కాబట్టి విషయ విన్యాసంలో, శైలీ మార్దవంలో విలక్షణత కనపడుతున్నది. కథకుడిగా, నవలా రచయితగా, పురాతత్త్వ పరిశోధకుడిగా, సాహిత్య విమర్శకుడిగా తెలుగుదేశంలో పుల్లాభొట్ల వారికి మంచి పేరున్నది. దానికి మరింత వన్నె చేకూరేట్లు ఇప్పు డీ గ్రంథం తెలుగువారికి వెంకటేశ్వర్లుగారు సమర్పించారు. ఆయన నిరంతర జిజ్ఞాసువు. కొత్త కొత్త మార్గాల, కొత్త కొత్త సర్గాల గవేషణ పరుడు. ఇప్పు డీ పది మంది మహా భక్తులను గూర్చి వెలువరించిన రచనలో అచ్చ స్వచ్ఛమైన శైలీ సహజత ఉన్నది. మచ్చుకు శైలీ మార్దవత "అన్నమయ్య పదాలలో మాతు ప్రధానం అయినవి అధిక సంఖ్యలో ఉన్నా, ధాతు ప్రధానం అయినవి గూడా లెక్కకు తక్కువేమీ కావు. ధాతు మాతు సమ ప్రధానం అయిన రచనలు గూడా ఎన్నో ఉన్నాయి." (పుట—95).

ఈ గ్రంథంలో ఇంకో విశేషం కూడా ఉంది. ఇదివరలో జీవిత చరిత్రకారులు, సాహిత్య చరిత్రకారులు ప్రతిపాదించిన అనేక విషయాలను క్రోడీకరించి, సంశ్లేషించి, తత్త్వ ప్రతిపాదనం చేయటం, మవులికమైన సిద్ధాంతాలను వెలువరించటం వారు చేశారు. పోతనామాత్యుడి గురించిన రచనలో వీరభద్ర విజయం పోతన కృతం కాదని సవిమర్శకంగా స్థాపించారు. ఇందుకోసం ఇదివరలో కవి చరిత్రకారులు, సాహిత్య చరిత్రకారులు వెల్లడించిన అభిప్రాయాలు పరామర్శించి, విశ్లేషించి సిద్ధాంతీకరించారు. పురందరదాసు గురించి, లీలాశుకుడి గురించి, జయదేవుడి గురించి ఎన్నెన్నో విషయాలు సమీకరించారు.

హరిభట్టు ఖమ్మంమెట్టు నివాసి. భాగవతాన్ని కొన్ని స్కంధాలు రచించాడు. కొన్ని పురాణాలు తెలుగీకరించాడు. ఈ కవిని గూర్చి విపులమైన విషయ నిర్భరమైన చరిత్ర ఇంతవరకు లేదు. దీనిని తీర్చారు రచయిత. నారాయనతీర్థులు, త్యాగరాజస్వామి గూర్చి వివరించినప్పుడు సంగీత సాహిత్య సౌరభాన్ని ప్రసరింపజేశారు.

తిరుమల—తిరుపతి దేవస్థానంవారి కైదండతో ఈ పూల దండ భావుకులకు ఆహ్లాదాన్ని కలిగిస్తూ శ్రీరంగనాథుడికి అంకితం కావడంవల్ల ఆయన తోమాల సేవకు చక్కగా అమరింది.

- రమాపతిరావు

స్పందన

(తెలుగుసేత: శ్రీ శార్వరి. ప్రతులకు: శార్వరి పబ్లికేషన్స్, ప్లాట్ 55, పి అండ్ టి కాలనీ, గాంధీనగర్, హైదరాబాదు. డెమ్మీ పుటలు 136. వెల: రు. 10—00.)

శ్రీ అరవిందులు రచించిన 'సావిత్రి' ఆంగ్ల కావ్యాన్ని తెనిగించి ఇంత వరకు మూడు సంపుటాలుగా ప్రచురించారు. 'సావిత్రి' లోని అయిదు—ఆరు భాగాలకు అనువాదమే ఈ స్పందన.

ఈ కావ్యంలోని ప్రేమ—విధి అనే రెండు భాగాలలో స్పందన, ప్రనయాంకురం, సమాగమం, విధి విలాసం, విధి విన్యాసం అనే శీర్షికల క్రింద కథా కథనం మనోజ్ఞంగా సాగిపోతుంది.

అరణ్య సీమలో సత్యవంతుణ్ణి చూచానని, అతనిని వరించానని సావిత్రి తన తండ్రికి చెబుతుంది. ఆ సందర్భంలో రచన ఎలా ఉందో చూడండి:

"నాన్నగారూ! నేను మీ
సంకల్పాన్ని నెరవేర్చాను
నా హృదయం పిలుపు విని
అతనిని ఆమోదించాను
నిర్మానుష్యమైన స్వాప్నిక
సరిహద్దులలో
సాళ్వదేశపు భయంకరారణ్యాల
పర్వతాల మధ్య ఉన్న ఒక
పర్ణశాల ద్యుమత్సేనుని నివాసం
అతను ఒకనాడు మహారాజు
నేడు అంధుడు—బహిష్కృతుడు. . ."

'సావిత్రి' కావ్యం 'యోగసాధకులకు వెలుగుబాట' అని నిర్వచిస్తూ రచయిత గ్రంథారంభంలో చేసిన కావ్య ప్రశస్తి పరిశ్రమకు నిదర్శనంగా భాసిస్తున్నది.

అనుప్రాసాదుల ఆకర్షనకు లోను కాకుండా వచన కవితలో మాతృకలోని భావాలను రమణీయంగా పొందుపరచడంలో శ్రీ శార్వరి చూపిన సంయమం ప్రశంసింపదగినది.

- ఉత్పల

సూర్యరథం

(రచన: రాజా. ప్రచురణ: కిన్నెర పబ్లికేషన్స్ 2—2—647/153, సెంట్రల్ ఎక్సైజుకాలనీ, హైదరాబాద్—500 013. డెమ్మీ పుటలు: 16+28. వెల: రు. 5—00.)

లోగడ వివిధ పత్రికలలో ప్రచురితమైన 23 కవితల సంపుటి ఇది.

"నిద్రలో నేను కన్న కలలు, కరడు కట్టి రేపటి సూర్యరథం మీద కాగడాగా వెలుగుతుంది" అని 'హిమకిరీటి' అనే కవితలో కవిగా రంటారు. ఈ మాటల్లోంచే పుస్తకానికి పేరు ఎంపిక చేశారు.

"తాడు చుట్టి నేను త్రిప్పి వదలిన, భూగోళం బొంగరం మీద, మహాకావ్యాల మాల పట్టుకొని, విశ్వభారతి నన్ను ఆహ్వానిస్తోంది" అని 'నిగ్రహం' అనే కవితలో రాజాగా రన్న మాటలకు రేఖలు చేర్చి, బొమ్మ కూర్చి అందమైన ముఖచిత్రం వెలయించారు 'రేఖాచిత్ర సమ్రాట్' బాపుగారు.

"బాల సూర్యుణ్ణి తిలకంగా దిద్దుకుని", "నిజాయితీని నెత్తురుగా మార్చి", "కలానికి కాలాన్ని చుట్టి కలకాలం పలికిస్తాను" అంటూ రాజాగారు "నుదుటి మీది కన్ను విప్పి" చూస్తున్నారు, "గుండెల్లో గోరు ముంచి" వ్రాస్తున్నారు.

ఆఖరి చివరి కవితలో రాజాగారు 'రాజకీయం' పేర తమను తాము సంక్షిప్తంగా పరిచయం చేసుకున్న పద్ధతి నవ్యంగా ఉన్నది.

ఇది రాజాగారి తొలి ప్రయత్నం. మలి ప్రయత్నంలో అస్పష్టతను వదిలించుకొని, ఆధునికతను సంతరించుకొని, ఈ కవి సూర్యుని రథం ఇంకా వేగం పుంజుకోగలదని, కవితావనిలో నవ కిన్నెరలు పలికించగలదనడానికి ఎంతమాత్రం సంశయించ వక్కరలేదు.

- ఏ. సూ. ప్ర.

Printed and Published on behalf of Andhra Prab ha Pvt. Ltd. by MANOJ KUMAR SONTHALIA at the Dinamani Press, Express Estate, Madras - 600 002. Editor : POTTURI VENKATESWARA RAO.

వారఫలాలు

10-8-83 నుండి 16-8-83 వరకు

మేషం

ఈ వారంలో కేతువు సప్తమ రాసి చార సలుపుట వలన సువర్ణమూర్తిగా ఉండుట విశేష లక్షణం గాన, అశ్విని నక్షత్ర జాతకులు ఇతరుల కన్న ఈ వారం నుండి ఉత్తమ ఫలాలను పొందగలుగుతారు. శుక్రుడు పంచమ మందు సువర్ణ మూర్తి అగుటకూడా ఈ రాసి వారికి సర్వానుకూలప్రదం. ఈ వారంలో మీరు సర్వ రంగాలలోను అత్యంత శుభ ఫలాలను పొందనున్నారు.

వృషభం

తృతీయ రవి, వారాంతంలో షష్ఠ చంద్రుడు అనుకూల ఫలదాతలు కాగా కుజుడు తృతీయ మందున్నా అనుకూలుడు గాడు. కాన ఈ రాసి వారిలో కృత్తికా నక్షత్ర జాతకులు ఇతరుల కన్న విశేష అనుకూలత నొంద నున్నారు. స్థిరాస్తి రూప లాభం విశేషంగా ఉంటుంది. సంతాన వృద్ధి గణనీయం.

మిథునం

ఈ వారం నుండి ఆర్ద్ర నక్షత్ర జాతకులకు రాహువు చార అశుభప్రదం. వ్యయ మందు లోహ మూర్తిగా పరిణమించుట వలన వీరికి ఆర్థిక నష్టాలు, ఆరోగ్య భంగం, సుఖ శాంతులు లోపించుట సూచకం గాన తగు శాంతి క్రియ లాచరించి రాహు నుపశమింప చేయాలని గ్రహించండి.

కర్కాటకం

ధనాధిపతి రవి రాసిలో చార సలుపుట, ధన కారకుడు పంచమ మందు రజతమూర్తిగా ఉండుట అనుకూల ప్రదం కాగా సప్తమ అష్టమాధిపతి రాజ్యంలో తామ్ర మూర్తిగా ఉండ వృత్తి విషయంలో మీ రాశించిన అభివృద్ధి లభించుట దుర్లభమైనా ధన లోపం ఉండదు. శ్రమించి సంపాదించ వలసి ఉంటుంది.

సింహం

మీ రాశ్యధిపతి యోగకారకుడు కుజుడు వ్యయ భావంలో చార సలుపుట వలన భయపడవలసిన అవసరం ఉండదు. వేధ నొందిన శని వలన పాపఫలానుభవం అరికట్టబడగా, ఉత్తరా నక్షత్ర జాతకులు మాత్రం ఇతరుల కన్నా ధనం విషయంలో అభివృద్ధి పొందగలుగుతారు. పుబ్బా నక్షత్ర స్త్రీలు జాగ్రత్త వహించవలసిన కాలం.

కన్య

ఈ వారం మధ్యకాలం—అనగా శుక్ర, శని వారాలు రెండు దివాలు మీకు సంకల్ప సిద్ధి లభిస్తుంది. మనోవాంఛల్లో మీరు ఆశించిన దానికంటే అధిక అనుకూలత నొందనుండుట మీకే ఆశ్చర్యప్రదంగా ఉంటుంది. చిత్తా నక్షత్ర జాతకులు మాత్రం ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలి.

తుల

సోమవారం అదృష్ట ప్రదంగా ఉంటుంది. వృత్తిలో మీ మనోవాంఛలు తృప్తికరంగా ఫలించనున్నవి. ఈ వారంలో ప్రవేశించే రాహువు వృషభ చార వలన స్వాతి నక్షత్ర జాతకులు మాత్రం బహుముఖంగా వేదనలపాలు కానున్నారు. కాని గురుని అనుకూలత వలన తీవ్రత ఉపశమిస్తుంది.

వృశ్చికం

వ్యయంలో ఉచ్చ శని, రాసిలో ఉచ్చ కేతువు, రాశ్యధిపతి భాగ్య చారలు ఎంతో ఆసక్తికరంగా కనుపించే కాలం. కాని ఇందులో మీకు అనుకూలించే వారిలో గురువుమాత్రం ఉత్తమ స్థితి నొందుట వలన ధనలాభం, గౌరవం, కీర్తి, పాండిత్య ప్రకర్షణాదులు వృద్ధి పొందనున్నవి. శనిచార ప్రతికూలం గాదు.

ధనుస్సు

ఈ వారం మీరు కడు జాగ్రత్త వహించి వ్యవహరించ వలసిన కాలంగా ఉంటుంది. గ్రహచారలు అనుకూలంగా లేవు. సోమ, మంగళ వారాలు మాత్రం పాపఫలానుభూతికి దోహదం గావు. ఆరోగ్యం విషయంలో దీర్ఘవ్యాధులచే బాధపడు వారు ప్రమాదాలకు లోనగుట సూచకంగా ఉంటుంది.

మకరం

ఈ వారం అంతా మీరు ఆర్థిక విషయంలో ఎంతో జాగ్రత్త వహించ వలసిన కాలంగా ఉంది. ఏమాత్రం త్వరపడి వ్యయం గావించినా ఆర్థిక ఇబ్బందులకు గురి కానున్నారు. లోగడ తెచ్చిన బాకీలు సకాలంలో తీర్చనందున మీపై విశ్వాసం పోగా, అప్పు పుట్టుట కూడా ఇబ్బంది గానే ఉంటుంది. గాన జాగ్రత్త పడండి.

కుంభం

ఇతరుల ధనం మీ వద్ద భద్రంగా ఉంచుట వలన మీ బాధ్యతలు ఇనుమడించుట మీకు శ్రమకరంగా పరిణమిస్తుంది. మీరు స్వతంత్రులుగాకున్నా వారి అప్పులు మిమ్ములను అపవాదుల పాలు గావింప ప్రయత్నించనున్నారు. నిదానంమీద గాని యథార్థ రూపం బయల్పడ నందున కొంత భారం తప్పదు.

మీనం

మీ కుటుంబ సభ్యులలో ఒకరి ఆరోగ్యం విషయం ఈ వారం విషమ పరిణామాలకు దోహదం గానున్నది. ఇది మీకు అశాంతి, ఆందోళనలకు మూలంగా ఉంటుంది. మీ భార్య దైవోపాసనాపేక్ష గలిగి పొరపాటున తన అవధిని అతిక్రమించి వ్యవహరింప నుండుట మీరు సహించక తప్పదు. ఇది కాల ప్రభావం.

- దివాకరుని వెంకటసుబ్బారావు



తొంగి చూసినా—

"గూడెంలో ఆడి కెవరూ ఎదురు నిలవలేరయ్యా... ఆ కొండదేవర పల్లగా మూడాలేగానీ..." అంటూ కనులు మూసుకుని మనసులోనే కొండదేవతకు మొక్కుకుంది.

ఏమైనా తనను ఆపద నుండి కాపాడి, చివరకు తన ప్రాణాలను కూడా లెక్క చేయకుండా మళ్ళీ ప్రమాదకరమైన గూడెంలో అడుగు పెట్టిన "శక్తి" ని చూడాలనిపించిం దతనికి.

"ఉండు, దొర—రొండు దినాల్నుండి వచ్చి మంచినీళ్ళయినా ముట్టనైతివి. పాలు తెస్తాను— తాగుదుగానీ..." అంటూ ఆమె లోపలి కెళ్ళింది.

అలా నడిచి వెళ్తున్న ఆమె వన కిన్నెరలా అగుపించింది అతనికి...

గుండ్రటి నునుపైన భుజాలు... సన్నటి నడుము... అక్కణ్ణుంచి విశాలంగా పరుచుకున్న బరువైన పిరుదులు... కండ పుష్టితో ఆరోగ్యంగా ఉన్న తొడలు... సహజంగా స్వేచ్ఛగా పెరిగిన ఉన్నతమైన వక్షోజాలు... గ్రీకు సుందరిలా, పోతపోసిన స్త్రీత్వంతో... జుంటి తేనెలాంటి... జున్ను ముక్కలాంటి ఆమె యౌవనం అతనిలో అలజడి రేకెత్తించింది.

కనుబొమలు గీసేసి, ముడతలు పడ్డ మొహాల్ని క్రీములతో మర్దనా చేసి, బ్యూటీ పార్లర్‌లలో బ్లీచింగ్ చేసిన పేడి మొహాలతో, కృత్రిమ అవయవ పొంకాలతో, అణువణువునా అసహజత్వంతో అందాల రాణుల మనుకునే నాగరిక స్త్రీలు...

వేలకు వేలు లాగేసి, విస్కీలు, వోడ్కాలు తాగేసి వెగటు వాసనతో, వికృతంగా బలిసిన శరీరాలతో బెడ్‌పై బస్కీలు తీసే రీమా... సీమా... రీటాల మోటు శృంగారాలు... అన్నీ గుర్తొచ్చాయి అతనికి.

ఆమె అపురూప సౌందర్యం ఉన్మత్తుణ్ణి చేస్తోంది అతన్ని.

ఎదురుగా గుమ్మంలోంచి దూరంగా ఎర్రబడ్డ సూర్యుడు పడమటి కొండల్లోకి దిగిపోతున్నాడు.

ఆ ఎరుపుదనం కొండవాగులో వింతగా ప్రతిఫలిస్తోంది.

కొండవాగులో ప్రతిఫలించిన ఎర్రదనం క్రమంగా అతని కన్నుల్లోకి ప్రవహించింది.

ఆమె వెదురుబొంగుతో పాలు పట్టుకొచ్చింది.

అందుకోవటానికి అతను చేయి చాపాడు.

ఆమె అతన్ని వారిస్తూ, "ఉండు, దొరా... నువ్వు తాగలేవు... నేను పడ్తాను..." అంటూ మోకాళ్ళ మీద కూర్చుని, అతని గుండె మీదుగా ఒంగి, నెమ్మది నెమ్మదిగా అతని నోట్లో పాలు ఒంపుతూంది.

మెత్తని ఆమె హృదయం అతని హృదయాన్ని హత్తుకుంది.

ఎత్తయిన ఆమె గుండెలు అతని గుండెకు ఒత్తుకున్నాయి.

అతనిలో ఏదో మత్తు ఆవరించింది. మైకం కమ్మింది.

అతని రక్తం సెగలు కక్కింది—కోరిక బుసలు కొట్టింది.

కామం పులిలా గాండ్రించింది.

అతని చేతులు ఆమెను బలంగా చుట్టేశాయి.

అతని చేష్టలకు ఆమె బిత్తరపోయి—

"ఏమైంది, దొరా, నీకు?" అంది విడిపించుకోవడానికి ప్రయత్నిస్తూ.

అయినా అతని పట్టు సడలలేదు. మరింత బిగుసుకుంది.

గాయపడ్డ అతనిలో అంత శక్తి ఎలా వచ్చిందో ఆమెకేగాక అతనికి కూడా ఆశ్చర్యాన్ని కలిగించింది.

పరిస్థితి అర్థమై—

ఆమె అరిచింది, అడవంతా ప్రతిధ్వనించేలా...

ఏడ్చింది, గుండె పగిలేలా...

అరిచి—ఏడ్చి—చివరికి...

సొమ్మసిల్లిపోయింది.

అయినా అతని కామం సొమ్మసిల్లలేదు.

కోరిక చల్లబడలేదు.

కీటకాన్ని కబళించే బల్లిలా... లేడిపైకి దుమికే పులిలా...

ఆమెపై అతను...

అంతే—

ఎక్కణ్ణుంచో వర్రున దూసుకొచ్చిన పదునైన బాణం అతని వెన్నును చీల్చుకుని, గుండెలో దిగబడింది.

"అబ్బా" అంటూ అడవి దద్దరిల్లేలా అరుస్తూ పడిపోయాడతను. పడిపోతూ చూశాడు—గుమ్మంలోంచి దూరంగా కండలు తిరిగి, ఉక్కులా ఏపుగా ఉన్న కోయ యువకుణ్ణి... అతని చేతిలోని విల్లుని.

అతనే తనను పులివాత నుండి రక్షించినవాడనీ, ఈసారీ అతడే ఆమెను మృగంలాంటి మనిషి బారి నుండి కాపాడినవాడనీ... అతడే ఆమె మగడు "శక్తి" అని అతనికి తెలుసో... తెలియదో... ✶



ఇంత ఆనందంతో
పాప పాయసం తినడం నేను
ఎప్పుడూ చూడలేదు...

ఇంతవరకు మీరు ఇలాంటి సేమియాను గురించి
వినివుండరు, ఇలాంటి సేమియాను వాడివుండరు!

- శ్రేష్ఠమైన మైదాతో తయారు చేయబడినది.
- వండేటప్పుడు జిగురులాగా అంటుకొనదు.
- ఇటలీ వారి సరికొత్త యంత్రములతో శుభ్రంగా తయారుచేయబడినది.
- రుచికరమైన పాయసం చేయడానికి అనువైనది.



ఇప్పుడు

ట్రూ బిస్కట్ కంపెనీవారి
శ్రేష్ఠమైన సేమియా!

HTM-AFL-2856





ఏ ఆఫ్రికా అడవుల్లోనో వదిలేయాలి. అప్పుడు తెలుస్తుంది వెధవకి తనెంత హంటరో! అస లా రోజు బార్లోనే బీర్ బాటిల్‌తో బ్రుర బద్దలు కొట్టేద్దామనుకున్నాడు తను. అంతలో చటర్జీ వచ్చి అడ్డుకోబట్టి బతికి పోయాడు.

ఆ పంతంతోనే ఈసారి ఎలాగైనా పులిని కొట్టాలనే లక్ష్యంతో తనిక్కడికి వచ్చాడు.

కానీ, ఈసారి కూడా చుక్కెదురే అనిపిస్తూంది.

సరైన 'గైడ్' లేకుండా రావడం తను చేసిన పొరపాటు.

సమయం గడిచిపోతూంది.

కొండ చాటునుండి ఏపుగా పెరిగిన 'వోక్' చెట్ల పైకి చంద్రుడు ఎగ ప్రాకుతున్నాడు.

కొండవాగులో వెన్నెల ప్రతి ఫలిస్తూ, వెన్నెల వాగై ప్రవహి స్తూందా అన్నట్టుంది. గులకరాళ్ళ మీంచి నెమ్మదిగా ప్రవహిస్తూ వాగు చేస్తున్న సవ్వడి తప్ప, అంతటా గంభీరమైన నిశ్శబ్దం అలుముకుంది.

డిసెంబర్ నెల ఆఖరు దినా లవడం వలన చలి బాగానే వేస్తూంది. సన్నగా మంచు కూడా కురుస్తూంది. రెండు గంటల క్రితం తీసుకున్న 'బ్లాక్‌నైట్' ఫర్వాలేదు. బాగానే పన్జేస్తూంది.

ఉన్నట్టుండి అతని చెవులు ఏదో శబ్దాన్ని గ్రహించాయి.

చేతిలో 'వించెస్టర్' సింగిల్ బారెల్ బిగుసుకుంది.

వాగుకు ఆవలి గట్టున, రెల్లు పొదల మాటున రెండు కళ్ళు మెరిశాయి!

తన ఇన్నేళ్ళ అనుభవం చెప్పిన పోల్చింది.

అది 'పేంథర్. . .చిరుత పులి. . .

నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ వస్తూంది.

సుమారు ఆరడుగు లుండొచ్చు. 'రేర్ స్పెసిమెన్. . .'

ఈసారి 'మిస్' కాకూడదు!

అతని గుండె వేగంగా కొట్టు కుంటూంది.

తుపాకీని పులి తలకు 'ఎయిమ్' చేస్తున్నాడు.

వాగు దగ్గర కొచ్చాక అకస్మాత్తుగా ఆగిపోయింది పులి. . .

అప్పుడు తెలిసింది తను చేసిన పొరపాటు.

గాలివాటు చూసుకోకుండా మాటు తయారు చేశాడు తను.

ఇప్పుడు పులి తన వాసన పసి గట్టిందా?

ఏమైనా తప్పదు. ట్రిగ్గర్ నొక్కాడు.

'ధన్!'

తుపాకీ ఫైర్ అయింది!

పులి తల ఒక్కసారి పైకెత్తింది.

గురి తప్పిన గుండు పులి మెడను రాసుకుంటూ, దూసుకుంటూ పోయింది.

గాయపడ్డ పులి భయంకరంగా గాండ్రిస్తూ, ఒక్కసారిగా తనున్న పొదపైకి దుమికింది.

ఆ అరుపుకు అడవంతా ప్రతి ధ్వనించింది.

తను రెండోసారి తుపాకీ 'ఫైర్' చేయబోయేంతలోనే బలమైన పంజా దెబ్బ మెడపైన పడింది. అంతే. . .

ఆ సంఘటనని ఇక వూహించ లేక, హఠాత్తుగా కళ్ళు తెరిచి దీర్ఘంగా నిట్టూరుస్తూ ఆమెకేసి చూశాడు.

ఆమెకూడా అతనివైపే చూస్తూంది.

అతను చుట్టూ ఒకసారి కలియ చూసి,

"మరి నీ మగడేడి?" అడిగాడు ఆ ఇంట్లో ఇంకెవ్వరూ కనిపించక పోయేసరికి.

"ఈయాల్టిదాకా నీకు తెలివి రాకపోతే, ఏదో మందుకోసమని మా గూడెం ఎల్లిండు. . ." అందామె.

అతను ఆశ్చర్యపడుతూ—

"మరి, ఇది గూడెం కాదా. . ." అన్నాడు.

అందు కా యువతి కాదన్నట్టు అడ్డంగా తలూపుతూ—

"ఇది గూడెం కాదు దొరా. . .మేం, ఒంటిగా ఈడ గుడిసేసుకుంటిమి..." అంది.

అతను మరింత ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, "మరి మీ వాళ్ళందరితో కలిసి గూడెంలో ఉండక, ఈ నట్టడివిలో ఒంటరిగా, ఇలా ఎందుకుంటున్నారు..." అన్నాడు.

అందు కా యువతి నిట్టూర్చి—

"అదంతా ఒక కథలే దొరా!" అంటూ చూపు నేలకు తిప్పి చెప్పింది.

"కొండదేవత సంబరాలప్పుడు తొలి సూపుల్లోనే "శక్రీ" కి మన సిస్తిని. మా గూడెం పక్కనే "శక్రీ" గూడెం ఉండేది. ఇటికీవల మా గూడెం ఆవల ఆడి గూడెం. . . మా ఇద్దర్నీ ఏరు సేస్తూ మద్దిన ఏరు. . .ఏటి ఒడ్డున ఎన్నెట్లో ఎన్నెన్నో వూసు లాడుకుంటిమి.

ఎన్నెన్నో బాసలు సేసుకుంటిమి. మనువు సేసుకోవాలనుకుంటిమి. కానీ—దొరా!

మా గూడెం పెద్దలు గున్సు మంటిరి.'

ఈ మనువు జరగదంటిరి.

ఆణ్ణి మనువాడకుంటే నేను బతకనంటిని.

మనువాడితే ఆణ్ణి బతకనివ్వ మంటిరి.

ఆడిమీద కచ్చగట్టిరి.

ఎటూ పాలుపోక ఎన్నో రేత్తిర్ను ఏడిస్తిని. . .

వో ఎన్నెల రేతిరి, "శక్రీ" ఒచ్చి, కొండదేవత ముందు నా నుదుట బొట్టు దిద్దాడు.

అదే ఆకరు.

మళ్లీ మా గూడెం కెల్లలేదు.

నాకు "శక్రీ", "శక్రీ" కి నేనూ ఒకరి కొకరై ఈడనే ఉండిపోతిమి."

గతాన్ని నెమరు వేసుకుంటున్నట్టు ఆమె కనులు మూసుకుంది.

అంతవరకూ ఆమె చెబుతున్నది వింటూ, దృశ్యాన్ని వూహించుకుంటూ అనుభూతి చెందుతున్న అతను ఉన్న ట్టుండి ఆమె మాట్లాడకపోయేసరికి ఆమెవైపు చూశాడు.

పండువెన్నెల్లో బొండుమల్లెలా... మంచులో తడిసిన మందారంలా. . .

అప్పుడే విచ్చుకుంటున్న గులాబీ మొగ్గలా. . .ఆ ముగ్ధ సౌందర్యానికి తన్మయుడయ్యా డతను.

అంతలో ఆమె కనులు విప్పి తదేకంగా తననే చూస్తున్న అతన్ని చూసి స్త్రీ సహజమైన సిగ్గుతో తొట్రుపడింది.

"మరి నీ మగడు మందుకోసం గూడెం కెళ్ళాడు కదా! అక్క డేం ప్రమాదం జరగదా?" అడిగా డతను.

క్షణకాలం ఆమె కన్నుల్లో భయం



వేట

'మధుచక్రవర్తి'

నెమ్మది నెమ్మదిగా తెరుచుకుంటున్న అతని కళ్ళకు, కొద్ది కొద్దిగా అక్కడి పరిసరాలు స్పష్టమవుతున్నాయి.

వెదురు బొంగులు దగ్గర దగ్గరగా చేర్చి కట్టిన కుటీరం.

అక్కడక్కడా వ్రేలాడదీసిన జంతు చర్మాలు. . .కొమ్ములు. . .

ఏదో కోయగూడెంలో ఉన్న ట్టనిపించింది అతనికి.

"తల్లి కరుణించింది. . .అయ్య కళ్ళు తెరిచిండు..."

ఆశ్చర్యంతో కనులు పూర్తిగా తెరిచా డతను.

తన ఎదురుగా ఎవరో కోయ యువతి ముంగాళ్ళ మీద కూర్చుని, మనసులోనే ఎవరికో నమస్కరిస్తున్నట్టు అరచేతులు రెండూ దగ్గరకు చేర్చి కనులు మూసుకుని ఉంది.

పరీక్షగా ఆమెను చూశా డతను. వయసు ఇరవై లోపే ఉండొచ్చు. మెడలో రకరకాల పూసల దండలతో ప్రత్యేకంగా ఉన్న ఆమె అలంకరణ అతడిలో మరింత ఆసక్తిని రేకెత్తించింది.

"నే నిక్కడి కెలా వచ్చాను?"

తన గొంతు తనే గుర్తుపట్టనంతగా మారిపోయింది.

అతని మాటలకి ఆ యువతి ఉలిక్కిపడి కనులు తెరిచింది.

అసలే విశాలమైన ఆమె కనులు ఆ ఉలికిపాటుకి మరింత విడిగి విప్పారాయి.

"నీకు గురుతు లేదా, అయ్యా. . . రెండు దినాల కితం... సందేలప్పుడు... వాగుకాడ చిరతపులి నిన్ను ఈడ్చుకు పోతుంటే, ఆ మాయదారి పులిని పంపి, నిన్ను రచ్చించి ఈడకు తీసుకు రాలేదా నా మగడు. . .వోలమ్మో. . . దాని పంజా దెబ్బలకి నీ ఒళ్ళు చితికిన మాంసం ముద్దలా అయిపోయి ఒకటే రక్త పెవాహం. . ." అప్పటి దృశ్యాన్ని అనుభూతి చెందుతున్నట్టు ఆమె కనులు మూసుకుంది.

అతను ఒకసారి తనను చూసుకున్నాడు.

తన ఒంటి మీద దుస్తులు లేవు, ఒక్క అండర్‌వేర్ తప్ప. ఒంటి నిండా అక్కడక్కడా ఏదో ఆకు పసరు వేసి కట్టిన కట్లు. . .

అతను ఒకసారి కనులు మూసుకున్నాడు.

సాయంసంధ్య నెమ్మదిగా చీకటి తెరల్ని దింపుతూంది. తను సుమారు రెండు గంటల నుండి ఆ మాటులో నక్కి, వాగుకేసి చూస్తున్నాడు.

ఎక్కడా పులి జాడ లేదు.

ఇంతకుముందు రెండు, మూడుసార్లు వచ్చి ఉత్త చేతులతో తిరిగి వెళ్ళిపోయాడు. ఫ్రెండ్సందరూ హేళన చేశారు. ముఖ్యంగా ఆ రోజు బార్‌లో ఆ మేజర్ మహేంద్రగాడు ఎంత 'షేప్' చేశాడనీ! వెధవ—ఒక్క పులిని చంపినందుకు, అదీ కొండ పక్కన పొలాల్లో ఉన్న దిగుడు బావిలో పడిపోతే, గట్టు మీద నుంచి షూట్ చేశాడు. అలాంటి 'సిట్యుయేషన్' లో అంత 'షార్ట్ రేంజి' లో ఏ ఆడదాని చేతికి తుపాకిచ్చినా, కళ్ళు మూసుకుని కొట్టగలదు. అంతమాత్రానికే తనేదో పెద్ద 'ఇంటర్నేషనల్ హంటర్' లా ఫీలైపోతాడు. అలాంటివాణ్ణే తీసికెళ్ళి

జలుబు లక్షణాలలో మిమ్మల్ని చికాకు పెడుతూన్నది ఏది?

జలుబూ, రొంపావల్ల వచ్చే అస్వస్థతలన్నిటి కోసం తీసుకోండి

డబుల్ పవర్
విక్స్ ఏక్షన్-500

జలుబు పట్టిందంటే ఒకటి కాదు పది చికాకులు, మీరిక నీరస పడిపోతారు. డబుల్ పవర్ విక్స్ ఏక్షన్-500 ఒక్క మాత్రలో, ప్రభావంగల, జలుబునుంచి ఉపశమనం యిచ్చే పదార్థాలన్నీ కలిసి వున్నాయి. మీకు పట్టిన జలుబునుంచి ఉపశమనం యిస్తూనే, మీరిక మునపటిలాగే చురుకుగా వుండగలుగుతారు. డబుల్ పవర్ విక్స్ ఏక్షన్-500 లోగల అద్వితీయమైన 4-రకాల చర్య. రొంపా, జలుబూ, దాని లక్షణాలన్నిటి నుండీ సత్వరంగా, ప్రభావపూరితమైన ఉపశమనాన్నిస్తుంది.

1. జలుబువల్ల వచ్చే తలనొప్పీ, వంటినొప్పి నుంచీ ఉపశమనం.
2. ముక్కు దిబ్బడ వెయ్యడంనుంచి ఉపశమనం.
3. గొంతు గరగర లాడటం, గొంతు నొప్పినుంచి ఉపశమనం.
4. జలుబువల్ల వచ్చే జ్వరమూ మరియు ఫ్లూని అదుపులో పెడుతుంది.

డబుల్ పవర్ విక్స్ ఏక్షన్-500 జలుబు నుంచి ఉపశమనం యిస్తూనే మిమ్మల్ని చురుకుగా ఉంచుతుంది.

RHL-42 TEL

కఠోపనిషత్తు

డాక్టర్ ఇలపావులూరి పాండురంగరావు

(క్రిందటి సంచిక తరువాయి)

ఏమి చేయవలె నిప్పుడు? ఏమిటి కానున్న దిపుడు?
అనుకొన్నది కావలయును అన్న మాట కెదురులేదు
పొరబడినను తండ్రి మాట పుణ్యలోకములకు బాట
తండ్రి మనసులోని మాట తలదాల్చెను రఘురాముడు
జాతి దేశ కాలముల కతీతమయిన మహావ్రతము
సాధించిన సార్వభౌమ సాధకుల ప్రసిద్ధి నెంచి
నచికేతుడు తనకు తాను నచ్చచెప్పుకొనె ధర్మము
తండ్రి మాట కెదురు లేదు ధర్మపురిని జేరవలెను
ధర్మువునే అడుగవలెను తనువులోని తన తనమును

తనయుని దృఢ సంకల్పము తన తొందరపాటు నెరిగి
పరిపరి విధముల తనయుని బ్రతిమలాడుకొనె జనకుడు
కాని కుమారుడె తండ్రికి కాల రహస్యము తెలిపెను
మరణమన్న ప్రతి జీవికి మరణాంతకమయిన భయము
మరణించక తప్పదనుచు మనిషికి తెలిసిన విషయము
క్షణ భంగుర జీవితమును శాశ్వతమని యెంచి నరుడు
కలకాలము మనవలెనని కలలు గాంచి కాంక్షించును
దేహముపై మమకారము తీరదు వెయ్యేండ్ల కయిన

జీవితమున సాధించిన దావంతయు లేకున్నను
బ్రతుక వలయునను కోరిక ప్రతి జీవికి సహజాతం
కాని యింత వర కనంత కాలములో లయము కాని
రారాజులు కవిరాజులు రాజయోగు లతియోధులు
మహనీయులు గణనీయులు మచ్చునకును కానరారు
మరణ మొక్కటే మహిలో పరమ సత్యమనిపించును
నిజమనుకొని మను మనుగడ నిజముగ కాదేమొ నిజం
గతము వర్తమాన మనాగతమును సంతులితమతిని
గమనించిన బ్రతుకు నిజము కాదనునది బయలుపడును
జీవితమొక మెరుపుతీగ చీకటి గర్భమున దాగి.
క్షణములోన వెలుగొందును క్షణములోనె మాయమగును
జీవితమొక వ్యవసాయము చేను జగము పంట నరుడు
సస్యమువలె పండి రాలి సస్యమువలె మొలకెత్తును.
జీవితమున జనన మరణ చిర చంచల గతి విధి యిది
దీనికి చింతించనేల దేహి సహజ లక్షణమిది.
మరణించును నరకాయము మరణించదు మంచితనము
కావున నను వెళ్ళనిమ్ము కాలుని సన్నిధికి తండ్రి!
నన్ను గూర్చి చింతించకు అన్న మాట వెనుదీయకు
యముడు నన్ను చూచి మెచ్చి యాచించిన వర మిచ్చును
వరలోకము కోరుకొన్న మరల నన్ను పంపించును
అడిగినంత స్వర్గ మొసగు నాత్మ రహస్యము చెప్పును
ఎటు చూచిన యమ సన్నిధి ఇహపరముల కిల వారధి
నా కనుమతి నొసగుమనుచు నచికేతుడు బ్రతిమాలెను

అంతులేని ఆశలతో అనురాగముతో తనయుని
పెంచిన ఉద్దాలకునికి పెద్ద చిక్కు వచ్చె నిపుడు
అన్న మాట తప్పలేడు అవునని హర్షించలేడు

మౌనము నంగీకృతిగా మదినెంచిన నచికేతుడు
ఆ దిన మా క్షణము నుండి అన్న పానములు మానెను
నిరాహార దీక్షతోడ నీరసించినది కాయము
నానాటికి క్షీణించిన నచికేతుని తనువునందు
అంతులేని బ్రహ్మతేజ మణువణువున వెలుగసాగె
మనసు తనను నాశ్రయింప తనువు ధనువుగా మారెను
ఆత్మ మనస్సంయోగము నభ్యసించి ఉపవసించి
చిన్న వయసునందె పొందె సన్నిధి నా నచికేతుడు
బ్రహ్మను భావించి మదిని బ్రహ్మమందు మనసు గూర్చి.
బ్రహ్మ తత్త్వమున రమించు భావితాత్మ శరము వగిది
వలదు వలదు వలదనుచును వారించుచు వాపోయిన
తండ్రి కుమిలి క్రుంగిపోయె తన తనయుడు కాదనుకొనె
ఇంత చిన్న వయసునందు ఇంత మహావ్రత సాధన
ఎన్ని జన్మముల ఫలమో ఈ తనువున పండెననుచు
జన్మ సఫలమయ్యె ననుచు సమాధాన పెట్టుకొనియె

నశ్వరమగు స్థూల తనువు నచికేతుడు పరిహరించి
సూక్ష్మ శరీరమున చేరె సూటిగ యమ నిలయమునకు
తలచని తలపుగ తన పురి పొలిమేరకు అరుదెంచిన
నచికేతుని గాంచి భటులు నమ్మలేక నెమ్మదిగా

ప్రేతపతికి విన్నవించ వెదకి రడుగు జాడనిడి
ఇంట లేడు ధర్మరాజు ఎక్కడికో వెళ్ళెననుచు
తెలిపికొనిరి ఆ విషయము తెలియపరచి రా అతిథికి
అతిథి పూజ్యుడని అతనిని ఆదరించి సత్కరించి
పితృపతి విచ్చేయువరకు వేచియుండుడని పలికిరి
అంతిక సందర్శనమున కరుదెంచిన ఆ బాలుడు
మూడు రాత్రు లుపవసించె ముంగిట శమనాలయమున
నాల్గవ నా డుదయమ్మున నచికేతుని గాంచి యముడు
నా కొర కిట వేచియుంటి నచికేతా! స్వాగతమని.
ప్రేమమీర గౌరవముగ పిలిచె లోపలికి రమ్మని
ముక్కు పచ్చలారని యీ మోమున ఈ మునితనము
బోధ పడుటలేదు లోని బాధ యేమొ చెప్పమనుచు
బాలు నడిగె యమ దేవత కాలుని యెద కరిగి పోయె
అతిథి నాదరించలేని అఘము నన్ను చుట్టుకొనియె
పరిహారముగా దీనికి వరములు మూడిత్తుననుచు
కోరుకొనుము కావలసిన కోరిక లే మూడయినను
అన విని యమరాజు గాంచి అంతులేని హర్షముతో
పలుకలేక పలికె చిన్న బాలుడు యోచించి యెంచి

తనువును చాలించితినని తండ్రి చాల తల్లడిల్లె
నిదుర లేక నీరసించి మది చెదరిన పగిది నుండె
నా తండ్రికి శాంతి కూర్చి నాకు మేలు చేయుమనుచు
మూడింటను మొదటిది యిది ముఖ్యమైన వరమనియెను.

(శేషం)

గమనిక
క్రిందటి సంచికలో చివరి ఆరు లైన్లు
పొరపాటుగా ప్రచురితమైనాయి.

మీ పంటలకు కావలసిన పోషణ అందుతోందా?

జై కిసాన్ సంపూర్ణ 19:19:19

జై కిసాన్ యూరియా 46.4% నత్రజని

పూర్తిగా నీటిలో కరుగుతాయి, అంచేత మొక్కలు మరింత ఎక్కువ పోషక పదార్థాలను పీల్చుకుంటాయి.

- జైకిసాన్ సంపూర్ణ 19:19:19
  పోషక పదార్థములు 1:1:1 పాళ్లలో గల సంకీర్ణ ఎరువులలోకెల్లా మిన్నమైనది.
- నైట్రేట్-నత్రజని గల ఎరువులతో పోల్చితే, సంపూర్ణలోని నత్రజని ఏమీ వృధాపోదు.
- సంపూర్ణలోని పోషక పదార్థములన్నీ నీటిలో కరుగుతాయి.
- అందువలన పంటలపై దీని పనితనం తొందరగా కనబడుతుంది.
- జైకిసాన్ యూరియా 46.4%లో నత్రజని ఎంతో ఎక్కువ, బైయూరెట్ తక్కువ. అందుచేత ఇది అన్ని రకాలుగా వేయడానికీ, పంటపై పిచికారి చేయడానికి సురక్షితమైనది
- అతి తెల్లనిది, అతి శుద్ధమైనది, అతి శక్తివంతమైనది

LINTAS ZUA 110 2315 TL

జై కిసాన్ ఎరువులు

అత్యధిక దిగుబడి కోసం అత్యధిక పోషణ.

JAI KISAAN

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా

ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు: సికింద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, హుబ్లి, నాగపూర్, పూనా, జువారినగర్.

నా ఉదయం

నా ఉదయం
పదాల్లోంచి కాదు
పెదాల్లోంచి కాదు
హృదయాల్లోంచి పుడుతుంది
జీవ నదీ నదాల్లోంచి—వాటి
నాదాల్లోంచి పుడుతుంది

నా ఉదయం
తూర్పులోంచి కాదు
పూర్పులోంచి — మనసు
మార్పులోంచి పుడుతుంది.

ప్రావృట్కాల పయోధర
గర్జా ప్రకోపాలూ,
జీవత్కావ్య శార్దూల మత్తేభ
పదోన్మత్త నృత్త ప్రలాపాలూ,
ఎగరేసిన అమానుష శ్రీ యోషి
కుచోపరి చలత్ చలిత చేలాంచలాలూ,

నా ఉదయానికి
అవరాధాలూ —
అవరోధాలూ —
అనంత పీడిత తాడిత జన
బాధా జనితోజ్జ్వలోచ్ఛ్వాస నిశ్వాసాలూ,
వసంత రాగ రంజిత
మానవతా గాథా గత
వికసిత నవ్య విశ్వాసాలూ,
నా ఉదయానికి ద్వారాలు
ప్రభా ప్రభాత తీరాలు
మణితోరాలు
నా ఉదయం అస్తవ్యస్తం కాదు
నా ఉదయానికి అస్తమయం లేదు
అది నిత్య నూతనం
అది సత్యభాసితం
శాశ్వతం!

\- నాగభైరవ కోటేశ్వరరావు

ఇల్లు వదిలిన తెలుగు వెలుగు

ఇల్లు వదలి కదిలింది తెలుగు వెలుగు
ఎల్లలెన్నో దాటింది తెలుగు వెలుగు
కడలి తరంగాల దేలి
గగన మార్గముల నేలి
దశ దిశలకు ప్రాకింది
యశఃజ్వాల రేపింది తెలుగు వెలుగు

అటు ఆస్ట్రేలియా ఇటు అమెరికా
అటు కెనడా ఇటు గ్రెనడా
విస్తరించి పోయింది
విజయం సాధించింది తెలుగు వెలుగు

కాడి చేత పట్టినా
కంప్యూటరు నొక్కినా
వెలకోల ధరించినా
స్టెతోస్కోపు ధరించినా
ప్రత్యేకత నిలుపుకొన్న
ప్రజ్ఞానిధి తెలుగు వెలుగు

రాయలసీమ కొండలపై
రాళ్ళు ప్రోగుచేసిన చేయి
"కాలిఫోర్నియా" కేదారాల
కమ్మని ద్రాక్షలు పండించెను

కోనసీమ కొబ్బరిచెట్ల
కొనలపై తేలిన కాలు
"చికాగో" గగన సౌధ
శిఖరాలకు ఎగబ్రాకెను

గుంటూరు గోంగూరకై
గుటకలు వేసిన నోరు
"హాంబర్గరు" రుచి చూచి
ఆహాయని పలికెను

తెలుగునాట వెలయేరుల
గలగలలు విన్న చెవులు
"నయాగరా" జలపాతపు
రయోద్ధతికి పులకించెను

భద్రాచలం ఎండ వడకు
బడలిపోయినట్టి మేను
వసుహిమోన్నత గృహ సీమల
శీతలాలను చవిచూచెను

తిరుపతిలో వేంకటేశ
దివ్యదర్శనం చేసిన కనులు
"పిట్సుబర్గు" నగరంలో
ప్రియదేవుని దర్శించెను

తానెంతగ ఎదిగినా
ధన రాసులు పెరిగినా
కన్నతల్లి కంటికి ఒక
చిన్నిపాప తెలుగు వెలుగు
గోదావరి అలల నురుగు
కృష్ణా ప్రవాహాల పరుగు
పినాకినీ పై కళాల మెరుగు
ఇన్ని కలిపింది తెలుగు సొబగు

తిక్కన్న రుచిరార్థ యుక్తి
చిన్నయ్య మిత్రలాభ యుక్తి
పోతన్న మధుర భక్తి
వేమన్న వేదాంత సూక్తి
ఇన్ని కలిసింది తెలుగు వాక్శక్తి!

డా॥ ఉండేల మాలకొండారెడ్డి

చావని చేతులు

రగిలే ఎండల్లో మండే మనుగడ
అనాది నుంచి
అనంతంగా ఇలా సాగిపోవడమేనా?
వాన జల్లులతో మొలకెత్తే ఆశలు
తిరిగి హాయిగా — ఆహ్లాదంగా!

తలదాచుకునే గుడిసెల జీవులకు
కూలే గోడల చావు బ్రతుకులు
ప్రకృతి నిండా ప్రపంచమంతా
తనదే తనదే నని
మురిసిన మానవు డింకా
ఆరు ఋతువుల ఆంక్షల కింద!



మండే మనుగడ మట్టి కరిచినా
బూడిద ఎరువుగా నవతకు నాంది
భూమి లోపలి సజీవ ఘర్షణ
మనిషి కోరికల చావని చేతులు
వానా ఎండా చలిలో
రాటుదేలిన ఆయుధాలుగా
జీవన మరణ పోరాటాల్లో
అనత్యానికి అన్యాయానికి అంతం
తలవంచని జీవ కణమే నవజీవనం.

\- నిఖిలేశ్వర్

బాలప్రభ

దూరపు కొండలు

చిన్నాపురం అనే గ్రామంలో రోషయ్య అనే ఒక కుమ్మరి ఉండేవాడు. కులవృత్తి వల్ల వచ్చే ఆదాయంతో భుక్తికి లోటు లేకుండా రోజులు గడుస్తున్నప్పటికీ, అతడికి ఆ వృత్తిపట్ల ఏమాత్రమూ ఇష్టం ఉండేది కాదు. ఆ వృత్తిని విడిచిపెట్టి పట్నం పోయి మరేదైనా పని చేసి బాగా సంపాదించాలని అతడి కోరిక.

అయితే రోషయ్య భార్య కామాక్షి అందు కంగీకరించేది కాదు. పట్నం పోదామని భర్త అన్నప్పుడల్లా కులవృత్తికి సాటి వేరొకటుండదనీ, పట్నం పోవడంవల్ల కోరి చిక్కులు తెచ్చుకున్నట్టవుతుందే తప్ప లాభమేదీ కలగదనీ చెప్తూ అతణ్ణి వారిస్తుండేది.

రోషయ్యకు భార్య అంటే అమితమైన ప్రేమ. ఆమె మనసుకు నచ్చని పని చేయటం ఇష్టం లేక అతడు పట్నం పోవాలన్న తన కోరికను ఎప్పటికప్పుడు ఆపి పెట్టుకుంటుండేవాడు.

ఒకసారి రోషయ్య ఇంటికి పట్నం నుండి కనకయ్య అనే దూరపు బంధువు ఒకాయన చుట్టపు చూపులకు వచ్చాడు. ఆ రాత్రి భోజనాలయాక కనకయ్య పట్నంలోని వింతలు, విశేషాల గురించి చెప్తూ, ఏదో మాటొచ్చి రోషయ్యతో ఇలా అన్నాడు: "ఈ పల్లెల్లో జీవించే వాళ్ళు గొర్రె తోక బెత్తెడే అన్నట్టు ఎప్పుడు చూసినా ఎదుగూ బొదుగూ లేకుండా ఉంటారు. పట్నంలో అలా కాదు. ధనం సంపాదించడానికి అక్కడ బోలెడన్ని అవకాశాలుంటాయి. అందుచేత ఎలాంటివారైనా సరే చాలా తేలికగా పైకొస్తారు!"

రోషయ్య వెంటనే అందుకుని, "ఆ మాటే నేనూ చెప్తుంటే కామాక్షి ఒప్పుకోవడం లేదు! నువ్వయినా మీ చెల్లెలికి నచ్చచెప్పు, బావా!" అన్నాడు.

కనకయ్య అతణ్ణి సంగతంతా వివరంగా అడిగి తెలుసుకుని, పట్నం పోయినందువల్ల చేకూరే ప్రయోజనాల గురించి కామాక్షికి నచ్చజెప్పి, తనతో పాటే ఆ భార్యా భర్తలిద్దర్నీ పట్నానికి ప్రయాణం కట్టించాడు.

పట్నంలో తన కేదైనా జీవనోపాధి దొరికే వరకూ కనకయ్య తననీ, కామాక్షినీ ఆదరిస్తాడని ఆశించాడు రోషయ్య. అయితే పట్నం చేరగానే కనకయ్య ఆ భార్యాభర్తలిద్దరినీ నేరుగా ఒక సత్రంలో దింపి, "పట్నంలో ప్రతి వస్తువూ ఖరీదే! పల్లెల్లో మాదిరిగా ఇక్కడివాళ్ళు చుట్టాల్ని భరించలేరు! మిమ్మల్ని నా ఇంటికి తీసుకువెళ్ళి ఒక పూట భోజనం పెట్టడం కూడా నా శక్తికి మించిన పనే! కాబట్టి కొంతకాలంపాటు ఈ సత్రంలోనే ఉంటూ ఏదైనా బ్రతుకుతెరువు ఏర్పరుచుకుని సుఖంగా బ్రతకండి" అని చెప్పి తన దారిన తాను పోయాడు.

రోషయ్యకు గుండెలో రాయి పడ్డట్టయింది! కుండలు చేయడం తప్ప తనకు మరో పనేదీ చేతకాదు! కాని ఆ పని చేయటం ఇష్టం లేకనేగా తనింత దూరం వస్తే? ఇప్పు డెలా మరి? ఏం చేయటం?

ఎంతగానో ఆలోచించిన మీదట ఏదైనా వ్యాపారం చేయాలన్న నిర్ణయానికివచ్చాడు రోషయ్య. పెట్టుబడికోసం భార్య మెడలో ఉన్న ఒక్కగానొక్క బంగారు నగను తెగనమ్మి ఆ డబ్బుతో ఒక పళ్ళ దుకాణం పెట్టాడు. అయితే వ్యాపారంలో అనుభవం లేకపోవడంవల్ల అతి కొద్ది కాలంలోనే అతడు పూర్తిగా దివాలా తీశాడు.

పళ్ళ దుకాణం తనకు కలిసి రాలేదనీ, కాబట్టి మరో వ్యాపారమేదైనా చేసి బాగుపడదామనీ అనుకున్నాడు రోషయ్య. కాని పెట్టుబడి ఏది? పెట్టుబడి లేకుండా వ్యాపారం చేయడం ఎలా వీలవుతుంది?

గత్యంతరం లేక కూలి పనికి సిద్ధపడ్డాడు రోషయ్య.

ఒకప్పుడు ఇంటిపట్టున హాయిగా కులవృత్తి చేసుకుంటూ బ్రతికిన రోషయ్యకి ఇప్పుడు సగలస్తమానం రెక్కలు విరుచుకుంటూ కూలి చేయటం చాలా కష్టంగా తోచింది! కుల వృత్తికి సాటి వేరొకటుండదన్న భార్య మాటల్లోని నిజం అతడికి బాగా తెలిసొచ్చింది! చిన్నాపురానికి తిరిగి వెళ్ళిపోదామనుకున్నాడు గాని, అక్కడికి వెళ్ళేందుకు అతనికి ముఖం చెల్లలేదు. పూళ్ళో అంతా తనని చూసి "పట్నంలో బ్రతకటం చేతకాక మళ్ళీ ఇక్కడికే వచ్చేశావా?" అంటూ ఎగతాళి చేస్తారేమోనని భయపడి, కూలి పనికి స్వస్తి చెప్పి పట్నంలోనే తన కులవృత్తిని తిరిగి ప్రారంభించాడు రోషయ్య.

పట్నంలో అన్ని వస్తువులతోపాటు కుండల ఖరీదు కూడా ఎక్కువే! అందుచేత రోషయ్య కిప్పుడు కులవృత్తిపై వచ్చే ఆదాయం చిన్నాపురంలో వచ్చిన ఆదాయం కన్నా రెట్టింపు అయింది! అయితే అధిక ధరలవల్ల ఇంటి ఖర్చులుకూడా రెట్టింపై, ఇప్పుడు కూడా అతడి ఆదాయం భుక్తికి మాత్రమే సరిపోసాగింది.

పట్నంలో బాగా సంపాదించాలన్న రోషయ్య ఆశ ఎప్పటికీ అడియాసగానే మిగిలిపోయింది.

— ఎమ్. ఐ. కిషన్



ఆ సాయంత్రానికే బుట్టెడు ద్రాక్షా, బత్తాయి పళ్ళతో ప్రత్యక్షమయ్యాడు—"కొన్నవి కాదు మన తోటలోవే" అంటూ. శైలజ తల్లిని చూస్తూ "మీరు రమణిగారో, శైలజగారో కన్ఫ్యూజుగా ఉందండి" అన్నాడు రామారావు. ఆవిడ వెంటనే సిగ్గుపడిపోయి గబగబా కాఫీ కలిపిచ్చింది. దాంతో రోజూ హాజరవటం మొదలుపెట్టాడు రామారావు. ఎక్కడెక్కడో గాలించి శైలజ అడిగిన పుస్తకాలు సంపాయించుకు రావటం. కొత్త సినిమా వచ్చిన రోజే మార్నింగ్ షోకి తన పలుకుబడి ఉపయోగించి టిక్కట్లు పట్టుకురావటం, వూరంతా కారెక్కించుకు తిప్పటం, డాబా మీద శైలజను కూర్చోబెట్టి గంటలతరబడి నవ్వు రానివి అర్థం కానివి డొకులొచ్చే జోకులేయటం. అనవసరంగా ఏదో పని కల్పించుకుని చెయ్యి పట్టుకుని శైలజ కళ్ళల్లోకి చూడటం, మధ్య మధ్య శైలజ తల్లి వస్తే ఆవిడని పొగిడి, ఒప్పుకుంటే హీరోయిన్‌గా పిక్చర్ తీస్తానని గంట కోసారన్నా ప్రమాణం చెయ్యటం—ఆవిడ వెంటనే సిగ్గుపడి కాఫీ కలపటానికి వంట గదిలో కెళ్ళిపోవటం—అలా నెల తిరగకముందే ఇంట్లో మనిషయిపోయాడు రామారావు.

శైలజ బర్త్‌డేకి రవ్వల సెట్ ప్రజెంట్ తెచ్చే సరికి మొదట ఆశ్చర్యపోయి తరవాత మోహమాటంగా తీసుకుంది. ఆ రోజు నుంచే శైలజ రామారావు ఆస్తిపాస్తులు విషయమై ఆలోచనలో పడింది.

రామారావు ఒకసారి రాత్రి పార్టీ మధ్యలో లేచిపోయి ఇంటికెళ్ళిపోతానని, కిందికొచ్చి శైలజ గదిలో జొరబడ్డాడు. శైలజ పడుకుని పుస్తకం చదువుకుంటూంది. "శైలూ. . .శైలూ డియర్" అన్నాడు చిన్న గొంతుపెట్టి మత్తుగా. శైలజ ఉలిక్కిపడి కూర్చుంది. గది తలుపులేయటం, లైట్ స్విచ్ తీసేయటం చూస్తూనే ఉంది. చీకటిలో కప్పబడిపోయిన తన మీదకు రామారావు ఒరగటమూ తెలుస్తూనే ఉంది. అయినా నోరు పెగల్లేదు. వూహించిందే జరుగుతూంది. ఇంతకుముందు జరిగిందే మళ్ళీ జరుగుతూంది. సుబ్బారావు గుర్తొచ్చాడు. కోపంతో, రోషంతో రామారావుని పక్కకు నెట్టేసింది.

మళ్ళా మీదకు ఎగబాకుతూ "డియర్ ప్లీజ్ ... సెలూ ... డార్లింగ్ ... నువ్వు కాదంటే నాకు ఆత్మహత్యే గతి. నేను చచ్చిపోతాను. మై డియర్. ఐ లవ్ యూ కనికరించు... ప్లీజ్" అంటూ వూపిరి బుసకొడుతూ ఆక్రమించుకుంటున్నాడు రామారావు.

"వద్దు." తోసేశా ననుకుంది. కానీ తోయనే లేదు 'కాదు!' అరిచాననుకుంది. కానీ అరవనేలేదు—అప్పటికే నరాల్లో తిమ్మిరి ఎక్కుతోంది. ఒళ్ళంతా వేడి ఆవిరులు పరచుకుంటున్నాయ్.

"వద్దు", "కాదు" ల మధ్య శైలజ ఆగిపోయింది.

ఒక అర్ధరాత్రి వేళ శైలజ గదిలోంచి రామారావు రావటం, దొడ్డి గోడ దూకి వెళ్ళిపోవటం శైలజ తల్లి కంటపడింది.



ఆ సాయంత్రం డాబా మీద శైలజతో రామారావు కబుర్లు చెప్పున్నప్పుడు కాఫీలు పట్టుకొచ్చి మాటల్లో మాటగా—"ఎన్నాళ్ళింకా బ్రహ్మచారిగా ఉంటావయ్యా. మా శైలజను చేసుకోరాదూ" అనడిగింది రమణి.

పెద్ద జోకేసినట్టు పడి పడి నవ్వి—"నేను బ్రహ్మచారి నేంటండి నా బొంద పెళ్ళయ్యి ఏడేళ్ళు. ముగ్గురు పిల్లలు కూడాను" అని మళ్ళీ నవ్వ నారంభించాడు. 'విన్నావా' అన్నట్టు కూతురి వంక చూసి రమణి వెళ్ళిపోయింది.

ఆశ్చర్యంతో మతి పోయినట్టు చూస్తూ—"నిజమా? నీకు పెళ్ళయ్యిందా? నాతో చెప్పలేదే?"

"నువ్వడగలేదుగా?" ఇంకా నవ్వుతూనే అన్నాడు.

"స్టుపిడ్ ... మరి నాతో ...?"

"దీనికీ, పెళ్ళికి సంబంధం ఏమిటి? సుబ్బారావు లాగే నేనూ."

"షటప్ అండ్ గెట్అవుట్ ... ఐ సే యూ ఫస్ట్ గెట్ అవుట్." అసహ్యంతో పెద్దగా అరిచింది శైలజ.

రామారావు నెమ్మదిగా అడుగులేసుకుంటూ, అదే నవ్వు కంటిన్యూ చేసుకుంటూ, వెళ్ళిపోయాడు.

వర్జితః(లోకం దృష్టిలో పెళ్ళీడు దాటిపోయినా పెళ్ళి అవ్వని పడతి)

"మిమ్మల్ని బాస్ రమ్మంటున్నారు" వచ్చిచెప్పాడు ప్యూను.

టైపు చెయ్యడం ఆపి బాస్ ఎ. సి. గదిలోకి వెళ్ళింది శైలజ.

"కమిన్ మిస్ శైలజ ప్లీజ్ టేక్ యువర్ సీట్. ఆ విషయం ఏమాలోచించావ్?"

"ఇంకా ఏ మాలోచించలేదు, సార్."

"ఒకే. తొందర లేదు. సాయంత్రం వరకూ టైముంది. బాగా ఆలోచించు"

స్ప్రింగ్ చెయిర్ దిగొచ్చాడు. "ఇష్టమైతే రాత్రి కింటికొచ్చేయ్ ... ఎవ్వర్లేర్లు. వూరు పంపించేశాను నీకోసం" శైలజ భుజాల మీద చేతులేసి పెద్ద బొజ్జ కదిలిపోతూ ఆగాగి నవ్వాడు అరవైకి దగ్గర పడ్డ బాస్.

ఆరేడేళ్ళనించీ శైలజ అనేక రకాల ఉద్యోగాలు చేసి విసిగిపోయింది. ఎనిమిది నెలలుగా ఈ ప్రైవేట్ కంపెనీలో టైపిస్ట్‌గా చేస్తోంది. కొత్తగా వచ్చిన బాస్ మూన్నెల్లుగా కాల్చుకుతిన్నాడు—టైప్ బాగోలేదని, తెగ తప్పులు వస్తున్నాయని, వర్క్ పెండింగ్ పెడుతుందని వేధించి ఉద్యోగం పీకిపారేస్తానని, వూరవతల కొండల్లో వర్క్‌షాప్‌కి ట్రాన్స్‌ఫర్ చేసేస్తానని బెదిరించి, భయపెట్టి, వారం క్రితం ఫైలు అందుకుంటూ చెయ్యి పట్టుకున్నాడు. "నువ్ 'వూ' అనూ—ఇక్కడే జాబ్ పర్మినెంట్ చేస్తాను. రెన్నెల్లలో ప్రమోషన్ కూడా ఏర్పాటు చూస్తాను" అన్నాడు నోరు లొట్టలేసుకుంటూ. ఆలోచిస్తానంటూ తప్పించుకొస్తోంది శైలజ.

శైలజ తల్లి రామారావు వ్యవహారం భర్తతో చెప్పగా అతను రామారావుతో గొడవపడి, వ్యాపార సంబంధాలు అర్ధాంతరాన తెంచుకోవటం వల్ల లక్షకు పైగా నష్టపడ్డాడు. కళ్ళు తెరచి కూతురికి అనేక పెళ్ళి సంబంధాలు తీసుకొచ్చాడు. తొందరగా పెళ్ళి చేసేయాలని వేగిరి పడ్డారు కానీ, ఒక్కటీ కుదరలేదు. శైలజను చూసెళ్ళి 'మీ అమ్మాయిని గురించి చాలా విన్నాం. మీరు మరోలా భావించక మరో సంబంధం చూసుకోవలసిం. దిగా ఉత్తరాలు రాసే వాళ్ళు. అసలు ఏ విషయం చెప్పక పెళ్ళిచూపులయీ సంబంధం మానుకున్నవాళ్ళు, "ఏదేదో విన్నా మనుకోండి, అయినా ఫరవాలేదు లెండి, పిల్ల మాకు నచ్చింది, కట్నం ఎంతిచ్చినా ఉంటుందా, పెడుతుందా? వ్యాపారం ఇల్లు కూడా మా అబ్బాయి పేర రాసిస్తే ముహూర్తాలు పెట్టుకుందాం' సర్వం లాగేసుకుని తల్లిదండ్రుల్ని అరణ్యాల్లోకి పొమ్మనే వ్యాపారస్తులు—పెళ్ళే ఎదురయ్యారు. వో కళంకితను మెచ్చపడ్డ ఆడపిల్లను ఆదరించ గలిగే సహృదయులు కన్పించక, వెతికి వెతికి విసిగి వేసారి, కూతుర్ని "నీ ఖర్మింతే ఇలాగే ఇంటపడి చావు" అని కొట్టి, తిట్టి, చీదరించుకుని, తనకు అలాంటి తలవంపులు తెచ్చే బిడ్డ కలిగిందన్న బాధతో మరింత తాగి పడుకునే వాడు శైలజ తండ్రి.

"ఎంతందం ఉండేం లాభం. రాత సరిలేనప్పుడు" అని వాపోయింది శైలజ తల్లి.

శైలజ కన్పిస్తే చెవులు కొరుక్కుంటారు వీధి పొడువునా. దారంట 'సుబ్బారావ్', 'రామారావ్' అని మారుపేర్లతో పిలిచి 'షికారం వెళదాం రారాదూ!' అంటారు కుర్రకారు.

ఏడాది క్రిందట తల్లిదండ్రులతో దెబ్బలాడి వేరే ఒక్కతే ఇల్లు తీసుకుని ఉంటోంది శైలజ.

రాత్రి ఎనిమిది దాటింది. బాస్ బంగ్లా ముందు రిక్షా దిగింది శైలజ. 'జాబ్ పర్మినెంట్ అవ్వాలి. ప్రమోషన్ కూడా వచ్చిందంటే ఎనిమిదొందలు దాకా జీతం రావచ్చు. ఫ్యూచర్ బ్రహ్మాండంగా మారొచ్చు. నెలకో నాలుగొందలు బాంక్ ఎకౌంట్‌లో దాచుకోవచ్చు. నెలకు నాలుగొందలు చొప్పున ఏడాదికి నాలుగువేలా ఎనిమిది వందలు. రెండేళ్ళకి తొమ్మిదివేల ఆరువందలు. అయిదేళ్ళకి ...' లెక్క లేసుకున్నది. కన్నీళ్ళు కలలు కంటున్నది. ★

బలమైన కెంపువర్ణం పెదవులు మొదలైన వరంజామా అంతాకాక పోయినా కొంత చూసింది సుబ్బారావులో శైలజ. పేరు విషయంలో మాత్రం అమితంగా బాధ పడింది. సుబ్బారావు కా పేరు పెట్టిన పెద్దల్ని నాగరికత తెలియని బ్రూట్సని కసిగా తిట్టుకుంది.

ఇలా సుబ్బారావు వెనుక కూర్చుని స్కూటర్ ప్రయాణం చేస్తుంటే 'పూటే మనసులు' నవలలో నాయికా నాయకుల ప్రణయ ఘట్టం గుర్తొచ్చి వూహల్లో తేలిపోతూ సుబ్బారావు నడుమును చేతితో మరింత బిగించుకుంటూ కూర్చుంది శైలజ.

మరునాడు బస్సూ, సుబ్బారావు స్కూటరూ ఒకేసారి రొచ్చాయి. శైలజ స్కూటరే ఎక్కింది. ఆ మరునాడు బస్సొచ్చి వెళ్ళిపోయాక స్కూటరొచ్చి శైలజను ఎక్కించుకెళ్ళింది. ఆపై మరునాటి నుండి బస్సెక్కటం పూర్తిగా మరిచిపోయింది శైలజ.

శైలజ ఇంటికి కాస్త దూరంలో స్కూట రెక్కించుకుని కాలేజీ దగ్గర డ్రాప్ చేసి మళ్ళీ మధ్యాహ్నం తిరిగొచ్చేస్తాడు సుబ్బారావు. ఎన్ని ఇంపార్టెంట్ క్లాసులున్నా ఎగ్గొట్టేస్తుంది శైలజ. ఇద్దరూ కలిసి ఏ మ్యాట్నీకో, పార్కుకో, పెద్ద హోటల్లో ఫామిలీ గదుల్లోకో, మనుషులుండని వూరి చివరికో చేరుకుంటారు. గంటలు క్షణాల్లా గడచిపోతాయి. హైక్లాస్ జీవితం, ఫస్ట్ క్లాస్ కోరికలతో పట్టపగ్గాల్లేని పరుగందుకుంది. తాతగారి వారసత్వం తెచ్చిపెట్టిన తరగని ధనాన్ని పుష్కలంగా ఎడం చేతితో విరజిమ్ముతున్నాడు సుబ్బారావు. తల్లిదండ్రులు లిచ్చిన అమితమైన స్వేచ్ఛను విచ్చలవిడిగా ఖర్చు చేస్తూంది శైలజ.

ఒక ఆదివారం కాలేజి ఎక్స్‌కర్షన్ పేరుతో నాగార్జునసాగర్ వెళ్ళారు శైలజా, సుబ్బారావు. ఆ రోజు అక్కడే ప్రాజెక్టు రెస్ట్ హవుస్ రూములో గడిపారు. జాజ్ సంగీతం వింటూ, సుబ్బారావుకి విస్కీ సర్వ్ చేస్తూ గొప్ప అభిరుచులు, అలవాట్లు ఉన్నందుకు సుబ్బారావుని అభినందిస్తూ, అతను వేస్తున్న చలోక్తులకు కిలకిలా నవ్వుతూ అతని ఒడిలో మైమరచి పోయింది శైలజ.

సుబ్బారావు చొరవ తీసుకుంటున్నప్పుడు వారించలేదు. అదేమిటో తెలుసుకోవాలని కోరిక! ఇష్టపడ్డవాడు తెలియజెప్పుతున్నప్పుడు ఇంకెందుకు అభ్యంతరం?

కొత్త అనుభవా లిస్తున్న ఆ పరాయి చోటు, ఒళ్ళు తేలిపోతూ క్షణం క్షణం అద్భుతమనిపిస్తున్న ఆ అర్ధరాత్రి సమయం. తన అందాల నవలా నాయకుడు సుబ్బారావు రుచి చూపిస్తున్న అందమైన అనుభవం. ఇందులో విన్నా మొన్నా ప్రసక్తి లేదు. రేపుమాపుకు చోటు లేదు. తప్పొప్పుల విచక్షణకు తావు లేదు.

అంతా ఈ రోజే, ఇప్పుడే! ఈ నిముషం. ఈ క్షణం. నిజం! శాశ్వతం!

అంతకుమించిన ఆలోచన తలెత్తే అవసరం శైలజకు రాలేదు.

అంత తీరికా సుబ్బారావుకూ లేదు.

కుమారి (పెళ్ళి కావలసినది)

శైలజ టైపు ఇన్‌స్టిట్యూట్‌లో అడుగు పెట్టింది. టకటక జోరులో సందడిగా ఉన్న హాలు టిక్కు టిక్కుమంటూ లయ తప్పింది.

ఎప్పుడూ ఎవరితోనూ పెదవి కదపని గంభీరమైన శైలజంటే ఇన్‌స్టిట్యూట్‌కు ఒక గొప్ప ఎట్రాక్షన్. మౌనంగా కనుబొమల కదలికతో భావాల్ని సూచిస్తూ పదునైన చూపుతో తగు మాత్రం అలంకరణతో నిరాడంబంగా ఆభరణాలు త్యజించిన రాకుమార్తెలా అనిపిస్తుంది టైపు నేర్చుకుంటున్న మగ స్టూడెంట్ల కళ్ళకి. నడిచినా, నిలుచున్నా, కూర్చుని కీ బోర్డుపై సన్నటి పొడవాటి వేళ్ళు కదిలిస్తూ టైపు చేస్తున్నా చిత్రమైన దర్పం ఆజన్మపరంగా వచ్చిన రాజసం ఉట్టిపడు తంటాయ్. శైలజను గమనించేవాళ్ళు ఏరోజుకారోజు థ్రిల్ ఫీలవుతారు.

శైలజ వచ్చే అవర్‌లోకి మారేందుకు, కొత్తగా చేరేటందుకు ఉబలాటపడి తెగ ప్రయత్నాలు చేసి, వీలుపడక నిరాశ పడి, కనీసం శైలజ వచ్చేపోయేప్పుడైనా చూడొచ్చని కిళ్ళీ కొట్టు ముందు, సైకిల్ షాపుల దగ్గరా బీట్లేసేవాళ్ళు లేకపోలేదు.

శైలజ ఇంటికెళ్ళేప్పుడు వెంటపడి ఈల వేసేవాళ్ళు, "ఖసిగా ఉంది ఖసిఖసిగా ఉంది" అంటూ పాటలు పాడేవాళ్ళు, వెనక నుంచి వచ్చి భుజాన్ని ఢీ కొట్టి వేగంగా సైకిళ్ళ మీద పారిపోయేవాళ్ళు, బస్సులో ఆనుకుని నుంచుని, కాలి వేలు తగిలిన, చేతి గోరు తగిలినా జన్మ ధన్యమైనంతగా పరవశించిపోయేవాళ్ళు, రద్దీ రోడ్ల మీద హఠాత్తుగా ఎదురొచ్చి గుద్దుకుని, గొప్ప ఘనకార్యం చేసినట్లు రొమ్ములు విరుచుకునేవాళ్ళు, ఎటుచూసినా ద్వందార్థంగా పెదాలు తడుపుకునే వాళ్ళు, కళ్ళు విలేసి విర్మోహమాటంగా గుచ్చి గుచ్చి చూసి సిగ్గు మరిచిపోయినవాళ్ళు. చేతులూపి సైగలు చేసేవాళ్ళు, దొంగ చూపులవాళ్ళు, వంకర నవ్వులవాళ్ళు. మూర్ఖ రోగులల్లా మెలికలు తిరిగి పోయేవాళ్ళు. . .వీళ్ళే శైలజకు ఇప్పటివరకు తెలిసిన మగ ప్రపంచం. వీరుగాక అనుభవ పూర్వకంగా సుబ్బారావునీ, రామారావునీ చూసింది.

సాగర్లో సుబ్బారావుతో గడిపాక ప్రేమ పెచ్చు పెరిగి రమ్మన్నచోటుకల్లా వెళ్ళింది. వీలైనప్పుడల్లా హోటల్ గదుల్లో గడిపేవారు. మూడు నెలలు మూడు క్షణాల్లా కరిగిపోయాయి.

ఒక మధ్యాహ్నం లాడ్జి గదిలో కలిసి, వెళ్ళిపోయే ముందు సుబ్బారావు తన పెళ్ళి శుభలేఖ చూపించాడు. హఠాత్తుగా అప్పుడు గుర్తొచ్చింది శైలజకి పెళ్ళి విషయం.

"నాకు నిన్నే చేసుకుందామనుందిగానీ. . . ఏం చెయ్యనూ? మా డాడీ ముందుగానే నా చిన్నప్పుడే మాటిచ్చేశారంట. . .అయినా మనం ప్రేమికులం. వెధవ సంసారాల్లో పడితే ఏముందీ? పిల్లాజెల్లా బాదరా బందీ—సుఖమేముంటుందీ? అందుకే మనం ఇలాగే ఉండిపోదాం హాయిగా! ఏమంటావ్?"

శైలజకు పౌరుషం పొంగి వచ్చింది. "షటప్. నేనేం నిన్ను పెళ్ళాడమని ప్రాధేయపడలేదు. నీలాంటి స్టుపిడ్‌ని పెళ్ళాడవలసిన ఖర్మేం పట్టలేదు నాకు"—అనేసి విసవిసా వచ్చేసింది శైలజ.

ఆ నెలలోనే రెండు లక్షల కట్నంతో గొప్పగొప్ప లాంఛనాలతో వైభవోపేతంగా పెళ్ళి జరిగి, పేరు పడ్డ పెద్ద కంట్రాక్టరుకి అల్లుడయ్యాడు సుబ్బారావు.

ఎంత ఈజీగా తీసుకుందామనుకున్నా ఒకటి రెండు నెలలు ఏం తోచక కాలం ఆగినట్లయి కొంచెం బోర్ అనిపించింది. కానీ మళ్ళీ త్వరలోనే కోలుకుని రొటీన్లో పడిపోయింది శైలజ. ఆర్నెల్లు గడిచేసరికి సుబ్బారావుని పూర్తిగా మరిచిపోయింది.

క్రమేపీ చదువుమీద శ్రద్ధ సన్నగిల్లింది. కాలేజీ మానేసింది. ఇంట్లో వూసుపోక వచ్చిన సినిమాకల్లా వెళ్ళేది. చూసిన పుస్తకాలన్నీ చదివేది. ఆ మూలంగానే రామారావు చేరువయ్యాడు శైలజకి.

శైలజ తండ్రితో కొత్తగా వ్యాపారంలో వాటా కలిశాడు. రామారావు మనిషి లావుగా, పొట్టిగా ఉంటాడు. చామనచాయ మొహం. కళగా ఉంటుంది. ఎప్పుడూ తెల్లని బట్టల్లో పువ్వులా తాజాగా కనిపిస్తాడు. తాంబూలంతో పండిన ఎర్రటి పెదవులతో, నవ్వుతూ కలివిడిగా మాట్లాడుతుంటాడు. ఏ వేళప్పుడైనా అతని వేళ్ళ మధ్య సిగరెట్ పొగలు గక్కుతూ కాలుతుంటుంది.

ఒకసారి వ్యాపారంలో అనుకున్నదానికంటే ఎక్కువ లాభాలు రావటంతో శైలజవాళ్ళ డాబా మీద ఆ రాత్రి పార్టీ మామూలుకంటే కాస్త భారీగా జరిగి మోతాదు మించిన రామారావు లేచి నిలబడే స్థితి దాటిపోయాడు.

ఆ రాత్రి అక్కడే ఉండిపోవటంతో తెల్లారి శైలజ తండ్రి తన పార్ట్‌నర్‌కు మర్యాదలతోపాటు ఇంట్లో వాళ్ళని కూడా పరిచయం చేశాడు. అప్పుడు చూశాడు శైలజని రామారావు.

చెమటకాయల బాధనుండి ఉపశమనానికి టాల్కం పౌడర్ కాదు నైసిల్ కావాలి!

నైసిల్ వాడండి

చెమటకాయల బాధనుండి శీఘ్ర ఉపశమనం పొందండి.

HTB-GLL/8808

నైసిల్ చెమటకాయల బాధనుండి ప్రతిదశలోనూ ఉపశమనాన్నిచ్చేందుకై ప్రత్యేకించి రూపొందించబడిన ఔషధయుక్త పౌడర్. ఇది దురదను, మంటను, చిరచిరను వెంటనే ఉపశమింపజేస్తుంది. టాల్కం పౌడర్లవలెకాక ఇది క్రిమిచర్యను అరికట్టి బాధ ప్రతిమించకుండ చేస్తుంది.

నైసిల్. చెమటకాయల బాధనుండి ఉపశమనానికి నమ్మకమైన, నిరపాయకరమైన మార్గం.

1. అతిగా వచ్చే చెమటను ఆపుతుంది. 2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధకారక క్రిములను ధ్వంసం చేస్తుంది. 4. శరీరానికి హాయినిస్తుంది.

2 ప్యాక్‌లలో లభిస్తుంది–'బ్లూ' మరియు 'శాండల్ వుడ్'

మంచి ఆరోగ్యానికి మూలస్థానం

గ్లాక్సో



ప్రదర్శన కొనసాగితే కళాతృష్ణకు తట్టుకోలేని లాజా గుండె కుర్రాళ్ళు స్పృహ తప్పే సమయానికి లెక్చరర్ రాక అంతో ఇంతో సామాజిక స్పృహ కలిగించడంతో గండం గడిచి గట్టెక్కుతుంది.

కాలేజీ ముగిశాక శైలజను మెయిన్ గేట్ వరకూ సాగనంపి మంచి గూర్ఖాల్లా నిలబడిపోయే వాళ్ళు, అక్కడితో ఆగక బస్ వచ్చేంతదాకా స్టాండులో జేబు దొంగల్లా తచ్చాడేవాళ్ళు, ఇంకా వదల్లేక పెంపుడు కుక్కల్లా వడి బస్సులో కూడా ఫాలో చేసి ఇంటి మలుపుదాకా దిగబెడితేగాని తృప్తి పడని మంచి జమాను లక్షణాలున్నవాళ్ళు—వీళ్ళంతా, శైలజ కడగంటి చూపుకోసం, ముసికంత చిరునవ్వు కోసం, వెంపర్లాడి ప్రేమించామనుకుని, ప్రేమించ బడాలనుకొని గొప్పగా వేషాలు వేసుకుని క్లాసు రూంలోనో, లైబ్రరీ గదిలోనో, కాంటీన్ దగ్గరో బస్సులోనో, నడిరోడ్డుమీదో, సినిమా హాళ్ళలోనో, ఎక్కడో ఒక దగ్గర ఎప్పుడో ఒకసారి తీవ్రమైన ప్రయత్నాలుచేసి ఘోరంగా భంగపడ్డవాళ్ళే. అయితే ఎవరూ ఎప్పుడూ అవమానంగా భావించుకోలేదు. దురదృష్టవంతులుగా సరిపెట్టుకున్నారేగాని. పైగా, చీ కొట్టి చీదరించుకోవటం, చచ్చు వెధవలుగా జమకట్టి ఎంత హేళన చేసినా అది ఆమె అందానికి తగ్గ వసులైనట్టు, చీడ పురుగుల్లా విదిలించుకో బడటం తమ జన్మ హక్కయినట్టు ఆత్మసాక్షిగా ఒప్పేసుకున్నారు. ఇంకా ఆశ చావనివారి ప్రగాఢమైన ప్రేమతో నింపిన హృదయాలను ఏ క్షణాన అడిగినా ఇచ్చేసేందుకు సిద్ధంగా చేతులలోనూ, జేబులలోనూ పెట్టుకుని అడుగు దూరాన్నించి కంట పడేలా వెంట పడుతూ శైలజ చుట్టూ తిరుగుతూ నిర్భాగుల్లా అలమటిస్తున్నారు. ఏదో ఒక రోజు తనని అనుగ్రహించకపోతుందా? మిగతా వాళ్ళు కుళ్ళి కుళ్ళి చావరా? అని ఎవరికి వారే వారివారి శక్తివంచన లేకుండా వీలైనప్పుడల్లా పగలని, రాత్రని భావించుకోకుండా కలలు కంటూ కాచుకుని ఉన్నారు.

శైలజ ఇంటి గడప దాటిందంటే బయట ఏదో ఒక గొడవ పెట్టుకోకుండా తిరిగి రావడం చాలా అరుదు. రోడ్డుమీద వెంట పడ్డారనో, బస్‌లో కాలుకు కాలు తగిలించారనో, కండక్టర్ చెయ్యి తాకడనో— ఏదోవిధంగా నిత్యం ఘర్షణ ఉండవలసిందే. "చూడు చూడు వాడెలా వళ్ళికి లిస్తున్నాడో కోతిలా" అనో, "అటు చూశావా ఆ చింపాంజిని ఎలా చూస్తున్నాడో చూడు రాస్కెల్" అనో మోచేతితో పొడిచి చూపిస్తుంటుంది స్నేహితురాళ్ళకు. అందులో "మిమ్మల్ని చూడకుండా నన్నే చూస్తున్నారు సుమా!" అని సూచన చేస్తుంది. ఆమె మాటల నిండా, చేతలనిండా అందాలైనన్న గర్వం తొడికిసలాడుతూ ఉంటుంది.

ఒకసారి సిటీబస్‌లో నల్ల కళ్ళద్దాల యువకుడు ఒకడిని చూపించి—నవ్వుతున్నాడని, సైగలు చేస్తున్నాడని గొడవ పెట్టేసరికి. ఒక అందమైన ఆడపిల్లను, అబలను అల్లరి చేసి పవిత్ర భారత దేశ ప్రతిష్ఠ పాడు చేసిన భ్రష్టుడెవరన్నట్టు లేచారు కొందరు వీరులు. ఒక అందమైన ఆడపిల్ల ముందు తమతమ వీరత్వాన్ని శూరత్వాన్ని ప్రదర్శించుకునే భాగ్యం దొరికిందన్న ఉత్సాహంతో బస్సు ఆపించి అతగాడిని చితక బాదేశారు. చివరకు పోలీసులు రంగంలో దిగాక అతడు గుడ్డివాడని తేలింది!

సాయంత్రం ఇల్లు చేరేసరికి శైలజ తల్లి రమణి వీధి గుమ్మంలో నుంచుని ఎవరో ఒకరితో పిచ్చాపాటి మాట్లాడుతూ ఉంటుంది. "హాయ్ మమ్మీ" అంటూ బుక్సు, బాక్సు ఆవిడ చేతుల్లో పడేసి ఏదో డ్యూయెట్ కూని రాగం తీసుకుంటూ వంట గదికి గంతేస్తుంది. తల్లి వెనకే వెళ్ళి టిఫినూ, టీ ఇచ్చి మళ్ళీ వీధి గడపలోకొచ్చి నుంచుంటుంది. ఆవిడకు సాయంత్రమైతే ముస్తాబై వీధిలో నుంచుని ఇరుగూపొరుగూతో ముచ్చటించకపోతే తోచదు. ఎవరన్నా "రమణిగారూ" అంటే పలుకుతుంది. "రమణమ్మగారూ" అన్నారంటే విసుగ్గా మొహం తిప్పేసుకుంటుంది. మీరు చాలా బావుంటారని అంటే ముసిముసిగా, నవ్వి చెయ్యి తీసుకుంటుంది స్నేహంగా. "మీవారి కంటే మీరే అందంగా ఉంటారు. మీ వారికి మీరు రెండో భార్యేమో? శైలజ మీ చెల్లెలేమో అనుకున్నాను సుమండి మొదట్లో" అని అన్నారా— వాళ్ళని తిన్నగా వంట గదికి లాక్కెళ్ళి పీట వేసి కూర్చోపెట్టి వద్దన్నా టిఫినూ— కాఫీ ఇచ్చి "ఇప్పుడేం చూశారు. పెళ్ళిగాక ముందింకా అందంగా ఉండేదాన్నండి. మా నాన్న ఒప్పుకోలేదుగాని లేకపోతే మా మామయ్య సినిమాల్లో చేర్పిస్తాననేవాడు. అదృష్టం ఉండద్దటండీ? ఎంత అందం ఉండేం లాభం సంసారంలో పడ్డాక. . .కనక తప్పుతుందా. .. అంట్లు తోమక తప్పుతుందా? అని సినిమాల్లో తప్ప సంసారాలకు అందం ఆట్టే ఉపయోగపడదని చింతిస్తుంటుంది.

సాయంత్రం టీ త్రాగాక మళ్ళీ స్నానం చేసి మళ్ళీ కొత్తగా ముస్తాబై ఏ ఫ్రెండింటికో, కొత్తరకాలేమైనా వచ్చాయేమోనని ఫాన్సీ షాపుకో బయలుదేరుతుంది శైలజ. ఏ స్నేహితు రాలన్నా తగిలి పిక్చర్‌కు రమ్మంటే వాళ్ళతో వెళ్ళి ఏ పదింటికో ఇల్లు చేరుకుంటుంది. అదే సమయానికి శైలజ తండ్రి ఇద్దరు ముగ్గురు పార్ట్‌నర్స్‌తో దిగుతాడు. ఇక సందడి మొదలవుతుంది. మత్తు పానీయాల ఘాటు వాసనతో మాంసం వేపుళ్ళ ... ఘుమఘుమలతో, కేరింతలతో, కేకలతో, నవ్వులతో రాత్రి రెండింటిదాకా డాబా మీద పార్టీ జరుగుతుంది. అప్పటిదాకా శైలజ తన గదిలో ఏదో నవలో, సీరియలున్న వీక్లీలో చదువుతూ పడుకుంటుంది. క్లాస్ పుస్తకాలు చదివినట్టే కనిపించదు కానీ, ఎప్పుడూ ఏ క్లాసూ తప్పి ఎరుగదు. చిన్నప్పటినుంచీ మంచి మార్కులతోనే పాసవుతుంది.

● ● ● ●

బస్సెంతకూ రాక చికాకు పడి నుంచున్న వేళ శైలజ పక్కకొచ్చి ఆగిందొక స్కూటరు. సుబ్బారావు చిరునవ్వుతో "హలో" అన్నాడు. "హలో" అంది శైలజ. సుబ్బారావు ఇంజనీరు గారబ్బాయి. ఇంజనీరింగ్ స్టూడెంట్. నెల్లూరు నుంచి బదిలీ మీద వచ్చి శైలజవాళ్ళ పక్క మేడలో చేరారు మూడునెలల క్రితం.

"ఇంటికేగా వచ్చేది. రండి వెళ్దాం. ఈ బస్సుల్ని నమ్మితే సగం జీవితం ఇక్కడే గడిచి పోవటం ఖాయం." నీలిరంగు కళ్ళద్దాలు సవరించు కుంటూ అన్నాడు.

ఎక్కువసేపు సందేహించకుండా ఎక్కి కూర్చుంది. శైలజకు సుబ్బారావుని చూసినప్పుడల్లా ప్రవీణ్, కళ్యాణ్, బసంత్, వసంత్, ప్రశాంత్‌లు గుర్తొస్తారు. వీళ్ళంతా ప్రముఖ రచయిత్రుల నవలా నాయకులు.

ఆరడుగుల మూడంగుళాల పొడవు. విశ్రాంతిని తలపింపజేసే విశాలమైన ఛాతీ! నల్లని ఉంగరాల జుట్టు (ఎప్పుడూ నొసటిమీద పడేది) పట్టుదలను సూచించే కొనదేలిన ముక్కు, చూడగానే చుంబించాలనిపించే చురుకైన కళ్ళు, చక్కని, సన్నని నీలి రంగు స్ఫురింపజేస్తూ చిన్న గడ్డం. ఇంకా వల్చటి, సన్నని చెంపలు, మగటిమి సూచించే

మగారణ్యంలో ఆడపక్షి

బోడంపాటి సాయిబాబు



కన్య: (అనాఘ్రాత కుసుమం)

సృష్టే తన సర్వశక్తుల్నీ, కాంతుల్నీ ప్రసరింప జేసి తన కులుకును, అలుకను, లాస్యాన్నీ, లాలిత్యాన్ని పేర్చి, శోభనూ, క్షోభనూ ఆత్మనించి ఒంపి ఒళ్ళంతా అలంకరించి తన మాయను, మర్మాన్ని, మనసునూ వారిలో దాచుకుని—తనే ఆడదై రూపు దాల్చే అద్భుతం నిన్నామొన్నా జరిగింది. రేపూ మాపూ కొనసాగుతుంది. సీతలో... సుశీల్లో... సువర్చల్లో... సావిత్రిలో... జానకిలో శైలజలో.

శైలజ క్లాసులో అడుగుపెట్టింది. చింతపల్లి వంతలా ఉన్న క్లాసంతా నిశ్శబ్దమైపోయింది.

శైలజ నిన్నలా ఇవాళ ఉండదు. ఇవ్వాళ్టి రేపు రాదు. రేపులా ఎల్లుండి, ఎల్లుండిలా అవతలెల్లుండి కనిపించదు. రోజు కొక అలంకారంతో, రోజుకో రకం అందంతో కళకళలాడుతూ వచ్చే శైలజ కోసం ఒక్క క్లాసే కాదు. కాలేజీ మొత్తం మొహం వాచినట్టు ఎదురు చూస్తుంది. ఆ నిత్య నూతన దర్శనం కాని రోజు చాలా మందికి ఆ రోజు పాఠాలు అర్థం కావు. కొన్ని సౌందర్యారాధకులైతే ఆ పూట అన్నం నీళ్ళు సహించవు. మెయిన్ గేట్ దగ్గర కాచుకునే బాచ్‌కి ఎవరయితే ముందుగా శైలజ బస్సెక్కటం చూసొచ్చి ఏ రకం మేకప్పుతో రాబోతూందో తెలియజేస్తారో వారి కా రోజు కాంటీన్‌లో పార్టీ. తిన్నన్ని సమోసాలు, తాగినంత టీ. ఏ రోజన్నా అసలు రాకపోతే ఆ రోజు తమ అభిమాన హీరో సినిమా అనివార్య కారణాలవల్ల రిలీజు వాయిదా పడితే ఎంత బాధో అంతకంటే ఎక్కువ బాధ పడి రేపన్నా చూస్తామో లేదోనని బెంగ పెట్టుకునే అభిమానుల సంఖ్యతో కాలేజీ ముప్పాతిక వంతు నిండి ఉంది.

ఈ రోజు మగ స్టూడెంట్ల కళ్ళు నిండా దాదాపు నగ్నంగా కనిపిస్తున్న శైలజ వీపు భాగం బాక్‌లెస్ జాకెట్ రిబ్బనంత మేర మాత్రమే పట్టీలా శైలజ వీపును ఆక్రమించి దాచుకుంది. ఆ రోజే విడుదలైన 'ఏ' సర్టిఫికెట్ మలయాళ సినిమా ప్రోగ్రాం కాన్సిల్ చేసుకున్నారు కొందరు. సంప్రదాయాలు, ఆచారాలు, బామ్మలు ఉన్న మనవరాళ్ళంతా పైటలు పీకదాకా కప్పుకుని, శైలజ పడగొట్టేసిన భారత స్త్రీ గౌరవాన్ని ఆ రోజుకి నిలబెట్టారు. అమాయ పెద్దవారు చెవులు కొరికేసుకోగా ముచ్చటపడ్డవారు ఆలోచనలోపడ్డారు. కుట్టేస్తే ఇంట్లో వూరు కుంటారో, లేదోనని.

వచ్చిన శైలజ వెళ్ళి తన ప్లేస్‌లో కూర్చోదు. క్లాసు మొదట్లో నించుని ఎవరో ఒకరిని పలుకరించి మాటల్లో దింపి, తను 'వూ' కొడుతూ, క్లాసంతా కొన కంటితో, చిరునవ్వుతో, ఎవరెంతెంత చొంగలు కార్చుకుంటున్నారో, ఎవరెన్నెన్ని మెలికలు తిరిగి పోతున్నారోనని బాయిస్ వైపు, ఎవరెలా కుళ్ళి పోతున్నారో, ఎవరెంత ఓర్పులేక ఏడ్చి చస్తున్నారోనని తోటి విద్యార్థినులవైపు గర్వంగా హుందాగా చూపులు సారిస్తూ నించుంటుంది. ఇంకాసేపు లావణ్య

అతికించి, జలజ తన్ను చూస్తున్నదా, లేదా అని ఆలోచనలో పడిపోయేవాడు.

రావు జలజ ఇంటి గుమ్మంలోకి వచ్చే సరికి, ఇంట్లో చిన్న కలహాల సీను జరుగుతోంది. జలజ ఎగిరి పడుతోంది. ఆవిడ ముక్కు చివర ఎర్రగా, కళ్ళు చురుగ్గా, చేతులు చక చక కదులుతూ, నాటకంలో పాత్రధారిణిలా జలజ నిలువెల్లా అభినయ మూర్తిలా ఉంది. శంకరం సౌమ్యుడు. గలగల మాటాడే జలజ మాటల వేగాన్ని అతగాడు ఎప్పుడూ అందుకోలేడు.

"మర్చిపోయాను జలజా! నువ్వే వేవో తెమ్మన్నావు. లిస్టు కూడా ఇచ్చావు, నిజమే. కాని ఏం చెయ్యను. మధ్యలో సినిమా ప్రొడ్యూసరుగారు పాటలు కావాలంటూ జిడ్డులా తగిలేత్తే ఆయనతో కాలక్షేపం చెయ్యాల్సి వచ్చింది"

"నువ్వు మరీ ఇంటి విషయం పట్టించుకోకుండా తలాయించటం ఎక్కువైపోయింది. అన్నిటికీ ఒక్కదాన్ని నేనే ఎంతకని దేవులాడ్డం? ఈ ఇల్లూ వాకిలీ సంసారం అన్నీ తెంచేసుకుని ఎక్కడికైనా పోతేగాని తిక్క కుదరదు" అని విజృంభించింది జలజ.

"అమ్మయ్య! ఆ పని చేసేద్దురూ బతికిపోతాను. తర్వాత ఇలా వచ్చేయండి!" అంటూ రెండు చేతులూ చాచి నిలువెత్తున గుమ్మంలో నిలబడి ఉన్నాడు రావు.

జలజకు టప్పున మొహం మీద చన్నీళ్ళు కొట్టినట్లయింది. శంకరం మొహం కందగడ్డలాగా క్షణంలో సగం సేపు ఎర్రబారిపోయింది. శంకరం లోపలికి వెళ్ళిపోయాడు. రావు మొహంలోమాత్రం ఎప్పటి చిలిపి నవ్వే! కళ్ళతో కూడా నవ్వగలిగే విద్య అతనికి బాగా తెలుసు.

"ఏమిటిది, రావ్? సబబూ సందర్భం లేకుండా ఏం మాటలు? ఎగతాళికైనా ఒక హద్దూ పద్దూ ఉండాలి" అని జలజ కోపం తెచ్చుకుంది.

"మధ్యలో నేనేం కాని మాట లన్నానండీ! మీరు మీ ఆయన్ని వదిలేసి పోతా ననడం బాగుంది కానీ నేనన్న మాటేనా మీకు బాగులేంది?' అమాయకంగా మొహం పెట్టి అన్నాడు రావ్.

"చాల్లే వూరుకో! ఆయనకు కోపం వచ్చిం దనుకుంటాను" అంది తపనగా.

"ఇంకేం ప్రసన్నుల్ని చేసుకోండి. మీకు చేతగాని విద్య గనుకనా! మన కున్న పద్దెనిమిది పురాణాల్లో అందుకు ఆడవాళ్ళకు నూరిపోసే మార్గాలు సవాలక్ష !"

"ఈ మనిషి ధోరణింతే. అవతల కొంప లంటుకు పోతున్నా ఇకిలించడం మానని మనిషి' మాట మార్చా లనుకుంది జలజ.

"అది సరేగానీ, కట్నాల చావుల్ని గురించి లెక్కలు తెచ్చిస్తా నన్నావ్. నేను పేపరు రాసి పంపించాల్సిన సమయం మించిపోయేట్లుంది. వూరికే పోసుకోలు మాటల్తో కాలం వెళ్ళబుచ్చకపోతే కాస్త పనికొచ్చే పనులు చెయ్యరాదూ?"

రావు ముఖంలో అత్యల్పమైన ఆగ్రహరేఖ. ఆ కోపం వెనుక ఒక బాధా వీచిక.

"నేనేం మాట్లాడినా పైకి మీ రలా అంటారుగానీ మీ మనసులో మాత్రం అలా అనుకోవడం లేదు."

"అహా! ఏమనుకుంటున్నానట!"

"వీడు పోసుకోలు మనిషి కాడు. వీడికి నేనంటే గొప్ప భక్తి. నేను నిప్పుల్లో దూకమంటే దూకుతాడు అని."

జలజ వెంటనే ఏమీ అనలేక పోయింది. నిజంగానే ఈ మధ్య రావును చూసినప్పుడల్లా ఇంచుమించు అటువంటి అభిప్రాయమే కలుగుతోంది జలజకు.

రావుకీ, శంకరానికీ ఎన్నో ఏళ్ళనుండీ చిక్కని స్నేహం. ఇద్దరూ సాహిత్యప్రియులు. శంకరాన్ని రావు 'అన్నా' అని పిలుస్తాడు గానీ జలజను 'వదినా' అనడు. 'జలజగారూ' అంటూ మర్యాద చూపిస్తాడు. బహువచనం వదలకుండానే జలజను ఎంత మాట పడితే అంత మాట అనేస్తాడు. అయితే ఆమె ఒక్కతే ఎదురుగుండా ఉంటే సాధారణంగా నోరు విప్పడు! లోపలనుండి శంకరం వచ్చాడు. ముగ్గురూ కాస్సేపు కబుర్ల కాలక్షేపం చేశాక, 'మళ్ళీ వస్తా'నంటూ రావు వెళ్ళిపోయాడు.

జలజ శంకరం మొహం చూసి, "ఇందాక రావు చూపించిన కొన వెర్రితనానికి కోపం వచ్చిందా?" అన్నది.

TP.G.30 TL

"కర్కశంగా, గరుకుగాఉండే పళ్ళపొడులు మీ పళ్ళకు, చిగుళ్ళకు హానికలిగించవచ్చు..."

కోల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, చెడుశ్వాసను కూడా అరికట్టండి, పళ్ళను కాపాడుకోండి.

కోల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్. అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది. అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన మెరుగునిచ్చే పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. మీ పళ్ళను శుభ్రపరచి తెల్లగా చేస్తుంది. కోల్గేట్‌లోని పుష్కలమైన నురుగునిచ్చే చర్య పళ్ళ సందులలోనికి చొచ్చుకుపోయి చెడు వాసనను దంతక్షయకారకములైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది.

మీ కుటుంబానికి కోల్గేట్ టూత్ పౌడర్‌తో అధునాతనమైన తీరులో దంతరక్షణ సమకూర్చండి. దానియొక్క చల్లని, పిప్పర్‌మెంట్ రుచిని వారంతా మెచ్చుకుంటారు..

“పిచ్చీ! ఎవరికి వెఱ్ఱి? రావుకు నువ్వంటే అంతు లేని ఆరాధన. నీవు కోరాలి గానీ నీ కాళ్ళ ముందు ప్రాణాలు తీసుకోమన్నా తీసుకుంటాడు” అన్నాడు శంకరం.

“నువ్వు మరీనూ? అతని కంటికి నే నెప్పుడూ ఆటలు పట్టించడానికి వెఱ్ఱిబాగుల మనిషిలా కనిపిస్తాను కాబోలు! ఆరాధనట మంచి పేరే పెడు తున్నావు” అన్నది జలజ.

“నాతో అంటున్నావు కానీ నువ్వు కూడా కాస్త కూస్త గుర్తించే ఉంటావు. తన మనస్సు ఎక్కడ బయటపడి పోతుందోనని రకరకాల కొంటెమాటల్తో, కోతి చేష్టల్తో కప్పేసుకుంటుంటాడు. నీవు పరిశీలించి చూడు! నీ వైపు చూసే ఆ కళ్ళలో ప్రపంచంలో ఉండే ఆరాధనంతా కుప్ప పోసుకునుంది.”

జలజ కాసేపు ఏం మాట్లాడడానికీ శక్తిలేన ట్లుగా ఉండిపోయింది. ఈ మాటలన్నీ తన భార్యతో ఒక భర్త చెప్తున్నాడు. అందునా ఒక హైందవ భర్త అయితే శంకరం జలజకు భర్తమాత్రమే కాదు— మన సెరిగిన మంచి స్నేహితుడు.

“అయితే, జలజా! మన పెళ్ళి కాకముందు ఇద్దరం రోడ్ల వెంబడీ, పార్కుల్లోనూ తెగ తిరుగు తుండేవాళ్ళంకదా, అప్పుడు నా కళ్ళలో కూడా ఈ మెరుపు ఉండేదంటావా?” అన్నాడు శంకరం. జలజ కొక్కసారిగా పుట్టెడు దిగులేసింది. పాతికే ళ్ళయినా నిండని వయస్సులో తనకు శంకరం చెయ్యం దించాడు. ఆ నాటి నుండీ ఆ చెయ్యి రక్షణ కవచంలాగా తనచుట్టూ అల్లుకునే ఉంది. మధ్యలో ఈ ఆరాధనలూ అభిమానాలూ ఏమిటి? తన ప్రమేయమేమీ లేకుండా తన చుట్టూ ఈ చిక్కుల వలయం! జలజ ముఖంలో కనిపించే దైన్యాన్ని, బాధను చూసి శంకరం తత్తరపాటుతో ఆవిణ్ణి దగ్గరకు తీసుకున్నాడు.

చికాకుగా ఉన్న మనసును మళ్ళించడానికి ఇంటికి కావలసిన వస్తువులు తెచ్చుకునే ప్రయత్నంలో పడిపోయింది జలజ. తనకు తోడుగా సీత కూడా రావడం వల్ల ఇద్దరూ కలిసి అటూ ఇటూ తిరిగి, చేతికందిన వన్నీ కొనేశారు. అలసిపోయిన ప్రాణాల్ని సేదతీర్చుకోడానికి ఒక హోటల్లోకి ప్రవేశించారు. ఆమాటా, ఈ మాటా మాట్లాడుకుంటూ బిల్లు అడిగే వేళకు, పొద్దు వాటారి పోయింది. బిల్లుతో పాటు వెయిటరు ఒక కాగితం పట్టుకొచ్చాడు.

“నాకు పిచ్చాసుపత్రినుండి తప్పించుకు వచ్చి నట్లుగా ఉందండీ! ఇప్పట్లో ఇంటికిరారా!ఆ లస్యం చేస్తే మీరే పిచ్చాసుపత్రినుండి తప్పించుకుని హోటల్లో దూరారని మేనేజరుకు ఫోన్లో చెప్తాను. దయచేసి త్వరగా వచ్చేయండి.” జలజ చీటీ చదువు కుని సీత కిచ్చింది. సీతా, జలజ ప్రాణస్నేహితులు.

“ఎవరే ఇది? నీవు ఇందాక చెప్తున్న ఆ రావు గారేనా?”

జలజ సీతకు బదులుచెప్పకుండా ‘ఈ చీటీ ఇచ్చిన అయ్యగారు ఇక్కడే ఉన్నారా’ అని వెయిటర్ని అడిగింది.

“లేదమ్మా! వారు ఇంటి దగ్గర ఉంటామని చెప్పమన్నారు.”

నీవు

మాట్లాడు మా తరుణీ!
ఒక్కసారి మాట్లాడు
అదృష్ట తీరాల నుంచి అవతరించి
నా నేత్రాంచల సీమలో శక్రధనువులా వెలసిన కలా!
గులాబీ మొగ్గల్లాంటి ఆ పెదవులు విప్పు
నా అపరిపక్వ జన్మాంతర కెరటాల గుమిలో
కాలకుహర శయ్యా సుషుప్తి గరిమలో
ఎన్నాళ్ళు నిదురించావో, సౌందర్యరాశీ!
వృధాగా రాలిపోయేవి నా తోటలో రోజూ పూచే
రోజాలు
ఇన్నాళ్ళు నీవు కనుపించావు కాదు

నీ చిగురు పాదాల మీద ఉంచుదామంటే
నీడలుగా జాడలుగా కనుపించే కొండ కోనల వెనుక
చెట్లకొమ్మల వెనుక సంధ్యాకాలదీధితిగాకనుపించావు
కాలవుగులాబీలు దోచుకొని నెరసంజ
కెంపుల ధూళి వెనుక విడిచి పారిపోతున్నట్లు
కనుపించావు.
నీ కన్నులు మిన్నులు విరిగిన నీలి శకలాలు
రెండు విహంగాలుగా, రెక్కలు వచ్చిన
రెండు ఇంద్ర నీల మణులుగా అనంత
వీథుల్లోకి ఎగిరిపోయి ఉంటాయి.
భూగోళపు పడమటి అంచులు
కురిసిన వెన్నెల ఘంచులు
నీలో దర్శిస్తున్నా. దోర్బలమూర్తులు దాల్చిన
శతాబ్దాల స్కంధాలపై లేస్తూ
పడుతూ ఉన్న
నగరాల సామ్రాజ్యాలయశశ్శోభ
నీలో చూస్తూ ఉన్నా చరిత్ర పేజీలు
నా గుండెల్లో రెపరెపలాడుతుండగా
నా మనస్సుకు రెక్కలు వచ్చాయి
ఏదన్నా చెప్పు.
ఈ పూలవిట్పారులు ముసురుకున్న
నిశావేళ గడిచి పోకముందే ఏదన్నా చెప్పు.
ఎన్ని రాత్రులు వెన్నెల లహరుల్లో జలకాలాడేవో
ఎన్ని గులాబీ సంధ్యల పరిమళాలు అనుభవించావో
ఎన్ని ప్రత్యూష సమీరతరుణాంకురాలు నీ కోమల
బాహువులు చుంబిస్తూ పరవశించాయో
చెప్పు సౌందర్యరాశీ!
నీ అతిలోకమూర్తి పెదవుల మధువులపై ఇం
కాలం తన గర్భంలోకి తీసుకున్న ఏశిల్పి నీకన్నుల్లో
ఇన్ని ప్రేమ నగరాలు పొదిగాడో
ఎందరి జీవితాలను ప్రేమ జరీ పోగుల
అల్లికలతో అలంకరించావో
ఎందరి కన్నుల్లో, రంగు రంగుల
కలల పులుగులకు
కోర్కెల పట్టుదారాలతో
పేశల ఆశల గూళ్ళు నిర్మించావో
తొలి ఋషులు అగ్ని కీలల్లో
మంత్ర గ్రామాలు దర్శించినట్లు
నీ కౌగిట్లో ప్రేమ జ్యోతిని చూశాను
మృదు మధుర స్మరణల్లో గానం చేశాను.

గుంటూరు శేషేంద్ర శర్మ

ఇద్దరూ ఇంట్లోకి అడుగు పెట్టగానే హాల్లో పేపరు మొహానికి అడ్డం వేసుకుని కూచుని ఉన్నాడు రావు. శంకరం ఇంట్లో లేడు. పరిచయా లయ్యాక కాసేపుండి సీత వెళ్ళిపోయింది. జలజ తనకు కుడి పక్కగా కూర్చుని ఉంటే, రావు ఎడమపక్క కనిపించే చెట్లూ చేమలూ చూస్తూ, కాలాన్ని నిర్దాక్షిణ్యంగా చంప సాగాడు. జలజ ముఖరేఖలు ఒక స్థిర నిశ్చయంతో బిగుసుకున్నాయి. ఇవ్వాళ అటో ఇటో తేలిపోవాలి. ఎట్లా ప్రారంభించాలో తెలీక "రావ్ నీ వయసెంత?" అంటూ ఒక అర్థం లేని ప్రశ్న విసిరేసింది జలజ.

"మీకంటే ఎనిమిదేళ్ళు పెద్ద. అవునూ, మీరు హోటల్లో ఉన్నప్పుడు, జనాభా లెక్కల శాఖలో ఉద్యోగ మేమన్నా కుదిరిందా?" అన్నాడు రావు. ఈ మనిషికి నలభై రెండేళ్ళు. ఇతని స్వభావానికీ వయస్సుకూ సమన్వయం కుదర్చడ మెట్లా?

జలజగొంతులో కరుకుదనం విస్తరించు కొసాగింది. ముఖంనిండా వ్యగ్ర రేఖలు.

"కాసేపు నీ బఫూన్ బుద్ధి అవతల పెట్టు— ప్లీజ్! శంకరం ఏమనుకుంటున్నాడో గానీ నీ ప్రవర్తన నాకొక సమస్య లాగా తయారయింది. నేనెట్లా కనబడుతున్నాను నీకు? నేను మీ అన్న నెంతగా ప్రేమిస్తానో నీకు తెలియదా? మధ్యలో ఈ న్యూసెన్స్ ఏమిటి నాకు! రావ్! సిన్సియర్‌గా చెప్తున్నాను. నువ్వు దీని కంతటికీ ఎక్కడో ఒకక్కడ ఫుల్‌స్టాప్ పెట్టేయాలి." జలజ గొంతు ఉద్రేకంతో వణకసాగింది.

ఆషాఢమాసపు ప్రథమ దినాన, ఘోరున కురిసిన వాన నంతటినీ మవునంగా తనలో ఇంకింపచేసుకుంటూ సెగలు కక్కే భూమిలాగా ఉన్నాడు రావ్. నూనెఅంతా కాలిపోయిన వత్తిలాగా తెల్లగా జీవం లేకుండా అయిపోయింది ముఖం. చాలాసేపు మాట్లాడలేదు.

ఎటూ చూడకుండా తన చేతిగోళ్ళవైపు చూసుకుంటూ ఉండిపోయాడు. ఆ చూపు తిప్పకుండానే కాసేపటికి లోగొంతుకతో సమాధానం చెప్పడానికి ఉపక్రమించాడు.

"జలజగారూ? మీతో చీవాట్లు తినే ఇటువంటి సమయ మేదో వస్తుందని నాకు అనుమానమే. ఇక న్యూసెన్సు విషయం! నా మాటలు కోపం తెప్పించకుండా రెండు నిముషాలపాటు ఆలకించండి. మీరంటే నా కున్న భావమేమిటో స్పష్టంగా చెప్పలేను. నా పిడికెడు గుండెలో ప్రపంచం పట్టనంతగా పరివ్యాపించిన మీరు. పదే పదే మీ పేరు అనుకోవాలనే తపన. నా మనసులోనుండి మీరు అవతలికి పోయిన క్షణం ఒక్కటైనా లేదు జలజగారూ! మిమ్మల్ని గౌరవించి ఆనందించే నేను, మీ చూపులకు జంకి కళ్ళు దించుకునే నేను, మీరు చూస్తుండగా అడుగులు తడబడడం వల్ల సరిగా నడవలేనినేను, ఇన్ని నేనులు లయించేది ఒక్క 'నువ్వు' లోనే జలజగారూ! దీనికి ఏం పేరు పెట్టగలరు? మీరు ప్రేమ అంటారా? ఏ రకమైన ప్రేమ ఇది? అటువంటి ప్రేమ ధనం నా కుండ గూడదని శాసించడానికి మీ రెవరు? పచ్చని ప్రకృతినీ, పకపక నవ్వే పువ్వుల్నీ ప్రేమించ వద్దంటారా? నీలాకాశంలో తల లాడించే నిటారు చెట్లనూ, నిక్కి చూసే బండరాళ్ళను మెచ్చుకోవద్దంటారా? గాలిని వీచవద్దనండి. వెలుతురును వ్యాపించ వద్దనండి. అవి మీ మాట వింటే నేనూ వింటాను. నా ప్రేమ పద్దెనిమిదేళ్ళ పడుచు గుండెలో ఉద్రేకంతో రగిలే ప్రేమ కాదు. శరీరాన్ని రెచ్చగొట్టే వలపు కాదు. నలభై ఏళ్ళు దాటిన జీవితం మీద పన్నీటి జల్లులు కురిసే ప్రేమ. ఇది గుబాళిస్తుంది. హాయిని కూరుస్తుంది: ఇది రగలదు. మనసులో మంటలు రేపదు. క్షమించండి. జలజగారూ! మీ అనుమానాలు మీవి. మీ జీవితంలో ఉన్న ప్రశాంతతను పాడుచేసే హక్కు నాకేముంది? ఇక మిమ్మల్ని నేను ఇబ్బంది పెట్టను. వస్తాను" అంటూ రావు లేచి ఒక్కసారైనా జలజవైపు చూడకుండా బయటికి నడిచాడు. రావు ముఖం యుద్ధంలో ఓడిపోయిన వీర భటుడి ముఖంలా ఉంది. జలజ ముఖం సామ్రాజ్యాలు పోగొట్టుకున్న మహారాణి ముఖంలా ఉంది.

రావు ఇంటికి చేరుకున్నాక కాగితాలు ముందు పరుచుకుని కలం విప్పాడు.

"అయిపోయింది! ఇక నిన్నెక్కడ చూడను? పచ్చని ఆకులూ, నవ్వే పువ్వులూ, నీలాకాశం, ధూసరితమైన భూమి వీటి అణువణువుతోనూ నిన్ను చూసుకుంటాను, జలజా! పదేపదే నిన్ను ఈ కళ్ళతో

66%

మీ పెట్టుబడిపై
66 శాతం రాబడి

మా లార్సవిన్ మూడేళ్ళ క్యాష్ సర్టిఫికేట్లు కొనండి.
మీ రూ. 600 డిపాజిట్ కు రు. 1000 తీసుకోండి.

మా వివిధ పథకాల వివరాల కోసం ఈ కూపను నింపి, క్రింది చిరునామాకు నేడే పంపండి.

Larsvin Finance
315, 'Chandralok', Sarojini Devi Road, Secunderabad-500 003.

Name: ____________________

Address: ____________________

____

Larsvin

	ఫోను:
విజయవాడ	61473
ఒంగోలు	2737
విశాఖపట్నం	66366
నెల్లూరు	4284
గుంటూరు	23439
తెనాలి	3774

Ansari & Mohité 83 2



చూడాలని ఆక్రోశించే కోరికకు గుడ్‌బై! ఎదురుగా ఉండే నువ్వు కంటే, కనపడని నువ్వు మీదే ఇకనుంచీ ఇష్టం పెంచుకుంటాను. నీ బొమ్మ నన్ను వదిలి పెట్టదు. నా జ్ఞాపకాలను వెంటాడుతుంది. నా మనస్సులో రెక్కలు ముడుచుకున్న పక్షిలా కువ కువ లాడుతుంది. నన్ను నీ మాటలతో దండించగలవు కానీ నా మనస్సులో ఉన్న నీ బొమ్మ నేం చెయ్య గలవు, జలజా! మేలుకున్నప్పుడు నా మనస్సు నిండా నీ జ్ఞాపకాల బరువు, నిద్ర పోయే ముందు, నిద్ర బరువుకు కిందికి వాలే రెప్పల మీద నీ స్మృతుల బరువు, నా ఆలోచనల నిండా నువ్వు! నా కలల్లో నువ్వు! ఎటు చూసినా నువ్వే, జలజా!'' కళ్ళనిండా నీళ్ళు నింపుకుని రాయడం మానేసి టేబుల్ మీదికి ఒరిగిపోయాడు రావు.

కథ అయిపోయింది. కాగితాలు పక్కన పెట్టేసి రెండు చేతులూ ఒకే రేఖలాగా కలిసేటట్లు తల కింద అమర్చుకుని సుందరం పైకప్పు కేసి చూడసాగాడు. ఆ కథ తనలో ఏవేవో జ్ఞాపకాల పొరల్ని విడదీస్తూ ప్రేమావిష్కారం చేస్తున్నట్లుగా ఉంది. ముందు చుక్కలా తోచి క్షణ క్షణమూ పెరుగుతూ, ఒక శక్తివంతమైన స్త్రీ మూర్తి మనస్సు నిండా! ఇన్నాళ్ళూ గుండె పొరల్లో గుప్తంగా ఉన్న మూర్తిని శారద కథ బయటికి తేవడం చిత్రం. సుందరం ఆలోచించసాగాడు. అట్లా ఆలోచించడం తాను గాలి పీల్చడ మన్నంత సహజంగా!

''పెళ్ళి కాక ముందు ఆవిణ్ణి చూసి ఉంటే ఏం చేసేవాణ్ణి? శారదను ప్రేమించే వాణ్ణి కానా?'' నవ్వుకున్నాడు సుందరం. శారద తన ఊపిరిలో ఊపిరి.

అసలు తనూ శారదా వేరు వేరా?

మరి ఆవిడ? ఒకప్పుడు ఆవిడ నడిచిన నేలను ముద్దు పెట్టుకోవాలనేంత తీవ్ర కాంక్ష నరాలలో ఆవిడ సుందరానికి దగ్గర బంధువు. శ్రీనివాసరావు భార్య. శ్రీనివాసరావూ సుందరం ఒకే ఆఫీసులో ఒకటే హోదాలో పనిచేస్తుండే వాళ్ళు. ఒకసారి జరిగిన సంఘటన గుర్తుకు తెచ్చుకోసాగాడు సుందరం

ఆ సంఘటన అనుకోకుండా తన గుండెను విప్పి ఆవిడ ముందు పరవడం తానెప్పుడూ మరిచి పోలేడు. శ్రీనివాస రావింట్లో ఒక సాయంకాలం ముగ్గురూ కూర్చుని ఉండగా ఏప్రిల్ ఫస్టు చర్చ లోకి వచ్చింది. అప్పటి కింకా ఫస్టు రావడానికి పదిహేను రోజులుంది.

''ఆ వేళ ఒకర్నొకరు తమాషాలు చేసుకోవడం సరదాగా ఉంటుంది సుమా!'' అన్నదావిడ.

''ఏం సరదా! మరీ చిన్న పిల్లల్లాగా!'' అని కొట్టి పారేశాడు శ్రీనివాసరావు.

''ఎదుటి వాళ్ళను చతురంగా బోల్తా కొట్టించ టంలో ఉంటుంది నేర్పు. దానికి చిన్నేమిటి పెద్దేమిటి అని భర్తనావిడ ఎదురు సవాలు చేసింది.

సుందరం వాళ్ళ సంభాషణలో ఎప్పుడూ కలగ జేసుకునే వాడు కాదు. వాళ్ళ వాదనల్ని వింటూ ముఖం మీద ఎవరి పక్షానికీ చెందని రాయిలాంటి నిశ్చలత్వాన్ని పులుముకుని కూచోవడం సుందరాని కో అలవాటు.

ఇది జరిగిన పదహారో రోజు మధ్యాహ్నం మూడు గంటల వేళ, ఆఫీసులో తన రూమ్‌లోకి ఒక నల్లని మహమ్మదీయ బురఖా నడుచుకుంటూ వచ్చింది.

''రండి, కూచోండి! ఏం పని మీద వచ్చారు? మామూలుగా తన దగ్గిరికి ఆఫీసు పనిమీద వచ్చే వాళ్ళందరినీ అడిగినట్లే అడిగి మర్యాద చూపించాడు తను.

''మాఫ్‌కీజీయేగా! ముఝే తెలంగీ బాత్ సమఝ్ మే నహీ ఆతీ'' అని గొంతు కీచుగా పలికింది. ఆ కీచుదనం అతికినట్లనిపించి, సహజంగా లేదేమో అనుకునేంతలో.

''ఈ గొంతు? వోహో! ఏమిటేదీ? ఇవ్వాళ ఏప్రిల్ ఫస్ట్'' అన్న ఎరుక తన వెన్నుపూసలో విద్యుత్తును పాకించింది. కుర్చీలో నుండి నిటారుగా, స్ప్రింగ్ ఉన్న బొమ్మ లాగా లేచి నిలబడి

''రండీ! శ్రీనివాసరావుగారి రూము కెళ్ళారా? ఆయన మిమ్మల్ని గుర్తుపట్టారా? ''అన్నాడు తను.

బురఖాలో ముఖం ఎన్ని రంగులు మార్చుకుందో తెలీదు. గొంతులో కీచుదనం పోయింది. స్వరంలో మెత్తదనం చేరుకుంది.

''చంపేశారు! నన్ను పోల్చేశారా? నిజంగానే అంటూ బురఖా ముసుగు తీసేసింది. హాయిగా నవ్వాడు తను. మనసంతా దూది పింజలా తేలిగ్గా ఎగిరి పోతున్నట్లుగా అయిపోయింది. తన ఎదురుగా తనను చూపులతో మెచ్చుకుంటూ తాను ఆరాధించే ఆవిడ.

''ఇప్పుడు చెప్పండి. నన్ను మీ రెట్లా పోల్చు కున్నారు?''

''నిజం చెప్పమంటారా? ఏమీ అనుకోరు కదా!'' సుందరం గుండె గొంతుకలో కొట్టుకుంటున్నట్లుగా ఉంది.

''మీరు వెయ్యి మందిలో ఉండి వంద వేషాలు వేసినా మిమ్మల్ని గుర్తు పట్టగలను. మీ మాట, గొంతు, మీరు నిలిచే తీరు, చివరికి మీ చేతి కొన వేళ్ళ కదలిక అన్నీ మీకు మాత్రమే ప్రత్యేకమైన లక్షణాలు. వాటి తీరు నిద్ర లేపి అడిగినా పోల్చుకో గలను. నా కున్న ఈ శక్తి మీవరకు మాత్రమే పరిమితం.''

ఆవిడ కళ్ళలో మొదటి ఆశ్చర్యం, ఆ పైన ఒక ఎరుక, ఆ మీద పలచని తడిపొర. అన్నీ స్పష్టంగా మెరిసి ఆ కళ్ళు దీపాల్లా వెలగడం చూశాడు తను.

ఆ క్షణం తన బతుకులో ఎంత విలువైన క్షణం? అమె ఎప్పటికీ ఖాళీ చేయని భాగం ఒకటి ఇప్పటికీ తన గుండెలో దేదీప్యంగా శోభిస్తూనే ఉంది.

శారద నిజంగా చాలా చక్కగా చెప్పింది. ఇది పద్దెనిమిదిదేళ్ళ వయసు పొంగులో ఉబికే ప్రేమ కాదు. కేవలం దేహాన్ని కోరుకునే ప్రేమ కాదు. ''నలభై దాటిన మనసుల్లోని అలజడిని చక్కగా బయట పడేశావ్, శారూ! నీ రచనా శక్తికి నా జోహార్లు!'' అనుకున్నాడు సుందరం. సుందరానికి నలభై దాటి అయిదేళ్ళు. *